సంపుటము-VI
సెం.1

18 సెప్టెంబరు, 1996
బుధవారము
(శ.క.సం.1918,
భాద్రం-27

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక
Legislative Assembly
LIBRARY

విషయసూచిక

1.సభాకార్యక్రమము: 1

వాయిదా తీర్మానం గురించి.

2.ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. 1

3.స్వల్పవ్యవధిప్రశ్న - వాగూప్ర సమాధానములు. 20

4.ప్రకటన: 28

శాసనమండలిలో కమిటీల పాత్రపై శాసనసభ్యులకు సెమినార్ గురించి.

5.జీరో అవర్. 28

6.అర్జీల సమర్పణ. 36

7.సభాకార్యక్రమము. 38

8.రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: 42

పశ్చిమ గోదావరి జిల్లాలోని బూసిరాజుపల్లి గ్రామ గిరిజనులపై స్థానిక భూస్వామి పుట్టతుదారులు దాడులు చేయుట గూర్చి.

9.ప్రభుత్వ లెక్కల కమిటీ నివేదిక. 67
సమర్పించబడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయము కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది. - 1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి : శ్రీ యనమల రామకృష్ణుడు

ఉపసభాపతి : శ్రీ ఎన్.మహమ్మద్ ఫరూక్

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి
శ్రీ ఎం.రాజయ్య
శ్రీమతి వై.సీతాదేవి
శ్రీ జి.అప్పల సూర్యనారాయణ
శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్
శ్రీ డి.రాజగోపాల్

ప్రత్యేక కార్యదర్శి : శ్రీ సి.వెంకటేశన్

సంయుక్త కార్యదర్శులు : శ్రీ బి.సుబ్బారావు
శ్రీ ఎన్.డి.కమలాకర్

ఉపకార్యదర్శులు : శ్రీ బి.వి.శర్మ
శ్రీ ఎమ్.హెచ్ కేశవరావు
శ్రీ కె.తుల్జానంద్‌సింగ్
శ్రీ అహమద్ అతావుల్లా
శ్రీమతి టి.అంజనీబాయి

సహాయ కార్యదర్శులు : శ్రీ టి.వి.సత్యనారాయణ
శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్
శ్రీ ఎన్.సువర్ణరాజు
శ్రీ ఖాజామొయినుద్దీన్
శ్రీ ఆర్.భాస్కరన్
శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
శ్రీ ఆర్.అంజయ్య
శ్రీ సయ్యద్ అహమద్
శ్రీ ఎన్.వి.రామిరెడ్డి
శ్రీమతి విజయకుమారి
శ్రీమతి ఇందిరాగాంధీ

చీఫ్ రిపోర్టర్ : శ్రీ పి.కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక
(వదప శాసనసభ)
(ఎనిమిదవ సమావేశము : వందొమ్మిదవ రోజు)

బుధవారము, 18 సెప్టెంబరు, 1990

సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము వాయిదా తీర్మానములు ఎదుట

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్ష, తుంగభద్ర ప్రాజెక్టుకు గండి కొట్టి కర్నాటక ప్రభుత్వం మన షేర్‌ను తగ్గిస్తున్నది.

Mr.Speaker :- Yes, I have received one Adjournment Motion given by S/ Sri Ch.Vittal Reddy, Ch.Rajeswara Rao, P.Nageswara Rao, Vanka Satyanarayana, D.Chinna Mallaian, K.Subba Raju, K.Ramakrishna, V.Abbaiah, M.R.Chowhan and M.Anjaneyulu with regard to the canal breaches made in the Karnataka State area preventing due share of water to Andhra Pradesh from Thungabhadra Dam causing irreable loss to the State. I disallow it. So, this has been allowed under 304 for which some other Members have also given notice under 304. It is posted for tomorrow.

Sri Ch.Vidyasagar Rao (Metpalli) :- Thank you.

ప్రశ్నలు - నాగ్రూప సమాధానములు
కడప ఆప్కోలో విధుల దుర్వినియోగం

171 —

*3011 - (ఎన్) - సర్వశ్రీ పి.జనార్దన్ రెడ్డి (ఖైరతాబాద్), ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయరా:

(అ) కడపలోని ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ కార్యాలయంలో 66 లక్షల రూపాయలు దుర్వినియోగము చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు, వారిపై తీసుకొన్న చర్యయేమి?

ముఖ్యమంత్రి తరపున. పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె.విద్యాధరరావు):-

(అ) కడపలోని ఆప్కో డివిజనలు మార్కెటింగు కార్యాలయంలో వసూలుచేయని మొత్తాలను కేంద్ర కార్యాలయం తనిఖీచేసి కనుగొన్నది. మొత్తం రూ.66.78

లక్ష్యాలను 1995, డిసెంబరు, 1996 నూర్చి ప్రొక్యూర్‌మెంట్ బిల్లుల ద్వారా పూర్తిగా సర్దుబాటు చేయడమయింది.

(ఆ) డివిజనలు మార్కెటింగ్ అధికారితోసహా, సంబంధిత సిబ్బంది నుండి సంజాయిషీలను కోరడమయింది. వాటిని పరిశీలించిన పిదప, 1992-93, 1993-94 సంవత్సరాలలో సేకరణ ధరకు పధఫరా చేసిన నూలుధరలను వసూలు చేయనందుకు ఒక సూపరింటెండెంటు, ఒక టెక్నికల్ అసిస్టెంటు ప్రత్యక్షంగా బాధ్యులని కనుగొనడమయింది. ఈ ఇద్దరు అధికారులను సస్పెన్షనుతో ఉంచి, వారిపై తదుపరి చర్య తీసుకోవడం జరుగుతున్నది. Here, one clarification. It is not 'Superintendent'. It is 'Senior Assistant' who was working then as Superintendent, 'Narasimhulu'. He was suspended.

శ్రీ ఎం.కోదండరెడ్డి :- అధ్యక్షా, కడప జిల్లాలోని ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ కార్యాలయంలో మొత్తం రూ.66.78 లక్షలు దుర్వినియోగం అయిందన్నారు. మా దగ్గర వున్న సమాచారం ప్రకారం ఇంకా ఎక్కువగానే రూ.80 లక్షల వరకు దుర్వినియోగం జరిగింది. ఏ, ఏ సొసైటీలలో ఈ నిధుల దుర్వినియోగం జరిగింది? ఈ నిధుల దుర్వినియోగం జరిగిన సొసైటీలలో రంగాపురం సొసైటీ వున్నదా? ఆ సొసైటీ ప్రెసిడెంట్ ఎవరు? ఒక సూపరింటెండెంటు, ఒక టెక్నికల్ అసిస్టెంటు ప్రత్యక్షంగా బాధ్యులని కనుగొనడంతో ఆ ఇద్దరు అధికారులను సస్పెన్షన్‌లో వుంచామని అన్నారు. వారిని ఎప్పుడు సస్పెండ్ చేశారు? ఈ డబ్బు రాబట్టడానికి ఏ విధమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంది?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ఈ అవకతవకలు ప్రధానంగా రంగాపురం డబ్లు.సి.ఎన్. నుంచే జరిగింది. పెద్దకోట నుంచి కొంత మొత్తం అవకతవకలు జరిగిన మాట వాస్తవమే. రంగాపురం డబ్లు.సి.ఎన్. అధ్యక్షులు బహుశ హనుమంతప్ప అయి వుంటారు. రూ.20 లక్షల 77 వేలు జూన్ 1992లో రికవరీ కావలసింది అనాడు రికవరీ చేయలేదు. తదుపరి రూ.46 లక్షల 1 వేయి 1993వ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో రికవరీ చేయవలసింది రికవరీ చేయలేదు. కానీ ఈ మొత్తాన్ని రూ.67,25,642.60 పైసలు అసలు క్రింద వడ్డీ క్రింద రూ.22,99,279-50 పైసలు వారు సొసైటీకి యివ్వవలసిన నిధుల నుంచి రికవరీ చేయడం అయింది.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు) :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 1996వ సంవత్సరం జూన్ 29వ తారీఖున జరిగిన విషయం చెప్పలేదు. 96వ సంవత్సరం అంటే ఈ అవకతవకలు జరిగిన తరువాత డబ్బు రికవరీ చేసిన తరువాత కూడ మరల జూన్ 29వ తేదీ రూ.14 లక్షల విలువైన నూలు తీసుకున్న తరువాత ఇది బయటకు వచ్చిందని తెలిసి ఆ డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్, మిగత అధికారులు కుమ్మక్కై రికార్డులలో సంతకాలు పెట్టి అడ్జస్ట్ చేసిన విషయం వాస్తవమేనా?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, 1992-93 సంవత్సరంలో అవకతవకలు జరిగాయి. తరువాత జరిగినవి కూడా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే నేను మేనేజింగ్

డైరక్టరు, ఆఫ్‌కోను పిలిపించుకొని మొత్తం రికార్డులను వె నుంచి చివరి వరకు ఎగ్జామిన్ చేయమని కూడా చెప్పడం జరిగింది. 1996వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో రూ.14 లక్షలు డబుల్ ఎంట్రీ వుంటే వీవో అవకతవకలు జరిగాయనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా దానిని విచారించడం కూడా జరిగింది. అది డబుల్ ఎంట్రీ తప్ప అవక తవకలు జరిగిన మాట వాస్తవం కాదు.

శ్రీ పి.వెంకట్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, 1992-93, 1993-94 సంవత్సరాలలో జరిగిన కుంభకోణం ఇది. ఇంతవరకు విచారణ పూర్తి కాలేదు. ఎప్పుడు విచారణ పూర్తి అవుతుందో స్పష్టంగా చెప్పాలి. ఇందులో సొసైటీ ఛైర్మన్‌కు సంబంధం వున్నదా, లేదా? ఇతర అధికారులకు కూడా సంబంధం వున్నదా, లేదా? ఒక్క టెక్నికల్ అసిస్టెంట్‌కు మాత్రమే సంబంధం వున్నదా?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ఇది 1992-93వ సంవత్సరంలో జరిగిన అవకతవకలని చెప్పి వాస్తవాలు ఏమిదాయకుండా నేను ముందు వుంచాను. కాని ఆడిట్ రిపోర్టులో జాప్యం జరగడం మూలాన 1992-93 సంవత్సరం డిసెంబరు నెలలో ఫైనలైజ్ అవడం మూలాన ఆడిట్ రిపోర్టు వరిశీలన చేసిన తరువాత దాని మీద రికవరీ లోపం జరిగిందని చెప్పి ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దాని మీద విచారణ జరిపించి వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్-కం-జనరల్ మేనేజర్, ఆఫ్‌కోను విచారణకు వేయడం జరిగింది. సీనియర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, నరసింహారావుగారు, గోవిందరాజులుగారు వీళ్లిద్దరు కొన్ని ఓచర్లను రిప్లేస్ చేయడం జరిగింది. ఈ విధానం వీటినేది సభ్యులు కూడా అర్థంచేసుకోవలసిన అవసరం వున్నది. ఒక ప్రొడక్షన్ ప్రోగ్రామ్‌ను సొసైటీకి యివ్వడం జరుగుతుంది. 8.40 ప్రొడక్షన్ ప్రోగ్రామ్ ఇచ్చిన తరువాత క్లాత్‌ను వాళ్లు అడిగిన డిపోకు సరఫరా చేస్తారు. దానితో 60 శాతం మాలు వీళ్లకు యివ్వడం జరుగుతుంది. ఆ 60 శాతం మాలుకు పేమెంట్ చేసేప్పుడు డిడక్ట్ చేసి వాళ్లకు యివ్వవలసిన విధానం వున్నది. వీరు గోడౌన్‌కు సప్లయి చేసిన సరుకు మీద, వాటికి సంబంధించిన వోచర్ల మీద గోడౌన్ సూపరింటెండెంట్ రికార్డు చేయడం జరుగుతుంది. మొత్తం ఎంత క్లాత్ సప్లయి చేశారు, యార్న్ డ్యూస్ ఎంత కలెక్టు చెయ్యాలి అనేది ఆ ఓచర్ల మీద వ్రాయడం జరుగుతుంది. ఆ ఓచరు డి.ఎం.ఓ. ఆఫీసుకు వస్తే క్యాష్ పే చేయడం జరుగుతుంది. ఆ బిల్స్ డి.ఎం.ఓ. ఆఫీసుకు వచ్చే సందర్భంలో ఆ సీనియర్ అసిస్టెంట్ కొన్ని కొట్టివ్యాత్యం కాని, రిప్లేస్ చేయడం కాని జరిగింది. ఫాల్స్ ఓవర్స్ ప్రిపేర్ చేయడంవల్ల పేమెంట్స్ చేయడం జరిగింది. అందుకనే వారిని ప్రత్యక్ష బాధ్యులని చెప్పి సస్పెండ్ చేయడం జరిగింది. ఇతర అధికారులు బి.చంద్రమౌళి అప్పటి డి.ఎం.ఓ., ఎం.గోవిందయ్య, డి.ఎం.ఓ., సుబ్బరామయ్య, ఎ.ఎం.ఓ., నరేందర్ రెడ్డి, సూపరింటెండెంట్‌ల మీద ఛార్జెస్ ఫ్రేమ్ చేసి, షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రత్యక్షంగా వర్సింగరావు, గోవిందరాజులు ఇద్దరూ ఇన్‌వాల్వ్ అయ్యారనే ఉద్దేశ్యంతో వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష నాయకులు విఠల్ రెడ్డి గారు అడిగారు. అధ్యక్షులకు సంబంధం ఉందని చెప్పి. ఇక్కడ టెక్నికల్‌గా అతనికి సంబంధం ఉన్నట్లు ఎక్కడా లేకపోయినా, అతనికి సరఫరా చేసిన బట్టకు, తీసుకున్న అప్ప యార్న్‌కు మినహాయించకుండా మొత్తం

డబ్బు ఎప్పుడు సొసైటీకి జమ అయిందో వారికి తెలియకుండా జరిగిందడానికి అవకాశం లేదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నర్సీపట్నం) :- అధ్యక్షా, యార్న్ ఇచ్చారు, ప్రొడక్షన్ తీసుకుంటున్నారు. ఇంచుమించు డిడక్ట్ చేసుకోవలసింది డిడక్ట్ చేసుకోలేదు. 1992-93 నుంచి 1995-96 దాకా వసూలు చేయవలసింది వసూలు చేయలేదు. అట్లా చేయకుండా వీరు వసూలు చేసి వాడుకుని, 1995-96లో ప్రొడక్షన్ ప్రోగ్రామ్‌లో డబ్బు వాపసు కట్టారు. ఇది మీరు గమనించి సస్పెండు చేశారు వారిని. సస్పెండు చేసిన తేది ఏది? ఇప్పటిదాకా వారి సస్పెన్షన్ మీద విచారణ జరగకపోవడానికి కారణం ఏమిటి? ఆ తరువాత తిరిగి వారు నియమించబడ్డారా? లేకపోతే ఎక్కడకైనా చేయబడ్డారా?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ఇందాకే గౌరవ సభ్యులకు మనవి చేశాను. ఇది 1992-93లో జరిగిన మాట వాస్తవం. కాని హెడ్ ఆఫీసులో ఆడిట్ ప్రిపేర్ చేసేటపుడు, 1992-93 అకౌంట్స్ 1995-96లో ఫైనలైజ్ అయ్యాయి. అప్పుడు కనుక్కోవడం జరిగింది. అదే విధంగా 1993-94 అకౌంట్స్ ఇప్పుడు ఫైనలైజ్ అవుతున్నాయి. కొంచెం జాప్యం జరుగుతున్న మాట వాస్తవం. భవిష్యత్తులో అలా జరగకుండా వెంటనే కనుక్కునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు ఏదైతే యార్న్ ప్రొక్యూర్ చేశామో, క్లాత్ నెలనెలా ఎప్పటికప్పుడు అకౌంట్స్ ఆఫీసుకో కేంద్ర కార్యాలయానికి పంపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆడిట్ కూడా టైటెన్ చేశాము. తదుపరి అకౌంటబిలిటీ ఫిక్స్ చేయడంవల్ల ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది. వారు అడిగారు ఎప్పుడు సస్పెండు చేశారని. డిసెంబరులో ఇది కనుక్కోవడం జరిగింది. 9-2-96న రికవరీసిలేషను చేసినపుడు ఇది తెలుసుకున్నవెంటనే అమౌంట్స్ రికవర్ చేశాము. 9-9-96న వీరిని సస్పెండ్ చేయడం జరిగింది. ఇతర అధికారులు అక్కడే ఉన్నారా, బదిలీ చేయబడ్డారా అనే విషయంపై వివరాలు కనుక్కుని సభ్యులకు తెలియచేస్తాను.

Sri Gade Venkata Reddy :- Sir, it is a question of mis-appropriation. You may call it 'temporary mis-appropriation'. The offence took place in 1992-93. It was detected only during Audit in 1995-96. దానినిబట్టి అర్థమవుతుంది ఏమిటంటే మిస్ అప్రాప్రియేషను జరిగిన మాట వాస్తవం. యార్న్ తీసుకుని రికవర్ చేయకుండా ఉన్న సొసైటీ - ఆనాడు ఉన్న అధ్యక్షులకు సంబంధించిన సొసైటీలో ఇది జరిగింది. తరువాత సస్పెండ్ చేశామని, రికవరీ చేశామని అంటున్నారు. ఇంకా ఎంత అమౌంట్ రికవర్ చేయవలసిన అవసరం ఉంది? ఇది జాయింట్ కలెక్టరుగారికి రిప్రజెంట్ చేయడం జరిగింది. డిటెయిల్డ్ రిపోర్టు తెప్పించుకుని బాధ్యులైన వారిపై వెంటనే మిస్-అప్రాప్రియేషను క్రింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందా?

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, నేను ఏ విషయాలు దాచకుండా ఇందాకనే అన్నీ చెప్పాను. ప్రొక్యూర్‌మెంట్ విధానం గురించి చెప్పాను. ఆఫీసర్స్ ఏ

విధంగా ఇన్‌వాల్వ్ అయ్యారో చెప్పాను. ప్రెసిడెంటు తనకు రావలసినదానికంటే అదనంగా వచ్చినప్పటికి ప్రభుత్వం దృష్టికి తీసుకురాకపోవడం గురించి చెప్పాను. He is not involved directly except that he has got more money than what was due. వారన్నారు, జాయింట్ కలెక్టరు దగ్గర ఎంక్వైరీ ఉందని. అదయితే నా దృష్టికి రాలేదు. కాని, ఇందాక తమద్వారా చెప్పాను, ఒక అసిస్టెంట్ డైరక్టర్ కమ్ జనరల్ మేనేజర్, ఆప్కో వారిని ఎంక్వైరీ ఆఫీసరుగా ఎంక్వైరీ కండక్ట్ చేయమని వేసిన విషయం కూడా తెలియజేస్తున్నాను. దాపరికం లేకుండా అన్ని విషయాలు చెప్పాను. ఇంకా ఎంక్వైరీ దేనికి? The whole issue is out. I have not concealed anything. I have revealed everything. ఇంక చెంపరరీ మిస్-అప్రాప్రియేషనంటారా? ఈ 3 సంవత్సరాలకు ఇంటరెస్టుతో సహా రికవర్ చేశాము. If definitely amounts to 'temporary mis-appropriation. ఆవిధంగా అధికారుల మీద చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎం.కోదండరెడ్డి :- అధ్యక్షా, ఇది కంచే చేను మేసినట్లుగా ఉంది. రంగాపురం సొసైటీ అధ్యక్షులు - ఆయనకు సంబంధించిన సొసైటీలో నిధులు దుర్వినియోగం అయ్యాయి. మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. ఈవిధంగా ఇంతవెద్ద ఎత్తున దుర్వినియోగం జరిగిందని చెప్పి జాయింట్ కలెక్టరు గారికి రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇక్కడ అధికారులూ, ప్రెసిడెంటూ కుమ్మక్కయిపోయిన తరువాత ఇంకేముంది? మీరు సర్దుబాటు చేశామని అన్నారు. ఏవిధంగా సర్దుబాటు చేశారు? ఎడ్జస్ట్‌మెంట్ చేశామని అన్నారు తిన్నది తినేసి; ఇంటరెస్టు వెద్ద ఎత్తున రాబడ్డది. 1993 నుంచి ఈనాటి వరకు కూడా సమగ్రమైన విచారణ జాయింట్ కలెక్టరు గారి ద్వారా జరిపిస్తారా? మీరు ఎందుకు వెనుకకు పోతున్నారు? దుర్వినియోగం జరుగుతూ ఉంది. నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.....

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, కోదండరెడ్డిగారు ఉత్సాహంతో అడుగుతున్నారు. ఎందుకు మీరు ఊరుకుంటున్నారని. వారి ప్రశ్నలోనే ఉంది ఇది 1992-93లో జరిగిందని.

మిస్టర్ స్పీకర్ :- ఎంక్వైరీ చేయిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ కె.విద్యాధరరావు :- సర్, 1992-93లో అవకతవకలు జరిగాయని వారే ఒప్పుకుంటున్నారు. 1993-94 వరకు వారే పరిపాలకులు వారే చర్య తీసుకోవలసింది, కాని తీసుకోలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం తెలుసుకున్న వెంటనే మేము చర్య తీసుకున్నాము. సర్దుబాటు అనే మాట మేము అనలేదు. సర్దుబాటు అని నేను అనలేదు, రికార్డులు చూడండి. ఇది అన్యాయం కోదండరెడ్డిగారూ నా మీద ఆరోపణలు చేయడం. నేను సర్దుబాటు, అడ్జస్ట్‌మెంటు - వాటికి అంగీకరించేవ్యక్తిని కాదు. సర్దుబాటు చేస్తే ఈ విషయాలన్నీ బయటపెట్టాను.

మిస్టర్‌స్పీకర్ :- జాయింట్ కలెక్టరు చేత ఎంక్వైరీ చేయిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎం.కోదండరెడ్డి :- మా పరిపాలనలో కాని, ఎవరి పరిపాలనలో కాని జరిగిన దానికి మీరు ఎంక్వైరీ చేయించండి.

శ్రీ కె.విద్యాధరరావు :- ఒక ఎంక్వైరీ జరుగుతోంది. ఎప్పుడో చేసిన పాపానికి ఇప్పుడు ఈప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, సమయం కేటాయించి చర్యలు తీసుకుంటోంది. సర్, వారికి కావాలంటే నాకు అభ్యంతరం ఏమీ లేదు.

(అంతరాయం)

నాకు ఎట్టి అభ్యంతరం లేదు. లక్ష్మీనారాయణగారు ఆరోపణ చేస్తున్నారు.

Sri Gade Venkat Reddy :- It pertains to the year 1992-93.

Mr.Speaker :- Irrrespective of the year, the point is whether it could be enquired by the Joint Collector or not.

Sri K.Vidyadhara Rao :- I have no objection if you so insist for further enquiry.

Mr.Speaker :- I am not asking for enquiry. The question is whether it could be enquired into by the Joint Collector or not.

Sri K.Vidyadhara Rao :- Already enquiry is there. If they so insist, we will make further enquiry.

Mr.Speaker :- It has been agreed to. Venkat Reddy garu, your proposal has been agreed.....

Sri Gade Venkat Reddy :- One minute sir, we want to make our policy clear. ఇది 1992లో జరిగిందా, 1993లో జరిగిందా, 1994లో జరిగిందా అన్న ప్రశ్నకు సంబంధం లేదు. మా పార్టీ స్టాండ్, ఎవరు తప్పులు చేసినా, ఏ ప్రభుత్వం తప్పులు చేసినా శిక్షించాలనేది మా స్టాండ్ తప్ప, ఈ గవర్నమెంట్‌లో జరిగిందా? ఆ గవర్నమెంటులో జరిగిందా అనేది కాదు, అది పద్ధతి కాదు. మీ గవర్నమెంటు, మా గవర్నమెంటు అని కాకుండా any irregularity should be enquired into by any Government.

శ్రీ కె.విద్యాధరరావు :- వెంకటరెడ్డిగారూ, తమరు ఆ మాట అన్నారు, బాగుంది. సర్దుబాటు చేసుకున్నారనే మాట కోదండరెడ్డి గారు మాట్లాడకూడదు కదా? సర్దుబాటు అనే మాట చాలా బాధాకరం.

అన్ని జిల్లాలలో ఎస్.సి. విద్యార్థినులకు వసతి గృహాలు

* 3201 -- సర్వశ్రీ పిహెచ్. విద్యాసాగరరావు, పి.రామస్వామి (మహారాజ్ గంజ్), బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) అన్ని జిల్లాలలో ఎస్.సి. విద్యార్థినుల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(అ) అయినచో, ఆ అంశాన్ని త్వరిత పరచుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

సాంఘికసంక్షేమశాఖామంత్రి (శ్రీ కె. శ్రీహరి):- (అ) ప్రభుత్వం రాష్ట్రంలో 519 షెడ్యూల్డు కులాల బాలికల విద్యార్థి వసతి గృహాలను నిర్వహిస్తున్నది.

(ఆ) వీటికి అదనంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షెడ్యూలు కులాల కళా శాల బాలికల కోసం 23 వసతి గృహాలను మంజూరు చేస్తూ, 9.8.1996 తేదీగల సాంఘిక సంక్షేమ (క్యూ) శాఖ ఎం.ఎస్.నెం.89 జి.ఓ.లో ఉత్తరుప్రలను జారీచేయడం జరిగింది. 8.50 ఉ.అధ్యక్షా, ప్రస్తుతం 6 జిల్లాలలో ఈ బాలికల వసతి గృహాలు ప్రారంభించాము. మిగతా చోట్ల ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పిహెచ్.విద్యాసాగర రావు:- షెడ్యూల్డు కులాలకు చెందిన వారి కోసం, ముఖ్యంగా బాలికలకోసం అన్ని జిల్లాలలో హాస్టల్స్ ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పినందుకు మా పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అయితే జి.ఓ.ను వెంటనే అమలు జరుపుతున్నారా? అలాగే మనం కులరహితంగా వుండాలంటున్నాం, కొన్ని బలపడిన కులాలవారు తమ తమ కులాల పేరిట జిల్లాలలో, పట్టణాలలో హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారు. కానీ షెడ్యూల్డు కులాల వారి కోసం హాస్టల్స్ నిర్వహించే అవకాశం లేదు. కనుక జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు వచ్చి యితరత్రా చదువులు చదువుకుంటున్న వారికి, పట్టణాలకు వచ్చి చదువుకుంటున్న వారికి కూడా అవకాశం కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ కె.శ్రీహరి :- అధ్యక్షా, గౌరవసభ్యుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని షెడ్యూల్డు కులాలకు చెందిన బాలికలకు, కాలేజీలలో చదువుకుంటున్న వారికి వసతి గృహాలను జిల్లా కేంద్రాలలో ప్రారంభిస్తున్నాము. 6 జిల్లాలలో ప్రారంభించాము. యింకా మిగిలిన వాటిలో కూడా ఈ సంవత్సరం ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని కూడా తమ ద్వారా తెలుపుతున్నాను.

శ్రీ ఎ.జె.వి.బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం) :- జిల్లా, తాలుకా హెడ్‌క్వార్టర్స్‌లో చాలా కాలేజీలు వున్నాయి. మరి అక్కడ వుండి చదువుకుంటున్న బాలికలకు కూడా యిప్పుడు ఏర్పాటు చేయబడిన బాలికల వసతి గృహాలలో వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటారా? వేరే జిల్లాలకు వెళ్లి చదువుకోవాలంటే దూరభారం మూలంగా వారు యిబ్బందులు పడుతున్నారు. కనుక అక్కడ వుండి చదువుకుంటున్న వారికి అక్కడ నడుస్తున్న వసతి గృహాలలో అవకాశం కల్పించవలసిందిగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.శ్రీహరి :- రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు కులాల విద్యార్థులు, బాలికలను, వారి యిబ్బందులను దృష్టిలో పెట్టుకుని 23 జిల్లాకేంద్రాలలో ఈ వసతి గృహాలను ప్రారంభించడం జరిగింది. తాలూకాల క్రింద, రెవిన్యూ డివిజను క్రింద బాలికల కొరకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలన్న విషయాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పరిశీలిస్తామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ డి.రాజగోపాల్ (ఆచంట) :- మంత్రిగారు ఈ బాలికల హాస్టల్స్‌ను జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ప్రారంభిస్తాము అన్నారు. అయితే వాటిని ఈ అకాడమిక్ ఇయర్‌లో ప్రారంభిస్తారా? ఎప్పుడు ప్రారంభిస్తారు? అలాగే ఎయిడెడ్ కాలేజీలు, డిగ్రీ, జూనియర్ కాలేజీల విద్యార్థినులు హాస్టల్స్‌లేక చాలా యిబ్బంది పడుతున్నారు. స్టూడెంట్ మేనేజ్‌డ్ హాస్టల్స్‌లో మీరే ఒక లెక్చరర్ని అపాయింట్ చేసి, డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ వారికి యిచ్చే ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ కె.శ్రీహరి :- అన్ని జిల్లాలలోనూ బాలికల కొరకు వసతి గృహాలను ప్రారంభించడం జరుగుతున్నది. ఇప్పుడు 6 ప్రారంభించాము. మిగతావాటిని ప్రారంభిస్తాము. గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని గూర్చి కూడా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

విద్యార్థుల హాస్టళ్ళలో బయటివాళ్ళు ఉండుట

173 —

* 2853 — శ్రీమతి వై.సీతాదేవి (ముదినేపల్లి) శ్రీ ఎం.విజయపాల్ రెడ్డి (నారాయణ్‌ఖేడ్) :- సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రభుత్వ మరియు ప్రయివేటు జూనియర్ డిగ్రీ కళాశాలల్లోను, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోను చదువుకుంటున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు 20 హాస్టళ్ళు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు 14 హాస్టళ్ళు జంటనగరాలలో ఉన్నవా;

(ఆ) అంబర్‌పేట, నింబోలి అడ్డ, మాదన్నపేట, వివేకానందనగర్, దిల్‌సుక్‌నగర్ హాస్టళ్ళలో వార్డెన్ల కుమ్మక్కుతో విద్యార్థులు కానివారు ఉంటూ విద్యార్థులకు అసౌకర్యం కలుగచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, హాస్టళ్ళ నుండి విద్యార్థేతరులను తొలగించుటకు, వారు హాస్టళ్ళలో ఉండుటకు అనుమతించిన వార్డెన్లపైన తీసుకొనదలచిన చర్యఏమి?

శ్రీ కె.శ్రీహరి :- (అ) హైదరాబాదు జిల్లాలో 17 షెడ్యూలు కులాల హాస్టళ్ళు ఉన్నాయి. వీటిలో బాలుర కోసం 11 హాస్టళ్ళు, బాలికల కోసం ఆ హాస్టళ్ళు నిర్వహించబడుతున్నాయి. ఈ హాస్టళ్లన్నీ హైదరాబాదులోని సాంఘిక సంక్షేమశాఖ డెప్యూటీ డైరెక్టరు నియంత్రణ క్రింద ఉన్నాయి. అంతేకాకుండా, షెడ్యూలు కులాల

వారి కోసం 10 కళాశాల హాస్టళ్ళు 4 ప్రదేశాలలో అంటే అంబర్‌పేట, ఎం.జె. మార్కెటు, ముసారాంబాగ్, భోలక్‌పూర్‌లలో నిర్వహించబడుతున్నాయి. వీటిలో అంబర్‌పేట, ఎం.జె.మార్కెటు, భోలక్‌పూర్‌లలోని హాస్టళ్ళు ప్రభుత్వ భవనాలలోను, మూసారాంబాగ్‌లోని హాస్టలు ప్రయివేటు భవనంలోను ఉన్నాయి.

(ఆ) అంబర్‌పేటలో షెడ్యూలు కులాల కళాశాల బాలుర హాస్టలు వుంది. భోలక్‌పూర్‌లో వున్న బాలికల హాస్టలులోని కొంతభాగం నింబోలిఅడ్డలో వుంది. మిగిలినవి వెనుకబడిన తరగతుల వారి హాస్టళ్ళు 30-9-96లోగా విద్యార్థుల నుండి బోనఫైడ్ స్టూడెంటు సర్టిఫికేట్లు అందవలసి వుంది.

(ఇ) "బోనఫైడ్ స్టూడెంటు సర్టిఫికేట్లు"ను సమర్పించవలసిందిగా విద్యార్థులందరిక నోటీసు జారిచేయడం జరిగింది. ఈ సర్టిఫికేట్లను సమర్పించేందుకు గడువు తేది అయిన 30-9-96 తేది తరువాత విద్యార్థులు కాని వారిని ఖాళీ చేయించేందుకు చర్య తీసుకోవడం జరుగుంది. అధ్యక్షా, చి ప్రశ్నలో హాస్టల్స్‌లో విద్యార్థులు కాని వారుంటున్నారన్న విషయం చెప్పారు. అటువంటి వారిని తీసివేసేందుకు ప్రయత్నిస్తున్నాము. అందుకోసం విద్యార్థుల నుంచి, కాలేజీల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్స్‌ను కోరుతున్నాము. అలాగే హాస్టల్స్‌నుండి ఐడెంటిటి కార్డులను యిస్తున్నాము.

శ్రీ సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) :- అధ్యక్షా, నింబోలిఅడ్డలో ఒక బాయిస్ హాస్టలు వుంది. మొన్న ఆదివారం నేను అక్కడకి వెళ్లాను. అక్కడ చాలా సంవత్సరాల నుంచి కనీస సౌకర్యాలు కూడా లేకుండా విద్యార్థులు జీవిస్తున్నారు. వారి నుండి మీకు ఫిర్యాదులు వచ్చాయా? వారికి త్రాగడానికి నీరులేదు. విద్యార్థులు ఈ విషయమై ఎన్నో రిప్రజెంటేషన్స్ యిచ్చారు. నేను అధికారులకు చెప్పడం జరిగింది. మంత్రిగారు ఈ విషయమై వెంటనే తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.శ్రీహరి :- వాస్తవానికి కాలేజీ హాస్టల్స్ సిస్టం అన్నది బాలురకు, బాలికలకు గతంలో వుండేది. ప్రస్తుతం దానిని రద్దు చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ భవనాలను ఉపయోగించుకుంటూ, విద్యార్థుల మేనేజ్డ్ హాస్టల్స్‌గా మార్చడం జరిగింది. కనుక ఆ భవనాల రిపేర్స్‌కు, స్టాఫ్‌కు, తదితరాలకు ప్రభుత్వ వరంగా ఎటువంటి ఎలకేషన్ యివ్వడం లేదు. విద్యార్థులకు మాత్రం వసతి తదితరాల కొరకు ప్రభుత్వం 200 రూపాయలను చెల్లించడం జరుగుతోంది. విద్యార్థులే కొంత మంది కలసి యిలా ఒక మెస్‌ను ఏర్పాటు చేసుకునే విధంగా కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి. హైదరాబాద్‌లో మాత్రం కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఒక వార్డెనును, కొంత స్టాఫ్‌ను, ఇన్‌స్ట్రక్చర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రెండు లక్షల రూపాయలకు పైగా విద్యుత్ ఛార్జీలు కట్టలేదని అక్కడ కరెంటును డిస్కనెక్టు చేయడం జరిగితే, వెంటనే మేము బిల్లు చెల్లించి తిరిగి కనెక్షను యిప్పించడం జరిగింది. మీరు చెప్పిన సమస్యలు గూర్చి పరిశీలిస్తాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :- అధ్యక్షా, మండల హెడ్ క్వార్టర్స్‌లో ఎస్.సి. బాలికల వసతి గృహాలు ప్రహరీ గోడలు పడిపోయి అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ఎన్నో సార్లు దీనిని అధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగింది.

(అంతరాయం)

సరూర్‌నగర్‌లోని పెద్దచెరువు చుట్టూ ఆక్రమణలు

174 —

* 2629 — సర్వశ్రీ సి.కృష్ణయాదవ్, జి.విజయరామారావు (గజ్వేల్), కె.సదాశివరెడ్డి (సంగారెడ్డి) :- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్‌లోగల పెద్ద చెరువు తొలుత 100 హెక్టార్ల విస్తీర్ణమును కలిగియున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అక్రమణలవల్లను సింగరేణికాలనీ మొదలగునటువంటి కాలనీలు వెలుస్తున్నం దవల్లను దాని పరిమాణం 40 ఎకరాలకు తగ్గిపోయినదా;

(ఇ) చెరువులో నీటిమట్టం తగ్గిపోయిన కారణంగా మత్స్యకారులకు, అక్రమణచేసిన కాలనీ వాసులకు మధ్య ఏదైనా వివాదం ఏర్పడినదా;

(ఈ) మురుగు నీరు చెరువులో కూడుకుంటూ కాలుష్యాన్ని కలుగచేస్తూ, చేప లను నాశనం చేస్తున్నదా?

రెవెన్యూ, పునరావాస శాఖామంత్రి (శ్రీ టి.దేవేందర్‌గౌడ్):

అ. లేదండి. రెవిన్యూ రికార్డులననుసరించి, సరూర్‌నగర్‌లోని పెదచెరవు క్రింద హైదరాబాదు జిల్లా, చార్మినారు మండలం, హైదాబాద్ గ్రామం సర్వేనెం. 62లో, 62 ఎకరాలు 10 గుంటల చెరవు గర్భం భూమివుంది. అయితే, చెరవుగట్టు రంగా రెడ్డిజిల్లా, సరూర్‌నగర్ మండలం, గడ్డిఅన్నారం గ్రామంలో వున్నది.

ఆ. లేదండి.

(ఇ) అవునండి. మత్స్య పరిశ్రమలశాఖ 1992-93 సంవత్సరం వరకు చేపలు పట్టడానికి ఈ చెరువును కౌలుకిస్తూ ఉండేది. అటుపిమ్మట కౌలును పొడింగచడం జరుగలేదు. చెరువునుండి నీటిని వదలివేయవద్దని మత్స్యకారులు ఆందోళన జరుపు తుండగా, ఈ చెరువు తీరప్రాంతంలోని కాలనీలు అంటే సింగరేణి కాలనీ, తపోవన్ కాలనీ, గ్రీన్‌పార్క్ కాలనీలలోని కాలనీవాసులు వర్షాకాలంలో తమఇళ్లు ముంపుకు గురవుతున్నాయని, చెరువు నీటిమట్టాన్ని తగ్గించవలసిందిగా ఆందోళన చేస్తున్నారు. సరూర్‌నగర్ చెరువునుండి నీరు బయటకు వెళ్లిపోకుండా మత్స్యకారులు చెత్తచెదారాన్ని కువ్వలుగా పోస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీవాసులు చెరువులోని నీటిని వదలివేస్తూ తమ జీవనోపాధిని హరిస్తున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

(ఈ) అవునండి. సంతోష్‌నగర్ కాలని, మిధానికాలని, చంపాపేట్ గ్రామాలనుండి డ్రైనేజినీరు ఈ చెరువులోనికి వచ్చి చేరుతున్నది. అందుచేత, చెరువులోని నీరు కలుషితమై చేపలపెంపకానికి అవరోధం కలుగుతున్నది. నివాస గృహాలను, చెరువులోని

చేపలను పరిరక్షించడానికి వీలుగా సరూర్‌నగర్ చెరువులోకి డ్రైనేజీలు వచ్చిచేర కుండా డ్రైనేజీ పీటిని మళ్లించడానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు హైదరాబాదు మున్సిపలు కార్పొరేషను స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు.

9.00 ఉ. శ్రీ సి.కృష్ణయాదవ్ :- అధ్యక్షా, సరూర్‌నగర్ చెరువు అన్నది చాలా పెద్ద చెరువు. అందులో వున్న భూములను ఎవరైనా కబ్జాచేశారా? కబ్జాదారులు ప్లాట్స్ చేశారా? మరి వారికి వివిధంగా పర్మిషను ఇచ్చారు? ఇండ్లు కట్టుకునేందుకు ఎలా పర్మిషను యిచ్చారు? మొన్న వర్షానికి అక్కడి ఇండ్లు మునిగి పోయాయి. అక్కడ కబ్జా చేయబడిన ప్రభుత్వ భూమి ఎంత వుంది? ప్రభుత్వం దానిపై ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఫిషర్‌మెన్‌కు పర్మిషను ఇచ్చారా? అక్కడ చెరువులో చేపలు పట్టుకుని జీవించే వారున్నారు. మరి యిలా ఇళ్లు కట్టుకునేందుకు మీరు ఎలా పర్మిషను యిస్తున్నారు? లేక ప్రభుత్వాధికారులతో కుమ్మక్కయి చేస్తున్నారా? వారిపై మీరు ఏమి చర్యలు చేపడుతారు?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, మొన్న వర్షాలు వచ్చినప్పుడు నేను ఆ చెరువును చూసాను. అందులో 62 ఎకరాల ల్యాండు వుంది. అది పెద్ద ట్యాంకు. గతంలో అక్కడ కొన్ని పర్మిషన్లు యిచ్చిన మాట వాస్తవం. కొంత మంది ఇళ్లు కూడా కట్టుకున్నారు. ఈ విషయంలో మత్స్యకార్మికులకు, కాలనీ వాసులకు తగాదా వీర్పడి హైకోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టువారు అక్కడ వున్న పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, చెరువును పరిరక్షించాలని ఒక కమిటీని వీర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ విచారణ జరిపి యిచ్చిన నమాచారం ప్రకారం నాలుగు నెలల్లోగా కేసు నిర్ధారణ చేయడం జరుగుతుంది. అందుకుగాను రంగారెడ్డి కలెక్టరుగారు, హైదరాబాదు కలెక్టరుగారు ఈ విషయంలో కోవరేట్ చేసి ఆ చెరువును పరిరక్షించవలసి వుంది. అందుకొరకు తగు చర్యలు చేపట్టబడుతున్నాయి.

డా.జి.విజయరామారావు :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అన్యాక్రాంత భూముల గూర్చి స్పష్టమైన సమాధానం లేదు. ఇందులో చెరువు గర్భంలో వున్న భూమి ఎక్స్‌టెంట్ ఎంతన్నది చెప్పారు. చెరువులో వున్న భూమి ఎంత? సరూర్‌నగర్ మండలంలో వున్న భూమి ఎంత ఎన్‌క్రోచ్ చేశారన్న వివరాలు లేవు. కానీ అక్కడ కాలనీలు వచ్చాయి. మొన్నటి వర్షానికి కాలనీలు మునిగిపోయాయి. మంత్రిగారు ఎన్‌క్రోచ్ చేసిన భూముల గూర్చి స్పష్టమైన సమాధానం యివ్వలేదు. దయచేసి సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అక్కడ 62 ఎకరాల భూమి కంప్లీట్‌గా వుంది. ఇక్కడ భూమి ఏది కూడా కబ్జాలో లేదు. ఎటువంటి కన్‌స్ట్రక్షన్స్ లేవు. టోటల్ వాటర్ వుంది. కాలనీలన్నీ ప్రైవేట్ ల్యాండ్స్‌లో వున్నాయి. ఆ ఇళ్లన్నీ మొన్నటి వర్షాలకు మునిగిపోయాయి. ఇక్కడి భూముల విషయంలో కాలనీవాసులకు, మత్స్యకారులకు తగాదా రావడంతో కోర్టులో కేసు జరుగుతున్నది. కోర్టువారు ఇ.టి.పి.ఆర్.ఐ వారిని ఈ చెరువును వివిధంగా ప్రొటెక్టు చేయాలన్న విషయంలో అక్కడి పరిస్థితులను సమీక్షించి రిపోర్టు యివ్వవ లసిందిగా అడిగారు. వారు హైకోర్టుకు రిపోర్టు సబ్మిట్ చేస్తారు. అప్పుడు వారు

చెప్పినట్లుగా చెరువును వివిధంగా ప్రొటెక్టు చేయాలన్న విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- 62 ఎకరాల 10 గుంటల భూమి అలాగే వుందని మంత్రిగారు చెపుతున్నారు. మరి ఆ విషయంలో మీరు ఎప్పుడు సర్వే చేశారు? ఊరికే యిక్కడ వ్రాయబడిన దానిని బట్టి అంత భూమి వుందని చెపుతున్నారు. రికార్డుల మేరకు చెప్పడం కాదు. మీరు రికార్డు ఎప్పుడు వేశారు? అందులో ఎంత భూమి ఆక్రమించబడింది? ఈ చెరువులోకి మురికినీరు చేరకుండా వుంటే హైదరాబాదు నగరంలో యిది చక్కటి సరస్సుగా ఏర్పడుతుంది. ఇప్పుడు అక్కడ స్వచ్ఛమైన నీరు వుండేలా ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మన హైదరాబాదు చుట్టుప్రక్కల 170 లేక్స్ వున్నాయి. ఈ మధ్యకాలంలో వాటిని అన్యాక్రాంతం చేస్తున్నారు. వాటిని స్టాప్ చేయాలన్న ఉద్దేశ్యంతో 4 రోజుల క్రితం కలెక్టరు, రంగారెడ్డి జిల్లా మా సెక్రటరీగారు నేను మీటింగు పెట్టుకోవడం జరిగింది. మొత్తం ల్యాండు గూర్చి సర్వే చేసి, బౌండరీలు కట్టుకునేందుకు కావాలంటే డబ్బు రిలీజ్ చేసేందుకు ఒక నిర్ణయం చేయడం జరిగింది. అక్కడ చెరువు వై ప్రాంతం వాసులు నీరు చెరువులోకి వదలాలనీ, క్రింద ప్రాంతాలవారు రాకుండా ఆపాలనీ తగాదా వడుతున్నారు. ఈ కేసు హైకోర్టులో వుంది. అది సమగ్ర పరిశీలనకు ఒక కమిటీని వేసింది. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత తగు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది. వెంటనే సర్వే చేయిస్తాము.

శ్రీ ఎం.రంగారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, నదూర్‌నగర్ చెరువు గూర్చి 3వ తేదీ నుంచి పేపర్లలో వార్తలు వేస్తున్నారు. అక్కడ వున్న 38 కాలనీలు పూర్తిగా జలమయం అయిపోయాయి. అక్కడి పరిస్థితులు అస్తవ్యస్తంగా వున్నాయి. దిల్‌షుక్‌నగర్‌లో వున్న వేలాది మంది భక్తులచే సేవింవబడుతున్న సాయిబాబా గుడి కూడా మునిగి, నేషనల్ హైవే అంతా (విజయవాడ నేషనల్ హైవే) అస్తవ్యస్థంగా తయారైంది. ఈ విషయం తమ దృష్టికి ఎందుకుతెచ్చాము అంటే మీరన్నట్లుగా అక్కడ వున్న భూమి ప్రభుత్వ రికార్డులలోనే లేదు. అన్యాక్రాంతం చేసుకోబడింది. 3, 4 సంవత్సరాల క్రితమే అది కబ్జాచేయడం వాస్తవం. రెవిన్యూ మంత్రిగారన్నట్లుగా అక్కడ భూమిని సర్వేచేసి ఫెన్సింగ్ చేసినట్లయితే కనీసం తిరిగి అది కబ్జాకాకుండా వుంటుంది. ఈ చెరువు క్రింద భూముల కాలనీల వారు నీరు వదల వద్దనీ, పైన కాలనీల వారు నీరు వదలాలని తగాదాలు వడుతున్నారు. గతంలో అక్కడ భూమిని కబ్జా చేసుకుని ఇల్లీగల్‌గా ఇండ్లు కట్టుకున్నారు. ఈలోపు దాదాపు 40 కాలనీల పరిస్థితులు అస్తవ్యస్థంగా వున్నాయి. వెంటనే అక్కడి పరిస్థితులను సమీక్షించి కబ్జాదారులను రక్షిస్తారా? లేదా కాలనీవాసులను రక్షిస్తారా? వెంటనే ఒక నిర్ణయం తీసుకుని అవసరం అయితే కబ్జాదారులను ప్రక్కకు మార్చి వారికి ఉండేందుకు అవకాశం యిచ్చి మిగతా కాలనీలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది. 9.10 ఉ. వెంటనే చర్యలు తీసుకోవాలి. చేవల వెంవకందార్లకు ఇబ్బందికరంగా కూడా ఉంది. హైకోర్టులో

ఉన్నటువంటి మ్యాటర్స్ ఏమైనా ఉంటే మంత్రిగారు పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఈ 62 ఎకరాల శిఖం ల్యాండ్‌లో ఎంక్రోచ్‌మెంట్స్ లేవని సమాచారం ఉంది. ఆ చెరువులో పూర్తిగా నీరు ఉంది కాబట్టి అదిపోయిన తరువాత డీమార్కేషన్ చేస్తే గానీ మనకు తెలియదు. నేను అక్కడికి వెళ్లి చూసి వచ్చాను. ఒక ఇల్లు సగం వరకు మునిగిపోయి ఉంది. వారు ఆ బౌండరీలోకి వెళ్లి కట్టుకొన్నట్లు నాకు అనుమానంగానే ఉంది. అక్కడ సర్వే చేయించి తప్పక ఫెన్సింగ్ చేయిస్తాను. టోటల్‌గా చెరువుకి వైన ఉన్న కాలనీలను రక్షిస్తారా? ఏమి చేస్తారని గౌరవ సభ్యులు నన్ను అడిగారు. ఈ విషయం హైకోర్టులో ఉంది. నీటి లెవల్ (+) 94 వరకు ఉంచితే చెరువు వైన ఉన్న కాలనీలలోకి నీరు వస్తోందని అంటున్నారు. తగ్గించాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని హైకోర్టు స్టే ఇచ్చి నిలుపుదల చేసింది. వారు (హైకోర్టు) కూడా ఇ.టి.పి.ఆర్.ఐ. అనే స్వచ్ఛంద సంస్థకి ఈ విషయాన్ని పరిశీలించమని ఎన్‌ట్రస్ట్ చేశారు. దీనిని టోటల్‌గా ఎట్లా ప్రొటెక్ట్ చేయాలి. వాటర్ లెవల్ తగ్గించాల్సిన అవసరం ఉందా? లేదా? ఏవిధంగా మేన్‌టేన్ చేయాలని హైకోర్టు మాకు ఆర్డర్స్ ఇచ్చింది. ఈ అంశం అక్కడ ఉంది కనుక దీనిపైన మనం ఇక్కడ నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. అందుకని నాలుగు రోజులు ఆగుదాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, ఇది కాలనీవాసులకు, మత్స్యకారులకు మధ్య ఉన్న తగాదా. మత్స్యకారులు చేపలు పట్టుకొంటూ వృత్తి సాగిస్తున్నారు. అందుకని ఈ కాలనీల వారికి వేరే స్థలం చూపించి అక్కడ నుంచి వారిని పంపించాలి. వేరు వేరు కాలనీల నుంచి వస్తున్న డ్రేయినేజీ నీరు ఆ చెరువులో కలుస్తోంది. ఆ చెరువులో చేపలు పట్టుకోవడానికి అవకాశాలు తగ్గుతున్నాయి. కాబట్టి డ్రెయినేజ్‌ని సపరేట్ చేయమని కలెక్టరుగారు వ్రాశారు. హైకోర్టుకి భూమికి సంబంధం లేదు. కాలనీవాసులను అక్కడ నుంచి తరలించి ఈ చెరువును కాపాడితే మత్స్యకారుల బ్రతుకులు బాగుపడతాయి. చెరువుని కాపాడడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, మంత్రిగారి వద్దకు ఈ మత్స్యకారులను నేను తీసుకువెళ్లి ఒక రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ చెరువులోకి నీరు వచ్చిననప్పుడల్లా అధికారులు వచ్చి నీరు తీసివేయడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఆ కాలనీల వారు వచ్చి నీరు వదలి వెడుతున్నారు. కాబట్టి వెంటనే ఈ చెరువుకి బౌండరీ ఫిక్స్ ఆప్ చేయాలి. ఆ చెరువుని ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి. మంత్రిగారు సమాధానం చెపుతూ 170 చెరువుల వరకు వివాదాస్పదంగా వున్నాయని చెప్పారు. అధ్యక్షా, చెరువులకు సంబంధించి పర్యావరణ సంరక్షణ కోసం కొంత మంది పైటిస్టులు హైకోర్టుకి వెళ్లారు. జంటనగరాలలో ఉన్న చెరువుల రక్షణ బాధ్యతను ఆ పైటిస్టులు స్వీకరించి రిట్ పిటీషన్ వేశారు. ఏది ఏమైనప్పటికి జంటనగరాలలో ఉన్న చెరువులకు సంబంధించి ఒక కమిటీ వేసి వాటిని పరిరక్షించే ప్రయత్నం చేయాలి. హౌజ్ కమిటీ వేయడం వల్ల ప్రభుత్వానికి డబ్బు ఖర్చౌతుందని

మీరు అనుకోవచ్చు. కమిటీ సభ్యులకు టి.ఎ., డి.ఎ.లు లేకుండా, చెరువులను రక్షించడానికి, బాధ్యతను స్వీకరించడానికి అవకాశాన్ని కల్పించండి. ఈ ప్రశ్న వేసి నటువంటి కృష్ణయాదవ్, విప్ గారి నేతృత్వంలో కమిటీ వేయండి. మియాపూర్, బొల్లారం తదితర భూముల విషయం హౌస్ కమిటీ వేశారు. చాలా సమర్థవం తంగా ఈనాడు కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని ఎంక్రోచర్స్ నుంచి స్వాధీనపరచుకోవడానికి కమిటీ సభ్యులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. జంటనగ రాలలోని చెరువులు మాయమై పోతున్నాయి. కాబట్టి మీరు కమిటీ వేయండి. ఎక్స్‌టెండీచర్‌ని రిస్ట్రిక్ట్ చేయండి. పర్యావరణాన్ని రక్షించుకొందాము. ఈ చర్చ ఫలితంగానైనా మిగతా చెరువులను పర్యావరణాన్ని రక్షించుకోగలిగే అవకాశం మాకు కల్గించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి :- అధ్యక్షా, నేను 1993-94లో హుడా ఛైర్మన్‌గా ఉన్న ప్పుడు హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి జంటనగరాల చుట్టు ప్రక్కల ఉన్నటువంటి చెరువుల గురించి చర్చించడం జరి గింది. ఆ సందర్భంలో 110 చెరువులు, కుంటలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలిపాయి. దురాక్రమణకు గురైన మీర్ అలాం లేక్ గురించి కూడా సూచన చేయడం జరిగింది. చెరువులు, కుంటలను ఆక్రమించి లే అవుట్‌లు తయారు చేస్తు న్నందువల్ల గ్రౌన్డ్‌వాటర్ తగ్గిపోతోంది. చెరువులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేను రెవిన్యూ శాఖ మంత్రి గారికి మనవి చేసేదేమంటే హుడా వారి దగ్గర 'ఇండో-డచ్' ప్రోగ్రాంకి సంబంధించిన ప్రాజక్టు నివేదికలు ఉన్నాయి. ఆ ప్రోగ్రాం ప్రకారం చెట్లు నాటి పర్యావరణాలు కాపాడడానికి చర్యలు తీసుకొన్నారు. ఈ ప్రాజెక్టుకి $7\frac{1}{2}$ కోట్ల రూపాయలు డచ్ ప్రభుత్వం ఇచ్చింది. $2\frac{1}{2}$ కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా పెట్టింది. కాబట్టి ఈ ప్రాజెక్టు రిపోర్టు తెప్పించుకొని చేయండని విజ్ఞప్తి చేస్తున్నాను. చెరువులు, కుంటలను కాపాడడానికి చర్యలు తీసుకొని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.కృష్ణయాదవ్ :- అధ్యక్షా, ఈ చెరువుకి సంబంధించిన 62 ఎకరాల భూమిలో ఏమైనా అక్రమ కట్టడాలు ఉంటే చర్యలు తీసుకొంటారా? ఈ సరూర్‌న గర్ చెరువుతోబాటు వేరే చెరువులకు కూడా బౌన్డరీలు ఫిక్స్ అప్ చేసి "ఈ భూమి ప్రభుత్వానికి సంబంధించింది" అనే బోర్డులు పెడితే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.రంగారెడ్డి :- అధ్యక్షా, సరూర్‌నగర్ చెరువు ప్రాంతములో మత్స్యకా రులు, కాలనీల వాళ్లు పోట్లాడుకొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ చెరువులో ఉన్న నీటి మట్టాన్ని 91 అడుగులకు మెయింటెయిన్ చేయిస్తే బాగుంటుంది. వాటర్ వెళ్లడానికి కూడా సమస్య ఉండదు. ఈ 91 అడుగుల లెవల్ మేన్‌టేన్ చేస్తే అటు కాలనీల వారికీ, ఇటు చేపలు పట్టే వారికి ఇబ్బంది ఉండదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.రామస్వామి :- అధ్యక్షా, ఈ సరూర్‌నగర్ చెరువుకి పెద్ద పేరు ఉంది. చెరువు క్రింద వ్యవసాయానికి సంబంధించిన భూములు ఉన్నాయి. ఈ చెరువు నీటి మట్టం వల్ల ప్రతి సంవత్సరం రెండు పంటలకు నీరు సప్లయి చేసేవారు. చెరువుని

ఇంతవరకు ఎవరూ ఆక్రమించడానికి సాహసించలేదు. ఈ మధ్య కాలంలో భూకబ్జా దారులకు ప్రభుత్వ అధికారుల, మరియు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :- మీరు కానీయండి.

9.20 ఉ. శ్రీ పి.రామస్వామి :- ఈ కబ్జాచేసుకుని అమ్మిన వారు ఎవరు? ఇళ్లు కట్టుకొన్న వారు అమాయకులు వారి గతి ఏమి కాను? అమ్మినవాళ్లు ఎవరు? కొన్న వాళ్లు ఎవరు? వాళ్లకి ఏ పరిష్కారం చేస్తారు? మంత్రిగారు ఒక్క విషయం కూడా చెప్పకుండా బౌండరీస్ ఫిక్స్ చేసుకొంటాము, సర్వే చేసుకొంటాము అని చెప్పడం మంచిది కాదు. వాళ్లు అందరూ ఇళ్లు కట్టించుకొన్నారు. ఎవరైతే అమ్మినారో వాళ్లను ప్రాసిక్యూట్ చేసి కొన్న వాళ్లకు డబ్బులు అయినా ఇప్పించండి, లేకపోతే వేరే ల్యాండు ఇప్పించండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, 62 ఎకరాలలో ఏమైనా స్ట్రక్చర్లు ఉంటే ఖచ్చితంగా దానిని తొలగించి వేస్తాము. దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. బౌండరీస్ ఖచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. 91 లెవెల్ మెయిన్‌టైన్ చేయమని చెప్పి 1989 లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. దాని పైన హైకోర్టు వెళ్లడం జరిగింది. ఆ వ్యవహారం హైకోర్టులో ఉందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. శ్రీ కోదండరెడ్డిగారు, శ్రీ విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ మిగతా ప్రాంతాల గురించి కూడా ప్రస్తావన చేశారు. గౌరవ సభ్యులు చెప్పింది చాలా అందోళన కలుగచేస్తున్నటువంటి విషయం. చుట్టు ప్రక్కల ఉన్నటువంటి లేక్సు అన్నీ కబ్జా అవుతున్నాయని చెప్పారు. హౌస్ కమిటీకి కాకుండా నేను హుడా ఆఫీసర్స్‌ను, రెవెన్యూ ఆఫీసర్స్‌ను, కలెక్టరును పార్టీ తరువున ఒక్కొక్క ప్రతినిధిని పిలిపించి చర్చించిన తరువాత మనం ఏమి చేస్తే బాగుంటుందనేది ఆలోచన చేద్దాము. మనం ఒకసారి చూద్దాము అంటే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెరువులను కాపాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉన్నది. దానికి కావలసిన చట్టవరమైన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వాటి అన్నిటిని సర్వే చేయించి కొంత డబ్బు అయినా ఇచ్చి వాటిని ప్రొటక్టు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పోలీసుస్టేషన్ల ఏర్పాటు

175 —

*3123 — శ్రీ కె.రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం) :- హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎం.పి.లు, ఎం.ఎల్.ఎ.ల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో రాష్ట్రంలో 200 పోలీసుస్టేషన్లను నిర్మించనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ప్రతిపాదన ఎప్పుడు కార్యరూపం దాల్చనున్నది?

హోంశాఖ మంత్రి శ్రీ ఎ.మాధవరెడ్డి :- (అ) అవునండి.

(ఆ) 183 మండల పోలీసు స్టేషను భవనాల విషయంలో టెండర్లను పిలవడం జరిగింది. వాటిలో 9 పోలీసు స్టేషను భవన నిర్మాణపనులను ఇప్పటికే ప్రారంభించడమయింది.

శ్రీ కె.రాంభూపాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఎంఎల్ఎ, ఎం.పి. గ్రాంట్ల క్రింద పోలీసుస్టేషన్ భవనాలకి ఒక లక్ష, రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. డిపార్టుమెంటు వాళ్లు మొత్తం డబ్బులు ఇస్తేకాని మేము పోలీసుస్టేషన్ నిర్మాణం చేయడానికి వీలులేదని చెప్పడం జరిగింది. ఎంఎల్ఎకి ఇచ్చేది 30 లక్షల రూపాయలు దాంట్లో పోలీస్‌స్టేషన్సుకు డబ్బులు ఇస్తే ఎంఎల్ఎ అభివృద్ధి పనులకు నిధులను కేటాయించడం ఏవిధంగా సాధ్యమో మీరు ఆలోచించవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 1475 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. అందులో కేవలం ప్రభుత్వం కట్టించిన బిల్డింగ్సు 397 ఉన్నాయి. గవర్నమెంటు బిల్డింగ్సు, ఓల్డు బిల్డింగ్స్ 393 ఉన్నాయి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్సుకు సంబంధించి 363 ఉన్నాయి. డి.ఎస్.పి. కార్యాలయాలకు 139 బిల్డింగ్సు ఉన్నాయి. పోలీస్‌స్టేషన్సుకు బిల్డింగ్సు లేని సందర్భంలో నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి డబ్బులు ఇవ్వమని కోరితే గత సంవత్సరం 183 మంది శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు దయతో అంగీకరించారు. వాళ్లు కన్‌మెంట్ కూడా తెలియచేశారు. కొంత డబ్బు కూడా విడుదల చేయడం జరిగింది. టెండర్లు కూడా పిలిచాము, వర్క్ ప్రోగ్రస్‌లో ఉంది. గౌరవ సభ్యులు సహకరించినట్లయితే ఫేజ్‌డ్ మ్యానర్స్‌లో ఈ మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా అన్నీ పోలీసుస్టేషన్సుకు బిల్డింగ్స్ కట్టించుకోడానికి అవకాశాలు ఉంటాయి. అందువల్ల ప్రతి సంవత్సరం కూడా రెండులక్షల రూపాయాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈ పోలీసు స్టేషన్సు అన్నిటికి కూడా ఒకే రకమైన డిజైన్ పెట్టాలి. ఇండికేషన్ ఇవ్వకముందే టెండర్లు పిలిచారు. టెండర్లో పార్టిసిపేటు చేసినవారు మీరు ఇండికేషన్ ఇచ్చి తీరాలని ఒత్తిడి చేస్తున్నారు. అది సమంజసం కాదు.

శ్రీ ఎ.మాధవరెడ్డి :- అధ్యక్షా, ఎవరైతే కన్‌సెంటు లెటర్సు ఇచ్చారో వీలే కావడానికి వీలులేదని ఆలోచనతోటే టెండర్స్‌ను కాల్‌ఫర్డ్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ భవనాలు పూర్తి కావాలంటే 4, 5 లక్షల రూపాయలు కావాలి. నక్సలైట్సు ఏరియాలో నక్సలైట్సుకు భయపడి పోలీస్ స్టేషన్సుకు భవనాలు కిరాయికి ఇచ్చే వాళ్లు కూడా లేరు. రెండు లక్షల రూపాయలతో పనితి కల్పించుకోవచ్చునని దానిని ఎక్సెప్షన్షన్ చేసుకోవచ్చునని ఆలోచనతోటి ఎవరైతే కన్‌సెంటు ఇచ్చారో అక్కడ టెండర్లు పిలవడం జరిగింది. గౌరవ సభ్యులకు ప్లాన్‌తో సహా పంపించడం జరిగింది.

శ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ - పడమర) :- అధ్యక్షా, ఈ పోలీస్‌స్టేషన్సు చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. ఎంఎల్ఎ నిధుల నుంచి 0.5 లక్షల రూపాయలు ఇస్తున్నాము లోకల్‌గా కార్పొరేషన్, మున్సిపాలిటీలలో స్థలం ఇస్తామని అన్నప్పుడు కూడా ఇంకా లక్ష 50 వేల రూపాయలు డిపార్టుమెంటు భరించి వీర్పాటు

చేయడానికి కావలసినటువంటి చర్యలు తీసుకోవడానికి సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతున్నది. దీనిని నివారించడానికి కావలసినటువంటి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి :- అధ్యక్షా, పోలీస్‌స్టేషన్ బిల్డింగ్సుకు సంబంధించి ఇవాళ కన్‌సెంటు లెటరు ఇస్తే రేపే ఔండర్లు పిలవడానికి సిద్ధంగా ఉన్నాము. డబ్బులు తరువాత ఇచ్చినా వర్క్ స్టార్టు చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, నియోజకవర్గం అభివృద్ధి నిధుల క్రింద 1992-93 సంవత్సరంలో ఒక లక్ష రెండు లక్షలు, 4, 5 లక్షల రూపాయలతో బిల్డింగ్సు కట్టడం జరిగింది. కొన్ని బిల్డింగ్సు పూర్తి అయినాయి. పోయిన సంవత్సరం 2 లక్షల రూపాయలు అడిగారు, మేము రాసి ఇచ్చాము. పోలీస్‌స్టేషన్ పూర్తి చేయడానికి 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది ఆ 5 లక్షల రూపాయలు ఎంఎల్ఎ భరిస్తేనే పోలీస్ స్టేషన్ కడతాము లేకపోతే కట్టమని ఒక సర్క్యులర్ పంపించడం జరిగింది. దీని విషయంలో ప్రభుత్వం యొక్క విధానం ఏమిటి? వద్దతి ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం నియోజక వర్గం అభివృద్ధి నిధులు విడుదల చేస్తున్నారా? లేదా?

శ్రీ ఎ.మాధవరెడ్డి :- అధ్యక్షా, రెండు లక్షల రూపాయలతో బిల్డింగ్ కట్టించ డమే కాకుండా ఫర్దర్ ఎక్స్‌పాన్షన్ కోసం ప్రోవిజన్ కూడా పెట్టడం జరిగింది. మా దగ్గర నుంచి ఎలాంటి సర్క్యులర్ కూడా ఇవ్వలేదు. నేను పర్సనల్‌గా అందరికి లెటర్సు వ్రాశాను.

9-30 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి:- కానిస్టిట్యూయన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి వంగులూరు పోలీసు స్టేషన్‌కి నేనొక లక్ష, గరటయ్యగారు ఒక లక్ష ఇచ్చి కట్టమని తీర్మానం చేశాము. డబ్బు కూడా అడ్డస్టు చేశాము పోలీసు డిపార్ట్‌మెంట్‌కి. తరు వాత మాకు సర్క్యులర్ ఏమి పంపించారు అంటే రూ. 4 లక్షలు అవుతుంది. తక్కిన డబ్బు కూడా మంజూరు చేయవలసిందిగా అంటే మేము నాలుగు లక్షలు ఇవ్వవలేమంటే మేము కాన్సిల్ చేసుకున్నామనే మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వెరిఫై చేయండి. ఏదైనా ఉంటే సమాధానం చెప్పండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అటువంటిది ఎవరైనా ఆఫీసరు పంపి ఉంటే వీక్షన్ తీసు కుంటాను. ఎందుకంటే ఆ సర్క్యులర్ నాకు పంపిస్తే నేను వీక్షన్ తీసుకుంటాను.

మిస్టర్ స్పీకర్:- జిల్లాలో ఇచ్చి ఉండవచ్చు.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- పోలీసు స్టేషన్స్‌కు పైసలు అడిగారు, మేము ఇచ్చాము, కరక్టే. కాని అసలు పోలీసు స్టేషన్స్ కట్టడానికి మీ దగ్గర స్థలాలు ఉన్నాయా? ఎందుకొరకంటే నా నియోజకవర్గములో టుటౌన్ పోలీసు స్టేషన్ కడ తాను డబ్బు అంటే ఇంకా స్థలసేకరణే జరగలేదు. మరి ఆ డబ్బు వన్ ఇయర్‌లో లాప్స్ అయిపోయింది. ఇచ్చి వన్ ఇయర్ అయిపోయింది. స్థలం లేకుండా డబ్బు తీసుకొని ఎట్లాగ? ఎందుకంటే ఫస్ట్ స్థల సేకరణ చేయండి. స్థల సేకరణ లేని పోలీసు స్టేషన్స్ ఎన్ని ఉన్నాయి మీ దగ్గర?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చంద్రశేఖర్‌గారు చెప్పారు. పాధ్యమైనంతవరకు ఇందులో 20 శాతం ఎక్కడయితే ప్లేస్ ఉందో అక్కడే డబ్బులు తీసుకున్నాము. ఎక్కడయితే స్థలం లేదో దాని విషయములో గౌరవసభ్యులు కూడా సహకరించాలి. కలక్టర్‌తో ఎస్.పి. ఎప్పటికప్పుడు మాట్లాడుతూ స్థల సేకరణ కూడా చేస్తున్నారు. ఎక్కడో ఒకటి అరా అటువంటి సంఘటనలు తప్ప మిగతా వాటి అన్నిటి దగ్గర మొదలు పెడదామ.

శ్రీమతి నై.సీతాదేవి:- పోలీసు స్టేషన్స్‌కి కొండర్స్ మొత్తం ఇంతవరకు ఎన్ని సైనలైజ్ అయ్యాయి. వా దృష్టికి వచ్చినంతవరకు సిమెంటు, స్టీలు వరకు బయట కంటె కూడా డిపార్ట్‌మెంటల్‌గా ఎక్కువ ఛార్జి చేయడంవల్ల కంట్రాక్టర్స్ ఎవరు ముందుకు రావడం లేదని తెలిసింది. అది ఎంతవరకు వాస్తవం? బయట, లోపల డిఫరెన్స్ ఎంత ఉంది? ఎన్ని కొండర్స్ సైనలైజ్ అయ్యాయి? ఈ సారి కొండర్స్ పెట్టినా ఏది కన్‌ఫరమ్ అవలేదనే విషయం తెలిసింది. దయచేసి మంత్రివర్యులు చెప్పాలి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఇప్పటివరకు నేను చెప్పినట్లు 183 మంది గౌరవశాసన సభ్యులు కన్‌సెంట్ ఇచ్చారు. అందులో మాకు డబ్బు ఇంతవరకు ఒక కోటి రూపాయలు రిలీజ్ అయింది. కొండర్స్ 183 బిల్డింగ్స్‌కు పిలవడం జరిగింది. ఏది ఏమైనప్పటికి రేట్స్ విషయానికి వచ్చేటప్పటికి మిగతా డిపార్ట్‌మెంట్స్‌కి ఏ రేట్స్ ఉంటాయో ఈ డిపార్ట్‌మెంటుకీ అవే రేట్స్ ఉంటాయి. ముఖ్యంగా అందులో కన్‌సెంట్ తీసుకొని కొండర్స్ పిలిచాము. డబ్బులు ఈ మధ్య అడ్‌జస్ట్ కాలేదు. మిగతా డబ్బులు కూడా అడ్‌జస్ట్ చేస్తాము. డబ్బులు లేట్ అయినా పరే అడ్‌జస్ట్ కావడానికి మేము పని మొదలు పెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. డిపార్ట్‌మెంట్ ఆలస్యం ఉండదు. స్థల సేకరణ క్రింద మీరు ఇంకా 400 బిల్డింగ్స్ ఇస్తాము అంటే స్థల సేకరణ చేసుకోడానికి అందరిని రిక్వెస్ట్ చేసి చేస్తాము.

Mr. Speaker:- The following questions are postponed at the request of the Members:

Qn. No. 176 (831) Qn. No. 177 (2813) Qn. No. 178 (2640)

ఖమ్మం జిల్లాలోని అనువత్రులలో పడకల సంఖ్యను పెంచుట.

179-

*2571 - సర్వశ్రీ జి.విజయరామారావు, ఎన్. చంద్రమోహనరెడ్డి (పర్వేపల్లి), జి. వీరశివారెడ్డి (కమలాపురం):- వైద్య, ఆరోగ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 6.81 కోట్ల రూపాయల ఖర్చుతో ఖమ్మం, సత్తుపల్లి, పెనుబల్లి, కొత్త గూడెం, భద్రాచలంలలోని ఐదు అనువత్రులలోగల పడకల సంఖ్యను 360 నుండి 550

కు పెంచడంతో పాటుగా ఇతర నదుపాయాలను కల్పిస్తామని ప్రభుత్వం 1991లో ప్రకటించినదా;

(ఆ) అయినచో, ఈ విషయమై తీసుకున్న చర్యవీమి; పడకల సంఖ్యను ఇప్పటి వరకు పెంచకుండుటకు గల కారణములేవి?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు):- (అ) వై ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోనే ఉండింది. దరిమిలా, వీటిని పెకండరీ ఆసుపత్రులను మెరుగుపరచడంకోసం ప్రపంచబ్యాంకు సహాయక ప్రాజెక్టులో చేర్చడమయింది.

(ఆ) చర్యను ఇదివరకే ప్రారంభించడమయింది. భౌతికపరంగా స్థాయిని పెంచ డంకోసం ఈ పనులను ప్రపంచబ్యాంకు సహాయక ప్రాజెక్టు 2వ దశ, 4వ దశలలో చేర్చడం జరిగింది.

డాక్టర్ జి. విజయరామారావు:- ఖమ్మములో వైద్య విధానపరిషత్తు క్రింద ఉన్న ప్రధాన హాస్పిటల్‌కి సంబంధించిన ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు స్పష్టంగా లేదు. ఈ ప్రపంచ బ్యాంకు నుంచి దీనికి ఎంత ఖర్చు పెడుతున్నారు? 1991 నుండి ఈ మధ్య కాలంలో ఏమైనా ఖర్చు పెట్టడం జరిగిందా? ఇప్పుడు ఎంత ఖర్చుపెడుతు న్నారనే దానికి జవాబు స్పష్టముగా లేదు. అయితే ఖమ్మం హాస్పిటల్ కొరకు రూ. 4.4 కోట్లు ఎస్టిమేషన్‌తో 210 పడకల నుంచి 270 పడకలకు ప్రపోజల్ వచ్చింది. అట్లాగే సత్తుపల్లిలో రూ. 28 లక్షలతో 30 పడకల నుంచి 50 పడకలకు పెంచాలనే ప్రతిపాదన, అట్లాగే వెనుబల్లిలో 46 పడకల నుంచి 50 పడకలకు, భద్రాచలంలో 44 పడకల నుంచి 100 పడకలకు, కొత్తగూడెములో 30 మంది 100 పడకలకు ఈ ప్రపోజల్, దీనికి రూ. 6.80 కోట్లు ఖర్చవుతుంది. మొత్తం 500 పడకలు పెంచడానికి ప్రపోజల్. ఇందులో ప్రధానంగా ఎక్స్‌రే ప్లాంట్స్, లేబరేటరీలు, సర్జికల్ ఎక్విప్‌మెంటు ఇవి కూడా కలిసి ఉన్నాయా, లేదా అనేది వివరాలు కావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- ఖమ్మం ఆసుపత్రిని 2వ దశలో చేపట్టడం జరిగింది. దీని అంచనా రూ. 3,07,25,000. దీనిని 40 పడకలకి పెంచడం జరిగింది. అదేవిధంగా భద్రాచలంలో 44 పడకల నుంచి 100 పడకలకు చేయడం జరిగింది, అంటే 56 పడకలు పెంచడం జరిగింది. ఇది రూ. 1.64 కోట్లు. ఈ రెండూ కూడా ఖమ్మం, భద్రాచలం 2వ దశలో పనులు ప్రారంభించడం జరిగింది. 4 వ దశలో సత్తుపల్లిలో 30 పడకల నుంచి 50 పడకలకు పెంచడం, దానికి రూ. 28.24 లక్షలు కేటాయించడం జరిగింది. అదే విధంగా వెనుబల్లిలో 46 నుంచి 50 పడకలకు పెంచడానికి రు. 4.27 లక్షలు కేటాయించడం జరిగింది. కొత్తగూ డెంలో 30 నుంచి 100 పడకలకు చేయడానికి రు. 1,86,88,000 కేటాయించడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

నాగాయలంక మండలంలో దీవుల అభివృద్ధి

*2362 (ఇ) - సర్వశ్రీ ఎన్. రఘురాం (జగ్గయ్యపేట), ఎన్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), పి. చలపతిరావు (ఎలమంచిలి):- పశుసంవర్ధక, మత్స్యగారాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లాలోని నాగాయలంక మండలంలోగల ఎదురుమొండి, ఎలచెట్ల దిబ్బ దీవులను రూ.4.5 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర అభివృద్ధి చేయాలని 21-5-1988 తేదీన అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించినదా;

(ఆ) ఆ దీవులలో వ్యవసాయం, పశుసంవర్ధన, మత్స్యగారాల అభివృద్ధికై అది ఉద్దేశించబడినదా;

(ఇ) అయినచో, ఆ దీవులను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి (శ్రీ బి. వీరారెడ్డి):- (అ) అవునండి. (ఆ &ఇ) మత్స్య ఉద్యానవన సామాజిక అటవీ రంగముల క్రింద ప్రతిపాదనలు ప్రతిపాదించడం అయింది.

శ్రీ ఎన్. రఘురాం:- మంత్రిగారు చెపుతూ 21-5-1988న రూ. 4.5 కోట్లతో ఈ లంకలను సమగ్రంగా అభివృద్ధిపరచడానికి ప్రతిపాదించడం అయింది అన్నారు. చివరకు మాకు ఇచ్చినటువంటి దానిలో కేవలం 20 మంది లబ్దిదారులకు రొయ్యల పెంపకాన్ని చేపట్టి ప్రయోజనాన్ని చేకూర్చాము అంటున్నారు. ఎనిమిది సంవత్సరాల అనంతరం కూడా ప్రభుత్వం ఎందుకు దీనిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోలేదు? ఈ లంకల విస్తరణ ఎంత అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి.వీరారెడ్డి:- ఎన్‌సిడిసి రుణ సహాయముతో బీచ్ లాండింగ్ క్రాఫ్ట్స్, నాచుగుంట మత్స్య సహకార సంఘం వారికి రెండు బీచ్ లాండింగ్ క్రాఫ్ట్స్, ఎదురుమండి మత్స్య సహకార సంఘం వారికి మూడు బీచ్ లాండింగ్ క్రాఫ్ట్స్ మొత్తం 5 బీచ్ లాండింగ్ క్రాఫ్ట్స్ పంపిణీకై ప్రతిపాదించడం అయింది. రుణ సహాయం అందని కారణంచేత అమలుచేయలేదు. అయినప్పటికి అప్‌కాబ్ ద్వారా, ఐ.ఎమ్.ఎఫ్ రెండవ దశ పథకం ద్వారా రూ. 17.23 లక్షలతో 11 ఫైబర్ నావలు ఇంజన్, వలలతో ఇవ్వడం అయింది. ఇందులో నాచుగుంట సొసైటీకి 5, ఎదురుమండి సొసైటీ వారికి 6 నావలు పంపిణీ చేయడమయింది.

Mr. Speaker:- S.N.Q.No. 3597-P is postponed at the request of the Member.

హైదరబాద్‌లోని అమీర్‌పేట వద్ద హుడా వారిచే భూసేకరణ

180-A స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.3599-ఎన్. సర్వశ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి, కె. రాంభూపాల్‌రెడ్డి, పి.హెచ్. విద్యాసాగరరావు, కె. లక్ష్మీనారాయణ, పి. రామ స్వామి, డి. నాగేందర్. పురపాలక శాఖ మంత్రి:- దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగరా:

(అ) సమగ్ర జిల్లా వాణిజ్య సముదాయం నిర్మాణం కోసం హైదరబాద్‌లోని అమీర్‌పేట వద్ద సర్వే నెంబర్లు 26, 30, 41, 42, 43, 44 లలో 9.19 హెక్టార్ల మేరకు భూమిని సేకరించడానికి హుడా వారు తలపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సేకరణ ఏ దశలో ఉన్నది;

(ఇ) సేకరించిన భూమిని, దానిని ఏ ప్రయోజనం నిమిత్తం సేకరించారో అందు నిమిత్తం వినియోగించారా లేక ఇందుకు సంబంధించి ఏదైనా మార్పు ఉన్నదా?

శ్రీ టి. సీతారాం (అ, ఆ, ఇ) :- అధ్యక్ష, 1975లో జారీచేసిన హైదరబాదు డెవలప్‌మెంట్ ప్లాన్‌లో వాణిజ్య కేంద్రము అభివృద్ధి చేయుటకుగాను అమీర్‌పేట గుర్తింపబడింది. 4-8-1978న 38.06 ఎకరాల భూమిని సేకరించుటకు నోటిఫికేషన్ జారీ చేయబడడం అయింది. ఇందులో సర్వే నెంబర్స్ 26, 30, 41, 42, 43, 44లకు చెందిన భూములు కూడా ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తరువులో జి.వో. నెం. 42, తేదీ 10-1-79ని అనుసరించి రోడ్లు, భవనాల శాఖ గాయత్రి సహకార సంస్థకు చెందిన 8.17 ఎకరాలను భూసేకరణ నుండి తొలగించడం అయింది. అందువలన 29.29 ఎకరాలకు మాత్రమే డ్రాఫ్ట్ డిక్లరేషన్ 15-2-1979న ప్రకటించడమయింది. 22.31 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొవడం జరిగింది. అయితే మిగిలిన 6.38 ఎకరాల భూమిని రిట్ పిటీషన్ నెంబరు 5538/81లో 3-8-81న హైకోర్టు తాత్కాలిక ఉత్తరువుల ప్రకారం స్వాధీనం చేసుకొనుట జరగలేదు. 9.40 ఉ. ఈ రిట్ పిటీషన్‌ను అమీర్‌అలీఖాన్, ఇతరులు ఫైల్ చేశారు. సర్వే నెంబర్లు 26/1, 26/2, 26/3, 30/1, 30/2, 41 లలో 6 ఎకరాల 38 సెంట్లను వశంచేసుకోవడం జరిగింది. ఈ పిటీషనర్ల వాదం ఏమిటంటే నోటిఫికేషన్‌ను సంబంధిత ప్రాంతాలలో ప్రకటించలేదు కాబట్టి ఈ నోటిఫికేషన్ చెల్లదనేది, ఈ కారణంపై మరో 3 రిట్ పిటిషన్లను కూడా ఫైల్ చేయడం జరిగింది. అవి -

(1) డి. సాయిరెడ్డి మరియు ఇతరులు ఫైల్ చేసిన రిట్ పిటీషన్ నెం.5563/81, ఇది సర్వే నెంబర్లు 42, 43 మరియు 44లలో 2 ఎకరాల 16 సెంట్లకు సంబంధించింది.

(2) వి. సోమేశ్వరరావు, రిట్ పిటీషన్ నెం. 5644/81. ఇది సర్వే నెంబర్లు 3 మరియు 5 లలో 3 ఎకరాల 1 సెంటుకు సంబంధించింది.

(3) సన్‌రైజ్ సహకారసంస్థ ఫైల్ చేసిన రిట్ పిటీషన్ నెం. 5722/81 సర్వే నెంబర్లు 11, 13, 14, 15, 16, 247, 235, 236 మరియు 343 లలో 7

ఎకరాల 15 సెంట్లకు సంబంధించినది. ఈ రిట్ పిటీషనర్ల వాదనతో హైకోర్టు ఏకీభవించింది. అందువల్ల హూడా సుప్రీం కోర్టులో అప్పీలు ఫైల్ చేసింది, సి.ఎ. 5839/83, తేదీ 3-9-85, లో సుప్రీం కోర్టు అప్పీలును త్రోసిపుచ్చింది..

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన ఆన్సర్‌ను చదువుతున్నారా? ఏ ఆన్సర్ చదువుతున్నారు?

శ్రీ టి.సీతారాం:- నా దగ్గర వున్న సమాచారాన్నంతా యధావిధిగా చదువుతున్నాను...

మిస్టర్ స్పీకర్:- ముందు ఉన్న ఆన్సర్ చదవాలి, తరువాత వారు అడిగిన వాటికి సమాధానం చెప్పాలి..

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, చట్టం, కోర్టులు అన్న మాట కాకుండా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిష్కారం చేయాలి. 1977 లో హూడావారు 38 ఎకరాల భూమిని ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్‌కోసం తీసుకొన్న మాట వాస్తవమేనని మంత్రిగారు సమాధానంలో తెలిపారు. మేము అడిగేది ఒక్కటే, మీరు 38 ఎకరాలు తీసుకొన్నారు కదా, అందులో ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టారా? మంత్రిగారు 9 ఎకరాలకే నోటిఫికేషన్ ఇచ్చామంటున్నారు. 38 ఎకరాలు ఏమైందో దాని సంగతి చెప్పకుండా 9 ఎకరాల సంగతి మాత్రమే చెపుతున్నారు. మిగతా భూమి సంగతి వారు చెప్పకపోతే నేను చెపుతాను. 38 ఎకరాలలో 23 ఎకరాలకు సంబంధించి నోటిఫికేషన్‌ను ఎందుకు విత్‌డ్రా చేసుకొన్నారు? 6 ఎకరాలు మాత్రమే వీరి పొసెషన్‌లో వెట్టుకొనారు. ఈ ప్రభుత్వం అసలు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్‌ను కట్టాలని నిర్ణయించుకొని ల్యాండ్‌ను తీసుకొన్న తరువాత ఆ పని అయినా చేయాలి, లేని పక్షంలో ఎవరినుంచి భూమిని స్వాధీనం చేసుకొన్నారో వారికైనా తిరిగి ఇవ్వాలి. కాని ఆ పనులు చేయకుండా ఆక్షన్ చేసి ఇతరులకు అమ్మారు. 23 ఎకరాలకు సంబంధించి భూమిని తీసుకొనే ప్రతిపాదనను విత్‌డ్రా చేసుకొన్నట్లుగా మా భూమిని తీసుకొనే ప్రతిపాదనను కూడా విత్‌డ్రా చేసుకోవాలని వారు 1983 నుంచి అడుగుతోంటే వారికి మాత్రం సమాధానం చెప్పడంలేదు. అంతేకాదు, వీరు 9 ఎకరాల భూమి అంటున్నారు, ఖాళీ భూమి ఎక్కడ ఉందో మాకు అర్థంకావడంలేదు. పైగా మునిసిపాలిటీ వారు హౌజింగ్ నిర్మించడానికి పర్మిషన్ ఇచ్చారు, అందువల్ల హౌజింగ్‌ను నిర్మించుకొన్నారు, ఇతరులకు అమ్మివేసారు. తిరువతి [మంగలివాళ్లు (withdraw by the member)] క్షౌరం చేసినట్టుగా అక్కడ ఒక పీస్, ఇక్కడొక పీస్ ఉంది తప్ప ఒకేచోట 9 ఎకరాల ఖాళీ భూమి లేదు. వారికి, మిగతావారికీ మధ్య ఎందుకు వివక్షత చూపుతున్నారో అర్థంకావడం లేదు.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, నా దగ్గర వున్న సమాచారాన్ని వారికి తెలియజేస్తాను. 1977లో నోటిఫికేషన్ జారీచేసింది 38 ఎకరాల కోసం, అయితే 1979లో

గాయత్రి హౌజింగ్ సొసైటీ మరియు రోడ్లు భవనాల శాఖ భూమిని ఉపసంహరించు కోవడం జరిగింది. గాయత్రి హౌజింగ్ సొసైటీ భూమి, రోడ్లు మరియు భవనాల శాఖ భూమి మొత్తం 8 ఎకరాల 15 సెంట్లు అందులో ఉంటే దానిని ఉపసం హరించుకోవడం జరిగింది. 1981లో ఎవార్డు పాస్ చేసి స్వాధీనపరచుకొన్నది 22 ఎకరాల 31 సెంట్లు. అట్లాగే 1981లో కోర్టు కేసుల్లో పెండింగులో ఉన్న భూమి 19 ఎకరాల 30 సెంట్లు. అందువల్ల 1981 లో నికరంగా తేలిన భూమి 7 ఎకరాల 3 సెంట్లు. 1987లో తిరిగి నోటిఫికేషన్ జారీ చేసింది 12 ఎకరాల 15 సెంట్లకు సంబంధించి, 1991లో ఉపసంహరించుకొన్నది 3 ఎకరాల 20 సెంట్లు. 1996లో నికరంగా ఎంక్వయిరీ జరిగింది 9 ఎకరాల 14 సెంట్లు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఇంతకు ముందు దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ [మంగళివారు(withdrawn by the member)] క్షౌరం చేసినట్టు ఉందని అన్నారు. ఆ పదం అన్‌పార్లమెంటరీ, 'నాయీ బ్రాహ్మలు' అనే పదం ఉపయోగించాలి...

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- అది అన్‌పార్లమెంటరీ అయితే విత్‌డ్రా చేసుకొంటాను..

Mr. Speaker:- You withdraw that particular word.

Sri J.C.Diwakar Reddy:- You are not supposed to refer to a particular community.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- వృత్తిని బట్టి నాయీ బ్రాహ్మణులు అనవచ్చు. ఇక ఈ మైత్రివనం కాంప్లెక్సు విషయానికి వస్తే 1975-76 లో ప్రభుత్వం 38 ఎకరాలు ఎక్వయిర్ చేసి కమర్షియల్ కాంప్లెక్స్ కడతామన్నారు. 38 ఎకరాలను తగ్గించడానికి బ్రాహ్మణుడు అవసరం లేకుండా ప్రభుత్వం, ప్రభుత్వాధికారులే ఆ పని చేశారు. కాని గతంలో జరిగిన పాపాలన్నీ ఈనాడు జవాబు రూపంలో మంత్రిగారి నుంచి వస్తున్నాయి. ఇందులో మంత్రిగారి ప్రమేయం ఏమీలేదు. దీనికి సంబంధించిన ప్రతి అంశం అవినీతి కథనే. It is all corrupt practices. ఈ కర్వ్ ప్రాక్టీసెస్‌గురించి చాలా చక్కగా కంక్లూజన్‌కు వచ్చే అవకాశం ఉంది. 1975-76లో ప్రభుత్వం ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ ఇచ్చి తరువాత చాలా మేరకు విత్‌డ్రా చేసుకొన్నారు. అయితే ఇన్‌పర్‌స్యుయెంట్ టు హైకోర్ట్ డిసిషన్స్ అని హైకోర్టుపై అపవాదు వచ్చే విధంగా మంత్రిగారు చెప్పారు. అది నిజం కాదని మనవిచేస్తున్నాను. ఇందులో గాయత్రి కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన భూమి- An extent of 6.06 acres claimed by Gayatri Co-operative Society in pursuance of the Govt. orders issued in G.O. Rt. No. 7 M.A. dated 4-1-1978 and a resolution No. 37/78 of 38 the HUDA Board meeting held on 6-6-1978 ... హుడా వారు, ప్రభుత్వం కలిసి దీనిని డిలీట్ చేయడం జరిగింది. అంతేకాకుండా G.O. No.518, Municipal Administration dated 25-4-87 permitting HUDA to proceed with land

acquisiton.... ఇలా అయిన తరువాత ఇందులో కేసు ఉందని లోకాయుక్తకు పోవడం జరిగింది, ఇవన్నీ అయిన తరువాత సన్‌రైజ్‌కు చెందిన భూమిని కూడా డిలీట్ చేయడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యంగా. A comprehensive Plan of D.C.C. of Ameerpet complex showing the details of deletion proposals and covered by litigation and the proposed agreement handingover land to HUDA in turn claiming the land to be released in favour of Sri G.M.Naidu and Sunrise Co-operative Housing Society is sent herewith for taking as appropriate decison in the matter. 9.50 ఉ. ఈ సన్‌రైజ్‌ది డిలీట్ చెయ్యకముందే అందులో అయన కాంప్లెక్స్ కట్టేశాడు. ఆఫీసర్స్‌ని, ప్రభుత్వాన్ని లెక్క చెయ్యకుండా అతనే టర్న్స్ డిక్లేట్ చేసి, కాంప్లేక్స్ నిర్మాణం చేసిన తరువాత డిలీట్ చేశారు. సోమేశ్వరరావుది కూడా డిలీట్ చేశారు. ఈ డిలీట్ చేసిన తరువాత సర్వే నెంబర్లు ఏవయితే మీ దగ్గర ఉన్నాయో, వాటిని మాత్రం డిలీట్ చెయ్యలేదు. 75-76 లో హుడా కాంప్లెక్స్ కట్టాలని అనుకున్నారు. అమీర్‌పేట వద్ద కట్టాలని అనుకుని, కట్టలేదు. ప్రయివేట్ పార్టీలు కట్టారు. మీ అక్విజేషన్ అవసరం లేదు. గవర్నమెంట్ అక్వైర్ చేసిన ల్యాండ్‌ని తిరిగి ఆక్షన్ వేశారు. బిల్డింగ్ కట్టలేదు. అక్వైర్ చెయ్యడం తిరిగి అక్కుయ్ చెయ్యడం జరిగింది. ఇక అక్విజిషన్ అవసరం లేదు. ఈ ప్రశ్నలో వచ్చిన సర్వే నెంబర్లు ఏవయితే ఉన్నాయో, వాటిలో ఆల్‌రెడీ కన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. మెయిన్‌రోడ్డుకు దగ్గరగా ఉన్నాయి. ఉన్నప్పటికీ కూడా కేవలం పార్టీని ఫోర్స్ చేసి, సంబంధిత అధికారుల అవినీతి కార్యక్రమాలు చేయడానికి 1975 నుంచి ఈ విధంగా కొనసాగిస్తున్నారు. అదే విధంగా ఇప్పుడు గల సర్వే నెంబర్లు గల ల్యాండ్‌లో ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రయివేట్ వారు బిల్డింగ్స్ కడతారు. మీ గొప్పదనం ఏమీ ఉండదు. మొత్తం ల్యాండ్ మధ్యన హుడా వారు కొంత ల్యాండ్ తీసుకొని అమ్ముకున్నారు కనుక ఈ ల్యాండ్స్‌ని కూడా డిలీట్ చేసే అవకాశం ఉందా? లేకపోతే అందుకు ఉన్న అభ్యంతరం ఏమిటి?

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, గాయత్రి హవుసింగ్ సొసైటీ రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌శాఖ 8 ఎకరాల 15 గుంటలు, అట్లాగే సన్‌రైజ్ కో-ఆపరేటివ్ సొసైటీకి 7 ఎకరాల 3 సెంట్లు విత్‌డ్రా చేశారు. విద్యాసాగరరావుగారు చెప్పింది వాస్తవమే. పి. సోమేశ్వరరావు అనే ఇండివిడ్యువల్‌ది ఎక్సెస్ ల్యాండ్ - సీలింగ్ క్రింద గవర్నమెంటుకి ఉండాలి. అట్లాకాక, గౌ. సభ్యుడు చెప్పినట్లు మళ్ళీ ఆ ఇండివిడ్యువల్‌కే ఇవ్వడం జరిగింది. నేను ఏమంటున్నానంటే దీని మీద గతంలోనే చాలా పిటిషన్స్ ప్రభుత్వానికి వచ్చాయి. అవకతవకలు జరిగిన మాట వాస్తవం. దీని మీద చర్య తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అట్లాగే న్యాయుడుగారిది - విద్యాసాగరరావు గారు, దివాకరరెడ్డిగారు అడిగినట్లు అందులో సర్వే నెం.26లో ఆర్.కాటూన్ గారికి 3 ఎకరాల 20 సెంట్లు తిరిగి జారీ చెయ్యబడిన నోటిఫికేషన్ భూమి వివరాలు సర్వే నెం. 20 లో అయనది 2.16 ఎకరాలు, 41వ సర్వే నెంబర్‌లో 1 ఎకరం 12 సెంట్లు, సర్వే నెంబర్లు 42, 43, 44 లలో డి.సి. రెడ్డికి సంబంధించి 2 ఎకరాల 6 సెంట్లు, మొత్తం 9 ఎకరాల 14 సెంట్లు ఉంది. ఈ 9 ఎకరాల

14 సెంట్లు ఈ క్రింది విధంగా ఉంది. 5 ఎకరాల 7 సెంట్లు ఖాళీ స్థలముగా ఉంటే 4 ఎకరాల 7 సెంట్లలో నాయుడుగారికి సంబంధించినది 1 ఎకరం 25 సెంట్లలో కట్టడాలు ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో చాలా వ్యవహారంలో చాలా అవకతవకలు జరిగాయి. సంబంధించిన అధికారుల మీద కూడా చాలా పిటిషన్స్ వచ్చాయి. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా చర్య తీసుకుంటాము. అవినీతికి పాల్పడిన ఏ స్థాయి అధికారిని అయినా సరే ఈ ప్రభుత్వం క్షమించదు. గౌరవ సభ్యులకు మీ ద్వారా హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏదయినా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం తీసుకునేటప్పుడు ప్రభుత్వ భూములను కూడా అక్వైర్ చెయ్యవలసిన అవసరం ఉంటుంది. అయితే ప్రయివేటు భూములను అక్వైర్ చేసేటప్పుడు కూడా చాలా నిశితంగా పరిశీలించి అక్వైర్ చెయ్యవలసి ఉంటుంది. అమీర్‌పేటలో ఒక కాంప్లెక్స్ కోసం అక్వైర్ చేశారు. ఇందులో చాలా చిత్రాతిచిత్రంగా ఉంది. ఎప్పటికప్పుడు అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు ఒక్కొక్కటి డిలీట్ చేస్తూ పోయారు. ఈ విధంగా డిలీట్ చేసేటప్పుడు చాలా స్పష్టంగా ఉంది. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికార స్థాయిలోకే కాక, బోర్డు మీటింగ్‌లో కూడా పెట్టి, ఒకవేళ ప్రత్యేకమైన పరిస్థితులలో డిలీట్ చేసినట్లయితే దానికి కూడా తగిన కారణాలు చూపాలి. నేను గతంలో ఛైర్మన్‌గా ఉండగా దీనిమీద పిటిషన్స్ వస్తే విజిట్ చేశాను. విద్యాసాగరరావుగారికి అవకాశం దొరికితే ఇటు కాంగ్రెస్‌నో, అటు తెలుగుదేశంనో తడుముతూ ఉంటారు. ఇందులో అవకతవకలు జరిగాయి. కాంప్లెక్స్‌లు కట్టాలనే సదుద్దేశంతో భూమిఅక్వైర్ చేస్తూ వచ్చారు. ఒక్కొక్కటి డిలీట్ చేస్తూ వచ్చారు. ఇంకా విచిత్రమైన సంఘటన. ఒక అన్‌సోషల్ ఎలిమెంట్ - గూండా 500 గజాలను తన స్వాధీనంలో పెట్టుకుని అడ్వర్టయిజ్‌మెంట్ బోర్డు పెట్టుకుని, నెలకు ఆ కంపెనీ నుంచి రూ.1000 చొప్పున తీసుకుంటున్న విషయం హుడాకి ఇప్పటివరకూ తెలియదు. నేను విజిట్ చేసిన తరువాత అక్రమాలు జరుగుతున్నాయంటే అప్పుడు యాక్షన్‌కి పోయారు. కాంప్లెక్స్ కోసం సదుద్దేశంతో అక్వైర్ చేశారు. కానీ ఆ ఉద్దేశం నీరుకారుతోంది. మిగిలిన ఈ 6 ఎకరాల భూమి కూడా అక్కడో 500 గజాలు, ఇక్కడో 1000 గజాలుగా ఉంది. షంషాబాద్ వద్ద 400 ఎకరాలు ఎక్వైర్ చేశారు. వేదలకు ఇళ్లు కట్టాలని చేశారు. కానీ ఆ కట్టిన ఇళ్లు నివాసయోగ్యంగా లేవు. దీని మీద సమగ్ర విచారణ జరపాలి. ప్రభుత్వ భూమిలో కానీ, ప్రయివేటు భూమిలో కానీ ల్యాండ్ అక్వైర్ చేసేటప్పుడు ఒక ఉద్దేశంతో చేస్తారు. హుడా మీద పెద్ద బాధ్యత ఉంటుంది. కానీ ఆ బాధ్యతను విస్మరించినారు. విద్యాసాగరరావుగారు అన్నట్లు మొత్తం హుడాలో ఎప్పుడు తోస్తే అప్పుడు అక్వైర్ చెయ్యడం, డిలీట్ చెయ్యడం మంచిది కాదు. సమగ్ర విచారణ చేస్తారా? ఏట్లా చేస్తారో ఇప్పుడే చెప్పండి. హౌస్ కమిటీ వేస్తారా? మరొక రూపంగానా? నిర్ణయం ఎట్లా తీసుకుంటారో కానీ లేకపోతే వేదలకు అన్యాయం జరుగుతుంది. ల్యాండ్ అక్వైర్ చేసిన తరువాత దానిని ఉపయోగించకుండా ఆక్రమణ చెయ్యడం, ఇప్పటికే ఇళ్లు కట్టుకున్న వారిని ఇబ్బంది పెట్టడం, చాలా అవకతవకలున్నాయి. స్పష్టంగా

చెప్పండి. ఎంత పెద్దవారున్నా, వదిలిపెట్టము అని అంటున్నారు. ఎట్లా వదిలిపెట్టరు? ఏం విచారణ చేస్తారు? చెప్పండి ముందు.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. దీనిలో ఒక పాయింట్ ఉంది. హుడా ఏ పర్పస్ కోసం అయితే ల్యాండ్ అక్వైర్ చేసిందో, ఆ పర్పస్ కోసం దానిని వినియోగించాలి. అట్లాకానప్పుడు మళ్లీ ఆ ల్యాండ్‌ని తిరిగి ఆ ఆర్జీదారునికి వాపస్ చేసే అవసరం ఉంది. ఇంతవరకూ ఆ విధంగా జరుగుతున్న సంఘటనలు క్లియర్‌గా ఉన్నాయి. ఆ ల్యాండ్‌ని అదర్ పర్పస్ కోసం వినియోగించాలంటే తగిన కారణాలు చెప్పి కన్విన్స్ చెయ్యవలసిన అవసరం కూడా ఈ సందర్భంగా ఉంది. అక్విజిషన్స్, డిలీషన్స్ మీద చాలా అనుమానాలు, అవకతవకలు ఉన్నాయన్నదాంతో నేను ఏకీభవిస్తున్నాను. దీని మీద ప్రభుత్వం తప్పకుండా సమగ్ర దర్యాప్తు చేస్తుంది. తప్పకుండా తగిన చర్య తీసుకుంటాము. ఏ పర్పస్ కోసం తీసుకుంటామో, ఆ పర్పస్‌కి అది ఉపయోగించక పోతే తిరిగి డిలీట్ చెయ్యాలని అన్నది వాస్తవం. తగిన కారణంతో ఆ ఇండివిడ్యువల్‌కి సరెండర్ చెయ్యాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఈ సన్‌రైజ్‌కి, సోమేశ్వరరావుకి ల్యాండ్ తిరిగి ఇచ్చాము అన్నారు. ఎట్లా ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు? ఎవరి పీరియడ్‌లో ఇచ్చారు? మరొకటి, ప్రభుత్వం ఈ 3 ఎకరాలు, అట్లాగే సోమేశ్వరరావుకి ఇచ్చిన ల్యాండ్ సీలింగ్‌లోకి వస్తుందని, మనం ఎందుకు డబ్బు కట్టాలి, అర్బన్ సీలింగ్‌లోకి వస్తే, దాని ద్వారా తీసుకుంటే ఒక్క రూపాయి కూడా కట్టకుండా తీసుకోవచ్చనే ఉద్దేశాన్ని కనపరిచారు. వాస్తవానికి అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్లియర్ అయింది. 3 ఎకరాల మినహాయింపు జరిగేటప్పుడు అది జరిగింది. దాని విషయం వాస్తవమేనా? మాకు వచ్చిన ఈ సమాచారం వాస్తవమేనా? ఇదెవరు చేశారు? ఇంకొకటి, ఈ రోజు అక్కడ నామమాత్రంగా అంతో, ఇంతో స్థలం ఉంది తప్ప మిగతాది అంతా చాలామంది బడుగువర్గాల వారికి అమ్మారు. ఇళ్లు కట్టుకున్నారు. ఈ రోజు ఏం యాక్షన్ తీసుకన్నా వేదలను ఇబ్బంది పెట్టినట్లు అవుతుంది. వారికి ఒక రూలు, ఎవరో పాచిపళ్ల దాసరి కట్టుకుంటే వానికి ఇబ్బంది పెట్టడం ఏమిటి? అది కరెక్ట్ కాదు. ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం కాదు. తీసుకుంటే 38 ఎకరాలను తీసుకోండి. ఆ మాట చెప్పకుండా ఇన్ని మాటలు చెబితే ఎట్లా? ఏమిటి వారి ఉద్దేశం?

శ్రీ టి.సీతారాం:- గౌరవ సభ్యులు దివాకర రెడ్డిగారు ఏదైతే చెప్పారో - సోమేశ్వరరావు భూమి ఎక్స్‌సన్ ల్యాండ్ సీలింగ్‌లో తేలింది. ఇది ఖచ్చితంగా ప్రభుత్వం వద్దనే ఉండాలి. ఇట్లా కాకుండా ఇండివిడ్యువల్‌గా ఇచ్చారు. ఎప్పుడు ఇచ్చారన్నారు. దీని మీద తప్పకుండా విచారణ చేస్తాము. అది చెయ్యడానికి లేదు, ఎక్స్‌సన్ ల్యాండ్ ప్రభుత్వం వద్దనే ఉండాలి. ఇండివిడ్యువల్స్‌కి ఇవ్వరాదు. ఎందుకు జరిగిందో, ఎవరి టైంలో జరిగిందో తప్పకుండా విచారణ చేస్తాము. చర్య తీసుకుంటాము. ఒక

వర్పస్ కోసం తీసుకున్న ల్యాండ్‌ని ఆ వర్పస్ కోసమే ఉపయోగించాలి. లేకపోతే ఇండివిడ్యువల్స్‌కి ఇవ్వాలి. ఆ పరిస్థితి అక్కడ జరిగిందో లేదే విచారణ చేసే అవసరం ఉంది. ఇందులో అవకతవకలకు పాల్పడిన వారు ఎవరయినా, ఎవరు గిల్టీ అయినా ప్రభుత్వం వారి మీద చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉంది.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మంత్రిగారి సమాధానంలో 9 ఎకరాల 14 గుంటలు ఉందని చెప్పారు. అందులో గాయత్రి సొసైటీ వారికి డిలీట్ చేశామన్నారు. సన్‌రైజ్ కో ఆపరేటివ్ సొసైటీ, సోమేశ్వరరావు - వీరందరికీ ఇంతింత డిలీట్ చేశామని వివరాలు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- అల్ రెడీ అవన్నీ చెప్పారు. ప్రశ్న వెయ్యండి.

శ్రీ డి.నాగేందర్:- ఇందులో కోర్టు ద్వారా ఎంత భూమికి స్టే వచ్చింది? మిగతాది ఆక్యుపేషన్‌లో ఉంది. వారి ద్వారా రిప్రజంటేషన్స్ వచ్చాయా? వారిని డిలీట్ చెయ్యమని అడిగారా? ప్రభుత్వానికి ఆ ఆలోచన ఉందా?

శ్రీ టి. సీతారాం:- ప్రశ్న అర్థం కాలేదు.

శ్రీ డి.నాగేందర్:- ప్రభుత్వానికి రిప్రజంటేషన్స్ వచ్చాయా? 9 ఎకరాలలో డిలీట్ చెయ్యాలనే రిప్రజంటేషన్స్ వచ్చాయా?

శ్రీ టి. సీతారాం:- డిలీషన్స్ కోసం ఇండివిడ్యువల్స్ నుంచి అప్లికేషన్స్ రాలేదు. అవకతవకలు జరిగిన మాట యదార్థం. దాని మీద ప్రభుత్వం పరిశీలిస్తోంది. బాధ్యులు ఎవరయినా సరే వారి మీద చర్య తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చాలా వివరాలు వచ్చాయి. చాలా చర్యలు మంత్రిగారు తీసుకుంటామన్నారు. ఈ సమయం తప్పితే మాకు అనుమానం ఏమంటే మంత్రిగారు సంబంధిత ఫైలు మీద చర్య తీసుకునే అవకాశం ఉండదు. మీరు మా రెస్క్యూకి రావాలి. శాశ్వత పరిష్కారానికి మార్గం చూడాలి. మిమ్మల్ని కోరుతున్నాను. సర్వే నెం. 26, 30, 41, 42, 43, 44 లలో 9.19 ఎకరాలు మాత్రం ఎక్విజిషన్‌లో ఉంది. అవార్డు, ఎంక్వయిరీ తతంగాలు ఆగస్టులో పూర్తి అవుతాయని సమాధానంలో అన్నారు. అది పూర్తయితే చర్య తీసుకోవడం కష్టం అవుతుంది. మీ ద్వారా మనవి చేస్తున్నాను. మీరు అక్వైర్ చేస్తామని అన్నవి ఖాళీ భూములు కాదు. సినిమా థియేటర్స్, సాయిదత్తా అపార్ట్‌మెంట్స్, కాంప్లెక్స్‌లు బాలకృష్ణడి నోరు తెరిస్తే, లోకాలన్నీ కనిపించినట్లు ఉంది. ఇవన్నీ కూడా అక్వైర్ చేస్తామని అంటున్నారు. మీ ద్వారా హోమీ కోరుతున్నాను. ప్రశ్నలో చెప్పిన భూములన్నీ డిలీట్ చేస్తామని హోమీ ఇవ్వాలి. ఇర్రెగ్యులారిటీస్ బయటకు రావాలంటే ఆ ఫైలు మీ ముందు వెట్టాలి. దానిని పరిశీలించి, చర్య తీసుకునే అవకాశం ఉంటుంది. మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఆ ఫైలును మీ ముందు ఉంచితే, మేము చూసే అవకాశం

ఉంటుంది, మంత్రిగారి మీద అలిగేషన్ చేసే అవకాశం ఉండదు, వారికీ మంచిది. సిటీ ల్యాండ్స్, సిటీ బ్యూటిఫికేషన్ కావాలంటే మంత్రిగారు స్పందించాలి. ప్రశ్నలో ఇచ్చిన భూములను వెంటనే డిలీట్ చేస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, ఒక వైపు ప్రొసెస్ జరుగుతుండగానే మునిసిపల్ కార్పొరేషన్ వారు ఏ వర్షన్ కోసం సైట్ ఎక్వైర్ చేశారో, అందుకు కాకుండా ప్రైవేట్ హౌసెస్‌కి, ఫ్లాట్స్‌కి పర్మిషన్ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అవకతవకలు జరిగాయనేది పిటిషన్స్ చూసిన తరువాత అర్థం చేసుకున్నాము. దాని మీద స్పష్టంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగారు. ఈ డిలీషన్స్ కోసం గవర్నమెంట్ ఇంతకుముందు ఇచ్చిన ప్రిసిడెంట్స్ ఉంటే ఆ లైన్స్‌లో ఆలోచిస్తాము. ఏ విధంగా చెయ్యాలో చూద్దాము. సుమోటోగా ఇక్కడ ఎస్యూరెన్స్ ఇచ్చి డిలీట్ చేస్తామనడం వద్దతిగా ఉండదు. నన్ను ముందు ఎగ్జామిన్ చెయ్యనివ్వండి. ఎలా అవకతవకలు జరిగాయనేది మంత్రిగా అంగీకరిస్తున్నాను. సంబంధిత ఫైలును తమ ముందు ఉంచుతాను.

మిస్టర్ స్పీకర్ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి):- ఫైలు పెడతామంటున్నారు. అప్పుడు చూడండి.

ప్రకటన

శాసన మండలిలో కమిటీల పాత్రపై శాసనసభ్యులకు సెమినార్ గురించి

Mr. Speaker:- Hon'ble Members are informed that a Seminar on Committee System is being conducted at 3.00 P.M on 19-9-1996 and 20-9-1996 under the auspicious of Rajaji International Institute of Public Affairs and Administration in the Central Hall of the Old Assembly Buildings. Sri Hashim Abdullah, Speaker of West Bengal State Legislative Assembly will inaugurate the Seminar and Sri Subhash Kashyap, former Secretary-General, Lok Sabha will deliver the key-note address. All the Members are requested to participate in the Seminar without fail.

(Interruptions)

Tomorrow working lunch will be there. After lunch seminar will be there and if time is there the Session will continue.

జీరో అవర్

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, హోం మంత్రిగారికి సంబంధించినది. చింతమిల్లి మండలంలో నాగేశ్వరరావుపేట గ్రామంలో ఆదివారం రోజున భారీ మొత్తున పొట్టేళ్ల పందాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తుంటే - 15 రోజుల

నుంచి ఆ ప్రాంతంలో ప్రచారం చేసి ఆరోజున భారీయెత్తున స్థానికంగా ఉండే ఎం.ఎల్.ఏకు సంబంధించిన గ్రామం కావడంవల్ల స్థానిక పోలీసులు పట్టించుకోకపోతే అజ్ఞాతవ్యక్తి ఆ జిల్లాకు చెందిన ఎస్.పికి ఇచ్చిన కంప్లయింట్ మీద ఎస్.పి.స్పెషల్ ఫోర్స్ వెళ్లి రెయిడ్ చేసి 11 కార్లను - 40 కార్లు అని అంటున్నారు. 10.10 ఉ.లోకల్‌గా వున్న రాజకీయ నాయకుల యింటర్‌ఫియరెన్సుతో, ఒత్తిడితో తతిమ్మా 30 కార్లను వొదిలిపెట్టి 11 కార్లను కేసులో పెట్టడం జరిగింది. రికవరీ చేసిన లక్షలాది రూపాయలను తిరిగి ఇచ్చారనేది ఒక కంప్లయింట్ అధ్యక్షా, ఇది పత్రికల్లో వచ్చినందుకు నాగేశ్వరరావుపేట సర్పంచ్ - స్థానిక శాసనసభ్యుని బంధువు ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరిని ఆ గ్రామానికి తీసుకువచ్చి కట్టేసి చెప్పులతో కొట్టిన సంఘటన జరిగింది. అక్కడ స్థానికంగా చాలా యాజిటేషన్ జరుగుతోంది. అక్కడి స్థానిక సబ్-ఇన్స్‌పెక్టరును సస్పెండ్ చేయవలసిందిగా కోరుతూ స్థానిక ప్రజలు యాజిటేషన్ చేస్తున్నారు. యస్.పి.గారు, కలెక్టరుగారు ఎంక్వయిరీ రిపోర్టును గవర్నమెంట్‌కు పంపించారని అంటున్నారు. స్థానిక సబ్-ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయవలసిందిగా తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. హోం మినిష్టర్‌గారు తక్షణమే ఎంక్వయిరీ చేయించాలి. కృష్ణా జిల్లా మూజివీడు నుండి పోయిన సంవత్సరం వస్తూ చూశాను. కోళ్లపందేలు భారీయెత్తున జరుగుతూ వుంటే యిద్దరు మంత్రులు కూడా అటెండ్ అయినారు. మంత్రుల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో కోళ్ల పందేలు జరిగాయి. కోళ్ల పందేలు, గొర్రెల పందేలు, జూదం విషయంలో ప్రభుత్వ పాలసీ ఏమిటో తెలువవలసిందిగా తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. సబ్-ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేస్తున్నారా, లేదా తెలుపవలసిందిగా తమ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు వివరాలు చెప్పారు. ఏ పార్టీ నాయకులైనా సరే ప్రభుత్వం సహించేది లేదు. రాష్ట్ర ప్రభుత్వం యిందులో క్లియర్‌గా వుంది. కోళ్ల పందేలు, పొట్టేళ్ల పందేలు, జూదం విషయంలో ఈమధ్యనే నిర్ణయాలు తీసుకున్నాము. జూదమాడే క్లబ్బులను మూయించడమే కాకుండా, కోళ్ల పందేలు, పొట్టేళ్ల పందేల విషయంలో తగు చర్యలు తీసుకుంటాము. గౌరవసభ్యులకు నా మనవి వీమంటే, యిటువంటి విషయాలు మీకు తెలిస్తే చెప్పండి, వెంటనే తగు చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయిస్తాము. ఎంక్వయిరీ తరువాత యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- పత్రికా విలేకరిని గ్రామానికి తీసుకువచ్చి చెప్పులతో కొట్టారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- కలెక్టర్, యస్.పి. ఎంక్వయిరీ రిపోర్టు పంపిచారు కదా.

Mr. Speaker:- Government will look into the matter.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, the enquiry has already been conducted by the S.P. and the Collector and a report was submitted. It was recommended to suspend the local S.I. Then what is the action the Government is going to take, Sir?

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్. You have raised the issue ... Please.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక చిన్న సబ్‌మిషన్. కన్నా లక్ష్మీనారాయణగారు లెవనెత్తిన అంశం విషయంలో మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తా నంటున్నారు. The enquiry was already over.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెబుతున్నారు. యస్.పి. కలెక్టర్ ఎంక్వయిరీ చేశారంటున్నారు. నేను రిపోర్టు తెప్పించుకుంటాను. జూదం, కోళ్లపందేలు, పోటేళ్ల పందేలను అరికట్టడంలో గౌరవసభ్యులందరూ సహకరించాలి. విషయం చెప్పమనండి. ఎంత పెద్దవారయినా క్షమించేది లేదు. వాస్తవాలు చెప్పమనండి. మేము చిత్తశుద్ధితో వున్నాము. గతంలో ఎందుకు, ఎట్లా చేశారో పార్టీపరంగా ఆలోచించమనండి. మా పార్టీపరంగా ఎవరు తప్పు చేసినా చర్య తీసుకుంటాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- చర్య ఎప్పుడు తీసుకుంటారు? రేపు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో డిమాండ్ చేయకూడదు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- రేపు చెబుతారా, యిప్పుడు చెబుతారా అనడం ఏమిటండీ? ఇంత గౌరవం యిచ్చి రిపోర్టు తెప్పించుకుంటారని చెప్పిన తరువాత కూడా యిదంతా ఏమిటి? ఎవరినీ వెనుకవేసుకొనిరాము.

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, ఇది హోంశాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గం, హుస్నాబాద్ మండలంలోని అక్కన్నపేట గ్రామ నివాసియగు టి. లక్ష్మణరావు అనే జిల్లా సైతు సంఘం కౌన్సిల్ సభ్యుడిని సాయుధులు కాల్చిచంపడం జరిగింది. ఆయన వేదవాడు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా భూమి లేనివాడు. పోయినసారి నక్సలైట్స్ దాడి చేశారు. ఆయన భార్య కాలు విరిగింది. కుటుంబం యిబ్బందుల్లో వున్నందున వున్న కాస్తో కూస్తో భూమిని అమ్మితే, అమ్మకూడదని తిరిగి డబ్బు యివ్వండని వారు డిమాండ్ చేశారు. ఆ డిమాండ్‌ను పురస్కరించుకొని డబ్బు యివ్వడానికి ప్రయత్నిస్తున్న సంద ర్భంలో 16-9-96 రాత్రి పది గంటలకు ఆయన యింటిపైన పదిమంది సాయుధులు వచ్చి, ఆయనను బయటకు పిలిచి కాల్పులు జరిపి చంపారు. ఆయన వేదవాడు. ఇల్లుకూడా కూలే పరిస్థితిలో వుంది. అటువంటి వ్యక్తికి దారుణమైన అన్యాయం జరిగింది. దీన్ని మా పార్టీ ప్రత్యేకంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో తెచ్చింది. ఆ జీవోను వారికి వర్తింపచేయవలసిందిగా కోరుతున్నాను. ఇంతకంటే

ముందు ఐలేటి మోహనరెడ్డి అనే వ్యక్తిని చంపారు. ఆయన విషయంలో ఆ జీవో వర్తించకుండా అప్పీలు పెట్టారు. అతని విషయంలో జీవో వర్తింపచేసి ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చినమల్లయ్యగారు విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. నక్సలైట్స్ ద్వారా ఎవరయినా చంపబడితే తప్పకుండా వారికి వెంటనే ఒక లక్ష రూపాయలు యివ్వడం జరుగుతుంది. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం యివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. అక్కడక్కడ నక్సలైట్స్ విధానాలు, సిద్ధాంతాలు లేకుండా యిన్‌ఫార్మర్స్ పేరిట రాజకీయ పార్టీల నాయకులను, కార్యకర్తలను, వారి ప్రాబల్యం తగ్గుతుందని పొట్టనపెట్టుకోవడం, ఆస్తులను ధ్వంసం చేయడం చేస్తున్నారు. ఏ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు, నాయకులైనా సరే, ఆస్తి నష్టం జరిగినట్లయితే ఆస్తి యివ్వడం, చనిపోతే లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా యివ్వడం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుంది. జీవో యిస్యూ చేశాము. ఖచ్చితంగా యింప్లిమెంట్ చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- మోహనరెడ్డి అనే సిపిఐ కార్యకర్తను ఈ జీవో రావడానికి రెండు రోజుల ముందే హత్య చేశారు. ఆ జీవోను వారికి కూడా వర్తింపచేయాలని మల్లయ్యగారు కోరుతున్నారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఎక్స్‌గ్రేషియా డిటెయిల్స్ నాకు యివ్వండి. ఇమిడీయేట్‌గా జీవో వచ్చాక యింప్లిమెంట్ చేస్తాము.

శ్రీ డి.రాజగోపాల్:- అధ్యక్షా, ఇది హోం మినిష్టర్‌గారికి సంబంధించిన అంశం. వెస్ట్‌గోదావరి జిల్లా ఆచంట మండలం నివాసి కృష్ణారావుగారు వారి అమ్మాయిని ఆర్.అండ్ బి. లో పనిచేసి రిటైర్ అయిన చీఫ్ ఇంజనీర్‌గారి రెండవకుమారునికి యిచ్చి వివాహం చేశారు. ఆయన తన కుమార్తెకు పసుపుకుంకుమల క్రింద రూ. 6 లక్షల దాకా యిచ్చారు. కట్నం కోసం నీలిమ అనే ఈ అమ్మాయిని హెరాస్ చేసేవారు. 13-9-96 తేదినాడు కట్నం కోసం ఈ అమ్మాయిని చంపివేసి ఆత్మ హత్యగా చిత్రీకరిస్తున్నారు. పోలీసులకు ఆమె తండ్రి రిపోర్టు చేయగా ఆమె భర్తను, అతని తండ్రిని అరెస్టు చేశారు. దీనంతటికి ముఖ్యకారకులైన ఆమె అత్తగారిని, ఆడ పడచును అరెస్టు చేయలేదు. నీలిమకు యిద్దరు పిల్లలు కూడా వున్నారు. ఆమెను అతిదారుణంగా వేధించినా పుట్టింటికి వస్తున్నట్లు ఆమె ఫోన్‌కూడా చేసింది. ఆమె పుట్టింట్లో చెబుతుందని అనుమానించి రాత్రి 8 గంటలకు ఆమెను చంపివేశారు. ఆమె వేరంట్స్ యిచ్చిన పిటీషన్ తమ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. ఆమె అత్త ఆడపడుచులను యిమీడియేట్‌గా అరెస్టు చేయించి చట్టపరంగా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. (పిటిషన్‌ను గౌరవ సభాపతికి అందజేయడం జరిగింది)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పారు. చట్టపరంగా వారిపై యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పరిపాలన రంగంలో మంత్రులు, ముఖ్య మంత్రితోపాటు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల పాత్ర గణనీయంగా వుంటుంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ అవినీతికి సంబంధించి మంత్రులతోపాటు, ఉన్నత మైన పదవులలో వున్న ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు చాలా జాగ్రత్తగా వుండి, నీతివంతమైన ప్రభుత్వాన్ని పరిపాలనను యిస్తున్నామనే నమ్మకాన్ని కలిగించాలి. కానీ, ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను యీ ప్రభుత్వంలో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు బయటపెట్టడం, అందజేయడంలో ఆఫీసర్ల పాత్ర గణనీయంగా వున్నది. కాబట్టి, వారి మీద ఏమి చర్య తీసుకున్నారు. కాంగ్రెసు, తెలుగుదేశం ప్రభుత్వాలు వెనుకంజ వేసిన సందర్భాలున్నాయి. గతంలో ఒక ఐ.ఎ. ఎస్. ఆఫీసర్ సస్పెన్షన్‌కోసం కాంగ్రెసు ప్రభుత్వంలో వున్నప్పుడు డిమాండు చేయడం జరిగింది. ఫలితంగా సస్పెన్షన్‌కూడా జరిగింది. ఆ సందర్భంలో - రాష్ట్రంలో వున్న ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులకు లక్షల రూపాయలు విలవచేసే గృహాలు ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వ ఖర్చులమీద ప్రభుత్వ వసతి గృహాలలో వుంటున్నారు. వెంటనే ఎంక్వయిరీ చేయాలి. ఏ అధికారికి ఎన్నెన్ని ఇండ్లు వున్నాయో చెప్పాలని డిమాండు చేయడం జరిగింది. అప్పుడు శ్రీ జనార్దనరెడ్డి (ముఖ్యమంత్రి) గారు కూడా చెప్పడం జరిగింది. దానికి సంబంధించి రిపోర్టు శాసనసభకు ఇంతవరకు రాలేదు. ఎం.ఎల్.ఏ. గదాని, మంత్రిగాని, యీనాడు మొత్తం భారతదేశంలో ఎన్నెన్నో వార్తలు అవినీతికి సంబంధించి వింటున్నాం. అవినీతి లేకుండా, నీతివంతమైన ప్రభుత్వాన్ని అందించాలి. నేను ఎవరిని విమర్శించడం లేదు. ఈనాడు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లు, మిగతా అధికారులు వుండవచ్చు. కేవలం ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వారు టార్గెట్ చేయడంలేదు. ఎవరు అయితే స్వగృహంలో వుండి, ప్రభుత్వ ఖర్చు మీద వుంటున్నారో వారు ఎంత మందివున్నారు? వారికి ఏని చోట్ల ఎన్నెన్ని ఇండ్లు వున్నాయి? ఆ వివరాలను రాష్ట్ర శాసనసభ ముందు మంత్రిగారు వుంచాలని మనవి చేస్తున్నాను. శ్రీ త్రిపాఠిగారికి మియాపూర్‌లో హౌసింగు సొసైటీ పేరిట దాదాపు 90 లక్షల రూపాయలు బ్యాంకు ఎకౌంటులోవున్నది. అవి ఎన్నోసార్లు మేము అసెంబ్లీలో, హౌసు కమిటీలో చెప్పినా కూడా రాష్ట్రప్రభుత్వం వెరిఫై చేసే పరిస్థితిలో లేదంటే ప్రభుత్వం దీనావస్థలో వుందని అర్థమవుతోంది. ఉన్నతాధికారులు ప్రజలకు జవాబుదారీగా వుండాలి. నైతిక విలువలు దిగజారిపోతుంటే, ఖచ్చితంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకుంటే నిరుపయోగం అవుతుంది. ఐ.పి.ఎస్., ఐ.ఎ.ఎస్. అధికారులు రాష్ట్రంలో ఉన్నవారికి ఎన్ని ఇండ్లువున్నాయి? ఎక్కడ వున్నాయి? రెండవది త్రిపాఠిగారి పేరు మీద బ్యాంకు ఎకౌంటు వున్నది. హౌసింగు స్కీము కింద వివాదాస్పదమైన వందలాది ఎకరాలు ప్రభుత్వభూమిని వుంచుకుని స్కీమును కొనసాగిస్తున్నారు. దానికి సంబంధించిన రిపోర్టును శాసన సభలో వుంచాలని మనవిచేస్తున్నాను.

Sri P.Ashok Gajapth Raju:- Speaker Sir, what the Hon'ble Member has said is a bit sweeping. He has castigated the whole services. There

could be honest and dishonest people and one cannot say 'no' to that. They are as honest and as dishonest as we are and as the people of the country and of the State area. This way of castigating a services is incorrect, Sir. besides this, he has mentioned something about Miyapur. As far as my memory goes, a House Committee is going into that and its report is awaited. We are also eagerly waiting for that report. If you bring anything specific to our notice, we will definitely take action. But such a sweeping remark on Ministers, MLAs, IAS and IPS Officers and Judges is incorrect. There may be honest and dishonest people. If there is anyting specific, we will look into it. If you are going to generalise everything, it is incorrect, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారికి తెలుగుభాషను అర్థం చేసుకోవడంలో కొంత యిబ్బంది కలుగుతుంది. కాబట్టి, సభను అంతా మిస్‌లీడ్ చేశారు. నేను స్వీపింగ్ రిమార్క్స్ చేయలేదు. కొంతమంది అధికారులు వున్నారు వారి మీద చర్య తీసుకోవాలని, అవినీతి, నీతి గురించి మాట్లాడడం జరిగింది. ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవాలని కోరుచున్నాను - గతంలో కూడా చర్చకు వచ్చింది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారులకు ఇండ్లు వుండికూడా ప్రభుత్వ ఖర్చుతో రెంటుకు వుండే అధికారుల గురించి చెప్పడం జరిగింది. అనెస్టు అధికారులు లేరు అనడంలేదు. అనెస్టు అధికారులు వున్నారు. వారికి, ఖచ్చితంగా రెస్పెక్టు ఇస్తున్నాము. మారిన పరిస్థితుల్లో మొత్తం భారతదేశంలో నెలకొన్న విచిత్రమైన పరిణామాలను చూస్తున్నాము. యీ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ముందుకు వస్తే మీకేమంచి పేరు వస్తుంది. మీకే మంచిది, మీరే ముందుకు రండి? యిటువంటి లిస్టు పెట్టండి? ఎవరికి అయితే ఇండ్లువున్నాయో, వారిని అంటున్నాను. మంత్రిగారు కరప్టు అని, వారు కరప్టు అని అనడం లేదు. అవినీతిపరులను ఖచ్చితంగా గుర్తించవలసిన అవసరం ఉంది. మిమ్మల్ని గుర్తిస్తున్నాం. I have confidence in you.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I noted what the Hon'ble Member said. We will verify with the rules and take action.

Mr. Speaker:- With regard to what has been told by Sri Vidyasagar Rao, I have received notice U/R 304 and the same is being posted to 20-9-1996. By that time you should be ready. ఇప్పుడు రెయిజ్ చేసినదానిమీద 304 వచ్చింది, దానిని 20-9-96న ఎలా చేస్తాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- పైనాన్సు మినిస్టరుగారు దీనిగురించి యివ్వడే చెప్పారు. అందరు ఆఫీసర్సు కరప్టు కారని, అనెస్టుగా వున్నారని - నో డౌట్ ఇన్ యిట్. కాని అంటీకరప్షన్ బ్యూరో ది. 11-6-96న

డైరెక్టరు, లోకల్ ఫండ్ ఆడిట్ గురించి రెయిజ్ చేసింది. చుట్టాల దగ్గర 22 లక్షల రూపాయలు, విలువైన ప్రాపర్టీస్‌ను నల్లగొండ, సూర్యాపేట, వరంగల్లులలో ప్లాట్స్, అర్నమెంట్స్ ఎసిబి వారికి దొరికాయి. రైడ్ చేసిన తరువాత వెంటనే ఎసిబి వారు సస్పెండు చేయాలని రెకమెండ్ కూడా చేశారు. వెంటనే ఆయనను సస్పెండ్ చేయండి అంటే యిప్పటివరకు అక్కడే పెట్టారు. కనీసం ట్రాన్స్‌ఫర్ కూడా చేయలేదు. 22 లక్షలు అంతా గందరగోళం చేస్తున్నారు. రైడ్ చేసిన తరువాత సస్పెండు ఎ.సి.బి. వారు వ్రాసిన తరువాతకూడా ఇప్పటివరకు డైరెక్టరును సస్పెండు చేయడంలేదు. అంటే ఎంత పై పోలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్ వుందో తెలుస్తున్నది. రైడ్ చేసి మూడు నెలలు అయినా ఆయనను సస్పెండు చేయకుండా అక్కడే ఎందుకు పెట్టారు. ఇప్పుడే చెప్పారు - అధికారులు కరప్ట్ కాదని. కరప్ట్ వుంటే ఏక్షన్ తీసుకుంటామని యిప్పుడే వారు చెప్పారు - ఎగ్జాంపుల్‌గా చెపుతున్నాను. రైడ్ చేసి మూడు మాసాలు అయిన తరువాత కూడా డైరెక్టరును అక్కడే వుంచారు. ఆయన రికార్డ్సును అంతా గల్లంతు చేస్తున్నారు. పొలిటికల్ మొటివిటి వుంది. వెంటనే సస్పెండు చేస్తారా లేదా?

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, I have made a note of what the Hon'ble Member said. We will definitely look into it. Whatever the recommendations were made by ACB, we will take action.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, the twin cities had an incessant rainfall for the last two weeks as a result of which many roads in the twin cities have been damaged. Through you I request the Government that on an emergency basis they should take steps to make sure that the roads are put to usable condition. Because of this the roads are lying in a bad condition and accidents are occurring. The best example is Basheerbagh, where the ruling party's office is located. In the areas of Yakuthpura and Misriganj because of rains all pot-holes have come up. I request the Government to grant funds on emergency basis to Municipal Corporation, so that repairs could be undertaken immediately.

10.30 ఉ. శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా మొన్న కురిసిన భారీ వర్షాల మూలంగా రోడ్సు, డ్రెయిన్సు బాగా డ్యామేజ్ అయినాయి. ఆ విషయంలో సి.యం.గారు రూ. 2 కోట్లు విడుదల చేయడం జరిగింది. మెయిన్‌టెనెన్స్ అండ్ రిపెయిర్స్ కొరకు చర్యలు చేపట్టబోతున్నామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జె.వెంకటరెడ్డి (మార్కాపూర్):- అధ్యక్షా, ఇది వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం. 1996 మెడికల్ ఎంసెట్‌కు సంబంధించి 38

ప్రశ్నలు తీసివేసి 62 ప్రశ్నలను కరెక్టు చేసి ర్యాంకుల నిర్ధారణ చేయడం జరిగింది. అందువల్ల అన్యాయం జరిగిందని డివిజన్ బెంచ్ కూడా నిర్ధారించింది. విద్యార్థులకు న్యాయం చేకూరాలంటే ప్రభుత్వ వైద్య కలాశాలలలో ఒక్కటే మార్గం. ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వం వంపిన ఫైలు హెల్త్ మినిష్టర్‌గారి దగ్గరవుంది. ఇప్పటికే చర్యలు తీసుకోలేదు. కాబట్టి త్వరలో చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. 1995లో నిర్వహించిన ఎంసెట్ విషయంలో జూన్ 25న హైకోర్టు జడ్జ్‌మెంట్ యిచ్చింది. 41 సీట్లు ఆంధ్ర మెడికల్ యూనివర్సిటీకే కేటాయించాలని, ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌ను ఆదేశించారు. బెనిఫిషరీస్ ఎవరు? చాలామంది ఎంసెట్ కన్వీనర్ దగ్గరకు వెడితే లాయర్‌ను అడగమంటున్నారు. మెడికల్ రిజిస్ట్రార్‌ను అడుగుతే కన్వీనర్‌ను అడగండని అంటున్నారు. పేర్లను వేవర్లో ప్రకటించడం ద్వారా న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ డి.అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం):- అధ్యక్షా, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇద్దివానిపాలెం అనే మత్స్యకారుల గ్రామం వుంది. ఆ గ్రామంలోకి సముద్రపు నీరు వస్తూ వుంది. సమదుర్పు నీరు రాకుండా అడ్డుగోడ కట్టి దాదాపు పాతిక సంవత్సరాలు అయింది. అది శిధిలావస్థలో వుంది. ఇప్పుడు ప్రొటెక్షన్ వాల్ కట్టడానికి ఏ డిపార్ట్‌మెంట్ వారూ ముందుకు రావడంలేదు. పంచాయతీరాజ్, మైనర్ యిరిగేషన్, ఆర్.అండ్ బి డిపార్ట్‌మెంట్స్ వారూ తమకు సంబంధం లేదని అంటున్నారు. ఈ గ్రామంలోకి సముద్రపు నీరు రాకుండా వుండడానికి ఏ డిపార్ట్‌మెంట్ యాక్షన్ తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, నేను ఆ గ్రామానికి వెళ్లాను. సైక్లోన్ రిలీఫ్ క్రింద రెవిన్యూ డిపార్ట్‌మెంట్ బడ్జెట్ ఎలకేట్ చేస్తుంది. సముద్రపు ఆటుపోట్ల మూలంగా ప్రతి సంవత్సరం వీరు లోపలికి రావడం జరుగుతోంది. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారే చేయవలసి వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. అచ్యుతరామయ్య:- అధ్యక్షా, సైక్లోన్ రిలీఫ్ క్రింద రు. 1 లక్ష శాంక్షన్ అయింది. ఆ డబ్బును ఏ డిపార్ట్‌మెంట్ ఖర్చు చేయవలసి వుంటుందని కలెక్టర్ గారిని అడిగాను. ఆ రూ. 1 లక్ష ఏ డిపార్ట్‌మెంట్ వారు ఖర్చుచేయాలో తెలియని పరిస్థితి వుంది. వీదో ఒక డిపార్ట్‌మెంట్ ఖర్చు చేయాలి కదా.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- వర్టిక్యులర్స్ యిస్తే కలెక్టరుకు చెప్పి వర్క్ తీసుకునే విధంగా చేస్తాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, ఇది హోం మినిష్టర్ గారికి, రెవిన్యూ మినిష్టర్ గారికి సంబంధించిన విషయం. హైదరబాదులోని మియాపూర్

సమీపంలోని మాతృశ్రీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన విషయం. 1981 లోని సొసైటీ వారు దాదాపు 1150 మందికి స్థలం రిజిస్ట్రేషన్ చేశారు. 1953 వరకు ఆ స్థలం అబ్దుల్ బాసిత్ అలీఖాన్ అనే వ్యక్తికి చెంది వుండేది. 1954లో బాకర్‌ఖాన్ ఆ స్థలాన్ని కొన్నారు. 1963లో రాంజ్ఞానేశ్వర్, యం.వి. గుప్తా, రఘువీరయ్య మొదలగువారు సర్వేన్ చేసి, 1979లో 2530/79 డాక్యుమెంట్ ద్వారా మాతృశ్రీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారికి అమ్మడం జరిగింది. వారు సభ్యులకు 44/1, 44/2, సర్వే నెంబర్స్‌తో 148 ఎకరాల భూమిని ప్లాట్సుగా విభజించారు. ప్రభుత్వం కూడా ల్యాండ్ సీలింగ్ అనుమతిని 5242/78 ద్వారా యిచ్చింది. 1994లో లే అవుట్ అప్రూవ్ అయింది. పాటలో ఇండ్ల నిర్మాణంలో వుండగా గత వారం రోజులుగా రాజకీయ నాయకుల పేర్లతో గూండాలు ఆక్రమించడం జరిగుతోంది. ప్లాట్స్ ఓనర్స్ అక్కడకు వెడితే చితకగొడుతున్నారు. ప్లాట్లు చూసుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి వున్నది. క్రింది మధ్యతరగతి వ్యక్తులు 200 గజాల చొప్పున ప్లాట్లు కొనుక్కొని, ఇళ్ల నిర్మాణం చేస్తే, చట్టబద్ధంగా కొన్న భూములను ఆక్రమించడం అన్యాయం. ప్రభుత్వ భూములను ఎలాగూ ఆక్రమిస్తున్నారు. ఇటువంటి విధానాలు కొనసాగకుండా వెంటనే పోలీసుల ద్వారా చర్యలు తీసుకొని స్థల యజమానులకు రక్షణ కల్పించండి. 1150 మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన సమస్య కనుక దయచేసి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే భూకబ్జాలు యింకా ఎక్కువ అవుతాయి. దయచేసి చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- ఈ అంశాన్ని నేను పత్రికల్లో చూశాను. రెండు ప్రైవేట్ పార్టీలకు చెందిన వ్యవహారంగా వార్తలను బట్టి తెలుస్తున్నది. నేను రంగారెడ్డి కలెక్టరు గారి నుండి యిమిడియెట్‌గా రిపోర్ట్ కాల్ ఫర్ చేస్తాను. ప్రభుత్వ పరంగా చేయగలిగిన సహాయం చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఆర్డీల సమర్పణ

శ్రీమతి పి.భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థినికి జరిగిన ఘోర సంఘటనకు సంబంధించిన అంశం. అనూరాధ అనే విద్యార్థిని రెండు మూడు సంవత్సరాలుగా శ్రీనివాసరెడ్డి అనే సహవిద్యార్థి వల్ల అనేక వేధింపులకు గురి అయింది. ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చినప్పటికి చాలా నిర్లక్ష్యవైఖరిని అవలంబించడం జరిగింది. అంతే కాకుండా ప్రిన్సిపాల్ ప్రవర్తన కూడా సక్రమంగా లేదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం పేర్కొనడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- పిటీషన్ పంపండి.

శ్రీమతి పి.భారతి:- అధ్యక్షా, మా డిమాండ్స్ చెప్పి పిటిషన్ యిస్తాను. అక్కడి ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి. మహిళా శాసనసభ్యులతో కూడిన కమిటీని

పరిశీలన కోసం పంపాలి. యూనివర్శిటీలో ప్రశాంత వాతావరణం ఏర్పడే వరకు పరీక్షలను వాయిదా వేయాలి. శ్రీనివాసరెడ్డి పట్ల కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ కె.రామకృష్ణ (అనంతపురం):- అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని స్టాంప్ వెండర్స్ తరపున యిస్తున్న పిటిషన్. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల ఆదాయం సమకూర్చే స్టాంప్ వెండర్స్‌కు యిచ్చే కమిషన్ అతి తక్కువగా వుంది. నూటికి రూ. 2.20 మాత్రమే గత 20 సంవత్సరాలుగా యిస్తున్నారు. రూ. 2.20 కమిషన్ వల్ల యిబ్బంది పడుతున్నట్లు వారు అనేక మార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రిగారికి, రెవిన్యూ మంత్రిగారికి అప్పీలు చేసినా వారి సమస్య పరిష్కారం కాలేదు. పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

10.40 ఉ. శ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు):- స్పీకర్ సార్, ఇది వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించిన పిటీషన్. పాడేరులో కమ్యూనిటీ హాస్పిటల్‌లో ముగ్గురు డాక్టర్స్‌కి ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. ఒక డాక్టర్ మెంటల్‌కు సంబంధించినతను, రెండవ డాక్టర్ అమాయక రోగుల నుండి లంచాలు తీసుకొంటున్నాడు. ఆఖరికి డెడ్‌బాడీల విషయంలో కూడా ఇటీవలే రెండువేల రూ.లు డిమాండ్ చేశాడు. అతని గురించి రోజూ పేపర్లో వస్తున్నది. దయచేసి ఆ డాక్టర్‌ని సస్పెండ్‌చేసి, కమ్యూనిటీ హాస్పిటల్‌లో ఇద్దరు లేడీ డాక్టర్స్‌ను వేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ పి.చందర్‌రావు (కోదాడ):- అధ్యక్షా, నేను ఇచ్చే పిటీషన్ హెల్త్ మినిస్టర్‌కు సంబంధించినది. కోదాడ నియోజకవర్గంలోని మునగాల మండల సివిల్ హాస్పిటల్ రెండు ఎకరాల విస్తీర్ణంలో ఎప్పుడో బ్రిటీష్ పరిపాలన కాలంలో నిర్మించబడింది. అయితే చుట్టూ కాంపౌండ్ లేకపోవడం వల్ల చాల ఇబ్బంది కలుగుతున్నది. హాస్పిటల్ బిల్డింగ్ కూలిపోయే దశలో అస్తవ్యస్తంగా ఉంది. కాబట్టి వెంటనే బిల్డింగ్సుకు మరమ్మతులు చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

Sri Gade Venkata Reddy:- Sir, this petition relates to non-payment of salaries to the Aided Junior College lecturers. This petition is enclosed with some other papers. Sir, I am sending this to you. Please pass on the same to the Concerned Minister.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించిన పిటీషన్. దాదాపు సంవత్సరం కాలంగా ఈ శాఖ కుంభకర్ణ నిద్రలో ఉన్నదని ఈ పిటీషన్ ద్వారా తెలియచేస్తున్నాను. విజయవాడ వరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకేకాక మారుమూల గ్రామాల సౌకర్యంకోసం రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బదిలీ చేయమని శాసనసభ్యుడిగా మూడు సార్లు లేఖ వ్రాయడం జరిగింది. అంతేకాకుండా గత అక్టోబరులో కలెక్టరుకు కూడ ఒక రిప్రజెంటేషన్ పంపించాను. దానికి ఇంత వరకు సమాధానం రాలేదు. ఆఫీసును మార్చని కారణంగా ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి కలెక్టరుగారి నివేదికను వెంటనే తెప్పించుకొని, పరిశీలించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ):- అధ్యక్షా, నాకు స్పెషల్ మెన్షన్ క్రింద అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే, నేను చెప్పబోయే అంశం వందలాది క్యాండిడేట్స్‌కు సంబంధించినది. ప్రభుత్వం ఇటీవల అసోసియేట్ లెక్చరర్స్ పోస్టుల భర్తీ కోసం ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేసింది. అందులో అకాడమిక్ కేరీర్ పేయిటేజ్ క్రింద 50 పర్సెంట్ మార్కులు వేస్తున్నారు. అయితే ఒక్కొక్క యూనివర్సిటీలో ఒక్కొక్క రకంగా పేపర్స్ ఎవాల్యుయేట్ చేస్తారు కాబట్టి అందరు క్యాండిడేట్స్‌కు న్యాయం జరగదని వారు పిటీషన్ పెట్టుకున్నారు. ఈ విషయంలో తప్పకుండా యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఇది వికలాంగుల కార్పోరేషన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ తమకు వేతనాలు చెల్లించడం లేదంటూ పెట్టుకున్న పిటీషన్. ప్రతి నెల తమకు వేతనాలు చెల్లించడం లేదని, ఇబ్బందులు పడుతున్నారని పిటీషన్ పెట్టుకున్నారు. కాబట్టి మీరు వెంటనే విచారణ జరిపించి, సిబ్బందికి ప్రతి నెల జీతాలు చెల్లించే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు :- అధ్యక్షా, కొబ్బరి పీచుతో తయారుచేసే వస్తువుల గురించి ఒక సొసైటీ పేరూరు గ్రామంలో 300 మంది సభ్యులతో ఏర్పడింది. గవర్నమెంట్ 5 లక్షల రూపాయలు కూడా శాంక్షన్ చేసింది. అయితే ఇప్పటివరకు ఆ డబ్బు బ్యాంక్‌లోనే ఉంది. తప్ప, ఫ్యాక్టరీ కట్టుకోవడానికి ఇంతవరకు ఇవ్వలేదు. ఫ్యాక్టరీ కట్టుకోవడానికి ఆ సొసైటీ వారికి సరైన స్థలం దొరకలేదు. కాబట్టి ప్రభుత్వంవారు స్థలాన్ని ఇప్పించవలసిందిగా కోరుతూ, ఈ పిటీషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు):- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం నా హక్కులకు భంగం కల్గించిన విషయం. 12-9-1996వ తేదీన, ఆంధ్రభూమిలోనూ, 16-9-1996వ తేదీన డక్కన్ క్రానికల్ పేపర్‌లోనూ వ్యక్తిగతంగా నన్ను విమర్శిస్తూ, సంఘంలో నా పరువు ప్రతిష్టలకు భంగం కల్గించే విధంగా ఇష్టం వచ్చినట్లు ప్రచురించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దానిపై చర్య తీసుకోవలసిందిగా మిమ్మల్ని కోరుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- మీ చేతిలో పిటీషన్ కనబడటం లేదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఏడాదిగా జీతాల్లేవు. విద్యాశాఖ మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. దయచేసి వారికి జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయమని. అసలు సంవత్సరం నుండి ఎందుకు జీతాలు ఇవ్వకుండా ఉద్యోగాలు చేయిస్తున్నారు అని విద్యాశాఖ మంత్రిగారిని అడుగుతున్నాను.

Sri Gade Venkata Reddy:- Sir, I have given a Privilege Motion with regard to opening of Community Hall Building in my own constituency by the Hon'ble Central Minister for Urban Development, Sri.Ummareddy Venkateswarlu, on the ill-advice of some of the local leaders. Sir, the funds for the construction of this building were arranged from my own Constituency Development Fund. Sir, this incident had taken place on 20- 7-96, when the Assembly was in vogue. Without the knowledge of mine, and the other officers there they fixed a tablet on the wall by naming " Constituency Development Charge" and the names of the persons who are not actually entitled to have their names on the Board were also displayed. All this has taken place without any knowledge and prior information to me. i wish to bring to your notice that this is quite contrary to the resolution passed by this august House, under your leadership. Here, I would like to remind that when you were in opposition, Sri Bhupathi Raju Vijayakumara Raju, the then Member of Parliament, fixed a programme without the knwoledge of Sri D.Sivarama Raju, the then MLA of Athili, in his own constitutency. The then Hon'ble Chief Minister, Sri K.Vijaya Bhaskar Reddy, cancelled the programme at the request of the MLA. Sir, it a glaring reality that the building was located in my constituency and funds for the construction of the same was given from my constituency development fund. Sir, I will read the words written on the tablet. They are "Palaparthi David Raju, Bathula Brahmananda Reddy, Parchur Niyojikavarga Telugu Desam Party Incharge.". అందువల్ల తమరికి మనవి చేసేదేమిటంటే, ముఖ్యమంత్రిగారు కూడ ఇక్కడే ఉన్నారు. మీరు

ఒక ప్రోటోకాల్ పెట్టండి. మాకేమి ఇబ్బంది లేదు. సంబంధిత మంత్రిగారు, లేదా ఇంకా ఎవరైనా మాకు తెలియపరిచి, మేము ఆ ప్రోగ్రామ్‌కు రాకపోతే మీ తప్పు లేదు. కాని మాకు తెలియకుండానే పట్టాల డిస్ట్రిబ్యూషన్, ఇతర గవర్నమెంట్ ఫంక్షన్స్ జరిగిపోతున్నాయి. గతంలో ఎన్నో స్టాడింగ్ ఆర్డర్స్, తీర్మానాలు చేశాం. వాటన్నింటిని ఉల్లంఘిస్తున్నారు. Sir, there is another man, by name Sri Gorantla Gnanayya Chowdhary, President of some society, thus giving an impression as if the total thing was directed by Gram Panchayat, Sir, the entire thing comes under privilege because it is quite contrary to the resolution which we have passed in this august House. So, I request you to direct the Government to call a report on this issue from the concerned officer and refer the same to the Privileges Committee. I will also request that instead of referring the same to Privileges Committee, the Hon'ble Speaker may write a letter to the Hon'ble Minister for Urban Development not to repeat these types of things again. Sir, a similar case had happened in Sri Laxinarayana's case also, yesterday. Sir, the persons involved are liable to come under privilege issue. If the Hon'ble Speaker does not protect the interests of the Members and if we will not get the privileges which we are entitled for, there is no meaning of our sitting here. Sir, this incident had taken place when the House is going on. He may be a Minister, but atleast he must have the courtesy to inform me, stating that he is going to do this. Moreover, the local people objected to the opening of the building which is half complete, and in a construction stage. Sir, wihtout my knowledge these things have happened. I, therefore, request you Sir, to give a direction to the concerned Minister and department people to see that the names of the unwanted people may be removed from the tablet and they may be made liable.

ఇప్పుడు ఉన్న "ట్యాబ్లట్"ను రిమూవ్ చేయాలి. ఇది ఆఫీసర్స్ నాలెడ్జ్ లేకుండా జరిగింది. ఇక్కడ ముఖ్యమంత్రిగారు, లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మినిస్టర్‌గారు కూడ ఉన్నారు. ఈ ఫోటోలు తమరికి పంపిస్తున్నాను. ప్రివిలేజ్ మోషన్‌కూడ మార్నింగ్ ఇచ్చాను. పిటీషన్‌తోబాటు ఒరిజినల్ ఫోటోలు పంపిస్తున్నాను. మీరు కూడ వాటిని చూడండి. నా స్వంత నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఖర్చు పెట్టిన పథకం అది.

Mr. Speaker:- I have received your notice and it is under examination. So far as the Ministers involvement is concerned, I will write an advisory letter to him.

Sri P.Ashok Gajapthi Raju:- Sir, certainly it is a mistake. We will do our best to correct it and see that such things do not get repeated.

శ్రీ గాదె వెంకటరెడ్డి:-గవర్నమెంట్ బిల్డింగ్స్‌కు సంబంధించిన ట్యాబ్లెట్స్‌లో తెలుగుదేశం పార్టీజిల్లా అధ్యక్షుల పేర్లు, ఇతర పార్టీ కార్యకర్తల పేర్లు వ్రాయడం చాలా అన్యాయం సార్. They are not able to have a tablet on the Government building. How they can exihibit the names of persons who are in Telugu Desam Party?

Mr. Speaker:- I will look into the matter and get the report. Please sit down.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, విశాఖపట్టణంలోని కె.జి. హాస్పిటల్‌లో జరిపిన కన్యత్వ పరీక్షకు సంబంధించిన అంశం.

మిస్టర్ స్పీకర్:- అది అయిపోయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయిపోయింది కరక్టే. కాని ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెపుతామని లేచాను. అధ్యక్షా, ఈ అంశం గురించి అక్కడ దుమారం లేచి, అది క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం జరిగింది, కన్యత్వ పరీక్ష జరిగిందని ఒకసారి, జరగలేదని మరొకసారి రిపోర్టులు రావడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు ఏమిటంటే, ఈ వివాదానికి కేంద్ర బిందువు అయిన ప్యారీ బేగం అనే అమ్మాయి గురించి పట్టించుకోలేదు. డాక్టర్ల నిరవధిక సమ్మెను ఉపసంహరింపచేసేందుకు ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకొన్నారు, దానికి ప్రతిపక్షనాయకులు సహకరించారు. కాని ఆ ప్రాయరీ బేగం అనే అమ్మాయి, తన గ్రామంలో కాని, వేరే గ్రామాల్లో కాని అసహ్యించుకొనబడి నవ్వులపాలు అయ్యే అవకాశం ఉంది. ఆమె రక్షణకు ముఖ్యమంత్రిగారు ముందుకు రావాలి. శాసనసభలో అన్ని పార్టీల వారూ యిచ్చిన ఈ రిపోర్టు ఫైనల్ కాదు. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని డాక్టర్ల సమ్మె పరిష్కారానికి మాత్రమే ఉపయోగపడింది. కాని సంబంధిత ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల చర్యలు ఎలాగూ కొనసాగుతాయి. ప్యారీ బేగం తల్లిదండ్రులు అంటున్నారు. యింతమంది విద్యార్థులు పోయినా వారికేమీ కాకుండా యిట్లా మాపిల్లకే అయిందనే బాధతో వున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలిసింది. 18 సంవత్సరాల మైనర్ బాలికామె. ముఖ్యమంత్రి గారు ఆమెకు నమ్మకం కలిగించడానికి ప్రయత్నించాలి. ఇది ప్రధానమైన విషయం. Total circumstances of the situation have to be considered. I request through you, Sir, to come to her rescue. పత్రికలలో ఫ్రంటు పేజీలో రాష్ట్రవ్యాప్తంగా వస్తే ఆమెకు బాధకలుగుతుంది. ఆమె చేయని నేరం అది. రిపోర్టు ఏ విధంగా వచ్చినప్పటికీ, ఏ విధంగా వాళ్లు చిత్రీకరించినప్పటికీ కేంద్రబిందువు మాత్రం ఆమెనే. ఆమె జీవితంలో ఒక నమ్మకం కలిగించడానికి ముఖ్యమంత్రి గారు ఉద్యోగం కల్పించాలని కోరుతున్నాను.

Mr. Speaker:- it is left to the Government.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తమద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను అధ్యక్షా, ఆ అమ్మాయి ఈ విధంగా నవ్వులపాలయింది. నర్సు ఉద్యోగం చేయలేనంటోంది. ఆటలలో ఫస్టు వుందట. కాబట్టి యింకో ఉద్యోగం ఏదైనా యివ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, తప్పకుండా ఎగ్జామిన్ చేసి న్యాయం చేయిస్తాము.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ):- అధ్యక్షా, నేను స్పెషల్ మెన్షన్ ద్వారా వస్తున్నాను. విశాఖపట్నం రైల్వేలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలున్నాయి. అత్యవసరంగా తమరు అసెంబ్లీకి రమ్మన్నా, కమిటీ మీటింగుకు రావాలన్నా రైల్వే రిజర్వేషను కోటా కొంత వుంది. ఎం.పి.లకు, ఎం.ఎల్.ఏ.లకు అధికారులకు ఈ సౌకర్యం వుంది. ఇప్పుడు కొత్తగా డి.ఆర్.ఎం. భండారీ గారు వచ్చేక కొన్ని రెస్ట్రిక్షన్సు పెట్టారు. సెకండ్ క్లాస్‌లో 36 వుంటే దానికి 18 కి తగ్గించారు. 3-టైర్ ఎ.సి.లో 12 వుంటే 6 చేశారు. 2-టైర్ ఎ.సి.లో 8 కి 2 చేశారు. 5 గురు శాసనసభ్యులు దాటి 6వ శాసనసభ్యుడు వంపితే ఎమర్జెన్సీ కోటా యివ్వడం లేదు. నిన్న శివాజీ గారి భార్యకు రిజర్వేషను లేకుండా హింసపెట్టారు. నిన్న నేను, నా శ్రీమతి వస్తూవుంటే నాకు రిజర్వేషనిచ్చి, ఆమెకు యివ్వలేదు. మొన్న గోపాలరావు గారికివ్వలేదు. బాబూరావు గారికివ్వలేదు. ఈ డి.ఆర్.ఎం. భండారీ గారు ఎం.ఎల్.ఏలకు, ఎం.పి.లకు యివ్వనక్కరలేదని, ఉన్న కోటాలోనే ఎడ్జస్టు చేసుకోవాలని అంటున్నారు. అత్యవసర సమావేశాలకు, ఆదివారం వెళ్లి రావడానికి దీని వల్ల యిబ్బందులు ఎదురవుతున్నాయి. తమరు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలి. మా జిల్లాలో ముగ్గురు ఎం.పి.లు రైల్వే మినిస్టరు పాశ్వాన్‌గారికి లేఖ వ్రాసినా వారి నుంచి ప్రతిస్పందన లేదు. ఎం.పి.లకు, ఎం.ఎల్.ఏలకు ప్రత్యేకంగా యివ్వనక్కరలేదని ఉన్న కోటాలేనే ప్రయాణం చేయమని అంటున్నారు. తమరు చొరవ తీసుకొని డి.ఆర్.ఎం. గారి ద్వారా యాక్షను తీసుకొని గతంలో స్టాన్లీ బాబుగారున్నప్పుడు ఎంత కోటా వుందో ఆ కోటాను పునరుద్ధరింపజేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- This may be taken up with the Railway authorities.

Sri P.Ashok Gajapathi Raju:- Certainly, we will take up the matter with the Railway authorities. This is the facility made available to the People's Representatives in order to attend to their work. This facility is now withdrawn. We will definitely take up.

రూలు - 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము.

పశ్చిమగోదావరి జిల్లాలోని బూసిరాజుపల్లి గ్రామ గిరిజనులపై స్థానిక భూస్వామి మద్దతుదారులు దాడులు చేయుట గూర్చి.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలంలో బూసరాజుపల్లెలో గిరిజనులకు, గిరిజనేతరులకు గొడవలు జరిగేయి. ఈ సమస్య మొత్తం జిల్లా అంతటా కూడా గిరిజనులు, గిరిజనేతరుల మధ్య పెద్ద సమస్యగా పరిణమించింది. బూసరాజుపల్లె బుట్టాయిగూడెం మండలంలో వుంది. ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు కాబట్టి సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంది. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం మండలాల్లో గిరిజనుల భూములను పెద్ద పెద్ద భూస్వాములు, రాజకీయాలలో వున్నవారు ఆక్రమించుకోవడం వల్ల తగాదాలు వస్తున్నాయి. జీలుగుమిల్లి మండలం దర్భగూడెం పంచాయతీలో మొదట ఈ తగాదా ప్రారంభమైంది. అనేక సంవత్సరాలుగా గిరిజనుల భూములను గిరిజనేతర్లు ఆక్రమించుకోవడం, బినామీ పేర్లతో సాగుచేసుకోవడం వల్ల అమాయకులైన గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. మంత్రిగారి ప్లేట్‌మెంట్‌లో కొన్ని అవాస్తవాలున్నాయి. నేను, కుంజా బొజ్జిగారు, రామయ్యగారు అక్కడకు పోవడం జరిగింది. బూసరాజుపల్లిలో కరటం రాంబాబు అనే ఆయన మధ్యవర్తిగా వెళ్లినట్లు వుంది. కాని అది వాస్తవం కాదు. బూసరాజుపల్లెలో బన్నే వెంటయ్య అనే ఆసామికి చెందిన 2 ఎకరాలలోని మొత్తం బెండకాయ మొక్కలను పీకి, గిరిజనేతరులు నాశనం చేశారు. దాని ప్రక్కనే హరిజనులకు 20 ఎకరాల పట్టాలున్నాయి. హరిజనులను అడ్డం పెట్టుకుని వారిని ముందు పెట్టి కరటం రాంబాబు నాయకత్వంలో 5వ తేదీన చుట్టూవున్న గ్రామాల వారిని పోగుచేసి, మధ్యవర్తి పేరు మీద, 2 వేల మంది గిరిజనేతరులు ఎటాక్ చేయడం వల్ల గత్యంతరం లేని పరిస్థితులలో ఆ దాడులు తట్టుకోలేక గిరిజనులు ఆత్మరక్షణ చేసుకోవాల్సివచ్చింది. ఆ సందర్భంగా వారికి, వీరికి కూడా దెబ్బలు తగిలేయి. గిరిజనేతరులు ఆసుపత్రులలో చేరారు. కాని గిరిజనులు గుడిసెలలో వుండేవాళ్లు, అడవులలో వుండే వసర్లు వేసుకుని వున్నారు. కరటం రాంబాబు నాయకత్వంలో ఉన్న భూస్వాములు, పెద్ద రైతులు గిరిజనుల భూములను ఆక్రమించుకొని హెరాస్ చేస్తున్నారు. జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాలలో 70శాతం గిరిజనేతరులు, 30 శాతం గిరిజనులు వున్నారు. కరటం రాంబాబు నాయకత్వంలో 5వ తేదీన అక్కడకు వెళ్లి దౌర్జన్యం చేసి, బెదిరిస్తే గొడవలు జరిగితే 6వ తేదీన మీటింగు పెట్టి, 2 వేల మందిని ప్రోగుచేసి జీలుగుమిల్లి మండలం ఎమ్మార్వో ఆఫీసును, జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో ఆఫీసును తగల బెట్టారు. బినామీ పేర్లతో రికార్డులు బయటపడతాయని ఆ ఆఫీసులను తగలపెట్టారు. కరటం రాంబాబు నాయకత్వంలో గిరిజనుల భూములను ఆక్రమించుకోవడం కోసం యిది జరిగింది. (11.00 ఉ.) అధ్యక్షా, మనకు 1070 యాక్ట్ ఉంది. దీనిప్రకారం గిరిజనేతరులు గిరిజనుల భూములకు గానీ, హక్కులకు గానీ హాని తలపెట్టినప్పుడు, ఆక్రమించుకొన్నప్పుడు దానిని కాపాడి వారి హక్కులను పరిరక్షించవలసి ఉంది. అక్కడ బినామీ పేర్లమీద గిరిజనుల భూములను కొట్టివేస్తున్నారు. అక్కడ దానిపై పోరాటం జరుగుతోంది. 1959లో ఈ గిరిజన భూములు ఏ గవర్నమెంట్ ఏజెన్సీ కొనవచ్చని క్లాజ్ వుండగా, 1970లో మరల ఈ 1070 యాక్ట్‌ను సవరించి స్ట్రిక్ట్‌గా గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనడానికి వీలులేదని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు విశాఖపట్టణం వెళ్లినప్పుడు

కూడా ఈ యాక్ట్‌ను సవరిస్తామని అన్నారు. మా జిల్లాలో కూడా మరొకసారి ఈ యాక్ట్‌ను సవరిస్తామని చెప్పడం జరిగింది. అందువలన నేను ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే ఈ 1070 యాక్ట్‌పై ప్రభుత్వ పాలసీ ఏమిటి? గిరిజనుల భూములను కాపాడుతారా? వారిపై 114 క్రింద కేసులు పెట్టి అరెస్ట్‌చేసి సెంట్రల్ జైలులో పెట్టారు. గిరిజనేతరులు 2 ఎం.ఆర్.వో. ఆఫీసుల్ని తగులబెట్టారు. వారిని అరెస్ట్ చేయకుండా రాజకీయ పెద్దలు, మా జిల్లా మంత్రిగారి హస్తం కూడా ఇందులో ఉందని అనుకొంటున్నారు. నాకు తెలియదు. ఈనాడు ఏదయితే కేసుల పెట్టించి అరెస్టు చేసారో, అ కేసులు ఎత్తివేయాలి. ఎం.ఆర్.వో. ఆఫీసు తగులబెట్టిన వారిమీద కేసు పెట్టలేదు. పోలీసులు, అధికారులు, రాజకీయ పార్టీలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. ఏకపక్షంగా గిరిజనుల మీద నిన్న కాక మొన్న 40 కేసులు పెట్టారు. వాటిని ఎత్తి వేయాలి. ఎం.ఆర్.వో. ఆఫీసు రికార్డులు తగులబెట్టిన వారిపై కేసులు పెట్టాలి. కరటం రాంబాబు అనే వ్యక్తిపై కేసు పెట్టాలి. 1070 యాక్ట్‌పై ప్రభుత్వ విధానం చెప్పాలి. వారి హక్కులను కాపాడవలసి ఉంది. దీనిమీద ముఖ్యమంత్రిగారు మంత్రిగారు తగుచర్య తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

(సిపిఐ పార్టీకి చెందిన గౌరవసభ్యుడు శ్రీ పి.రామయ్య లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:- మీవేరు లేదండి. ఒకపార్టీకి ఒకరికే ఇస్తాను. కావాలంటే మంత్రి గారిని క్లారిఫికేషన్ అడగండి.

(అంతరాయం)

ప్లీజ్, కూర్చోండి, ఇది ఒక ప్రాక్టీసయి పోయింది. మీరు ఎంతమంది పేర్లు ఇచ్చినా పార్టీకి ఒకరే మాట్లాడుతారు. కూర్చోండి.

(S/Sri M.A.Gafoor and P.Ramaiah were still on their legs demanding for opportunity)

It has been agreed in the Business Advisory Committee that only one person from each party would be allowed. Why are you so particular? Please take your seats.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- నిన్న మొన్న 304 మీద ఒక పార్టీకి ఇద్దరు ముగ్గురు మాట్లాడారు. నిన్న మొన్న జరిగింది. నేను సీట్లో ఉన్నప్పుడు పార్టీకి ఒక్కరినే మాట్లాడిస్తాను.

శ్రీ పి.రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగితే ఇంకొకరు అడుగుతారు. ఇంకొకరు అడిగితే మరొకరు అడుగుతారు. ఎంతమందికి ఇస్తాను?

శ్రీ పి.రామయ్య:- రోజుకొక పద్దతి, గంట గంటకు ఒక పద్దతి నడుపుతారా?

మిస్టర్ స్పీకర్:- పేర్లు వున్నవారికి అందరికీ ఇవ్వరు. ఇది 304 అర్ధం చేసుకోండి. ఎడ్యుయిజరీ కమిటీ మీటింగ్‌లో మనం ఒక నిర్ణయం తీసుకొన్నాము. బహుశా వెనకవారికి తెలియకపోవచ్చు, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు):- 304 మీద ఒకపార్టీ వారు ముగ్గురు, నల్గురు మాట్లాడిన ఉదాహరణలు ఉన్నాయి.

Mr. Speaker:- Let me make it clear. I permit you. But you cannot demand. I wish to be firm.

శ్రీ పి.రామయ్య:- మేము రిక్వెస్ట్ చేసుకోవచ్చు. డిమాండ్ లేదు. తమరి దృష్టికి తేవచ్చు. తేవడానికి కూడా అవకాశం ఇవ్వనంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- రామయ్యగారూ, రాఘవరెడ్డిగారూ, మీకు తెలుసు. మీరు సీనియర్ మెంబర్లు, 304లో 10 పేర్లు ఉండవచ్చు. పార్టీకి ఒక్కరి చొప్పున ఇస్తాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మీ ప్రొసీడింగ్స్ తీసి చూడండి.

Mr. Speaker:- Without knowing the procedure, you cannot go on demanding. All Members cannot raise and demand at a time.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, రాజగోపాల్‌గారు కొన్ని విషయాలు సభ దృష్టికి తెచ్చారు. మేము అక్కడకు స్వయంగా వెళ్లాము. ఒక ప్రతినిధి వర్గంగా వెళ్లడం జరిగింది. అక్కడ ప్రొపర్‌గా వున్నవారు ధనబలం, కండబలం కలిగిన భూస్వాములు గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు భూమి దక్కకుండా చేయాలని వున్నారు. దానితో గిరిజనులు భయభ్రాంతులై వున్నారు. అక్కడ వున్న జిల్లా రెవిన్యూ అధికారులు కొంత ప్రశాంతత ఏర్పాటుచేసి వివాదం పరిష్కారం చేసే ప్రయత్నాలలో వున్నారు. (11.10 ఉ.) కాని అక్కడ ఉన్న రాజకీయ పలుకుబడి కలిగినవారు, అక్కడున్న అధికారులపై ఒత్తిడి తెచ్చి భూ సమస్య పరిష్కారానికి అధికారులు సహకరించకుండా చేయడానికి పూనుకుంటూ వచ్చారు. అందుకనే అక్కడ గిరిజనులలో పెద్ద అనుమానం వచ్చింది అనే విషయాన్ని ప్రభుత్వం నోట్ చేసుకోవాలని తమద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ తదుపరి నిజంగా రాజీ ప్రయత్నం అక్కడ చేయాలనుకుంటే 2000 మంది గిరిజనులేతరులను కూడగట్టుకుని అక్కడ ఉన్న భూస్వాములు బూసరాజువల్లి గిరిజన గూడెంపై దండెత్తడానికి వెళ్లారంటే, ఇది ఎంత మాత్రం సమంజసం కాదు, సభ్య ప్రపంచం ఆమోదిస్తుందా అని అడుగుతున్నాను. అక్కడ ఉన్న 8 ఎకరాలలో నాట్లు వేసుకుంటే వారు పీకేశారు. పీకివేయడమే కాకుండా వెంటయ్య అనే వ్యక్తి భూమిలోకి వెళ్లి నారును పీకేసి, మామిడి చెట్లను నరికివేసి ఇంజన్లు బావిలో వేసి, నాగలిని బావిలో వేసి నానా భీభత్సం సృష్టించారు. అంతే

కాకుండా ఈ గిరిజనులు భూ వివాదం రేపకుండా ఉండడానికి వారిని భయపెట్టాలనే ఉద్దేశ్యంతో ఆ గూడెంపైకి దండెత్తారు. వారు ఆత్మరక్షణ కోసం పూనుకుంటే దానిని పెద్ద నేరంగా పరిగణించి వారిని చంపడానికి వెళ్లివారిని, ధ్వంసం చేయడానికి వెళ్లినవారిని, వారి పల్లెపై దాడులు చేయడానికి వెళ్లినవారిని, ఒదిలిపెట్టి, దాడికి గురైన గిరిజనులను, వారి పిల్ల జెల్ల, స్త్రీలు మొత్తం 114 మందిని జైలులో పెట్టి స్తారా? వారిని రాజమండ్రి పంపుతారా? ఇదెక్కడి న్యాయం? మేము అక్కడకు 7వ తారీఖున, 8వ తారీఖున వెళ్లాము. బూసరాజుపల్లె పోలీసు స్టేషనులో పరిశీలిస్తే అక్కడ ఉండే స్త్రీలు, పిల్లలు నానా గోలపెట్టి వీడుస్తున్నారు. ఎస్.ఐ.ను వాకబు చేస్తే ఎస్.ఐ. కనపడడు. సి.ఐ.ను వాకబు చేస్తే సి.ఐ. కనపడడు. ఆఖరికి డి.ఐ.జి దగ్గరకు వెళ్లి చెప్పుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఆ స్త్రీలు దండయాత్ర చేస్తారా? ఆ స్త్రీలు వీరిని కొట్టారా? ఇదెక్కడి ప్రపంచము? ఇదెక్కడి పద్ధతి, ఇదెక్కడి రూల్స్? ఎవరు చేశారు ఆ పని? ఆ స్త్రీలను పురుషులతోపాటుగా జైలులో పెడతారా? ఇదేమి పద్ధతి? కాబట్టి మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే, ఇది బూసరాజు పల్లె, బుట్టాయగూడెంలకు సంబంధించిన పరిస్థితే కాదు, మొత్తం ఏజన్సీ ప్రాంతానికి సంబంధించిన విషయం. ఈశాన్య ప్రాంతాల విషయాలు చూస్తున్నాం. టీహారులో విషయాలు చూస్తున్నాము. గిరిజనుల మనోభావాలకు దెబ్బతగిలి రక్షణ లేకుండా పోతే, వారి భూములకు రక్షణ లేకుండాపోతే, వారి సంస్కృతికి రక్షణ లేకుండా పోతే వారు సహజంగానే కోపోద్రిక్తులవుతారు. అశాంతి ప్రబలుతుంది. ఈ అశాంతిని అదుపు చేయగల శక్తి లేకుంటే అదుపు తప్పే పరిస్థితి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అక్కడ ఉన్న భూవివాదాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం సెపరేట్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆ గిరిజనులపై పెట్టబడిన కేసులను తక్షణమే రద్దు చేయవలసిన పరిస్థితి ఉంది. తాలూకా ఆఫీసును ధ్వంసం చేసిన విద్రోహులపై కేసులు పెట్టి వారిని జైలుకి పంపించవలసిన అవసరం ఉంది. ఈ 3 చర్యలనూ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉంది. చాలా జాగ్రత్తగా ప్రభుత్వం ఆలోచించివారిపై కేసులు పెట్టి, గిరిజనులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ పి.సింగన్నదొర (పోలవరం):- అధ్యక్షా, నా నియోజక వర్గంలో బుట్టాయ గూడెం మండలంలోని బూసరాజుపల్లి అనే గ్రామంలో 5-8-96వ తేదీన గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య కొట్లాట జరిగింది. ఈ సందర్భంగా నేను తమద్వారా సభ దృష్టికి తీసుకు వచ్చేదేమిటంటే, సుమారు ఉదయం 8.00 గంటలకు వందలాది మంది గిరిజనేతరులు బూసరాజుపల్లె గ్రామ పరిసర ప్రాంతాలకు వెళ్లి, గిరిజనులకు చెందిన వరి, అరటి, బెండ తోటలను ధ్వంసం చేయడమే కాకుండా 4.00 గంటల వరకు ఆ గ్రామ పొలిమేరలలోనే ఉండడం జరిగింది. ఆ గిరిజన గ్రామంపై దౌర్జన్యం చేసిన తరువాత గిరిజనులు ఆత్మరక్షణార్థం ఎదురు తిరగడం జరిగింది. ఇందులో ముఖ్యంగా గమనించవలసిందేమిటంటే, ఉభయులు కొట్టుకున్న తరువాత ఒకే వర్గం వారిపై కేసులు పెట్టడం జరిగింది. గిరిజనులపైన 307 సెక్షన్ క్రింద కేసులు పెట్టడం చాలా అన్యాయం. తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ రోజు

వరకు 114 మందిని అరెస్టుచేయగా, 43 మంది రాజమండ్రి సెంట్రల్ జైలులో గత 15 రోజులుగా ఉన్నారు. అందులో దాదాపుగా 31 మంది పురుషులు, 12 మంది స్త్రీలు ఉన్నారు. వారిమీద 307 సెక్షను క్రింద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి. గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

జిల్లా కలెక్టరుగారు విచారణ జరిపించి సేకరించిన విషయాలను సభ దృష్టికి తీసుకురావాలి. కారణమేమిటంటే, 307 సెక్షను క్రింద కేసులు పెట్టడం చాలా అన్యాయం. ఈ రోజువరకు వారు జైలులోనే ఉన్నారు. ప్రభుత్వ పరంగా గవర్నమెంటు ప్లీడరు ఉన్నారు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో వీరు అరెస్టు అయిన తరువాత గవర్నమెంటు ప్లీడరును లేకుండా చేశారు. ఆరోజువరకు ఏలూరులో ఉండే దినకరరావు అనే ప్రభుత్వ అడ్వొకేట్ ఈ రోజు కనపడడంలేదు. అతను లేని కారణం చేత 15 రోజులుగా 31 మంది పురుషులు, 12 మంది స్త్రీలు రాజమండ్రి సెంట్రల్ జైలులో మగ్గుతున్నారు. 307వ సెక్షను క్రింద బుక్‌చేసిన కేసుకు బేయిల్ జిల్లా కోర్టు ఇవ్వాలి. వీరు ఆర్.డి.ఓ. కోర్టుకు వెళ్లి బెయిల్ దరఖాస్తు చేస్తే, సెషన్స్ కోర్టులో వేయాలని అన్నారు. ప్రభుత్వం నియమించిన వారు అరెస్టులోనే ఉన్నారు. దీనిని మీరు పరిశీలించి గిరిజనులకు తగు న్యాయం చేయాలి. ఈ ఉభయులు కొట్టుకున్న తరువాత గిరిజనేతరులు ఒక్కరినీ అరెస్టు చేయలేదు. వారిపై ఒక్క కేసు కూడా పెట్టలేదు. గిరిజనులు, గిరిజనేతరులు కొట్టుకున్నప్పుడు గిరిజనులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ పి.రామస్వామి:- అధ్యక్షా, సభ్యులు ఒక సీరియస్ విషయాన్ని గురించి చర్చిస్తున్నప్పుడు గవర్నమెంటు వైపు నుంచీ ఎవరూ లేరు, హోం మినిస్టర్ లేరు. ఇది చాలా అన్యాయం.

మిస్టర్ స్పీకర్:- ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి రెవిన్యూ మినిష్టర్ ఉన్నారు.

(అంతరాయం)

(At this juncture, Sri P.Ramaswamy was on his legs attempting to speak)

Mr. Speaker:- You don't want reply? Let me know.

Sri P.Ramaswamy:- "We will note it. We will send it." Saying like this is not proper.

శ్రీ జి.దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, ఇది కేవలం బుట్టాయిగూడెం సమస్యే కాదు. ఇది స్టేట్‌వైడ్ ప్రాబ్లమ్. ఈ బుట్టాయగూడెం సమస్య చెప్పేముందు ఒక విషయం తమద్వారా గౌరవ రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గిరిజనులు ముఖ్యంగా భూమి మీద ఆధారపడి బ్రతుకుతున్న సంగతి ప్రభుత్వానికి

తెలుసు. దాని కారణంగానే 1959లో ఈ గిరిజనులను ప్రొటెక్ట్ చేయడం కోసం, వారి భూమి వారికేదక్కేటట్లు చేయడంకోసం ప్రభుత్వం ఒక జి.ఓ.ను జారీ చేసింది. ఇందులో గల లోపాలను సరిచేసి, దానిని కట్టుదిట్టంగా అమలు చేయడంకోసం 1970, 1971, 1978 చట్టాలు తీసుకువచ్చింది. అయితే ఈ చట్టాలను సక్రమంగా అమలు పరచడంకోసం కొన్ని చోట్లమంచి అధికారులు పనిచేస్తున్నప్పటికీ, కొంత మంది భూస్వాములు వారికి లేనిపోనివి చెప్పి, బురదచల్లి రాజకీయం చేసి, వారిని వేరే చోటికి బదిలీ చేసి, వారికి అనుకూలమైన వారిని వేసుకుని, తమ కార్యక్రమాలను నిరాటంకంగా చేసుకుంటున్నారు. ఇది గిరిజనులకు, గిరిజనేతరులకు జరిగిన కోట్లాట కాదు. ఎవరైతే ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఏజెన్సీలలో భూములను ఆక్రమించుకున్నారో, తక్షణమే ప్రభుత్వం ఆ భూములను స్వాధీనపరచుకుని, వాటిని గిరిజనులకు పంచిపెట్టాలని గిరిజనులు డిమాండు చేస్తున్నారు. అంతేకాని ఏదో ఒక ఎకరమో, అర ఎకరమో ఉన్న గిరిజనేతరుల దగ్గర ఉన్న భూమిని లాక్కుని ఇబ్బంది పెట్టడంలేదు. బుట్టాయిగూడెం విషయానికి వస్తే ఇది కేవలం హరిజనులకు, గిరిజనులకు మధ్య జరిగిన గొడవకాదు. గిరిజనులు తమకున్న 8.5 ఎకరాల భూమిని పూర్వం నుంచి సాగుచేసుకుంటున్నారు. బడా భూస్వాముల దగ్గర ఏ రకంగా భూమి తీసుకోవాలని హరిజనులు గిరిజనులు చర్చించగా, ఈ విషయాన్ని భూస్వాములు తెలుసుకొని, వీరికీ, వారికీ గొడవ పెట్టి వారిని ఎలాగైనా విడదీయాలనే ఉద్దేశ్యంతోనే హరిజనులను రెచ్చగొట్టి లేనిపోని రభస క్రియేట్ చేయడం, తద్వారా శాంతిభద్రతలకు ఆటంకం కలగడం జరిగింది. అక్కడ ఉన్న మిగతా గ్రామస్థులను తీసుకువచ్చి అక్కడ ఉన్న గిరిజనులపై దాడి చేయించారు. దెబ్బ తిన్న గిరిజనేతరులందరూ వైద్యం చేయించుకోగలిగారు. కాని గిరిజనులు మాత్రం వైద్యం చేయించుకోలేక పోయారు. (11.20 ఉ.) అయినప్పటికీ కూడా ఈ ప్రభుత్వం గిరిజనులపై మాత్రం 307, 144 కేసులలో ఇరికించారు. ఎవరయితే ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేశారో, మండల్ ఆఫీసు కాల్చారో, ప్రభుత్వ రికార్డులు కాల్చారో వారిని ఏమీ చేయలేదు. తమద్వారా ప్రభుత్వాన్ని కోరేది, గిరిజనుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలి. 107 యాక్ట్ తక్షణమే కట్టుదిట్టంగా అమలు జరిగేట్లు చూడాలి. అక్కడ దాదాపు 100 ఎకరాలు ఆక్రమించుకొని వున్నారు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంచిపెట్టేందుకుగాను తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, బుట్టాయగూడెం మండలం లక్ష్మణగూడెం గ్రామ పరిధిలోకి ఈ బూసరాజువల్లి వస్తుంది. ఇందులో ఎ. 8.56 సెంట్లు గిరిజనుల భూములు వున్నాయి. అది భూస్వాములు కాజేయాలనే ఉద్దేశ్యంతో హరిజనులను రెచ్చగొట్టి బలహీనవర్గాల మధ్య తగాదా పెట్టడం జరిగింది. ఇది చాలా దారుణమయిన విషయం. వాళ్లు కరటం రాంబాబు అనేవ్యక్తి వాయకత్వంలో జరిగిందని అంటున్నారు. గవర్నమెంట్ వెర్షన్ అయన మధ్యవర్తిగా వెళ్లి పరిష్కారం చేయాలని ప్రయత్నం చేశారు. గిరిజనుల గూడాల మీద దాడిచేశారని చెప్పడం జరుగుతోంది. భూస్వామి వర్గాలు వారిని హింసించినట్లు సమాచారం ఉంది. సభ్యసమాజంలో ఇటు వంటివి జరగడానికి వీలులేదు అని చెబుతున్నాను. దీనిపై కరపత్రాలు వివరీతంగా

పంచిపెట్టడం జరిగింది. దీనికి అపోజిట్ పెర్షన్‌లో ప్రభుత్వం చెప్పడం జరిగింది. సమగ్రమయిన ఎంక్వయిరీ జరగలేదు. న్యాయంగా వారి భూమి ఎవరి స్వాధీనంలో ఉందో అదివారికి చెందాలి. అవి బలహీనవర్గాల స్థలాలని గుర్తుంచుకొని వాటిని కాపాడాలని మనవిచేస్తున్నాను. కొంతమంది పేద హరిజనుల పేరుతో భూస్వామ్య వర్గాలు దీనిని క్రియేట్ చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఈ సమస్య పరిష్కారం చేయడానికి కలక్టరు గారిని, గిరిజన శాఖ సెక్రటరీగారిని పంపాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక భూస్వాముల మీద కేసులు పెట్టలేదని తెలుస్తోంది. దీనిని సమగ్రంగా విచారణ చేసి హరిజనుల మీద, గిరిజనులమీద పెట్టిన ఈ కేసుల్నీ విత్‌డ్రాచేసి సామరస్యానికి కృషి చేయాలి. కాన్‌ఫ్రిక్ట్ రాకుండా చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

గిరిజన సంక్షేమ శాఖామంత్రి (శ్రీ జి.నగేష్):- అధ్యక్షా, భూమి తగాదాల కారణంగా, భూములను సాగు చేసుకునేందుకు షెడ్యూలు కులాల వారిని అనుమతించ పోవడంతో, షెడ్యూలుకులాల వారికి మద్దతుగా 5-8-1996 తేదీన ఉదయం, బుట్టాయగూడెం మండలంలోని బూసరాజుపల్లి గ్రామంలో పెక్కు మంది గిరిజనేతరులు గుమికూడారు. గిరజనులు కూడ బూసరాజుపల్లి గ్రామంలో భారీ సంఖ్యలో గుమికూడారు. అక్కడ గుమికూడిన గిరిజనేతరులలో కొంతమంది, శ్రీ బన్నె వెంటయ్య అనే గిరిజనుని వ్యవసాయ భూములలోకి వెళ్లి, కొబ్బరి, మామిడి, అరటి మొక్కలను నష్టపరచి, ఆయిల్ ఇంజనును బావిలోపడేసారు. పరిస్థితి ఈ దశలో వుండగా, బుట్టాయగూడెం గ్రామపు భూస్వామి, శ్రీ కరటం రాంబాబు అక్కడకు వచ్చి, తగాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన మాటలను వారు విననందున రాజీ కుదరలేదు. గిరిజనులు, గిరిజనేతరులు సాయంత్రం 4 - 5 గంటల మధ్య చట్టవిరుద్ధంగా గుమికూడి, ఒకర్నొకరు రెచ్చగొట్టుకొని, కొట్లాటకు దిగారు ఈ కొట్లాటలో 14 మంది గిరిజనేతరులు గాయపడ్డారు. చట్ట విరుద్ధంగా గుమికూడిన అల్లరి మూకను చెదరగొట్టి, పరిస్థితిని అదుపులోనికి తెచ్చేందుకు పోలీసులు గాలిలోకి ఒక రౌండు కాల్పులు జరిపారు. ఆ పిమ్మట, అల్లరిమూక చెల్లాచెదురయింది.

2. 6-3-1996 తేదీన మధ్యాహ్నం సుమారు 1-15 గంటలవుడు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, జంగారెడ్డి గూడెం మండలాలకు చెందిన సుమారు 300 మంది గిరిజనేతరులు, శ్రీ కరటం రాంబాబు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి హాజరయిన తరువాత, ట్రాక్టర్లలో వచ్చి, జంగారెడ్డి గూడెంలో ఒక భవనంలా వున్నట్టి మండల రెవిన్యూ అధికారి, భూసేకరణ స్పెషల్ తాసిల్దారు కార్యాలయాలపై దాడి చేశారు. కొంత కార్యాలయ ఆస్తిని ధ్వంసం చేసిన తరువాత, గిరిజనేతరులు అక్కడి నుండి ట్రాక్టర్లలో వెంటనే వెళ్లిపోయారు. 6-8-1996 సాయంకాలం 3-30 గం.ల ప్రాంతంలో, గిరిజనేతరులు, జీలుగుమిల్లి మండల రెవిన్యూ కార్యాలయంపై తిరిగి దాడి చేశారు. భవనంపై కిరోసిన్ జల్లి తగలపెట్టారు. గ్రామ పరిపాలన అధికారి, ప్రక్క

భవనంలో వుంచిన గ్రామ అకౌంట్లతోపాటు మొత్తం కార్యాలయం రికార్డులన్నింటిని అగ్నికి ఆహుతి చేసారు.

3. బూసరాజువల్లి గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితి సక్రమంగా వుండేటట్లు చూడటానికి వీలుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలం చెందినందుకు బుట్టాయగూడెం మండల రెవిన్యూ అధికారిని భూమిశిస్తు కమీషనరు, 7-8-96 తేదీగల తమ ప్రొసీడింగ్సు నెం. ఎక్స్2/3386/96 ద్వారా సస్పెండు చేశారు. ఈ కేసులో బుట్టాయగూడెం పోలీసులు ఐ.పి.సి. 149 సెక్షనుతోపాటు ఐ.పి.సి. 147, 148, 324, 307 సెక్షన్ల క్రింద నేరం నెం. 63/96 గా కేసులు రిజిస్టరు చేశారు. 8-8-96 సాయంకాలం 7-30 గం. లకు 114 మంది గిరిజనులను (55 మంది పురుషులు, 59 మంది మహిళలు) అరెస్టుచేసి, 9-8-96 న కొవ్వూరు సబ్-డివిజనలు మెజిస్ట్రేటు ముందు హాజరు పరిచారు. కొవ్వూరు రెవిన్యూ డివిజనలు అధికారి మరియు సబ్-డివిజనల్ మెజిస్ట్రేటు, నిందితులు అందరిని జుడీషియలు కస్టడిలో వుంచవలసిందిగా ఆదేశించారు. వారిని అదే రోజున రాజమండ్రి సెంట్రల్ జైలులో వుంచడం జరిగింది. ఏలూరులోని సెషన్సు జడ్జి ఉత్తరువుల ప్రకారం, 16-9-96న వారిని జామీను పై విడుదల చేయడం జరిగింది.

4. 6-8-1996 తేదీన జంగారెడ్డిగూడెం వద్ద ప్రభుత్వ ఆస్తులను ధ్వసం చేసినందుకు, ప్రభుత్వ రికార్డులను నాశనం చేసినందుకు జంగారెడ్డిగూడెం పోలీసులు నేరం నె.181/96 గా కేసును రిజిస్టరు చేశారు. అయితే, నిందితులు ఏవరినీ ఇప్పటివరకు అరెస్టు చేయలేదు. జీలుగు మిల్లీ పోలీసులు నేరం నెం.69/96, 70/96 గా రెండు కేసులను రిజిస్టరు చేసారు. ఈ కేసులలో నిందితులైన 26 మంది గిరిజనేతరులను 11-8-96న అరెస్టు చేయడం జరిగింది. 12-8-96న వారిని జామీను పై విడుదల చేయడం జరిగింది.

5. ఈ దురదృష్ట సంఘటనలు జరిగిన తరువాత, 6-8-96న జరిగిన సమావేశంలో గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని సమీక్షించారు. సవివరంగా చర్చలు జరిపిన తరువాత, ఆ ప్రాంతంలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించటానికి కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు. ఈ నిర్ణయాల ననుసరించి ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకున్నది:-

(1) పెండింగులో వున్న సెటిల్మెంట్ కేసులను సత్వరమే పరిష్కరించడానికి, 9-8-96 తేదీ రెవిన్యూ శాఖ ఎం.ఎస్.నెం. 661 జి.ఓ. ద్వారా ఆరు మాసాల కాలంపాటు కొవ్వూరు వద్ద ఒక సెటిల్మెంటు న్యాయస్థానాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ న్యాయస్థానం 12-8-96 తేదీ నుండి పనిచేయడం ప్రారంభించింది.

(2) జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం వంటి మూడు ఏజెన్సీ మండలాల్లో బూసంబంధమైన సమస్యలకు, సర్వే, సెటిల్మెంట్ వివాదాలకు సంబంధించిన పిటీషన్ల గురించి విచారణ జరుపడానికి ఒక డివ్యూటీ తాసిల్దారు నేతృత్వంలో

రెవిన్యూ, సర్వే అధికారులలో కూడిన రెండు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడమయింది.

(3) ఒక స్పెషల్ గ్రేడు డివ్యూటీ కలెక్టరును సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీ ప్రాజెక్టు అధికారిగా పశ్చిమగోదావరి జిల్లా కె.ఆర్.పురంలో నియమించడం జరుగుతున్నది.

(4) భూ వివాదాలకు సంబంధించి గిరిజనులు, గిరిజనేతరులు మధ్య తదుపరిగా కొట్లాటలను నివారించడానికి వీలుగా ప్రస్తుతం ఖాళీగావున్న సర్కిల్ ఇన్ స్పెక్టరు పదవిలో సమర్థ వ్యక్తిని నియమించవలసిందిగానూ, అదనపు బలగాలను పంపవలసిందిగానూ హోంశాఖను కోరడమయింది.

(5) భూమి బదిలీ క్రమబద్ధీకరణలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో వున్న వివిధ రిట్ పిటీషన్లను సత్వరమే పరిష్కరించవలసిందిగా న్యాయ శాఖ/ అడ్వకేటు జనరలు / అదనపు అడ్వకేటు జనరల్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్లీడరుకు లేఖలు వ్రాయడం జరిగింది.

(6) గిరిజనులు, గిరిజనేతరుల మధ్య పరస్పరం సామరస్యాన్ని కొనసాగించడానికి వీలుగా, చట్టపరంగానూ, తన వివేచనానుసారంగానూ ఈ పరిస్థితిని పరిష్కరించవ లసిందిగా కూడా పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరును కోరడమయింది.

ప్రస్తుతం, అక్కడి పరిస్థితి శాంతియుతంగా వుంది. జిల్లా యంత్రాంగం అవసర మైన అన్ని ముందు జాగ్రత్త చర్యలను తీసుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎంతో జాగ్రత్తగా ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నది.

ఇప్పటివరకు ఈ విషయంపై చాలామంది పెద్దలు మాట్లాడడం జరిగింది. అక్కడ ఉన్న కొంతమందిపై కేసులు పెట్టడం జరిగింది. గిరిజనేతరులపై కూడా రెవిన్యూ కార్యాలయం, డెప్యూటీ కలక్టరు కార్యాలయాన్ని దగ్ధంచేసి, ధ్వంసం చేసినందుకు 129/96గా కేసు నమోదు చేయడం జరిగింది. ఇవి కాక 69/96, 70/96 కూడా నమోదు చేయడం జరిగింది. దీనిపై ప్రిలిమినరీ విచారణ జరిగింది. రామయ్యగారు గిరిజనుల మనోభావాలను అర్థం చేసుకోవాలని కోరడం జరిగింది. రామయ్యగారు గిరిజనుల మనోభావాలను, వారి సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుతుంది అని మనవిచేస్తున్నాను. దీనికి సంబంధించి 1070 యాక్ట్‌ను సమర్థవంతంగా అమలుచే యాల్సిన అవసరం ఉంది. తప్పకుండా ఏజెన్సీ ప్రాంతంలో భూమి బదలాయింపు విషయంలో గిరిజనులకు హాని జరగకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ఈ కేసుల విషయంలో హోంశాఖ వారితో సంప్రదించి, పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు గిరిజనశాఖ మంత్రై ఉండి ఈ సమస్యపై సీరియస్‌గా ఆలోచించాల్సి ఉంది. గిరిజనుల స్థలంలోకి వెళ్లి చెట్లను పీకే శారు. అలాగే వారిపైన దాడి చేయడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగస్థులపైన,

ప్రభుత్వ ఆస్తులపైన దాడీ చేశారు. రికార్డులను తగులబెట్టారు. ఇన్ని చేసినా వారిపై కేసులు పెట్టలేదు. వారిని అరెస్టు చేయలేదు. గిరిజనేతరులపై గిరిజనులు ఎదురు దాడి చేసినందుకు వీరిని అరెస్టు చేశారు. ఇదెక్కడి న్యాయం. దళితులను ముందుంచి వారి వెనుక భూస్వాములు ఆడిన నాటకంగా మనకు స్పష్టంగా కనిపిస్తోంది. గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తారా? లేదా? అలాగే ఈ రికార్డులను తగులపెట్టి, డ్యూటీలో ఉన్న అధికారులను కొట్టిన వారిపై కేసులు పెడతారా? లేదా? గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయమంటే హోంశాఖతో సంప్రదించాలని మంత్రిగారు అంటున్నారు. వారిని అరెస్ట్ చేసినప్పుడు హోంశాఖతో సంప్రదించలేదే? గిరిజనేతరులను వదిలిపెట్టారు. ఇదేం న్యాయం అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి :- అధ్యక్షా, గిరిజనేతరుడైన కరణం రాంబాబు నేతృత్వంలో ఇది జరిగింది. దళిత వర్గాలను ముందు వేసి భూస్వాములు వెనుక ఉండి చేసిన కుట్రలాగా కనిపిస్తోంది. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ భూస్వాములకు అనుకూలంగా ఉంది. గిరిజనులకు అనుకూలంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ కాదు. ఆ భూమిపై గిరిజనులకు హక్కులు ఉన్నాయి. వారు సేద్యం చేస్తున్నారు. భూములను ఆక్రమించుకొంటున్న వారికి వ్యతిరేకంగా పోరాటం చేసే వారిపైన 307 క్రింద కేసులు పెట్టారు. కానీ ఎవరైతే ఎం.ఆర్.ఓ. ఆఫీస్‌పైన, అధికారులపైన దాడి చేశారో వారిపై మామూలు కేసులు పెట్టారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి గిరిజనులపైన అభిమానం ఉంటే, వారిని రక్షించాలనే ఉద్దేశ్యం ఉంటే వెంటనే ఈ కేసులను విరమించుకోవాలి. భూముల సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కారం చేయండి. మాకు అభ్యంతరము లేదు. ఎవరైతే ఎం.ఆర్.ఓ. కార్యాలయంపైదాడి చేశారో వారిపైన కేసులు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. రెవిన్యూ మంత్రి గారైనా బాధ్యత తీసుకొని కేసులను విత్‌డ్రా చేయడానికి కృషిచేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, ముఖ్యంగా ఇది దళితులకు, గిరిజనులకు మధ్య ఉన్న తగాదా మాత్రమే కాదు. కేవలం దళితులను మభ్యపెట్టి ఆ జిల్లాలో ఉన్న భూస్వాములు ఈ భూములను కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని చాలా స్పష్టంగా తెలుస్తోంది. గిరిజన ప్రాంతాలలో ఉన్న భూమి అందులో ఉన్న చెట్లు, ఫలాలు, గిరిజన సంపద అంతా గిరిజనులకే చెందాలని ఎన్నో సందర్భాలలో అనుకొన్నాము. కానీ, ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే ఈనాడు గిరిజన ప్రాంతాలలో, షెడ్యూల్డ్ ఏరియాలలో ఒక్క గిరిజనుడైనా ఉండని పరిస్థితులు ఏర్పడతాయి. కనీసం నామినేషన్ వేయడానికి ఒక్క గిరిజనుడిని ఆ ప్రాంతములో మిగల్చకుండా గిరిజనేతరులు ఆక్యుపై చేసే సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం దీనిని ఒక ఉదాహరణగా తీసుకొని ఏ ఏ గ్రామాలలో అయితే, ఇదివరకే గిరిజన భూములు అన్యాక్రాంతంలో ఉన్నాయో వాటిని బయటకు తేవడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఒక సమావేశం అయ్యింది. ఆ సమావేశం నోట్ సరిగా లేదు. దాదాపు అన్ని గిరిజన భూములు అన్యాక్రాంతం అయినాయి. దీని

గురించి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని వేసి ప్రభుత్వం యింక్వయిరీ చేసి పరిశీలించేట్లు చూడాలి. ఈ ప్రస్తుత సమస్యలో గిరిజనులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలి. ఈ 1/70 యాక్ట్‌పైన ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి. గిరిజన ప్రాంతాలలో ఏవరైతే నాన్ ట్రైబల్స్ ఉన్నారో వారి భూమిని the transfer of land between non-trible to non-trible. ప్రొహిబిట్ చేస్తూ వచ్చిన చట్టం అది. ఆ చట్టం అసలు రాష్ట్రంలో ఉందా? మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ యాక్ట్ 1/70ని తీసివేయడానికి రాష్ట్రపతికి ఇదివరకే ఒక నివేదికను సమర్పించారు. ఈ యాక్ట్ ఈ రాష్ట్రంలో ఉండదనే అభిప్రాయం కూడా కలుగుతోంది. దీని విషయమై కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఈ కేసులను కూడా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎం.గఫూర్ :- అధ్యక్షా, ట్రైబల్ మంత్రిగారు ట్రైబల్స్ యొక్క ప్రయోజనాలు కాపాడకుండా దానికి భిన్నమైన పద్ధతిలో ఈ స్టేట్‌మెంటు ఇవ్వడం చాలా బాధగా ఉంది. 5వ తేదీన అంతా గుమిగూడి ఒక గిరిజనుడి భూమిపై దాడి చేశారని చెప్పారు. ఆ తరువాత స్టేట్‌మెంట్‌లో ఒకాయన బహిరంగ సభ ఏర్పాటు చేశాడు, ఆ సభకు జనం వెళ్లి ఆ దాడి చేశారని చెపుతున్నారు. అది బహిరంగ సభ కాదని మేము చెపుతున్నాము. ఉద్దేశపూర్వకంగా గిరిజన గ్రామాలపై దాడిచేసి, వారి పొలాల నుంచి వారినే వెళ్లకొట్టి, వారి గూడెంలలో నుంచి వారినే తరిమి వేశారు. ఈ విధంగా కుట్ర చేసిన వ్యక్తి పేరు రాంబాబు అని చెపుతున్నారు. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 121/96 అని కేసు రిజిస్టరు చేశారు. జంగారెడ్డి గూడెంలో ఒక్కర్ని కూడా అరెస్ట్ చేయలేదు. జీలుగుమల్లి కేసులో 11వ తేదీన అరెస్ట్ చేశారు. తిరిగి 12వ తేదీన రిలీజ్ చేశారు. (11.40 మ.) పొలాల నుండి ఎవరినయితే వెళ్లగొట్టారో వారంతా రాజమండ్రి జైలులో ఉన్నారు. ఇది చాలా అన్యాయం. ట్రైబల్ వెల్‌ఫేర్ మినిస్టర్ వారినంతా ఎలా కాపాడతారో చెప్పమనండి. గిరిజనులను జైళ్లలో పెట్టి గిరిజనేతరులకు పొలాలను అప్పజెప్పి ఈ ప్రభుత్వం యాంటీ ట్రైబల్ గవర్నమెంట్‌గా మారదలచుకున్నదా? వెంటనే జైళ్ల నుండి వారంతా విడుదల అయ్యేందుకుగాను తగు చర్యలు గైకొనాలి.

శ్రీ కె.బాపిరాజు (అత్తిలి) :- అధ్యక్షా, నేను ఆ జిల్లా వాస్తవ్యుణ్ణి. శాసనసభ్యుడిగా ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి వెళ్లలేకపోయినందుకుగాను చాలా బాధ పడుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా చాలా ప్రశాంతమయిన వాతావరణం కలిగినది. అటువంటిచోట ఇటువంటి అవాంతరం జరిగింది. కాబట్టి మెరిట్స్, డీమెరిట్స్‌లోకి వెళ్లకుండా దానిమీద హౌజ్ కమిటీనివేసి సంపూర్ణంగా విచారణ చేయగలిగితే బాగుంటుందని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(సి.పి.ఐ, సి.పి.యం. గౌరవ సభ్యులు తమ తమ స్థానాలవద్ద నిలబడి కేసులు విత్‌డ్రా చేయాలి అని డిమాండ్ చేసారు).

శ్రీ పి.సింగన్నదొర :- అధ్యక్షా, ఇప్పుడు జైల్లో 43 మంది ఉన్నారు. అందులో 31 మంది పురుషులు, 12 మంది స్త్రీలు, కొందరు చంటిపిల్లలతో ఉన్నారు. ఇప్పటికి వారంతా అక్కడ 17 రోజుల నుండి ఉన్నారు. ఎప్పటిలోగా వారిని విడుదల చేస్తారు? ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ ప్లీడర్ ఊరు వదిలి వెళ్లిపోయారు. దాని వెనుక భూస్వాముల హస్తం ఉంది. బుట్టాయగూడెం మండలంలో ఉండే సర్వేయర్ గిరిజనులకు అనుకూలంగా ఉన్నారని అతనిని చంపివేశారు. ఇటువంటి దారుణాలు జరిగాయి. చంటిపిల్లల తల్లులు 17 రోజులనుండి జైళ్లలో ఉన్నారు. ఎప్పటిలోగా వారిని విడుదల చేస్తారు? అక్కడున్న జి.పి.లేరు ....

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. ట్రైబల్స్‌కి, నాన్ ట్రైబల్స్‌కి ఉన్న ఈ అలజడికి కారణం భూ సమస్య. ట్రైబల్స్ ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం సీరియస్‌గా లేదని గౌరవ శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అయినా ట్రైబల్స్ ఇంట్రస్ట్‌ను కాపాడితీరుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.రామయ్య :- గిరిజనులకు ఆత్మరక్షణ చేసుకోవడానికి హక్కులేదా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- వారు ఆ రోజు ముఖ్యమంత్రితో మాట్లాడే సందర్భంలో నేను అక్కడే ఉన్నాను. నేను పూర్తి జవాబు చెప్పకుండానే వారు రియాక్ట్ అయితే ఎలా? ఇది మా నోటీసుకి రాగానే వెంటనే స్పెషల్ సెటిల్‌మెంట్ కోర్టుని ఏర్పాటు చేశాము. అందరికి తెలిసినదే. సెటిల్‌మెంట్ కోర్టులో 25 కేసులు వచ్చాయి. 3 కేసులకుగాను జడ్జిమెంట్ రిజర్వ్‌లో పెట్టారు. హియరింగ్ అయిపోయింది. మిగతా 22 కేసులు స్పీడప్ చేయమని చెప్పడం జరిగింది. ఆ ప్రాంతంలో భూ తగాదాలు సెటిల్‌మెంట్ కోర్ట్ ద్వారా సెటిల్ కావాలనేది ప్రభుత్వ లక్ష్యము. అది నిర్వర్తించడం జరుగుతుంది. రెండవ విషయం కేసుల సంగతి అడిగారు. క్రిమినల్ కేసులకు సంబంధించి చాలా మంది తలలుపగిలాయి. ఇరువైపులా దెబ్బలు తిన్నారు. భూస్వాముల మీద కేసులు పెట్టలేదని వారన్నారు. అది తప్పు. వారి పైన కూడా కేసులు పెట్టడం జరిగింది. గిరిజనులు ఇంకా కొంత మంది జైళ్లలో ఉన్నారని అన్నారు.

(అంతరాయం)

క్లియర్‌గా కేసులతో సహా చెబుతాను. ట్రైబల్స్ అందరినీ జైళ్లలో పెట్టారని చెబుతున్నారు. మా అధికారులు దీనికి సంబంధించినంతవరకూ ఎవరినీ పెట్టలేదని చెప్పారు. నేను వెరిఫై చేయించి ఈ కేసుకి సంబంధించి ఎవరు దోషులో వారి మీద తగిన చర్య తీసుకుంటాము. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతారాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- ఎవరి ఇంటి మీద దాడి చేశారో వారిని వదిలిపెట్టి ఇంట్లో ఉన్న వారిని జైల్లో పెట్టడం ఏమిటి?

(అంతారాయం)

మిస్టర్ స్పీకర్ :- వారిని రిప్లయి చెప్పనివ్వండి. హౌజ్ ఈజ్ నాట్ ఫర్ యు. రిప్లయి వారు చెప్పిన తరువాత సంతృప్తి కాకపోతే మీరు అడగవచ్చు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- దానిపైన తగిన విధంగా వెంటనే రిపోర్ట్ తెప్పిస్తాను, వెంటనే కలెక్టర్‌తో మాట్లాడతాను. దీనికి సంబంధించి గిరిజనులు జైళ్లలో ఉంటే దీనిని ఏవిధంగా పరిష్కరించాలో ఆలోచన చేస్తాము.

(అంతారాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- వారంతా ఇంకా జైళ్లలో ఉన్నారు. వారి పార్టీ సభ్యులే చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- తమరు సీనియర్ సభ్యులు వినండి. విన్న తరువాత సంతృప్తి చెందకపోతే అప్పుడు అడగండి. లేకపోతే నేను టీ బ్రేక్‌కి అడ్జర్న్ చేస్తాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- దీనిలో ఏ మాత్రం కాంప్రమైజ్ అయ్యేది లేదని స్పష్టంగా తెలియజేయదలచాను. విద్యాసాగరరావు గారు బేసిక్‌గా ఒక పాయింట్ రైజ్ చేశారు. యాక్ట్ 1/70లో మీ దృక్పథం ఏమిటి? దీని మీద పాలసీ ఏమిటని అడిగారు. ప్రెసిడెంట్‌కి పంపించారని చెబుతున్నారు. కాని అది తప్ప. యాక్ట్ 1/70 ఏదయితే ఉందో దాని ప్రకారం ఖచ్చితంగా గిరిజనుల హక్కుల్ని ఈ ప్రభుత్వం రక్షిస్తుంది. అందులో అనుమానం అక్కరలేదు. ఆ సందర్భంగా గౌరవసభ్యులు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ మీటింగ్‌లో కొంత చర్చ జరిగింది. దాని ఫలితమే వీరు మాట్లాడుతున్నారు తప్ప దీనిలో ఏలాంటి మార్పులు చేయడానికి నిర్ణయాలు తీసుకోలేదు. అవసరమయితే ఖచ్చితంగా వీరందరితో డిస్కస్ చేసి మార్పులు, చేర్పులు చేసి ఫర్‌దర్‌గా యాక్షన్ తీసుకుంటాము తప్ప ఏ మాత్రం వీరిని డార్క్‌లో పెట్టి చర్యలు తీసుకునే ఉద్దేశ్యం లేదు.

శ్రీ సి హెచ్.విద్యాసాగరరావు :- యాక్ట్ 1/70ని అలాగే ఉంచమంటున్నాము.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- 1/70 అలాగే ఉంది. దీనికి సంబంధించి కొందరి నుండి డిఫరెంట్ రిప్రజెంటేషన్స్ వస్తున్నాయి. అవసరం అనుకుంటే అపోజిషన్ పార్టీలీడర్స్‌తో మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. వెంటనే మార్చడానికి మేము సిద్ధంగా లేము అని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము. (11.50 ఉ.) ట్రైబల్స్‌కి సంబంధించినంతవరకు కలెక్టర్‌కి, అధికారులందరికి స్పష్టమయిన ఆదేశాలు

ఉన్నాయి. చాలా టిపికల్ కేసులున్నాయి. నేను క్వశ్చన్ అవర్‌లో రంపచోడవరం ప్రశ్నకు జవాబులో స్పష్టంగా చెప్పాను. నేచర్ ఆఫ్ కేసులు రకరకాలుగా ఉన్నాయి. క్రైబల్స్ ఇంట్రస్ట్ ప్రొటెక్ట్ చేయాడానికి ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసినదిగా కలెక్టర్లకు స్పష్టమయిన ఆదేశాలు ఇచ్చాము. ఈ విధంగానే చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి :- గిరిజనులు జైళ్లలో ఉన్నారు.....

(అంతరాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- సెటిల్‌మెంట్ కోర్టు ఏర్పాటు చేశారు. భూమి తగాదా పరిష్కరించడానికి అది సంతోషమే. ఎవరి ఇండ్ల మీదకు పోయి దాడిచేశారో, అలా దాడి చేసిన వారిని వదలిపెట్టి ఇండ్లలో ఉన్న వారిని జైళ్లలో పెట్టారు. అదే మా గోల. మా గోల అంతా అదే. కాబట్టి వారిని విడుదలచేసి, వారి మీద పెట్టిన కేసులు ఎత్తి వేయాలి. ఎవరయితే అధికారుల మీద దాడి చేశారో, రికార్డులు తగుల పెట్టారో వారిని ఏమి అనలేదు. రికార్డులు తగులబెట్టినవారి మీద సింపుల్ కేసు పెట్టాము, వెంటనే బెయిల్ మీద వారు వచ్చారు అనేది వీరి జవాబులో ఉంది. ఎవరయితే ఆత్మరక్షణ చేసుకున్నారో వారి మీద 30 క్రింద అటెమ్ట్ టు మర్డర్ అనే కేసు రాదు. కాని అలా పెట్టారు. అదే అక్కడున్న ప్రత్యేకత. మొదలు ఈ కేసులన్నీ ఎత్తివేస్తారా, ఎప్పుడు ఎత్తి వేస్తారు?

శ్రీ పి.వి.కృష్ణారావు (కొవ్వూరు) :- అధ్యక్షా, నేను తమ ద్వారా రెవెన్యూ మినిస్టర్‌గారిని కోరేదేమంటే, యం.ఆర్.వో. కార్యాలయాన్ని తగులపెట్టడం ప్రీ ప్లాన్డ్ ఇష్యూ. సైమింగ్స్ అన్నీ చెప్పి మీకు కావలసిన రికార్డ్స్ తీసుకోమని చెప్పి వారికి కావలసిన రికార్డ్స్ అన్నీ దాచుకున్న తరువాత యం.ఆర్.వో. కార్యాలయాన్ని తగులబెట్టారు. ఈ విధంగా తగులబెట్టినవారి పేర్లున్న లిస్ట్‌ను మంత్రిగారు చదవవలసిందిగా తమద్వారా వారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.రామయ్య :- అక్కడ ప్రశాంత వాతావరణం కోసం గిరిజనులే మొదట ప్రయత్నం చేశారు. దళితుల భూమి కొంత వివాదం ఉంటే, దళితులు, గిరిజనులు సమావేశమై దీనిని ప్రశాంతంగా వివాదరహితంగా పరిష్కారం చేసుకుందామని, మన మంతా పేదలం అనీ, మనమంతా ఐక్యంగా మిగతా భూస్వాములకి వ్యతిరేకంగా నిలబడవలసిన పరిస్థితి ఉందని ఒక ఒప్పందానికి వచ్చారు. దానిని పసిగట్టినవారు భూస్వాములకు చెప్పారు. అదే పరిస్థితి కొనసాగితే అక్కడ దళితులు, గిరిజనులు ఏకమైతే మనం చేయగలిగింది ఏమీ లేదనే ఉద్దేశ్యంతో వారంతా కక్షపూని, కుట్రపన్ని ఆ దళితులలో కొంత మందిని లాగి ఈ విధంగా చేశారు. ఇదంతా దళితులు మాకు చెప్పారు.

(అంతరాయం)

అదీ విషయం. భూ పరిష్కారాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఆ విధంగా అమలువరిస్తే వరవాలేదు. కొంత పరిష్కారం అవుతుంది. కేసుల్ని పూర్తిగా ఎత్తివేయవలసిన అవసరం ఉంది. వారంతా తాలుకా ఆఫీసును తగులబెడితే ప్రభుత్వానికి చీమకుట్టిన ట్లుకూడా లేకపోతే ఎలా?

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ.గఫూర్ :- భూమికి సంబంధించిన రికార్డ్స్ అన్నీ తగులబెట్టారు. సర్వేయర్‌ని చంపారు. ఇది ఏమి అన్యాయం?

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- గౌరవసభ్యులు క్రిమినల్ కేసుకు సంబంధించి మాట్లాడుతున్నారు. దానికి సంబంధించిన వివరాలు అధికారులతో మాట్లాడుతాను. చట్టపరంగా..

శ్రీ పి.హెచ్.విఠల్ రెడ్డి:- స్త్రీలు, పురుషులు జైళ్లలో ఉన్నారు. వారినందరినీ విడిపించడానికి ఎటువంటి చర్యలు తైకొంటారు.....

(సి.పి.ఐ., సి.పి.యం. సభ్యులు తమ తమ స్థానాలవద్ద నిలబడి మాట్లాడసాగారు).

మిస్టర్ స్పీకర్ :- వారు జవాబు చెప్పడానికి నిలబడ్డారు. వారిని చెప్పనివ్వకుండా మీరు మాట్లాడితే ఎలా? మీరు అడిగారు, వారు చెబుతున్నారు. లేకపోతే మరీ ఇక్కడకు వచ్చి జవాబు చెప్పండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- నాకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారంగా ఈ కేసుకు సంబంధించినంతవరకూ గిరిజనులు జైళ్లలో లేరని మా అధికారులు అంటున్నారు. మా శాసనసభ్యుడు గిరిజనులు జైళ్లలో ఉన్నారని అంటున్నారు. కాబట్టి నేను వెరిపై చేయించి ఈ కేసుకి సంబంధించి వారుగనక ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాను. వారికి న్యాయం జరిగేటట్లు చేస్తానని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కృష్ణారావుగారు మాట్లాడుతూ యం.ఆర్.వో. ఆఫీసును తగులబెట్టినవారి పేర్లు అడిగారు. ఆ లిస్ట్ అందుబాటులో లేదు. వారి పేర్లను తెప్పించి ఇస్తాను. దానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- కేసులు ఎత్తివేస్తాను అని అనడానికి, చర్య తీసుకుంటాను అని అనడానికి ఎంతో తేడా వుంది.....

(అంతరాయం)

Mr.Speaker :- Whatever the Government have said that will go on record. You may have some information, but that may not be totally correct.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- వారి మీద కేసులు ఎత్తి వేస్తారా లేదా అనేది మినిస్టర్ గారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- నేను చెబుతాను వినండి. మీరు అడిగిన కేసులకు సంబంధించినంత వరకు గిరిజనులను జైళ్లలో పెట్టినట్లయితే వారికి పెంటనే న్యాయం జరుగుతుందని, వారిని విడిపించేటట్లు చేస్తామని అన్నారు. Demands cannot be resolved on the floor of the House. Let the Minister complete his reply. Please take your seat. You have demanded several times. He has replied.

(Interruptions)

(పి.ఎన్.బి., ఎ.పి.యస్. సభ్యులు తమ తమ స్థానాలవద్ద నిలబడి కేసులు ఎత్తివేయాలని అని ఉద్ఘాటించారు).

శ్రీ ఎ.దేవేందర్‌గౌడ్ :- 114 నుండి గిరిజనులను విడదల చేశారని మా అధికారులు సమాచారం ఇస్తున్నారు. గౌరవసభ్యులకు నేను మనవి చేసేది ఏమిటంటే, గిరిజనులవల్ల వారికి ఉన్నటువంటి అందోళన మాకు ఉంది. కృష్ణారావు యం.ఆర్.వో. ఆఫీసును తగులబెట్టినవారి పేర్ల లిస్ట్ అడిగారు. ఆ పేర్ల వివరాలు తరువాత తెప్పిస్తాను. వారికి అందజేస్తాను.

(అంతరాయం)

శ్రీ పి.రామస్వామి :- వారు ఆ స్థలానికి వెళ్లివచ్చారా?

శ్రీ ఎ.దేవేందర్‌గౌడ్ :- పంచాయతీరాజ్ మినిస్టర్ వెళ్లివచ్చారు ....

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి :- దీనిని పంచాయితీరాజ్ మినిస్టర్ చూస్తారా?

(అంతరాయం)

Mr.Speaker :- Let him say. The Minister is on his legs. Please take you seat. వారిని సమాధానం చెప్పనివ్వకుండా అందరు లేచి మాట్లాడితే?

(అంతరాయం)

శ్రీ యం.ఎ.గఫూర్ :- యం.ఆర్.వో. ఆఫీసును తగులబెట్టినవారి మీద కేసులు లేవు ... We are telling the facts, Sir.

Mr.Speaker :- What is the fact? Without understanding the problem, you are going on speaking. Without getting the reply, you are asking something. Atleast you should know, what is the procedure. I don't want postpone the question. You are not allowing the Government to reply. Please take your seat.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు :- మంత్రిగారు, మేము ఒకేసారి లేవడం వల్ల మీకు ఇబ్బంది కలగవచ్చు .....

Mr.Speaker :- It is a bad habit in the House.

(అంతరాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- మేము అడిగింది కేసులు ఎత్తివేస్తారా లేదా? ఆ విషయం తెలియాలి. అది అయితే తప్ప ఇంకొకటి జరగదు. లేదా మమ్మల్ను సస్పెండ్ చేయండి. మేమంతా ఇది చెప్పదలచుకున్నాము. అసలు నేరం చేసినవారిని వదిలివేసి, నేరం చేయనివారిని శిక్షిస్తారా?

12.00 మ. శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు :- అధ్యక్షా .....

(అంతరాయం)

Mr.Speaker :- It is a bad habit in the House. నేను రాఘవరెడ్డిగారికి సమాధానం చెపుతాను కూర్చోండి. రాఘవరెడ్డిగారు మాట్లాడారు. గవర్నర్‌గారు మాట్లాడారు. రామయ్యగారు మాట్లాడారు గోపాల్ మాట్లాడారు .....

Mr.Speaker :- Please take your seat. I will reply.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- ఏది మాట్లాడినా ఆడనే ఉంది .....

(అంతరాయం)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- ఇది తేలాలి. లేకపోతే మమ్మల్ని సస్పెండ్ చేసిన తరువాతే .....

మిస్టర్ స్పీకర్ :- గవర్నమెంటు సమాధానం మీకు అక్కరలేదు .....

(అంతరాయం)

Mr.Speaker :- The House is adjourned for Tea-Break up 15 minutes.

(టీ బ్రేక్ కొరకు 12-02 గం.లకు 15 నిముషముల సేపు సభ వాయిదా పడినది).

(సభ తిరిగి మ.12.15 ని.లకు సమావేశమైంది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

రూలు-304 క్రింద ప్రభత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము

పశ్చిమ గోదావరి జిల్లాలోని బూసురాజుపల్లి గ్రామ గిరిజనులపై స్థానిక భూస్వామి మద్దతుదారులు దాడులు చేయుట గురించి.

శ్రీ పి.హెచ్.విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, హోం మినిస్టరుగారు ఉన్నారు, వారి దృష్టికి తెచ్చాం, కాబట్టి కొంత క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

ట్రయిబల్స్ మీద కేసులు బుక్‌చేసినప్పుడు ఒక పద్ధతిని ఆవలంభిచారు. నాన్-ట్రయిబల్స్ మీద కేసులు బుక్‌చేసినప్పుడు మరొక పద్ధతి ఉంది. పోలీసువారు విపక్షత చూపించారని చాలా స్పష్టంగా జవాబును బట్టి అర్థమవుతోంది. ఎం.ఆర్.ఓ. ఆఫీసుమీద దహనం చేసిన సంఘటనలోగాని, ఇతర అంశాలలోగాని నాన్-ట్రయిబల్స్‌కు సంబంధించి 3 కేసులు బుక్ చేశారు. క్రైమ్ నెంబర్స్ 121/96, 69/96, 70/96 కేసుల్లో 26 మంది నాన్-ట్రయిబల్స్‌ను అరెస్టు చేశారు. వీరు జైలుకు పోలేదు. కానీ ఈరోజున జైలుకు పోయిన వారు గిరిజన మహిళలు, గిరిజన యువకులు అనేది ప్రభుత్వం ఇచ్చిన వివరణలోనే స్పష్టంగా ఉంది. ఈ రకంగా మీరు పక్షపాత వైఖరిని అవలంభిచారు. ప్రభుత్వం పక్షపాతంగా ఉందని చెప్పడానికి నిదర్శనం నాన్-ట్రయిబల్స్‌నేమో మీరు గౌరవంగా చూశారు. ట్రయిబల్స్‌నేమో మహిళలని కూడా చూడకుండా జైలుకు పంపారు, ఆ తరువాత వీలూరు కోర్టులో వారు రిలీజ్ అయ్యారని మీరు చెప్పారు. అందువల్ల ప్రభుత్వ విపక్షత అనేది స్పష్టంగా కనపడుతోంది. ఇక మీరు ట్రయిబల్స్‌మీద సెక్షన్ 307 క్రింద ఎందుకు కేసులు పెట్టారో అర్థం కావడం లేదు. మండల్ ఆఫీసును దగ్ధం చేసినవారి మీద ఎలాంటి కేసులేదు, వారినేమో రిలీజ్ చేశారు, కాని ట్రయిబల్స్ మీద 307 సెక్షన్ క్రింద ఎందుకు కేసును బుక్ చేశారో కారణాలు చెప్పాలి. కొందరు భూస్వాములు, పెద్ద మనుషులు, ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ట్రయిబల్స్‌ను అణచివేయాలన్న ఉద్దేశంతో ఈ పనిచేసినట్లు ఉంది. 55 మంది పురుషులు, 50 మంది మహిళలపై - ఈ రకంగా ట్రయిబల్స్‌పై కేసు పెట్టడం, తరువాత వారిని వీలూరు కోర్టు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కేసు సందర్భంగానే మరి కొంతమంది ట్రయిబల్స్ జైలులో ఉన్నారని అన్నారు. (12.20 మ.) కాబట్టి వారిని విడుదల చెయ్యడం ఒకటి. ట్రయిబల్స్ మీద కేసు ప్రయిమాఫేసీ అన్నది మీరిచ్చిన జవాబులోనే చాలా విపక్షతగా వుంది. కాబట్టి వారి మీద కేసులను రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి.హెచ్.రాజిరెడ్డి (జనగాం) :- అధ్యక్షా, ఇది చాలా స్పష్టంగా ఉంది. ఈ భూమికి సంబంధించిన వివాదంలో గిరిజనుల గ్రామం మీద గిరిజనేతరులు దాడి చేశారు. భూస్వామి నాయకత్వంలో రిపోర్టు చేశారు. ఆత్మరక్షణ కోసం చేసిన వారి మీద కేసు పెట్టారు. చంపడానికి వచ్చిన వారిని వదిలిపెట్టారు. 130 మంది కాక మరొక 36 మంది జైలులో ఉన్నారు. ఈ కేసు ప్రాసెస్ జరుగుతున్న సందర్భంగా సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్‌ని చంపినట్లు వచ్చింది. వాస్తవాన్ని వరిశీలించిన పి.వో.ని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ సంఘటనకు కారకుడయిన పి.ఐ.ని అక్కడే ఉంచారు. వేదల మీద దాడి చేసిన విషయం మంత్రిగారు అర్థం చేసుకోవడం లేదు. మా బాధ వారికి అర్థం కావడం లేదు. గవర్నమెంట్ ఆఫీసు రికార్డ్స్ కాలిపోతే ఉద్యోగస్థుల సర్వీస్ రికార్డ్స్ అట్లాగే ఉంటాయి కానీ రైతుల రికార్డ్స్ మాత్రం కాలిపోతాయా? కావాలని కాలబెట్టుకున్న వరిస్థితి ఉంది. కావాలని చేసినట్లు

స్పష్టంగా కనిపిస్తోంది. గిరిజనుల మీద కేసులు విత్‌డ్రా చేయ్యాలి. 1 ఆఫ్ 70 యాక్ట్‌ని పటిష్టంగా అమలు చెయ్యాలి. కావాలని దాడి చేసిన భూస్వాములను శిక్షించాలి. భవిష్యత్తులో ఈ విధంగా జరగకుండా చూడాలి. పి.వో.ని తిరిగి అక్కడే నియమించవలసిన అవసరం ఉంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- అధ్యక్షా, ఇది 5.8.86న జరిగింది. తరువాత ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటు చేశారు. 6.8.96న మీటింగ్ పెట్టి కొన్ని నిర్ణయాలు చేశారు. భూవివాదాలకు సంబంధించి గిరిజనులు, గిరిజనేతరుల మధ్య తదుపరి కొట్లాటలను నివారించడానికి వీలుగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పదవిలో సమర్ధ వ్యక్తిని నియమించవలసిందిగానూ, అదనపు బలగాలను పంపవలసిందిగా హోం శాఖను కోరడమైనదని అన్నారు. దాని విషయం చెప్పాలి. అధికారపక్షంలో కొందరు వ్యక్తులు గిరిజనుల వైపున, కొందరు గిరిజనేతరుల వైపున ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- జక్కా వెంకయ్యగారు, గవూర్‌గారూ, దయచేసి వేరే మెంబర్ మాట్లాడుతుంటే ఇంటరప్ట్ చెయ్యద్దు. కావాలంటే మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఆ నియోజక వర్గం సభ్యులు, సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీ వారు ఒక వర్షన్ చెప్పారు. డిఫరెంట్ కాన్‌ఫ్లిక్ట్ వర్షన్ ప్రభుత్వం ఇచ్చింది. నేను ఇందాక సజెస్ట్ చేశాను. దాన్ని ప్రక్కకు పెట్టి, మెయిన్ ఇష్యూ గిరిజనులను వదలాలి అనేది ఉంది. రిలీజ్ చేశామని ప్రభుత్వం అంటోంది. కానీ చెయ్యలేదు. 307 సెక్షన్ క్రింద జైలులో పెట్టిన వారిని రిలీజ్ చెయ్యలేదు. ఇక్కడికిక్కడ కేసు కొట్టేయడానికి వీలులేదు. ప్రభుత్వం గిరిజనుల మీద సానుభూతితో రేపయినా వారికి బెయిలు కోసం పెట్టుకుంటే బెయిలు ఇచ్చే పరిస్థితి ఆలోచిస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

(ఇంటరప్షన్స్)

అన్యాయంగా గిరిజనుల మీద కేసు పెడితే విత్‌డ్రా చేసుకోవడం ఇన్వెస్టిగేషన్‌కి వచ్చిన తరువాత రెఫర్‌చేసే అవకాశం కలుగుతుంది. ఈ విషయంలో సానుభూతితో పరిశీలన చెయ్యాలి. మండల రెవిన్యూ ఆఫీసులు తగలబెట్టిన వారి మీద కేసులు పెట్టి, కఠినంగా శిక్షిస్తే సరిపోతుంది. First, let the Government concede to the grant of bail in the Court but not here. They cannot grant bail here. ఇన్వెస్టిగేషన్ జరిపిన దానిలో తప్పకుండా గిరిజనులకు న్యాయం చేసే విధంగా కేసులు ఉపసంహరించే ప్రయత్నం చెయ్యండి. అది ముఖ్యం. That is our demand.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- అధ్యక్షా, వారు బెయిల్ మూవ్ చెయ్యమని అంటున్నారు. బెయిలుకాదు. కేసులు ఎత్తివెయ్యాలి. ప్రభుత్వం కేసులు ఉపసంహరించుకుంటే

ఆటోమేటిక్‌గా విడుదల అవుతారు. గిరిజనులు వారి భూమి మీదనే వారున్నారు. గిరిజనేతరులు వారి భూమికి వెళ్లి చెట్లు నరికారు. దాడి చేస్తుంటే, వీళ్లు తప్ప పడితే వీళ్ల మీదనే 307 సెక్షన్ క్రింద కేసు పెట్టారు. దాడి చేసిన మహారాజులను వదిలేశారు. అక్కడి పి.వో. ప్రాసిక్యూట్ చేస్తున్నాడని బదిలీ చేశారు. సర్వేయర్‌ని చంపడం జరిగింది. వాళ్లంతా మహారాజుల్లాగా బయట తిరుగుతున్నారు. గిరిజనులు తమ భూములను రక్షించుకోవడానికి పోతే, వారికి బెయిల్ దొరకడంలో సహాయం చెయ్యాలంటారు. నాకు చట్టం అర్థం కాక కాదు. ప్రభుత్వం ఒక నోట్ పెటితే, కేసు ఉపసంహరించుకుంటే కోర్టు వదలకుండా ఎట్లా ఉంటుంది? బెయిల్ ఎందుకు? మంత్రిగారు తమ సమాధానంలో ఏం చెబుతున్నారంటే "6.8.96న జంగారెడ్డిగూడెం వద్ద ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినందుకు, ప్రభుత్వ రికార్డులను నాశనం చేసినందుకు జంగారెడ్డిగూడెం పోలీసులు నేరం నెం.121/96 గా కేసును రిజిస్టర్ చేశారు. నిందితులు ఎవరినీ ఇప్పటి వరకూ అరెస్టు చేయ్యలేదు. జీలుగుమిల్లి పోలీసులు నేరం నెం.69/96, 70/96గా రెండు కేసులను రిజిస్టర్ చేశారు. ఈ కేసులలో నిందితులైన 26 మంది గిరిజనేతరులను 11.8.96న అరెస్టు చెయ్యడం జరిగింది. 12.8.96న వారిని జామీనుపై విడుదల చెయ్యడం జరిగింది" అంటూ చెప్పారు. 8.3.86వ తేదీన మధ్యాహ్నం సుమారు 1.15 గంటలప్పుడు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం మండలాలకు చెందిన సుమారు 300 మంది గిరిజనేతరులు శ్రీ కె.రాంబాబు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి హాజరయిన తరువాత ట్రాక్టర్లలో వచ్చి జంగారెడ్డిగూడెంలో ఒక భవనంలో వున్న మండల రెవెన్యూ అధికారి, భూసేకరణ స్పెషల్ తహసిల్దారు కార్యాలయాల మీద దాడి చేశారు. కొంత కార్యాలయ ఆస్తిని ధ్వంసం చేసిన తరువాత గిరిజనేతరులు అక్కడి నుండి .....

మిస్టర్ స్పీకర్ :- అదంతా మినిస్టర్‌గారు చదివారు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- ఇన్ని చేసిన తరువాత ప్రభుత్వం ఏం చెబుతోంది? దయచేసి గమనించాలి. నేను కోరేది ఒకటే. గిరిజనుల మీద కేసులు విత్‌డ్రా చెయ్యండి. ఆ తరువాత మిగతా వ్యవహారాలు విచారణ చెయ్యండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ కె.సుబ్బరాజు :- గిరిజనులు జైలులో ఉన్నారనే వర్షన్ వినిపిస్తోంది. జైలులో లేరు, విడిచిపెట్టారు అని ప్రభుత్వం అంటోంది. వాస్తవాలను తెలుసుకునే అవకాశం ఉంది. జైలులో ఉన్న వారిని వెంటనే విడుదల చెయ్యడానికి చర్యలు తీసుకోవాలి. ఎం.ఆర్.వో. కార్యాలయం ధ్వంసం చేసిన వారి మీద చర్య తీసుకోవాలి. వారు బయట ఉన్నారు. ఇది అన్యాయం. తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి.వి.కృష్ణారావు :- అధ్యక్షా, వివరాలు తోటి శాసనసభ్యులు చెప్పారు. దీని మీద హౌస్ కమిటీ వేస్తే బాగుంటుంది.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి (తుంగతూర్తి) :- అధ్యక్షా, ఈ గిరిజనులపై దాడులుచేసి, కేసులు పెట్టినట్లు అర్థం అవుతోంది. వీరపై అక్రమంగా పెట్టిన కేసులు

ఎత్తివేయ్యాలి. గిరిజనేతరులు మండల ఆఫీసుని పూర్తిగా ధ్వంసం చేశారు. వారి మీద వెంటనే చర్య తీసుకోవాలి. వారిని అరెస్టు చెయ్యాలి. 1 ఆఫ్ 70 యాక్ట్‌ని పటిష్టంగా అమలు చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వారికి రక్షణ కల్పించే బాధ్యత ఉంది. జైలులోగల వారిని వెంటనే విడుదల చెయ్యాలిని మంత్రిగారిని కోరుతున్నాను. గిరిజనుల మీద పెట్టిన కేసులను ఎత్తివెయ్యాలి.

శ్రీ పి.సింగన్నదోర :- అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం దగ్గరనున్న సమాచారం డిఫరెన్స్‌గా ఉంది కాబట్టి 1 ఆఫ్ 70, 59 యాక్ట్‌కి సంబంధించి, గిరిజనులకు సంబంధించి జరిగింది కాబట్టి కూలంకషంగా దీనిని తేల్చాలంటే యాక్ట్ ముడిపడి ఉంది కాబట్టి కమిటీ వేసి, హౌస్ కమిటీ ద్వారా ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- గౌరవ సభ్యులు గిరిజనులను విడుదల చేయాలని చెబుతున్నారు. రేపు బెయిల్ మూవ్ చేస్తారు. ఇమీడియట్‌గా మా అధికారులను పంపి రేపు ఇమీడియట్‌గా బెయిల్ మూవ్ చేసే వారికి బెయిల్ వచ్చేట్లుగా, వారు ముందు విడుదల అయ్యేట్లుగా ఇమీడియట్‌గా చర్య తీసుకుంటాము. అదే విధంగా ప్రాజెక్టు ఆఫీసర్‌ని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు, మంచివాడు అంటున్నారు. ల్యాండ్ డిస్‌ప్యూట్ కనుక స్పెషల్ గ్రేడ్ ఆఫీసర్ ఉంటే బాగుంటుందని వేశాము. కావాలంటే అదే ఆఫీసర్‌ని వేసి కొనసాగించడానికి మాకు అభ్యంతరం లేదు. అతని మూలంగా గిరిజనులకు న్యాయం జరుగుతుందనుకుంటే అతనిని అక్కడే రిటెయిన్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. అదే విధంగా మిగతా వారి పైన కేసులు పెట్టాలని వీరికి ఇంకా అన్యాయంగా మొత్తం కేసులన్ని విత్‌డ్రా చేయాలని కోరుతున్నారు. దీనిపైన గౌరవ సభ్యులను నేను విన్నవించుకునేది ఒక్కటే రేపు ఉదయం ఒకసారి ముఖ్యమంత్రి గారి దగ్గర జరిగిన విషయాలు అన్ని కూడా మీ ముందు పెడతాను. కాదంటే హౌస్ కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు వెళ్లి పరిశీలన చేస్తామంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. గిరిజనులకు అన్యాయం జరగకూడదని గవర్నమెంట్ చాలా కృతనిశ్చయంతో ఉంది. గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, న్యాయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ కేసులు పక్షపాత ధోరణిలో తీసుకున్నారు, ఇబ్బందులు పెడుతున్నారని మీరు భావిస్తే హౌస్ కమిటీ వేయడానికి మాకెలాంటి అభ్యతరం లేదు. మీరు సజెషన్స్ ఇవ్వండి. మేము తప్పనిసరిగా చేయడానికి ఉంటుంది. గిరిజనులకు మాత్రం రేపు ఖచ్చితంగా బెయిల్ పిటిషన్ వేస్తారు. గవర్నమెంటు నుంచి మూవ్ చేయమని చెబుతాను. వారు వేద వారు చేయించలేరనుకుంటే వారికి బెయిల్ పిటిషన్ ఇప్పించేట్లు ఏర్పాటు చేస్తాను. పి.ఓ.కి ఇమిడియట్‌గా డైరెక్షన్ ఇస్తాము. మిగతా విషయాలలో మీరు కావాలంటే హౌస్ కమిటీ చేయడానికి నాకు అభ్యంతరం లేదు. మీరు ఏవిధంగా సజెషన్ ఇస్తే ఆవిధంగా చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- 307 కేసు ఎత్తివేయమని చెప్పాము. వారు రేపటికి వాయిదా వేస్తే కష్టం అంటున్నారు. బెయిల్ మూవ్ చేయడం కాదు. 307 వారి

మీద వెళ్ళారు. వారి ఇంటి దగ్గర ఉండి వారు చేశారు కాబట్టి ఇతరులు పోయి దాడి చేశారు కాబట్టి ఆత్మరక్షణ కోసం చేసుకున్నట్లుగా కనపడుతున్నది. 307 ఎత్తివేస్తే వారు ఆటోమ్యాటిక్‌గా విడుదల అవుతారు. బెయిల్ మూవ్ చేయడం కాదు. 307 కేసు ఎత్తేయని చెబుతున్నాము.

మిగతా విషయాలలో రేపు ఉదయం ముఖ్యమంత్రి గారి దగ్గర మాట్లాడడానికి అభ్యంతరం లేదు. దయచేసి రేపటికి పోస్ట్‌పోన్ చేయండి. వారి దగ్గర చర్చించిన తరువాత తిరిగి రిప్లయ్ ఇవ్వండి. దాని తరువాత సమస్య లేకుండా పోతుంది. భూమికి సంబంధించి హౌస్ కమిటీ వేస్తామంటే వద్దనడంలేదు. హౌస్ కమిటీ వేయమని కోరుతున్నాను. మొత్తం పరిశీలన చేసి ఆ తరువాత దాని మీద చర్య తీసుకుందాము. దానికి అభ్యంతరం లేదు. కాని మొదలు మేము కోరింది వారి మీద మామూలు కేసులు పెట్టి వీరి మీద 307 పెట్టి చేయడం న్యాయం కాదు. అందుకని 307 ఎత్తేయమని కోరాము. ఎత్తేస్తే ఆటోమ్యాటిక్‌గా విడుదల అవుతారు. అందుకని ఆ పని చేయండి.

మిస్టర్ స్పీకర్ :- 307 ఆట చెప్పండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- 43 మందిలో 3 ట్రైబల్స్ అండర్ ట్రయల్‌లో ఉన్నారని, ఇప్పుడు ఐ.జి. ఇంటెలిజెన్స్ ఇన్‌ఫర్మేషన్ పంపించారు. 43 మంది ట్రైబల్స్ ఉన్నారని వారిని అందరినీ అరెస్టు చేశారని ఇమిడియట్‌గా బెయిల్ మూవ్ చేసి వారు విడుదల అయ్యేటట్లుగా చర్యలు చేస్తాము. 307 కి సంబంధించి ....

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- 307 కేసు ఎత్తేయమని చెప్పాము.

Mr.Speaker :- No, no they know very well. Let them speak.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేసేది ఒక్కటే. రేపు మార్నింగ్ ఒకపారి దీనికి సంబంధించిన అన్ని చర్యల గురించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాము. దాని తరువాత నిర్ణయం తీసుకుందాము. ఇప్పటి బెయిల్ కూడా ఇవ్వలేదు. ట్రైబల్స్ ఉన్నారు. కేవెన్ విత్‌డ్రా చేసుకోమంటే ఎంతవరకు న్యాయంగా ఉంటుంది. బాధ్యతగల మీరు కూడా ఆలోచన చేయండి. మేము కేసులు ఎలా విత్‌డ్రా చేయాలి?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

Mr.Speaker :- Tommorrow you will three hours on this 304. I don't postpone.

శ్రీ పి.హెచ్.విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇందులో ....

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- వాళ్లు విత్‌డ్రా చేసుకోమని అంటున్నారు. నేను వారికి చెబుతున్నాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు :- ఇందులో క్రైం నెం.63 అని .....

Mr.Speaker :- A lot of time has been taken. Let us put full stop.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- రేపటికి పోస్ట్‌పోన్ చేస్తున్నారా?

Mr.Speaker :- I don't postpone. I have given ample time. If you want to stall the House, you stall. I don't mind.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు :- సభలో ముఖ్యమంత్రి ఉన్నారా? రాఘవ రెడ్డి గారూ ఒక నిముషం ఆగండి ....

Mr.Speaker :- I have given three hours.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు :- క్రైం నెం. 63 అని మెన్షన్ చేశారు. సభలో వారు వివరణ ఇచ్చినట్లయితే మేము ఉపసంహరణ గురించి అడుగుతున్నాము. 304 క్రింద ఎన్నో రోజుల క్రితం ఇది ఇవ్వబడింది. ప్రభుత్వం, ఈ పోలీసు యంత్రాంగం కాని, ఏజెన్సీ ఏరియాలో ఉన్న యంత్రాంగం కాని మీరు రాష్ట్ర శాసనసభలో జవాబు ఇవ్వడానికి తగిన విధంగా అయింది. హైబల్స్‌కి వ్యతిరేకంగా 307, 149, 148, 147 కేసులు పెట్టారు. ఎందుకోసం పెట్టారో ఒక్క మాట ఇందులో లేదు. మీరు జస్ట్ హైబల్స్‌కి వ్యతిరేకంగా 307 పెట్టారు. ఇంకా కొంతమందివి లోపల వేశారు. నాన్ హైబల్స్ దహనానికి పాల్పడ్డారు. దౌర్జన్యాలు చేశారని మళ్లీ దౌర్జన్యాలు చేసిన తరువాత ట్రాక్టర్లలో తిరిగి పోయారని అన్నారు. దౌర్జన్యాలు చేసిన వారిని ట్రాక్టర్లలో పోయిన వారిని పట్టుకోలేరా? ఏ నేరం చేయని వారిని రాఘవరెడ్డి గారు ఏదో చెబుతున్నారు. అది కూడా అందులో లేదు. ఉంటే చెప్పండి. ప్రభుత్వానికి సమయం ఉంది. అది చెప్పకుండా 307 ఉపసంహరించుకోమంటే రేపటి వరకు ఆలోచించుకోవలసిన అవసరం లేదు. మీరు హైబల్స్‌కు వారి హక్కుల పరిరక్షణ ఇస్తున్నారా? వారి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం మీరు రిపోర్టులో సరిగా చెప్పలేదు. ఈ క్రైం చేశారు అందుకని 307 పెట్టామని ఇందులో ఏమీ లేదు. నాన్ హైబల్స్ కొంతమంది దహనకాండ జరిపి ట్రాక్టర్లలో పోతే ఆర్.డి.ఓ. రిలీజ్ చేశారు. ముఖ్యంగా సి.ఆర్.పి.సి. ప్రొసీజర్ కాని కోర్టు వ్యవహారంలో కాని ఈ సి.ఆర్.పి.సి. కి సంబంధించి వేరే ఉంది. పాతచట్టం క్రింద వస్తున్న కార్యక్రమం. అందువల్ల హైబల్స్ జైలులో ఉన్న దుస్థితి ఉంది. ఈ రెండు అంశాలలో మీ జవాబులో వివక్షత చూపించారు. ఈ రాష్ట్రప్రభుత్వం హైబల్స్ పైన అన్యాయం చేస్తున్నది అన్న విషయం చాలా స్పష్టంగా ఉంది. మంత్రిగారు మీరు ముఖ్యమంత్రి గారికి భయపడవలసిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉపసంహరించు కోమని చెప్పవలసిన అవసరం ఉంది. మీ జవాబు ప్రకారం హైబల్స్ ఆత్మగౌరవం

కాపాడబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా ఉందని ప్రకటన చేస్తే కొంపలు మునిగిపోవు. మీ మంత్రి పదవికి ఢోకాలేదు. ప్రభుత్వ వరంగా రెప్పాప్పిబిలిటీ తీసుకుని ఈనాడు రాష్ట్ర శాసనసభలో చెప్పవలసిన అవసరం ఉంది. మీరు పొరపాటు చేశారు. It is not that the tribals have committed mistake here.

(12.40 మ.) శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, కేసు యొక్క మెరిట్స్ డిస్కస్ చెయ్యడం అంటే సమయం ఇవ్వండి. నేను చెబుతాను. మొదటి నుంచి ఏ విధంగా జరుగుతూ ఉంది అనేది ఒకటి ఉంది. తరువాత ట్రయిబల్స్ మీద దాడి చెయ్యడం వరకూ వచ్చింది. ఎం.ఆర్.వో. ఆఫీసు తగులబెట్టారు. ఆత్మరక్షణకు అని వారి మీద వీరు, వీరి మీద వారు ....

(ఇంటరప్షన్)

శ్రీ కె.బాపిరాజు:- హోవుస్ కమిటీ చెయ్యండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- ఎం.ఆర్.వో. ఆఫీసు తగలబెట్టారు. గిరిజనులు దాడి చేసింది ఆత్మరక్షణ కోసం అని గౌరవసభ్యులు అంటున్నారు. 304 నోటీసుకి స్టేట్ మెంట్ ఇచ్చాను. ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టాను. కేసు ఎట్లా జరిగింది, అంటే వారి తలలు పగలకొట్టారు. వారి మీద పెట్టారు. ఆ వివరాలు ఇవ్వమంటే ఇస్తాను.

(ఇంటరప్షన్)

శ్రీ పి హెచ్.విద్యాసాగరరావు :- స్టేట్‌మెంట్‌లో ఏమి లేదు.

శ్రీ పి హెచ్.రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఈ సమస్య చాలా గంభీరమైనది, సున్నితమైనది. నిందితులు జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ అంశం మీద చాలా వరకు అభిప్రాయాలు, పరస్పర అవగాహనకు తోడ్పడ్డాయి. పరిష్కారం కోసం మంత్రిగారు సలహా చెప్పినట్లు, తమరు పర్మిషన్ ఇస్తే ముఖ్యమంత్రిగారి ఛేంబర్‌లో మాట్లాడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రిగారితో చర్చించి కేసులు తొలగించడానికి 307 క్రింద పెట్టిన కేసులు తొలగించడానికి పొలిటికల్ డెసిషన్‌లో తేల్చుకోవాలి తప్ప పోలీసు వారు ఏమి చెయ్యలేరు. రేపు ఆ చర్చ చేసిన తరువాత అవసరమయితే మీ దృష్టికి తెస్తాము. అంతే కానీ ఇప్పుడే, ఇక్కడే సాధ్యం కాదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- రాజేశ్వరరావు గారు చెప్పినట్లుగా, మళ్లీ సాయంత్రం 4.00 గంటలకి మీట్ అవుతాము కాబట్టి ఈలోగా మాట్లాడి డెసిషన్ ఇస్తాము.

శ్రీ పి హెచ్.రాజేశ్వరరావు :- ముఖ్యమంత్రిగారు లేరు, ఈ రోజు రారు అని తెలిసింది.

శ్రీ పి హెచ్.విద్యాసాగరరావు :- ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- వారు లేకపోయినా, రేపు ఉదయం క్వశ్చన్ అవర్ తరువాత సభకు డెసిషన్ ఇస్తాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఇట్లా మా నోరు మూస్తే ఎట్లా? రేపు ఎట్లా వస్తుంది అవకాశం?

మిస్టర్ స్పీకర్ :- మీరు అడిగేందుకు పర్మిషన్ ఇస్తాను.

శ్రీ జక్కా వెంకయ్య :- రేపటికి దీన్ని వాయిదా వెయ్యండి.

మిస్టర్ స్పీకర్ :- వాయిదా వెయ్యను. రేపు రెయిజ్ చెయ్యండి. ఇస్తాను.

ANNOUNCEMENT

Mr.Speaker :- 304 on "Dumping of garbage and other waste material from slaughter house near Autonagar, Hyderabad amidst 200 living colonies" is postponed.

Discussion on Calling Attention Matters also is postponed.

Now presentation of Reports.

ప్రభుత్వ లెక్కల కమిటీ నివేదిక

Mr.Speaker :- The Report of Committee on Public Accounts (1995-96) is deemed to have been presented.

Sri Kanna Lakshminarayana :- Sir, I beg to move :

"I beg to present the Special Report of the Committee on Public Accounts (1995-96) on Andhra Pradesh Government Guest House, New Delhi".

Mr.Speaker :- Report presented.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

Sri.P.Ashok Gajapathi Raju (Minister for Finance and Legislative Affairs) :- Sir, with your permission and on behalf of the Chief Minister, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.13,88,67,000/- under Demand No.IX - Transport Department",

"That the Government be granted a sum not exceeding Rs.91,26,61,000/- under Demand No.XV - Public Works",

"That the Government be granted a sum not exceeding Rs.35,04,31,000/- under Demand No.XLIII - Minor Port Development", and

"That the Government be granted a sum not exceeding Rs.360,68,98,000/- under Demand No.XLIV - Roads and Bridges".

Mr.Speaker :- Demands moved.

All the cut motions are deemed to have been moved.

Demand No.IX - Transport Department Rs.13,88,67,000/-

Sri P.Janardhan Reddy :- Sir, I move:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For abnormal increase of Bus fares in Road Transport Buses in the State.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For failure of the Government to replace old and damaged Buses particularly in Districts.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For failure of the Government to issue instructions and implement them to maintain the time schedule of Buses in Twin Cities.

Sri D.Rajagopal :- Sir, I move:

To reduces the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

పాలకొల్లు నుండి అచంట (వయా పెనుమదం)కు షెటిల్ సర్వీసస్ బస్సులను వేయమని అనేకసార్లు కోరినను ఇంతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

పాలకొల్లు మండలము వాలమర్రు గ్రామము నిద్రగన్నేరు చెట్టువద్ద కమ్ముహరిజన పేట, ఆరట్లకట్ట గ్రామస్థులు బస్సు దిగేనిమిత్తము రిక్వస్టుస్టాపు కల్పించమని నర్సాపురం డిపో మేనేజరు గారిని కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఏలూరు డిపో నుండి మార్టేరుకు మధ్యాహ్నము సమయములో వస్తున్న బస్సును అచంట వరకు పొడిగించి చర్య తీసికోమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రావులపాలెం ఆర్.టి.సి. డిపోనుండి పోడూరుకు ఒక బస్సు నడపాలని అనేక సార్లు కోరినను ఇంతవలకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

పాలకొల్లు మండలము పూలపల్లి గ్రామము రూరల్ పోలీసు స్టేషన్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహము వద్ద రిక్వెస్టు స్టాపు పెట్టినప్పటికి భీమవరం, ఏలూరు, నర్సాపురం డిపోల బస్సులు ఆపుటలేదని అనేకసార్లు కోరినను ఇంతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

పోడూరు మండలము పండితవిల్లూరు గ్రామములో ఆర్టీసి బస్సుస్టాండు నిర్మించి చాలా సంవత్సరాలు అయినప్పటికి మార్టేరు మరియు అచంట వైపు వెళ్ళే బస్సులు పండితవిల్లూరు మీదుగా నడపాలని అనేకసార్లు కోరుతునప్పటికి ఇంతవరకు చర్య తీసి కోనందుకు నిరసనగా.

Sri S.Venkata Veeraiah :- Sir, I move:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం బస్ డిపో నుండి నడుపుతున్న ప్రవేటు డీలక్స్ సర్వీసులు పాడయి, కురుస్తున్న వాటిని మార్చమని, వాటిస్థానంలో ఆర్టీసీ డీలక్స్ సర్వీసులను నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం బస్‌స్టేషన్ పారిశుద్ధ్యం, క్యాంటీన్, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచమని కోరినను ఉంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ప్రజల అవసరాకు అనుగుణంగా ఖమ్మం బస్‌డిపోకు 40 బస్సులు మంజూరు చేసామని ఆర్టీసీ ఎమ్.డి. గారు ప్రకటించి ఇంతవరకు డిపోకు పంపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

కూసుమంచిలో బస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టమని కోరినను ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి పాతర్లపాడు, జల్లేపల్లి, హైదర్‌శాయిపేట గ్రామాలకు బస్ సర్వీసుల సంఖ్యను పెంచమని కోరినను నడుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి జీళ్ళచెర్వు, నేలపట్ల, లోస్తండ గ్రామాల మీదుగా కూసుమంచి, ఖమ్మంకు బస్ సర్వీసు సంఖ్యను పెంచమని కోరినను నడుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి చెర్వుమాచారం, రాయగూడెం, అప్పనర్సింహాపురం గ్రామాలకు అదనంగా బస్ సర్వీసు నడపమని కోరినను నడుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మంనుండి అనాసాగరం, ముజ్జుగూడెం, సదాశివపురం గ్రామాలకు బస్ సర్వీసును నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి నేలకొండపల్లి బస్‌స్టేషన్‌ల బస్‌ను పర్మినెంట్‌గా అక్కడపెట్టి నేలకొండపల్లి నుండి రాజేశ్వరపురం గ్రామాలమీదుగా కూసుమంచి వరకు షటిల్ బస్ సర్వీసులను వేయమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి రామచంద్రపురం, బోదాలచెరువు, సర్వేపల్లి గ్రామాలకు ప్రత్యేకంగా ఆర్టిసీ బస్‌ట్రిపులను పెంచమని అడిగినను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి మల్లారం గ్రామాలకు ఒక ట్రిప్పును అదనంగా To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు హైటెక్ బస్ నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మంలో రెండవ బస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టమని కోరినను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి జగ్గయ్యపేటకు ఖమ్మం డిపోనుండి ప్రజల అవసరాలకు సరిపోను బస్సు సర్వీసులు నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి పమ్మి, మల్లమ్మపాలెం, చిరుమర్రి గ్రామాలకు ప్రత్యేకంగా బస్సు సర్వీసు నడపమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఖమ్మం నుండి మేడిపల్లి, మాదాపురం, కట్టగూరు గ్రామాలకు ఎ.పి.యస్. ఆర్.టి.సి. బస్ సర్వీసును నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహింపటన్ నియోజకవర్గము, కందుకూరు మండలము, ముచ్చర్ల గ్రామప్రజానీకానికి రవాణాసౌకర్యం కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహింపటన్ నియోజకవర్గము, కందుకూరు మండలము, దాస ర్లపల్లి గ్రామప్రజలకు 40 సంవత్సరముల తర్వాతకూడా తి. To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహింపటన్ నియోజకవర్గము, మహేశ్వరము మండలము, కల్వకోట గ్రామప్రజలకు రవాణాసౌకర్యం కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహింపటన్ నియోజకవర్గము, మహేశ్వరము మండలము, పెండ్యాల గ్రామప్రజలకు రవాణాసౌకర్యం కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంచాల మండలము, లోయపల్లి, అరిబోతు, తండా, బోడకొండ, సత్తివాని తండా, ఎల్లమ్మతండా, రంగాపురం, గడ్డమల్లాయగూడెం, గున్‌గల్ గ్రామాల విద్యార్థుల రవాణా సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకు బస్సు సౌకర్యము కల్గించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములోని మహేశ్వరమండలములోని, నాగారం గ్రామ పంచాయతీనందు వల్లిగ్రామం (మధిర) ప్రజలకు రాత్రివూట బస్సు రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము, పోరండ్ల గ్రామానికి రాత్రివూట (నైట్ హాల్ట్) బస్సువేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డిజిల్లా, ఇబ్రాహింపటన్ ఆర్.టి.సి. బస్సుడిపోనుండి, ఇబ్రాహింపటన్ నుండి, గున్‌గల్, గడ్డంమల్లాయగూడెం, రంగాపురం మీదుగా లోయపల్లి వరకు రెండు ట్రిప్పులు పెంచనందుకు.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరుమండలము, బేగంపేటి గ్రామ ప్రజలకు ప్రయాణసౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరుమండలము, గుమ్మడవెల్లి మీదుగా ఆకులమైలారంనుండి, బేగంపేట, రాచూలూర్‌మీదుగా హైద్రాబాద్‌వరకు ప్రయాణికులకు రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

Sri Kunja Bojji :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పట్టణం గోదావరి కరకట్ట నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

Sri N.Narasimha Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండలో ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్ స్టేషన్‌ను విస్తృతపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండలోని ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్సుస్టేషన్‌లో యున్న వాటర్ కూలర్‌ను ఉపయోగములోనికి తీసుకురానిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండలోని ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్‌స్టేషన్‌లో అసంపూర్తిగా వున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

వార్కెట్‌పల్లి బస్‌స్టేషన్‌లో రోడ్డు రిపేరు చేయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ట్రాన్స్‌పోర్టు (ఆర్.టి.సి) వారు ఏజెంటు విధానాన్ని కొనసాగించుచు వాహనం ుుల వారికి మధ్యదలారి విధానాన్ని అలవాటు చేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండజిల్లాలో ప్రవేటు టెంపోలు, ఇతర వాహనములు స్టేజీ క్యారేజిగా నడుపుతున్న వారిపై చర్య తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ తిరువతికి ఎ.పి.యస్.ఆర్.సి బస్సు నడిచి రద్దుపరిచిన దానికి నిరసనగా.

Sri D.Rajagopal :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఆచంటలో ఆర్.టి.సి. బస్సు స్టాండు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆర్.టి.సి. బస్సు స్టాండు నిర్మించడానికి చర్యలు తీసుకోమని కోరి నను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri K.R.Suresh Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For not alloting sufficient funds to the Transport Department in the Budget.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For increasing the Bus Passes Fares abnormally in all Categories.

Sri K.Ramulu :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ ఆర్.టి.సి. డిపోలో మంచినీటి కొరత తీర్చనం దుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ ఆర్.టి.సి. డిపోలో బస్సుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములో ప్రజల వద్దకు పాలన వందర్భ ములో రవాణా సౌకర్యము కొరకు ప్రజల దగ్గర నుండి వచ్చిన దరఖాస్తుల ప్రకారము రవాణా సౌకర్యము కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

జంటనగరాలలోని చాలా రూట్లలో ప్రయాణికుల ఒత్తిడికి తగని బస్సులను నడ పనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ జిల్లా కేతపల్లి మండలం నందిం ఇనుపాముల గ్రామము మీదగా కొండ కిందిపండి వెళ్లి బస్సు ఆపుచేసి రోడ్డు బాగచేసిన తిరిగి నడపని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ మిర్యాలగూడ రోడ్డులో మాడ్గలపల్లి జంక్షన్‌లో ప్రజలు, ప్రతినిధులు కోరిన ఎక్స్‌ప్రెస్ బస్సులు ఒకటి రెండు అయినా ఆపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ జిల్లా నకరెకల్ బస్టాండు విస్తృతపరిచి ప్రయాణీకులకు సరిపోయిన వస తులు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు నకరేకల్ నుండి గురజాల చిత్తలూరు సూర్యా పేట నుండి మిర్యాలగుడెం కోస్టాలు, బీమావరం మీదుగ వెళ్ళే బస్సుల కప్పుపై కుర్చోని జనం ప్రయాణిస్తున్నా, అదనపు బస్సులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

చెక్ పోస్టులు ఉన్న రహదార్ల పై వాహనాలు ఆపుచేయకుండా రోడ్డుకు దురాంగ కొంత స్థల వేకరణ చేసి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

జంటనగరాలలో ఆర్డినరి బస్సులను తగ్గించి మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో లైనర్లను ఎక్కువగా వేసినందుకు నిరసనగా.

Sri N.Narasimha Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండజిల్లా నార్కట్‌పల్లి ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపోవారు దాసరిగూడెం గుర్రు ల్లబావి గ్రామాలకు బస్సు సౌకర్యం నిలిపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

నల్గొండజిల్లా నార్కట్‌పల్లి ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపోవారు నార్కట్‌పల్లి చిన్నా నారాయణ పూరం మీదుగా శెరిబావి గూడెం, యెల్లారెడ్డి గూడెం మీదుగా నల్గొండకు బస్సు సౌకర్యము కల్పించనందుకు నిరసనగా.

Sri D.China Mallaiah :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఆర్‌బావోలు, వేలికల్ ఇన్‌స్పెక్టర్‌లు అవినీతి, అక్రమాలకు పాలుపడి ప్రభుత్వ ఆదాయలు తక్కువ చేయుటకు ఉపయోగపడుతున్నా చర్యలను అరికట్ట బడుటలేనం దులకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

ఇందూర్తి నియోజకవర్గములో అన్ని గ్రామాలకు ఆర్.టి.సి. బస్సులు నడుపుబ డుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

కరీంనగర్ జిల్లాకు సరిపడే కొత్త బస్సులు మంజూరి చేయపడుట లేనందుకు అదే విధంగా బస్సుల ప్రయణాల ఛార్జీలు పెంచినందుకు నిరసనగా.

Sri Kunja Bojji :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

భద్రాచలం డిపోనందు బస్‌లు మధ్యలో రిపేర్లు వచ్చి మధ్యలో ఆగిపోతున్నాయి ప్రతి ట్రిప్పు ఆలస్యముగా త్రిప్పుచున్నారు. డిపో సరియైన కండిషన్‌లో లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

భద్రాచల్ల నియోజకవర్గములో - భద్రాచల్ల డిపోలో దాదాపు బస్సులు అన్ని కండమ్ అయినవి త్రిప్పచున్నారు. మా డిపోకు చాలా బస్సులు క్రొత్తవి ఇవ్వవలసి యున్నా ఇవ్వనందుకు నిరసనగా యం.డి.కి ఆప్లికేషన్ ఇచ్చి చాలా నెలలు అయిన దాని గురించి పట్టించుకోనందుకు నిరసనగా.

Sri M.Kodanda Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For failure of the Government to get repaired shelters at various bus stops in Twin Cities.

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

For negligence of the Government to provide adequate number of Buses in the State particularly on various routes in Twin Cities in view of the increase in traffic.

Sri J.Ranga Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.13,88,67,000/- for Transport Department by Rs.100/-

రాష్ట్రములోని లారీ క్లీనర్లలో అందరి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్సూరెన్స్ స్కీమ్‌నందు చేర్చనందుకు నిరసనగా.

DEMAND NO.XV - PUBLIC WORKS RS.91,26,61,000/-

Sri N.Narasimha Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ జిల్లా కలెక్టరు కార్యాలయము కాంప్లెక్స్ కాలములో పూర్తి చేయక, పనులు నత్తనడక నడుస్తున్నా నిరసనగా.

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ జిల్లా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు అదనపు భవనము నిధులు మంజూరి అయిన నేటికి పనిప్రారంభించకుండా వున్నాదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు అదనపు గదులకు నిధులు మంజూరి అయిన నేటికి పనిప్రారంభించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ రెండవ అంతస్తు మరియు కాంపౌండు వాలుకు నిధులు మంజూరి అయిన నేటికి పని ప్రారంభించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండలో ఆర్. అండ్ బి. అథితిగృహములలో రెండవ అంతస్తు నిర్మాణము చేయకుండా వున్నాదానికి నిరసనగా.

Sri Kunja Bojji :- Sir , I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గములో భద్రాచల పట్టణ రెండవ సీటి ట్యాంక్ నిర్మాణము చేపట్టునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గములో భద్రాచల పట్టణం గోదావరి కరకట్ట నిర్మాణం చేపట్టునందుకు నిరసనగా.

Sri M.Kodanda Reddy :- Sir , I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

For failure of Government to prevent misuse and misappropriation of Funds in Public Works Department.

Sri S.Narasimha Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

నల్గొండ టౌన్‌లో వెటర్నరీ ల్యాబ్ భవనము మంజూరి అయి చెండరు పిలిచిన కాంట్రాక్ట్ అలాట్ అయిన నేటికి పని ప్రారంభించనందుకు నిరసనగా.

Sri D.China Mallaiah :- Sir , I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

పబ్లిక్ వర్క్స్ బిల్డింగ్స్, మంచినీటి సరఫరా గురించి సరిపడే డబ్బు కేటాయించ నందుకు నిరసనగా.

Sri N.Raghava Reddy :- Sir , I moves:

To reduce the allotment of Rs.91,36,61,000/- for Transport Department by Rs.100/-

రాష్ట్రంలోని రోడ్లు మరియు భవనముల నిర్వాహణకు అవుసరమైనంత డబ్బుకు కేటాయించనందుకు నిరసనగా.

Sri K.Ramulu :- Sir, I moves:

To reduce the allotment of Rs.91,26,61,000/- for Transport Department by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ వున్నా సీవిల్ ఆసుపత్రి భవన నిర్మాణములో అవకతవకలు జరిగి వర్షము పడిన భవనము మొత్తము వర్షము వలన కురియుచు (లీక్) అగుచు రోగులకు ఇబ్బంది జరుగుచున్నాందుకు నిరసనగా.

DEMAND NO.XLIII - MINOR PORT DEVELOPMENT. RS.35,04,31,000/-

Sri D.China Mallaiah :- Sir, I moves:

To reduce the allotment of Rs.35,04,31,000/- for Minor Port Development Department by Rs.100/-

కాకినాడ పోర్ట్ డెవలెప్‌మెంట్ ముందు స్థలాన్ని ఎరువుల ఫ్యాక్టరీకి కేటాయిం చినందున, డెవలప్‌మెంట్‌కు అటంకము కల్గించిన చర్యకు నిరసనగా.

DEMAND NO.XLIV -ROADS AND BRIDGES Rs.360,68,98,000/-

Sri P.Janardhan Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

హైద్రాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలలో వలు ఫ్లైఓవర్ బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసినప్పటికి పనులు మొదలు పెట్టనందుకు నిరసనగా.

Sri D.Rajagopal :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

పెనుగొండ మండలం చినమల్ల గ్రామము నుండి నడిపుడి గ్రామము వరకు వున్నా ఆర్.బి. రోడ్డు వేయమని అనేక సార్లు కోరినను ఇంతవరకు రోడ్లు వేయనందుకు దానికి ఎటువంటి గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

పాలకొల్లు నుండి ఆచంట ఆర్. & బి. రోడ్డు (వయా పెనుమదల) బాగా పాడయి గోతులు వడి చాలా అధ్వానంగా వున్నందున ఆర్. & బి. రోడ్డు వేయుటకు గ్రాంటు వున్నాను ఇంతవరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

యలమంచలి మండలము గంగడి పాలెం గ్రామము వద్ద బ్యాంకు క్యానల్ పై బ్రిడ్జి నిర్మాణము నిమిత్తము కొంత వరకు నిర్మించి స్లాబు వేయకుండా నిర్మాకము ఇంజనీర్లు చేసిన సందర్భములో వెంటనే స్లాబు వేయించమని కోరియున్నాము. ఇంత వరకు స్లాబు వేయించడానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch.Raji Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

జనగాం పట్టణములోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఆర్.&బి. వారి అధీనములో వున్న రోడ్డుపై లైట్లు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

జనగామ నుండి జీడికల్‌కు జిల్లా పరిషత్ రోడ్డును ఆర్. & బి. కి మార్చులాని జిల్లా పరిషత్ తీర్మాణము ఆర్. & బి. వారు ఆలస్యము చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

లింగాలా-ఘనపురం మండలం వెల్లుట్ల నుండి జీడికల్ వరకు జిల్లా పరిషత్ రోడ్లను ఆర్. & బి. క్రిందకు తీసుకోవాలని జిల్లా పరిషత్ తీర్మాణము చేసినా పంపిన ఆర్. & బి. వారు దానిని తీసుకోకుండా తాత్సర్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

లింగాలఘనపురం మండలము వెల్లుట్ల నుండి నాంచారి మండలము వరకు జిల్లా పరిషత్ రోడ్డును ఆర్.&బి. తీసుకోవాలని జిల్లా పరిషత్‌లో తీర్మాణము చేసి పంపి రెండు సంవత్సరము దాటి దాని గురించి పట్టించుకొనసందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

దేవరుప్పుల మండలము జడ్.పి. రోడ్డును ఆర్.&బి. కి మార్చలని జిల్లా పరి షత్ తీర్మాణము చేసి పంపిన ఆర్.&బి. వారు ఆరోడ్డును తీసుకోలేక పోయినందుకు నిరసనగా.

Sri K.Ramulu :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్, నియోజకవర్గములోని రాయప్రోలు గ్రామము నుండి దండుమైలారం వరకు రోడ్డు మరమత్తు మరియు బి.టి. చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరి మండలములోని గుమ్మడివెల్లి గ్రామము దగ్గర బ్రిడ్జి నిర్మాణము చేవట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డిలోని శ్రీశైలం, లింకురోడ్డు రాచులురు నుండి, తూళే కలాన్ ఇబ్రాహింపటన్ మండలములోని తూళేకలు గ్రామంవరకు వున్న రోడ్డు మరమత్తు మరియు బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రాహింపటన్ నియోజకవర్గము, మంచాల మండలములోని బొడకొండలోని నుండి, లోయపల్లి వరకు బి.టి చేయనందుకు నిరసనగా.

Sri J.Ranga Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లాలో ఆర్.&బి. పంచాయత్‌రాజ్ రోడ్లు మొత్తము డౌండ్‌డివ్‌లోకి వచ్చి దున్నెసుకొని ఆక్రమించుకొని వంటలు వండిస్తున్నారు. అనేక పార్లు అధికారుల తీసుకొని వచ్చిన ఫలితంగా లేకపోయిన నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లా హుజూరునగర్ పట్టణానికి బైపాస్‌రోడ్డు వేయాలని అనేక పార్లు కోరినప్పటికి ఎంతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

మిర్యాలగూడకు నుంచి హుజూర్‌నగర్ డబుల్ రోడ్డు వేయాలని కోరియున్నాము. కాని ఇంతవరకు నిర్మాణము చేపట్టక పోవడము వలన నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

మిర్యాలగూడ నియోజకవర్గములో లోలేములేరు వాగుపై మూసివదిపై బ్రిడ్జిల నిర్మాణము చేపట్టినట్లు అమలు దామారచర్ల మరంపల్లి, వెళ్లటకు దగ్గర దాని పీర్యాటుచేయనందుకు నిరసనగా.

Sri S.Venkata Veeraiah : Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మంజిల్లాలో కునమంచి - వెలకొండాపల్లి మధ్యగల ఆర్.బి. రోడ్డును వేడల్పు చేసే కార్యక్రమము వున్నా ఇంతవరకు అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మంజిల్లాలో గోకినావల్లి - వెలకొండాపల్లి మధ్యలో గల గువ్వల గూడెం వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదన వున్నా ఇంతవరకు నిర్మాణము పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మంజిల్లాలోని సూర్యాపేట ఆశ్వరావు పేట జాతీయరహదారిలోని పాలేరు రిజ ర్వాయరు వద్ద రహదారిపై రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయల ప్రతిపాదనతో ట్యాంక్ బాండ్ నిర్మించాలని ప్రతిపాదన వున్నా నిర్మాణ పనులు మొదలు పెట్టినం దులకు నిరసనగా.

Sri N.Raghava Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

అన్ని నియోజకవర్గములో సమాన ప్రతిపాదిక కాకుండా పాక్షిక దృష్ట్యా పంచా యతీ రాజ్ రోడ్డుకు ఆర్.బి. తీసుకొనే విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

రాష్ట్రానికి రావాలసిన మేరకు జాతీయ రహదారులమ రాబట్టు కొరకు చర్యలు తీసుకొనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

బి.టి. వేస్తున్నా రోడ్లు వర్షాలకు చేడిపోతున్నా దృష్ట్యా ఒకసారి మోటరు వేసి తరువాత పేమెంట్ చేయని దానికి నిరసనగా.

Sri N.Narasimha Reddy :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లాలో నల్లగొండా వయా నూరారం నన్నేకల్లు రోడ్డు పానగల్లు ఇండ్లోరు రోడ్డు, షాపెల్ల - చిట్యాల రోడ్డును బి.టి.రోడ్డుగా చేయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ అసెంబ్లి నియోజకవర్గములో నార్కెట్‌పల్లి అమ్మనబోలు రోడ్డు నల్గొండా సుశీలమ్మ రోడ్డు నల్లగొండా చినమాదారం రోడ్డును బి.టి.రోడ్డుగా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండా అసెంబ్లీ నియోజకవర్గములలోని చిట్యాల నార్క్‌ట్‌పల్లిలో నేషనల్ హైవే పక్కన స్ట్రీబు వాటర్ డ్రెయిన్ నిర్మించనందుకు నిరసనగా.

Sri P.Ramayya :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

కృష్ణాజిల్లా నిడుకుల నియోజకవర్గములో కుచిపుడి చల్లపల్లి గ్రామస్తులు పరిదిల ఆర్. అండ్ బి. రోడ్డుకు ఇరువైపుల డ్రెయిన్లను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గములో మచిలీపట్టణము మొవ్వ వరకు గల ఆర్. అండ్ బి. రోడ్డును అభివృద్ధి పరచనందుకు నిరసనగా.

Sri M.A.Gafoor :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

కర్నూలు నియోజకవర్గములోని దేవమాల గ్రామానికి రోడ్డు వేయడములో గత ఐదు సంవత్సరములుగా వరసగా విఫలమౌతున్నా ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

కర్నూలు నగరంలోని బళ్లారి ఎక్స్‌రోడ్డు నుండి హంద్రీ నది వరకు డ్రైయిన్ నిర్మించుటకై ఎన్నిసార్లు కోరియున్నాను. ఆర్.బి. శాఖ వారు తగుచర్యలు గైకోనడ ములో నిర్లక్ష్యము వహించనందుకు నిరసనగా.

Sri D.China Mallaiah :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

కరీంనగర్ నుండి హుస్నాబాద్ వరకు గల రోడ్డు గుంతలు పడి చేడిపోయి ప్రయాణ ఇబ్బందులు కల్గించుచున్నా ఈనాటికి ఈ రిపేర్ చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

హుస్నాబాద్ నుండి తరిగోప్పులు రోడ్లు రెండు హుస్నాబాద్ నుండి రామవరం కొండాపురం రోడ్డును 3 సమూద్రాల ద్వారా ముల్గమార్ వరకు గల రోడ్డును ఈ మూడు రోడ్లను ఆర్.బి.కి తీసుకొమని కోరిన తీసుకొనందుకు నిరసనగా.

Sri Kunja Bojji :- Sir, I moves:

To reduce the allotment of Rs.360,68,98,000/- for Roads and Bridges by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో వర్షాలకుగాని, గోదావరి ప్లడ్ ఎఫెక్టు వల్లగాని రోడ్లు గాని బ్రిడ్జిస్‌గాని అన్ని పాడైపోయినవి అవి బాగు చేయనందులకు నిరసనగా.

Mr.Speaker :- Cut motions moved.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన:

1.	అభ్యర్థన నెం.	XLVIII	పౌరసరఫరాల నిర్వహణ
	అభ్యర్థన నెం.	XXXV	సహకారం
	అభ్యర్థన నెం.	XXXIV	అడవులు
	అభ్యర్థన నెం.	XXXI	వ్యవసాయం
	అభ్యర్థన నెం.	XXXII	పశుసంవర్ధన, పాడివరిశ్రమాభివృద్ధి
	అభ్యర్థన నెం.	XXXIII	మత్స్యోగారములు (చర్చ)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- డిమాండ్స్ చాలా ఉన్నాయి. పౌర సరఫరాలు, సహకారం, వ్యవసాయం, పశుసంవర్ధన, పాడి పరిశ్రమ, మత్స్యపరిశ్రమ చాలా ఉన్నాయి. అన్నీ కవర్ చెయ్యడం ఇబ్బందికనుక కేవలం వ్యవసాయం గురించే కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి తెలిపే ప్రయత్నం చేస్తాము. వ్యవసాయ శాఖ మంత్రి సభలో లేరనుకుంటాము.

శ్రీ కె. శ్రీహరి:- నేను వోట్ చేసుకుంటాము.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- వ్యవసాయ శాఖ వద్దు క్రింద 1996-97 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను శాసనసభలో ప్రవేశపెడుతూ రూ. 24,695.55 లక్షలు కేటాయింపు చేశారు. ప్రణాళిక క్రింద రు. 10,936.93 లక్షలు పెట్టారు. ఈ పద్దులో కేంద్ర ప్రతిపాదిత పథకాలు, కేంద్రప్రభుత్వ వడ్డీతో సహా కలిపి చెప్పడం జరిగింది. రు. 13,758.82 లక్షల కేటాయిస్తూ, వ్యవసాయ శాఖ మంత్రిగారు డిమాండ్‌ను పెట్టారు. ఒక విషయం మీ దృష్టికి తేదలచుకున్నాను. ప్రభుత్వం వ్యవసాయదారుల గురించి చాలా వాగ్దానాలు చేసింది. వాటిలో 1995-96వ సంవత్సరంలో కేటాయించిన పద్దులు ఈ విధంగా ఉన్నాయి. రు. 222.74 కోట్లు ఉంది. అదే విధంగా ఈ ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి ముఖ్యమంత్రిత్వంలో వోట్ అన్ ఎకౌంట్‌ని పెట్టినప్పుడు రు. 226.82 కోట్లు ఈ పద్దు క్రింద కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు ఈ బడ్జెటులో 1996-97కి గాను రు. 246.95 కోట్లు కేటాయించారు. 1995-96కి పస్తే వోట్ అన్ ఎకౌంట్‌లో వాగ్దానం మేరకు రు.20.12 కోట్లు మాత్రం ఈ వ్యవసాయం మీద పెంపుదల జరిగింది. ఇందులో నేను ఒక మాట మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ సంవత్సరంలో కొన్ని మాసాలలో ఈ ప్రభుత్వం వ్యవసాయదారులకు సంబంధించి, వారి అవసరాలను తీర్చడానికి కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుంది. అందువల్లనే పన్నులను పెంచక తప్పలేదనే మాట చెప్పడం జరిగింది. కేవలం రైతు మీద పవర్ ట్యారిఫ్‌లో రు. 907 కోట్లు ఈ ప్రభుత్వం పెంచింది. అదే విధంగా నీటితీరువా విషయంలో రు. 435 కోట్లు అదనంగా రైతుల మీద వేస్తున్నాము. తద్వారా రైతులకు మేలు చేస్తామనే మాట శాసనసభలో చెప్పడం జరిగింది. దీని మీద అనేక అభిప్రాయభేధాలు, పార్టీవరంగా వారి వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. నిజంగా చూస్తే ఇవే అంకెలు చాలా సందర్భాలలో ఈ శాసనసభలో వచ్చాయి. రెండు సందర్భాలలో ఎలక్ట్రిసిటీ, వాటర్ సెస్ మీద సుమారు రు. 1042 కోట్లు అదనంగా రైతుల మీద భారంవేస్తే దాని వల్ల రైతుకు జరిగిన లాభం ఏమంటే పెరిగిన ప్రణాళిక అంచనాలు రు. 20.13 కోట్లు మాత్రమే. వీదయినా మాట్లాడితే దీనిలో రాజకీయం చేస్తున్నారు అనే మాట మాట అంటూ మా మీద ఈ ప్రభుత్వం రోపణలు చేస్తుంది.

యీ రాష్ట్రంలో, ప్రపంచంలో జరుగుతున్న మార్పుల దృష్ట్యా ప్రక్క రాష్ట్రాలలో పోల్చితేకూడా మా అభిప్రాయం ఏమిటంటే, రైతుపై భారం వేయరాదు. మనం రైతును అధునాతన పద్ధతిలో అన్ని విధాలా ఆదుకోవాలని మా ప్రయత్నం. దీన్ని

రాజకీయంచేసుకుని లబ్ధి పొందాలనే ఆలోచన కాంగ్రెసు పార్టీదికాదు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. మేము చెప్పిన మాటలు కావు. దీంట్లో మొన్న బడ్జెట్ సమావేశాలప్పుడు వ్యవసాయం గురించి మాట్లాడుతూ చైనాన్ను మినిష్టరుగారు, వారి ప్రసంగంలో పెద్దగా ఏమీ కొత్త విషయాలు చెప్పలేదు అధ్యక్షా, వారు అన్నారు - ఉత్పాదక శక్తిని పెంచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను యిస్తున్నదని. 1994 ప్రాంతంలో వాటర్ షెడ్లు పథకాల ద్వారా 14 కోట్ల 30 లక్షల రూపాయలు, మిగతా ప్రాజెక్టులకు చూస్తే 5 కోట్ల 80 లక్షల రూపాయలు 12 వేల 160 హెక్టార్సులలో స్ప్రింక్లర్స్ ద్వారా, ట్యూబ్స్ ద్వారా ఇరిగేషన్ ప్రోగ్రామ్ అందచేస్తామన్నారు. యిది కూడా మొదలే మనవి చేశాను. ఇది కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా రైతులు గురించి యిస్తున్న సబ్సిడీల ఆధారంగా చేసుకుని యిక్కడ చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల గురించి బడ్జెట్‌లో కేటాయింపులు చాలా తక్కువగా చేశారు. పన్నులు మాత్రం అధికంగా చేయడం జరిగింది. వారి బడ్జెట్ ప్రసంగంలోని ఆర్థిక విషయాలు మాత్రం అధికంగా వేయడం జరిగింది. వారి బడ్జెట్ ప్రసంగంలోని ఆర్థిక విషయాలు మాత్రం చదివి నేను వినిపించాను. ఇకపోతే, నేను మీతో మనవి చేయదలచుకున్నాను, ఆంధ్ర రాష్ట్రంలో మూడు ప్రాంతాలున్నాయి. కోస్టల్ ఆంధ్రగాని, రాయలసీమగాని, తెలంగాణాగాని -దీనిలో వ్యవసాయదారునికి వ్యవసాయం చేసుకోవడానికి అన్నిటికంటె ముఖ్యమైనది నీరు. ఇది చాలా అవసరం. అదే విధంగా కరెంటు కూడా అవసరం. ఈ మూడు ప్రాంతాలు ఆనాడు కరెంటు లేని రోజుల్లో కూడా భూమిలో వున్న జలాలను పైకి తెచ్చి వ్యవసాయం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తూ యీ దేశంలో ఉత్పత్తిని పెంచడానికి రైతులు శతవిధాలా ప్రయత్నం చేశారు. కొన్ని అంకెలు మీ ముందర చెప్పదలచుకున్నాను. ఇరిగేషన్ సోర్సు ఉన్నది 1992-93 లెక్కల ఆధారంగా, చెపుతున్నాను. లేటెస్టు వివరాలు నా దగ్గర లేవుకాని కోస్టల్ ఆంధ్రకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, ఈస్టుగోదావరి, వెస్టుగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కెనాల్స్ ద్వారా గాని, చెరువుల ద్వారాగాని, ట్యూబ్‌వెల్స్ ద్వారాగాని ఇంకా ఇతరత్రా సోర్సెస్ ద్వారా గాని ఇరిగేషన్ అవుతున్నది. కెనాల్స్ ద్వారా 13 లక్షల 12 వేల 900 హెక్టార్లు, టాంక్సు ద్వారా 4 లక్షల 47 వేల 319 ఎకరాలు, ట్యూబ్‌వెల్స్ ద్వారా 2 లక్షల 17 వేల 219 ఎకరాలు యింకా ఇతర సోర్సెస్ ద్వారా 1 లక్ష 55 వేల 8 ఎకరాలు వుంది. యీ విధంగా కోస్తా ఆంధ్రలో గ్రాస్ ఏరియా ఇరిగేట్ అవుతున్నది, 27 లక్షల 94 వేల 144 ఎకరాలు వుంది. అదేవిధంగా రాయలసీమలో కర్నూలు, అనంతపూర్, కడప, చిత్తూరు జిల్లాలలో కేనాల్స్ ద్వారా 1 లక్ష 47 వేల 642 హెక్టార్సు సాగు అవుతున్నది. టాంక్సు ద్వారా 54 వేల 987 ఎకరాలు ; ట్యూబ్‌వెల్స్ ద్వారా 62 వేల 275 ఎకరాలు ; ఇతరత్రా సోర్సెస్ ద్వారా, 2 లక్షల 70 వేల 284 హెక్టార్స్ సాగు అవుతున్నది. మొత్తంగా చూస్తే రాయలసీమ ప్రాంతంలో 6 లక్షల 82 వేల 998 ఎకరాలు సాగుబడి జరుగుతూ వున్నది. అదేవిధంగా, తెలంగాణా ప్రాంతంలో రంగారెడ్డి, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో కెనాల్స్ ద్వారా 2 లక్షల 66

వేల 999 హెక్టార్స్ అయితే, టాంక్సు ద్వారా 2 లక్షల 26 వేల 193 హెక్టార్సు ; ట్యూబ్‌వెల్స్ ద్వారా 98,832 హెక్టార్సు ; ఇతర సోర్సెస్ ద్వారా, 6 లక్షల 1 వెయ్యి 579 ఎకరాలు ; మొత్తంగామాస్తే 16 లక్షల 7 వేల 939 ఎకరాలు సాగుబడి చేస్తావున్నాం. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో సాగుబడి హెక్టార్సులో చూస్తే 80 లక్షల 85 వేల 81 ఎకరాలు వుంది. రైతు వాటర్ సోర్సుకొరకు కష్టపడి, దున్నీ, పంటమార్పిడి చేయడానికి, యీ దేశాన్ని సమృద్ధిగా చేయడానికి ప్రయత్నం చేస్తూ వున్నాడు. తమకు మనవి చేయదలచుకున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి రాకముందు ప్రతిపక్షంలో వున్నసందర్భంలో కీ.శే. ఎన్.టి.రామారావు గారు రైతులవిషయంలో చాలా ఆవేదనతో, బాధతో ఆ రైతుకు యీ దేశంలో, మరి ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రంలో బాగా అన్యాయం జరుగుతా వుందని అన్నాడు. వారికి మేలు చేయాలనే అభిప్రాయం వెలిబుచ్చడం జరిగింది. నేను ఎందువల్ల యీ మాట మనవి చేయదలచుకున్నాను అంటే, ఈనాటి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో చాలా సందర్భాలలో చెప్పింది, మేము, కీ. శే. ఎన్.టి.రామారావు గారి విధానాలను, సిద్ధాంతాలను, తూ. చా. తప్పకుండా అమలు జరిపిస్తామని, రైతు సంక్షేమం గురించి వారి బాటలో నడుస్తామని, చెప్పడం జరిగింది. ఆనాడు 'ప్రజా గర్జన' అనే పేరుతో ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తన అభిప్రాయాన్ని ప్రజల ముందు పెట్టింది. ఆనాడు 'తెలుగు దేశం విధానం సమీకరణం' అని ఒక పుస్తకంగా రిలీజ్ చేయడం జరిగింది. దీంట్లో నేను అన్ని విషయాలలోకి పోను, కాని, చాలా విషయాలు, వున్నాయి. దీంట్లో వారి విధానాలుగాని, భవిష్యత్తులో అమలుచేసే కార్యక్రమాల గురించి, రైతులు, కార్మికులు, విద్యార్థులు, దళితులు, మైనారిటీస్ అన్ని విషయాలలో వారి అభిప్రాయాలు అందులో చెప్పడం జరిగింది. ఆనాడు ఎన్.టి. రామారావుగారు, పార్టీ అధ్యక్షునిగా వారు అన్న మాట ఒకటి గుర్తు చెస్తున్నాను. వారు ఏమి అన్నారంటే,

అన్నం పెట్టే రైతన్నా,
నీవు లేక గతి లేదు అన్నా,
జబ్బచరవరా ఓరన్నా,
నీ హక్కులు సాధించరా అన్నా.

అని, మరొకమాట అన్నారు.

పొలాలన్నీ హలాలతో దున్ని
ఇలాతలంబు హీమం పండగా
బలోత్తరానికి బలి కావించిన కర్షకులారా,
వీరుల్లా కాయం వంచి
కాలువ కట్టే ఘర్మ జలానికి
ఖరీదు కట్టే షరాబు లేడోయి.

యిది శ్రీ శ్రీ కవి చెప్పిన మాటను ఆనాడు ఎన్.టి.రామారావు రైతు విషయంలో వెలిబుచ్చుతూ చెప్పిన మాట.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

1.00 ము. అధ్యక్ష్యా, యింకొక మాట అన్నారు వారు. "ఇదేనా రైతుకు స్వాతంత్ర్యం రావడం అంటే, ఇంకా ఏమయినా వుందా? రైతుల పంట పొలాలకు సక్రమంగా నీరు అందించిందా, విత్తనాలు యిచ్చిందా, ఎరువులు యిచ్చిందా? విద్యుత్తు సరఫరా చేసిందా? ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర యిచ్చిందా" అని ఆవేదనపడ్డారు అధ్యక్ష్యా. చాలా బాధతో, ఆవేదనతో వారా మాటలన్నారు. ఆనాడు వున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల విషయంలో శ్రద్ధ చూపడం లేదని వారన్నారు. పన్నుల పరిమాణము గురించి వారు మాట్లాడుతూ 'పెళ్లాం మెడలో పుస్తె తాకట్టు పెట్టినా రుణాలు తీర్చలేవి నన్నకారు రైతుల మీద పోలీస్ జులుం ప్రదర్శిస్తున్నారు. అధికారులు మంచం, కంచం జప్తు చేస్తూ వుంటే, యింతకంటే అవమానం ఏముంటుంది? గ్రామసీమల్లో ఆత్మహత్యకు తలపడిన సంఘటనలు ఎన్నో, ఎన్నెన్నో' అనేమాట ఎన్.టి. రామారావుగారు అనడం జరిగింది అధ్యక్ష్యా. ఇంకొక మాట అన్నారు. "వ్యవసాయానికి వాడే విద్యుచ్ఛక్తికి హార్స్‌పవర్‌కు రు. 50 చొప్పున తెలుగుదేశం ప్రభుత్వం అమలుజరిపిన స్లాబ్ రేటు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి యిష్టం వచ్చిన తీరుగా మార్చడం జరిగింది." అన్నారు. వందల కోట్ల రూపాయల భారాన్ని రైతుల మీద వేశారని, అక్రమ కేసులు పెట్టారని, కాల్పులు జరిపించారని ఆనాడు ఎన్.టి.రామారావుగారు చెప్పిన మాటలు నేను సందర్భం వచ్చింది కనుక మనవి చేస్తున్నాను. అధ్యక్ష్యా, తమకు తెలియంది కాదు, తాము కూడా చాలా కాలంగా సభ్యురాలిగా వున్నారు. ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు తీర్పు యిచ్చారు. ఇంత పెద్ద మెజారిటీతో ఏ పార్టీ కూడా అధికారంలోకి రాలేదు. ప్రజలు నమ్మి, ఈ ప్రభుత్వం ఏదో చేస్తుందనే ఆశతో వారిని గెలిపించారు. ఎన్.టి.రామారావుకే నమ్మకం లేదు యింత పెద్ద మెజారిటీ వస్తుందని. ఈ శాసన సభలోనే వారన్నారు. "ఇంత పెద్ద మెజారిటీ నాకు యిస్తే ఆనందం పట్టలేక నేను ఎన్నెన్నో కార్యక్రమాలు చేపట్టాలని అనుకుంటున్నాను" అని వారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత అన్న మాటలు గుర్తు చేస్తున్నాను. ఈ మాటలు ఎందుకు గుర్తు చేస్తున్నానంటే వ్యవసాయానికి కేటాయించిన బడ్జెటు రైతుకు అందే విధంగా లేదు. రైతు లాభపడే విధంగా లేదు. బడ్జెటులో కేవలం రు. 20 కోట్లు పెంచి రు. 1042 కోట్లు అదనంగా పన్నుల భారం వేసి మీరు రైతులకు ఏమి ప్రయోజనం చేస్తారన్నది నాకు అర్థం కావడం లేదు. మేధావులు ప్రశ్నించుకోవలసిన అవసరం వుంది. మేధావులు ఈ విషయంలో అప్పుడే సెమినార్స్ పెడుతున్నారు. చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ఈ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. అధ్యక్ష్యా, నేను మచ్చుకు కొన్ని విషయాలు తమ ముందుంచుతాను. ఆనాడు వున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు, ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, బడ్జెటు కేటాయింపులు, తెలుగుదేశం పార్టీ

ప్రతిపక్షంలో వున్నప్పుడు చేసిన డాండ్లనాలు, వీటి తేడా చూపడం కోసం నేను కొన్ని అంకెలు, కొన్ని విషయాలు తమ ముందు వుంచుతాను. అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు చేసిన కొన్ని విద్రోహాలు, అనుబంధం చేసిన కొన్ని కార్యక్రమాలు మీకు మనవి చేస్తాను. 1992-93 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నది. ఆ సంవత్సరాలలో ఒక లక్షా 17 వేల 554 పంప్ సెట్స్‌కు కనెక్షన్స్ యిచ్చారు. అంతే కాకుండా రైతుల సంక్షేమం కొరకు అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఒక్కొక్కసారి కొన్ని నిర్ణయాలు తీసుకున్న సందర్భంలో ప్రజాభిప్రాయం మేరకు, ప్రజలు కోరిన మేరకు మరలా తగ్గించడం జరిగింది. రు. 100 నుండి రు. 75 కి తగ్గించి అనాడు 13.98 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడం జరిగిందనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 1992-93 సంవత్సరంలో రైతులను ఆదుకోవాలనే లక్ష్యాన్ని పెంపొందించడం కోసం రు. 535 కోట్ల స్వల్ప కాలిక రుణాలను రు. 171.43 కోట్ల దీర్ఘ కాలిక రుణాలను రైతులకు అందించడం జరిగింది.

మద్దతు ధరల విషయానికి వచ్చినప్పుడు అనాడు రైతులు పండించిన పంటకు మద్దతు ధరవలకక యిబ్బందులు పడుతూ వుంటే, ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అధ్యక్షా, తమకు తెలియంది కాదు. విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు, యితరులు అరోజుల్లో ప్రతిపక్షాల్లో ప్రధానపాత్ర వహించేవారు. అప్పట్లో ఈ రాష్ట్రంలో కరువు వచ్చింది. వర్షాలు సరిగా పడలేదు. పండించిన వేరుశనగ, ప్రత్తి, మిర్చి, పొగాకు, వీటికి ధరలు పలకకపోగా అనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మద్దతు ధరల విషయంలో నిర్ణయం తీసుకుంది. 1992-93 సంవత్సరంలో చెరకు కనీస ధరను రు.270గా నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం టన్నుకు రు. 38ని చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. ఆ రకంగా అమలుచేయడం జరిగింది. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రత్తి బేళ్ళనుకొని ఎగుమతి చేసింది. ఈ రకంగా రైతులకు మద్దతు ధర దొరికే విధంగా అనాడు నిర్ణయం తీసుకొని అమలు చేయడం జరిగింది. మిర్చి, ఉల్లిపాయలను మార్‌ఫెడ్ సంస్థ ద్వారా కొనుగోలు చేసి అనాడు రైతులను ఆదుకోవడం జరిగింది. అంతే కాకుండా గ్రామీణ ఉపాధి, ఆదాయాలను పెంచడానికి రాష్ట్రంలో రు. 1902 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టును అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయాలు ప్రభుత్వం దగ్గరే వున్నాయి. తరువాత ఎన్నికలు వచ్చాయి. ఈ ప్రాజెక్టు విషయం ఏ స్థాయిలో వున్నదనేది ప్రభుత్వం తిరగదోడి గ్రామాలలో ఉపాధి, ఆదాయం లభించే విధంగా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అంతే కాకుండా ఈ పథకం క్రింద రు. 1255.61 కోట్లు ప్రపంచ బ్యాంకు నుండి సహాయం కోసం ప్రతిపాదన కూడా పంపడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని వివిధ ఆర్థిక సంస్థల ద్వారా సేకరించడానికి ఒక పథకం తయారు చేయడానికి అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. (1.10 మ.) అప్పటికే ఎన్నికలు వచ్చాయి. అనాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. దానికి అనాడే ఆమోదం తెలపడం జరిగింది. కాబట్టి అప్పుడు మీరు ఉన్నారు కాబట్టి

దాని గురించి ప్రయత్నం చేసి, గ్రామ ప్రాంతాల్లో ఉండేవారికి ఉపాధి కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు ప్రకటించడమే కాకుండా, దానికి సంబంధించిన ఇండస్ట్రీస్ కూడ పెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ప్రణాళికలు చేపట్టడం జరిగింది. అంతేకాకుండా వ్యవసాయదారునికి అధునాతనమైన పద్ధతుల్లో వ్యవసాయం చేసుకోడానికి మరబాగళ్లు, ట్రాక్టర్లు, రైతులకు ఉపయోగపడే సాధనాలన్నీ సమకూర్చడానికి అనాడు 39.35 కోట్ల రూ.ల విలువైన ఒక పథకాన్ని కూడ అమలు చేయడానికి అనాటి ప్రభుత్వం ప్రయత్నం చేసింది, దాంట్లో ఫలితాలు బాగా వచ్చాయనే మాట నేను మనవిచేస్తూ ఉన్నాను..

అధ్యక్షా, అప్పుడే బెల్ కొట్టకుండా ఉండండి.

ఛైర్మన్:- అయిదు నిమిషాలే.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- నేను మొదలుపెట్టే 5 నిమిషాలు కాలేదు.

ఛైర్మన్:- స్పీకర్‌గారు 30 నిమిషాలే పర్మిషన్ ఇచ్చారండీ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, సభలో మంత్రిగారు లేరు, అధికారులు లేరు. ముఖ్యమైన డిమాండ్స్ మీద చర్చ జరుగుతున్నప్పుడైనా అధికారులు లేకపోవడం ఎంత విచారకరం. ఎంత అధ్వాన్నం? ఇది మంచి పద్ధతి కాదు. దిస్ ఈజ్ మోస్ట్ అన్‌ఫార్చ్యునేట్ థింగ్. డిమాండ్స్ మీద ఎంత ఇంటరెస్టు ఉందో తెలుస్తున్నది.

ఛైర్మన్:- మంత్రులు వ్రాసుకొంటున్నారేండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, మీరే చెప్పండి. మీ రైట్ సైడ్ చూడండి. ఏ ఒక్క ఆఫీసర్ లేదు.

శ్రీ కె. శ్రీహరి:- మేడమ్ స్పీకర్..

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- ఇది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. ఇంత ఇంపార్టెంట్ సబ్జెక్ట్స్ మీద చర్చ జరుగుతున్నప్పుడు అధికారులు లేకపోవడం ఏమిటి? మీరే ఒకపారి చూడండి.

ఛైర్మన్:- దే ఆర్ కమింగ్ ఇన్.

Sri K. Bapi Raju:- Why should somebody call them in?

Chairman:- They see that this lapse would not take place again.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఇన్నాళ్లు మీరు పరిపాలించారు. మీరు ఇచ్చిన ట్రైనింగే,

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- చేతకాక మద్దెల మీద పడటం బాగోలేదు. It shows the inefficiency of the Government.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- రైతుల వల్ల మీకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతున్నది.

చైర్మన్:- మీరు మంత్రులతో మాట్లాడకండి. నాతో చెప్పండి. దటీజ్ మై రూలింగ్.

శ్రీ కె.బాపిరాజు:- మీరు రూలింగ్ ఇచ్చే ముందు యు హేవ్ టు కమ్ టు అవర్ రెస్క్యూ

Chairman:- I said I will come to your rescue.

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపైన, రైతులపైన వాళ్ల అభివృద్ధి కార్యక్రమాలపైన చిత్తశుద్ధి ఉంది..

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- చిత్తశుద్ధి అటువంటి మాటలు వద్దు We are asking straight question. మీ సిన్సియారిటీ మాకు అక్కర్లేదు. మేము స్ట్రైట్‌గా అడుగుతున్నాం - అధికారులు ఎందుకు లేరు? That's all. You have to say 'Yes' or 'No'.

శ్రీ కె.శ్రీహరి:- గౌరవసభ్యులు కోదండరెడ్డిగారు మాట్లాడిన ప్రతి మాటను నేను వ్రాసుకొంటున్నాను. మీకు నమ్మకం లేకపోతే, వారు మాట్లాడినది అంతా తిరిగి రిపీట్ చేయమంటే చేస్తాను. ఆఫీసర్స్ వస్తారు. పిలిపిస్తాను.

శ్రీ వై.కిష్టారెడ్డి (కల్వకుర్తి):- సంబంధిత అధికారులు లేరు. ఇదేనా రైతులపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరితో నేను మొదటే మనవి చేశాను. శాసనసభలో వ్యవసాయ పద్దుపైన మాట్లాడుతున్నప్పుడు వ్యవసాయశాఖ మంత్రి లేరని చెప్పాను. శ్రీహరిగారు అన్నారు నేను వ్రాసుకొంటున్నాను అని. అయితే సంబంధిత అధికారులు లేకపోవడం ఎంతవరకు న్యాయం? మీరు మా రెస్క్యూకి రావాలి. ఎంతో ఖర్చు పెట్టి సమావేశాలు జరుపుకొంటూ ఉంటే, మనం ఏమి ఆశిస్తాం అధ్యక్షా? శాసనసభలో ఇప్పుడు చెప్పే విషయాల్ని నోట్ చేసుకొని, మేము ఇచ్చే సలహాల్ని రాబోయే సంవత్సరాల్లో అమలు చేయడానికి ప్రయత్నించడం కోసమే సూచనలు చేస్తాం. ఈ సూచనలు మేము చేసేవి కావు. ప్రజల నుండి వచ్చిన సూచనలు. రైతుల దగ్గర నుంచి వచ్చిన సూచనలు. వ్యవసాయదారుల నుండి వచ్చిన సూచనలు.

వ్యవసాయ కార్మికుల నుండి వచ్చిన సూచనలు. మేము చెప్పే మాటలను వినడానికి ముఖ్యమంత్రి లేరు, మంత్రి లేరు, అధికారులు లేరు. అధికారులు లేనట్లు నేను ఇంతవరకు అబ్జర్వ్ చేయలేదు. మీరు ఇప్పుడు బెల్ కొట్టగానే చూస్తే తెలిసింది. నేను ఇప్పటివరకు చాల ప్రధానమైన విషయాలు చెప్పాను. వ్యవసాయదారుల్ని పట్టి పీడిస్తున్న ఈ ప్రభుత్వ నిర్ణయాల్లో మార్పు రావాలని సూచనలు చేయడం జరిగింది. కాని మా కంఠశోష తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు అని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా అధ్యక్షా, మీరు మీ ప్రభుత్వానికి చెప్పండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- వన్ సబ్మిషన్, గౌరవ సభ్యులు వ్యవసాయ పద్దుపైన చర్చను ప్రారంభించారు. చాల ముఖ్యమైన పద్దు. ఏ పద్దు అయినా ముఖ్యమైనదే. ఈ రోజు వ్యవసాయంతోపాటు ఇతర పద్దులున్నాయి. మాకు అధికారులపైన అధికారం లేదు. మేము వారిని రమ్మనమని చెప్పే అధికారం లేదు. అయితే మాకు ఎదురుగా ఉన్న మంత్రుల్ని అడిగే రైట్ ఉంది. వారు తమ బాధ్యతలను ఎవరెవరికి అప్పగించుకుంటారో మాకు అనవసరం. అయితే ఆ మంత్రికి సహాయం చేయడానికి అధికారులు అక్కర్లేదా? సెక్రటరీలు, డైరెక్టర్లు అక్కర్లేదా? నలుగురైదుగురు సెక్రటరీలు, డైరక్టరులు ఏమయ్యారు? వారు ఏమైనాసమ్మే చేస్తున్నారా? ఏమిటి కారణం? మీరు అధికారులను సపోర్టు చేస్తూ మాట్లాడటం మంచిది కాదు. ఈ విధంగా గవర్నమెంట్ చాల లైట్‌గా తీసుకొంటున్నది. చర్చను పూర్తిగా ఆషామాషీగా తీసుకొంటున్నారు. ఒక మంత్రిగారి బదులు మరో మంత్రినోట్ చేసుకోవడానికి అభ్యంతరం లేదు. కాని మీరు డిపార్టుమెంటల్ సహాయం అవసరం. మీరు వారిని విస్మరించి, క్షమించడం న్యాయం కాదు.

శ్రీ కె.శ్రీహరి:- గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి సుబ్బారెడ్డిగారు ముఖ్యమంత్రిగారి వద్ద ఒక ముఖ్యమైన సమావేశం ఉండటం వల్ల వారు తమ పనిని నన్ను చూడమని చెప్పి వెళ్లారు. కాబట్టి ఆ కార్యక్రమాన్ని నేను చేస్తున్నాను. గౌరవసభ్యులు కోదండరెడ్డిగారు మాట్లాడిన ప్రతిమాటను నేను నోట్ చేసుకొంటున్నాను. ఒకవేళ అథెన్‌టిక్‌గా కావాలంటే చెప్పండి నేను మొత్తం రిపీట్ చేస్తాను.

శ్రీ కె.బాపిరాజు:- ఏమి అక్కర్లేదు.

శ్రీ కె.శ్రీహరి:- ఇక్కడ కోఆపరేషన్ మినిస్టర్‌గారున్నారు. యానిమల్ హజ్బెండరీ మినిస్టరుగారున్నారు. సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారున్నారు. ఒక్క సుబ్బారెడ్డిగారు మాత్రం లేరు. ఇతర అధికారులు కూడ ఇప్పుడే టీ కి వెళ్లి, వచ్చి కూర్చొన్నారు. (1.20 మ.) అధ్యక్షా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. మీరు చెప్పే సూచనలన్నీ కూడా తీసుకుని వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, శాసనసభలో సభా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించబడటం లేదు. ఈ అంశాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి మా

అభిప్రాయాలు చెబుతున్నాం. మీరు దీనిమీద స్పందించి, ఒక రూలింగు యివ్వవలసిన అవసరం ఉంది. శాసనసభలో సభ్యులకు కేటాయించిన సీట్లుగాని, సెక్రటరీకి, అధ్యక్ష స్థానంలో వారికి, ట్రెజరీ, అధికారులకు యిలా కొన్ని పద్ధతులలో కేటాయించారు. ఈ పద్ధు మీద చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారుల వచ్చి వుండాలి. మంత్రిగారు వారు టీకి వెళ్లారని సమర్థించుకుంటున్నారు. స్పీకరు గారు టీ బ్రేక్ యిచ్చినప్పుడే టీకి వెళ్లాలి. అలా ఎప్పుడుపడితే అప్పుడు వెళ్లడానికి వీలు లేదు. ఎన్నో పద్దులున్నాయి. సంబంధిత ప్రిన్సిపాల్ సెక్రటరీ గాని, సెక్రటరీ గాని వుండాలి. విమర్శలు వస్తాయి, సూచనలు వస్తాయి. ఏ అధికారీ లేకుండా గేలరీ ఖాళీగా వుందంటే, మరి దానిమీద మీరు ఒక రూలింగు యివ్వాలి. అందరూ వస్తేనే చర్చ జరపండి. లేకపోతే సాయంత్రం 4 గంటలకు వాయిదా వేయండి.

శ్రీ కె.బాపిరాజు:- చైర్మన్ సార్, You are kind enough to say that the lapse would not occur in future, a few minutes back - భవిష్యత్తులో జరగకుండా చూస్తామని చేప్రారు. మంత్రిగారు చెబుతూ వారు టీకి వెళ్లారన్నారు. లోటు జరిగితే, తర్వాత జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది తప్ప, అంతకు మించి ముందుకెళ్లడం కూడా మంచిది కాదు. గతంలో యిటువంటి అనుభవం ఎన్నడూ జరగలేదు.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, there are two angles here. Some Ministers are not available in the House. That is one angle. Ministers are expected to be available when the Demands are coming up for discussion, because they will have to answer, if not every point, at least substantially at the end of the debate. That is one small lapse. It is a lapse. madam Speaker, coming to officers ..

Sri K. Bapi Raju:- It is not a lapse. It is a blunder.

Sri P. Ashok Gajapathi Raju:- OK, it is a blunder...

శ్రీ కె.బాపిరాజు:- అధికారుల స్థానంలో వారు లేకపోవడం ఒక మెంబరు చూశారు. దానిని గురించి అడిగేము. అంతేగాని, దానిని ఎడ్వాంటేజి తీసుకునేది లేదు. స్పోర్టివ్‌గా తీసుకుని మళ్లీ జరగకుండా చూసుకుందాం.

Sri P.Ashok Gajapathi Raju:- Madam Speaker, through you, to this august House I would like to say that the Ministers not being here is a lapse. According to him, it is a blunder. I will agree. Now, there are officers of Government to assist the Ministers. Generally, the procedure in this House over the years which I have seen, is some of the officers are waiting in the Officers' Gallery and a few come down here. If the

officers are not available in either of the places watching the proceedings and making notes to assist the Ministers, the officers fail in their duties in assisting the Ministers. It is for the Minister concerned to pull him up. We have no reason to defend anybody. It is the job of the Ministers to give reply. They must reply, in parliamentary practice, substantially, if not to every point. Every point raised cannot be answered by anybody. This is important.

Sri Ch.Vidyasagara Rao:- The same observations I have expected from the Chair-person.

Chairman:- I have already given on the same lines.

Dr. M.Sashidhar Reddy (Sanathnagar):- Hon'ble Legislative Affairs' Minister has always been making this point that the Ministers reply to the Debate and also on the points raised by the Hon'ble Members of this House if not completely at least substantially. Medam, last night you were in the Chair. The Hon'ble Minister for Health replied at the end of the Debate. Even when he was in the medst of giving reply, the House was adjourned. So many Hon'ble Membes made several points. Unfotunately, leave alone substantially they were not even touched by the Hon'ble Minister. All the efforts made by the Hon'ble Members of the House in making study and offering suggestions were of waste of time and ultimately it was some Hon'ble Members who sought clarifications. They were lucky enough to get some information from the Minister. So, going by this, I think, it will be a futile exercise. It will be better to get up and seek some clarifications rather than participating in the Debate.

Sri P.Ashok Gajapathi Raju:- Madam Speaker, yesterday, I happended to be in the House. I have keenly followed the Debate. The Minister did answer substantially and he did answer the clarifications across the House and nobody raised anything at that point of time. I think, it is not proper to open up a Debate which was closed yesterday itself. If he feels that his points have not been answered substantially, he ought to have raised it at that time as nobody could stop him. If he feels that parliamentary practices are a waste of time, I don't think so. This Government does not think so.

Dr. M.Sashidhar Reddy:- Madam, you are in the Chair. You are witness to it. I am not exagerating it. Let me go one step further.

The other day, we had the Demands for science and Technology and Environment and the Debate was concluded. The House was adjourned even before the Minister completed his reply.

Chairman:- As far as I am concerned, that does not arise at all. The House is adjourned to meet again at 4.00 PM today.

(Then the House was adjourned at 1.29 PM to meet again at 4.00 PM on 18-9-1996)

(సభ తిరిగి సాయత్రం గం. 4-05 లకు సభసమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యపట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండ రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, అప్పుడు తమరు అధ్యక్షస్థానంలో లేరు. మధ్యం తరంగా నా ప్రసంగం ఎందుకు ఆగిపోయిందో చెప్పనా సార్. పరే, సమయం వృధాకాకుండా నా ప్రసంగాన్ని కొనసాగిస్తున్నాను. అధ్యక్షా, వీడివీమయినా వ్యవ సాయ శాఖకు సంబంధించిన మంత్రిగారు శాసనసభలో ఉన్నందుకు వంతోషం. ఈ డిమాండ్స్ మీద మాట్లాడేవారు కొత అంతరాయం జరిగింది. మంత్రిగారు వున్నారు కాబట్టి మళ్లీ మొదటినుండి కాకుండా బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖమంత్రిగారి ప్రసంగం చదివి వినిపించాను. మంత్రిగారు కేటాయించిన డబ్బు పంగతి చెప్పాను. మూడు ప్రాంతాలలో ఇరిగేట్ అవుతున్న ఏకరేజ్ వివరాలు పొధ్యమయివంతవరకు చెప్పాను. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం, కీర్తిశేషులు యన్.టి.రామారావుగారి అభిలాష, సిద్ధాంతాలు అన్నీ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు పరుస్తుందనే మాట కూడా ఈ సందర్భంగా మనవిచేశాను. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు రైతాంగానికి చేసిన సహకారం గానీ, కేటాయింపులు గానీ చాలా వివరంగా చెప్పడం జరిగింది. నేను చాలా ప్రయత్నం చేశాను. వాటిలో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం కేటాయించిన కేటాయింపులు గానీ, రైతుకు గిట్టుబాటు ధర లేనప్పుడు ఆదుకొనే విషయంగానీ చాలావరకు నాకు తెలిసినంతవరకు చెప్పడం జరిగింది. ఇప్పుడు దీంట్లో అంకెలు కూడా నా ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఈ మధ్యకాలంలో మరీ ప్రత్యేకంగా రైతుల సమస్యలు ప్రధానంగా రాష్ట్రంలో ఎక్కడచూచినా రైతుల సమస్యలపైన ఆందోళన పడుతున్నాము. ఒక పక్క రైతులు ఆందోళన పడుతుంటే ప్రాజెక్టులు, నేద్యం చేసుకోడానికి ప్రాజెక్టుల విషయంలో కూడా ఆందోళనకరమయిన వందర్భాలు మనకు వీర్రడ్డాయి. అల్‌మట్టి డ్యాం విషయానికి, తెలుగుగంగ ప్రాజెక్టు విషయానికి,

నాగార్జునసాగర్ కాల్వల రిపేరు విషయంలో చాలా సందర్భంలో వచ్చింది. అందుకే మీద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

4.10 సా. మరి పవర్ సప్లయి విషయంలో నేను కొంత సమాచారం చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను గౌరవ మంత్రిగారికి మీద్వారా మనవి చేస్తున్నాను, మీరు చేసిన కేటాయింపులు పోయిన సంవత్సరానికీ, ఈ సంవత్సరానికి చూస్తే, లేకపోతే మీరు ఓట్ ఆన్ అకౌంట్ అప్పుడు మీరు చెప్పిన అంకెలను చూసినట్లయితే కేవలం రు. 20.00 కోట్లు మాత్రమే వ్యవసాయం పైన పెంచారు. పెంచి, వ్యవసాయ దారులపైన మోయలేని భారం వేశారు. పవర్ సప్లయి విషయంలో, మీరు చెప్పిన దానినే రిపీట్ చేస్తూ, మేము నెనుకకు పోయేదిలేదు, మా అభిప్రాయం మార్చుకునేది లేదని చాలా సందర్భాలలో ఫైనాన్స్ మినిష్టర్‌గారు కాని, ముఖ్యమంత్రిగారు కాని చెప్పడం జరిగింది. దానిని రు. 907.00 కోట్లకు పెంచడం జరిగింది. మరీ మరీ కోరగా రు.56.00 కోట్లు మాత్రమే తగ్గించి రు. 907.00 కోట్లకు నిర్ధారణ చేశారు.

నీటి తీరువా విషయంలో చాలా అభిప్రాయాలున్నాయి. విద్యాసాగరరావు గారు చట్టపరమైన లోపాలున్నాయని చెప్పారు. మేము కూడా అదే అభిప్రాయం చెప్పడం జరిగింది. ఈ నీటితీరువా రైతులపై వసూలు చేయాలనే నిర్ణయం తీసుకుని, బడ్జెట్‌లో చూపించి, ఒక సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేశారు. ఈ పెంచిన నీటి తీరువా, విద్యుత్ ఛార్జీలు, నీటి సెస్, వృత్తి పన్నులమీద ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తే, తమరు అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు వాయిదా తీర్మానాన్ని ఒప్పుకోక మరొక రూపంలో రమ్మంటే మేము 304 క్రింద నోటీసు ఇచ్చినప్పుడు ఆ నోటీసులో మేము అడిగాము. ఈ పెంచిన నీటితీరువా కాని, పవర్ ఛార్జెస్ కాని, తగ్గించమని అడిగితే, అందుకు జవాబుగా ముఖ్యమంత్రిగారి సంతకంతో ఒక ప్రకటనను సభలో ఉంచడం జరిగింది. నేను వారు చెప్పిన టర్నోవర్ టాక్సు, ప్రొఫెషనల్ టాక్సు, కేబుల్ కనెక్షన్ పన్ను, ఎ.పి.ఎన్.ఇ.బి. టారిఫ్, బియ్యం సబ్సిడీ వంటి వాటి జోలికి పోను. 2 విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ఈ నీటి తీరువా విషయంలో రు. 135.00 కోట్లు ఆదాయం సమకూర్చుకోడానికి నిర్ణయం తీసుకున్నామని వారు సంతకంతో ఇచ్చిన ప్రకటనలో ఉంది. అదే విధంగా పవర్ టారిఫ్ పెంచడంవల్ల రు. 907.00 కోట్లు ఆదాయం వస్తుందని కూడా చెప్పడం జరిగింది. అందువల్ల మేము పన్ను వేయవద్దని అనడంలేదు. మేము కూడా అధికారంలో ఉన్నాము. అధికారంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర పరిపాలన ఏ విధంగా చేయాలనేదిమాకు తెలియంది కాదు.

పన్నులు వేయకుండా ఏ ప్రభుత్వమూ నడవదు. భారతదేశంలో అన్నపూర్ణ వంటి మన రాష్ట్రంలో, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల నుంచి, చట్టసభలు ఏర్పడ్డ తరువాత ఎప్పుడూ రైతుకు ఏదో రకంగా రాయితీలు ఇస్తూవచ్చాము, వారిని ఆదుకుంటూ వచ్చాము, అదే బాటలో మీరు కూడా వెళ్లి మరొక రకంగా

మీకు రావలసిన ఆదాయాన్ని భర్తీ చేసుకోండి కాని రైతులపైన భారం వేయవద్దని చెప్పినాకూడా మీరు వినిపించుకోలేదు. ఇది బాధగా ఉంది, ఇది అందరికీ పీడిస్తూ ఉంది. ఈ సందర్భంలో రైతులు స్వచ్ఛందంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేశారు, ప్రాణాలు పోయాయి, జైళ్ళ పాలయ్యారు. ఇవన్నీ మనలను కుంగదీసేవిధంగా, ఇబ్బంది పెట్టే విధంగా, రాజకీయ వాయువులకు తలవంపులు వచ్చే విధంగా ప్రభుత్వానికి తలవంపులు వచ్చే విధంగా వెస్ట్ గోదావరి జిల్లా లాల్గారిపద్ద జరిగిన సంఘటనలు మిగిలి పోయాయని నేను గుర్తు చేస్తున్నాను. అవన్నీ కూడా పవిత్రమైన ఉద్యమాలు. ఇందులో ఎవరూ కూడా విభేదించడానికి లేదు.

దాదాపుగా నూటికి 95 మంది మనం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారమేనని నేను అనుకుంటున్నాను. వ్యవసాయ వృత్తికి కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. వ్యవసాయ వృత్తి అనేది అన్నిటికంటే మంచి వృత్తి, పవిత్రమైన వృత్తి, నిస్వార్థమైన వృత్తి, దేశానికి మేలు చేసే వృత్తి, రైతు అంటే నిజంగా గర్వపడాలి. ఈ సందర్భంగా నేను ఒక మాట గుర్తు చేస్తున్నాను. లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రిగా ఉన్న రోజులలో పొరుగు దేశాలు యుద్ధం సంకటించినపుడు ఈ దేశాన్ని మేలు కొలిపి జాగృత పరచే "జై జవాన్, జై కిసాన్" అనే నినాదం ఇచ్చి వ్యవసాయదారుని, సరిహద్దులు కాపాడే జవాన్‌ను సమానంగా పోల్చి, గౌరవాన్ని పెంచే రకంగా అనాడు పిలుపు ఇస్తే, రైతులు కూడా అనాడు దేశ సమగ్రతను, దేశాన్ని కాపాడడానికి ఉన్నత్తున శేచి వచ్చారు. అందువల్ల రైతును ఇబ్బంది పెట్టే విధంగా నిర్ణయాలు తీసుకోకూడదని మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా కూడా అది మరచిపోని సంఘటన. మనకు కొన్ని కొన్ని సంఘటనలు ఎట్లా వస్తాయంటే, కొన్ని కొన్ని సందర్భాలలో రాజకీయాలు చేసి మాట్లాడుకోవచ్చు. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా మాట్లాడుకోవచ్చు. కాని విజ్ఞాన్ని ఎవరూ దాచిపెట్టలేరు. పశ్చిమగోదావరి జిల్లాల్లో జరిగిన సంఘటన తరతరాలుగా, చిరకాలంగా మనలను బాధపెట్టే విధంగా మిగిలిపోతుంది.

నేను మాటి మాటికి ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే, బడ్జెట్ సమావేశాలలో, శాసన సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ అశోక్ గజపతిరాజు గారు అన్నమాటను మరొకసారి గుర్తు చేస్తున్నాను. అశోక్ గజపతిరాజుగారు రాజకీయ కుటుంబం నుంచి వచ్చినవారు, త్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చినవారు, వారి తండ్రిగారు కాంగ్రెసు పార్టీకి సేవ చేశారు. వారు అన్నమాట ఒకసారి గుర్తు చేస్తాను. "అయ్యా, మేము సెక్రటేరియట్‌లో కూర్చుని ప్రణాళికలు తయారు చేయము, మాతన వద్దతిలో బడ్జెట్ కేటాయింపులు చేస్తాము, ఆ బడ్జెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఏ ఐ.ఎ.ఎస్. ఆఫీసరో లేక మరొక ఉన్నతో ద్యోగో చేసిన ప్రణాళికలు కాకుండా ప్రజల మనసు తెలుసుకుని, ప్రజల అభిప్రాయాల మేరకు, ప్రజల అవసరాల మేరకు మేము ప్రణాళికలకు రూపకల్పన చేస్తామని"

వారు స్పష్టంగా చెప్పారు. చివరకు వారి బడ్జెట్ రూపకల్పన కాని, బడ్జెట్ ప్రసంగం కాని, అయన చెప్పిన మాటకు భిన్నంగా ఉన్నదనేమాట మనవి చేస్తున్నాము.

ఒక వేళ మీరు కనుక ప్రజాభిప్రాయం ప్రకారం ప్రణాళికల రూపకల్పన చేసి ఉంటే, రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ రాష్ట్రంలో ఉత్పత్తులు పెరగాలి, రైతు పైన భారం పడకూడదు అని అనుకుని ఉంటే వ్యవసాయ కేటాయింపులు బడ్జెట్‌లో ఈ రకంగా ఉండేవి కాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అందుచేత ప్రజలలో విశ్వాసం పోగొట్టుకోకూడదు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఈ రాజకీయ వ్యవస్థలో, ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు పెంచుకోడానికి ప్రయత్నాలు చేయడానికి మీరు తీసుకున్న నిర్ణయం మంచి నిర్ణయం కాదు. ఇదే తరహాలో నాగార్జునసాగర్ కాలువల రిపేర్ అప్పుడు రైతులను భాగస్వాములను చేసి వారి వారి అవసరాలు తీర్చడానికి పెద్దఎత్తున కేటాయింపులు ఇచ్చామని ప్రస్తావన ఈ శాసనసభలో వచ్చింది. (4.20 సా.) ఈ డబ్బు దుర్వినియోగం జరిగింది. రైతుల ద్వారా ప్రక్రమంగా వసులు సాగలేదు అనే మాట చెప్పినప్పుడు దాని గురించి హౌజ్‌లో అధ్యక్ష స్థానంలో ఉన్న తమరు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించి జరిగిన లోపాలను మళ్లీ చెప్పామని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన చాలా గొప్పగా ప్రచారం చేసుకుంది. ప్రజలవద్దకు పాలన సందర్భంగా కొన్ని వేల అప్లికేషన్స్ వచ్చాయి. కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన వసులు పూర్తిచేయడానికి అవకాశం కలిగిందనీ, బడ్జెట్ ప్రసంగంలో కూడా ఈ ప్రజల వద్దకు పాలన ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ ప్రజలవద్దకు పాలన ఎలా ఉంది అంటే రాజకీయ అనుభవం కలిగినవాడు, వ్యవసాయ రంగంలో అనుభవం కలిగినవారు అయిన ఒక కవి ఇలా అన్నారు.

ఆ ఊరి చెరువు ఎండిపోయింది.

ఆగష్టు వర్షాలు అందుకోలేదు.

జూలైలో విత్తిన విత్తనాలు జానెడు బెత్తెడు పెరిగి జన చచ్చిపోయాయి.

దవరా మావం కూడా దగా చేసి పోయింది.

పట్నం కబేళాకు పశువుల యాత్ర తీసుకుపోవడం ప్రారంభమయ్యింది.

కరువు వచ్చిందో లేదో కనుక్కోడానికి కలెక్టర్ ఆఫీసువారు వచ్చారు.

కరువు వట్టం కవిపెట్టేందుకు వల్లకొచ్చారు ఢిల్లీ దొరవారలు.

ఆంధ్రప్రదేశ్ దొరలు, ప్రతిపక్షాలు ప్రకటనలు ఇచ్చాయి.

కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయాలని కేకలు వేశారు. ఆవేశంగా ఎం.ఎల్.ఏ. అందుకే ఆ ఊరికి ముఖ్యమంత్రి ప్రకటన అవ్రూవ్ అయ్యింది..

అరోజు ఆ ఊరికి పండుగ రోజు. ముఖ్యమంత్రి వస్తున్నారు ముందుగా 30 మంది పోలీసులు ఊరాక్రమించారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అయ్యపరెడ్డిగారు వ్రాసినది. మేము చదివాము.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- ఇది ప్రలవద్దకు పాలనకి సంబంధించింది. అందుకే చెబుతున్నాను. ముఖ్యమంత్రి రానే వచ్చారు. గడబిడ అయ్యింది.

కరువు పనుల కెండర్స్‌లో కాంట్రాక్టర్స్‌కి కావలసినంత కలిసి వచ్చింది. ఊరి చెరువు ఉన్నది ఉన్నట్లు లేకున్నా, ఊరివారికి మిగిలింది ముఖ్యమంత్రి పర్యటన ముచ్చట్లు ముఖ్యమంత్రి వచ్చిన ఖర్చుతో మూడు చెరువులు త్రవ్వవచ్చునని ఒక ముసలాయన అన్నారు.

అలా ఉంది తెలుగుదేశం పరిపాలన. ప్రజల వద్దకు పాలన కానివ్వండి మేము ఏమీ వద్దనడం లేదు. హెలికాప్టర్స్‌లో వెళ్లారు, బస్సులలో వెళ్లారు. నేను అనేది ఏమిటంటే, ప్రజలకు మేలు చేయదలచుకున్నారు కాని ఆ విధంగా కాకుండా వీరు వెచ్చించే ఖర్చులో అంటే అధికారులు పర్యటన ఖర్చులు ఇవి అవి అన్నీ కలిపి తడిసి మోపెడు అయ్యిందని చెప్పడానికి ఇదంతా చెబుతున్నాను.

(అంతరాయం)

(శ్రీ ఎన్.వి.సుబ్బారెడ్డిగారు మాట్లాడసాగారు)

వద్దుల మీదనే మాట్లాడుతూ ఉంటే వినకుండా శాసనసభ్యులు ఇంత గందరగోళం జరిగిన తరువాత వచ్చి ఇలా అంటే ఎలా? నేను సూచనలు చాలా చేసాను. రికార్డ్‌లో చూడమనండి. రైతుకు సంబంధించి విత్తనాల గురించి చెప్పాను. సుబ్బారెడ్డిగారికి ఇది గుర్తు ఉండే ఉంటుంది. కర్నూలు జిల్లాలో దాదాపు రు.30.00 లక్షలు గోలామాల్ జరిగింది. అందులో ఒక అకౌండరుకి కల్తీవిత్తనాల విషయంలో సంబంధం వుందని, ఫలానా బ్యాంక్‌లో డిపాజిట్ చేశారని అంటే ఆ రోజు సుబ్బారెడ్డిగారు ఎంతో ఆవేశంతో చెప్పారు. ఎంక్వయిరీకి వేశారని అన్నారు. కాని ఆ ఎంక్వయిరీ రిపోర్ట్ ఇంతవరకూ తెలవలేదు. ఆ రోజు సభకు హామీ కూడా ఇచ్చారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఊరికే బెల్ కొడతారేమిటి? క్వశ్చన్ అవర్‌లో అడిగితే డిమాండ్స్‌లో మాట్లాడమంటారు. డిమాండ్స్‌లో మాట్లాడుతూ వుంటే సమయం అయిపోయింది అంటే ఎలా? కల్తీ విత్తనాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయింది. ఇప్పటికీ కల్తీ విత్తనాలు పెస్టిసైడ్స్ బజారులో దొరుకుతున్నాయి. వాటి విషయంలో ఏమి నిర్ణయం తీసుకున్నారు? ఇవన్నీ బజారులో ఎక్కడబడితే అక్కడ అమ్ముడుపోతున్నాయి. దాని మీద ఏమీ అనేది లేదని గుర్తు చేస్తున్నాను. గుంటూరు జిల్లాలో ఒకప్పుడు ఈ కల్తీ మందులు, కల్తీ ఎరువులు అమ్మడంవల్ల పేద రైతులంతా

కొనుక్కొని పంటలు పండిస్తే పంట చేతికి రాక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పుస్తెలు అమ్ముకున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు బజార్లో ఆ విధంగా అమ్ముకుంటూ ఉంటే రైతులకు మేలు రకమయిన విత్తనాలు, మందులు సరఫరా చేయడానికి నిర్ణయాలు తీసుకోవాలి. దీని వల్ల రైతులు ఎంతో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. ఇది ఒకటనే కాదు. రైతుపై ప్రతి సీజన్‌లో అంటే ఎండాకాలంలో, వర్షాకాలంలో, చలి కాలంలో ఏ కాలము అంటూ లేదు. రైతు పైన తుపాను సమస్య, అధిక వర్షాల సమస్య, కరువు సమస్య ఎన్నో సమస్యలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం రైతులును ఆదుకోవాలి. ఈ విషయంలో స్వయంగా నేను అనుభవించాను. నా పొలంలో తోట నిర్మించుకోడానికి నాకు ఉన్న భూమి కాగితాలు (రిజిస్ట్రేషన్ కాగితాలు) డాక్యుమెంట్స్‌తోసహా ఒక జాతీయ బ్యాంకులో పెట్టి, నాకు లోన్ ఇవ్వమంటే నన్ను అకౌంట్ ఓపెన్ చేయమన్నారు. అదే విధంగా నేను అకౌంట్ ఓపెన్ చేశాను. డాక్యుమెంట్స్ అన్నీ వారు చెప్పినట్లు పెట్టాను. ఒక సంవత్సరం తిరిగిన తరువాత నీకు లేదు పొమన్నారు. ఇందిరాగాంధిగారు బ్యాంకులను జాతీయం చేసిన తరువాత విప్లవాత్మకమయిన మార్పులు వచ్చాయి. కాని రైతుకు దాని వల్ల లాభం జరగడం లేదు. గ్రామాలలో వెళ్లి చూస్తే తెలుస్తుంది. రైతు ఎక్కడయినా ఏ సందర్భంలో అయినా తనకు అప్పు కావాలంటే తన భూమి గిరివిపెట్టినా నమ్మకం ఉండదు. జాతీయ బ్యాంకులలో ఎవరయినా బోగస్ ఇండస్ట్రీయలిస్ట్ అతనికి ఇండస్ట్రీ ఏమీ ఉండదు, కాగితాలు ఏమీ సరిగ్గా ఉండవు, అటువంటి వారికి బ్యాంక్ వారు కోట్లాది రూపాయలు రుణాలు ఇస్తారు. జాతీయ బ్యాంకుల ద్వారా కానీ, కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారాకాని రైతుకు వెంటనే రుణాలు ఇచ్చేలా ఈ ప్రభుత్వం ఏదయినా ఏర్పాటు చేయాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. క్రితం సంవత్సరం తుఫాను వచ్చింది, అధిక వర్షాలు వచ్చాయి, వడగండ్ల వాన వచ్చింది. తెలంగాణా ప్రాంతవాసులు ఎన్నో ఇబ్బందులకు గురయినారు. ఇటువంటి విపత్కర పరిస్థితిలో వ్యవసాయ కూలీలను ఆదుకోడానిగాను ఎప్పుడో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ సచివాలయంలో ఫ్రేమ్ చేశారు. ఇది రెవెన్యూ మినిస్టర్‌కి, అగ్రికల్చర్ మినిస్టర్‌కి సంబంధించింది. అప్పుడు చేసిన వార్న్ అన్నీ బూజు పట్టాయి. వాటిని ఈనాడు మార్పులు, చేర్పులు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

4.30 పా. సరళీకృత విధానం దేశంలో వచ్చిన తరువాత అన్ని రంగాలలో మార్పులు వచ్చాయి. ఇండస్ట్రీయలిస్ట్‌లు ఒక ఇండస్ట్రీని ఏర్పాటు చేసుకోవాలంటే గతంలో ఒక్కొక్క ఆఫీసుకి తిరుగుతూ ఒక్కొక్క దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండేది. దీని వల్ల చాలా సమయం పట్టేది. చాలా మదనపడాల్సి వచ్చేది. కానీ నేడు ఏకగవాక్ష పద్ధతి వచ్చాక ఎవరైనా ఎక్కడైనా ఒక పరిశ్రమను నెలకొల్పుకోవాలంటే తొందరలో పనులు జరుగుతున్నాయి. రైతే దేశానికి వెన్నెముక అని అంటూ ఉంటాము. రైతుకి ఋణాలు కావాలన్నా, ఎరువులు కొనుగోలు చేయాల్సివచ్చినా, విత్తనాలు కొనుగోలు చేయాల్సి వచ్చినా ఇతరత్రా ఏదైనా కావాల్సి వచ్చినప్పుడు అతను కొన్ని ఆఫీసులకు వెళితే

కొంత మంది ఈసడించుకొంటారు, కొంతమంది పని చేయవచ్చు, ఇంకో అయన లేదు పొమ్మనవచ్చు. నేడు మారిన పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయదారునికి ఆ రకమైన వసతులు కల్పించడానికి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో పమకూర్చవలసిన అన్ని విషయాలలో ఏక గవాక్ష పద్ధతిలోనే జరగాలి. ఏదైనా దరఖాస్తు కలెక్టర్ దగ్గరికి వస్తే తక్షణమే అమలయ్యేట్లు నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది. మండలాలు ఏర్పాటు చేసిన తరువాత, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు వచ్చిన తరువాత కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉంది. కాకపోతే పదవులు ఎక్కువ వచ్చి ఉండవచ్చు. కాన్‌స్టిట్యూషన్ అమెండ్ చేసిన తరువాత కూడా అధికారాల గురించి మనం పోట్లాడుకునే పరిస్థితి ఉంది. కానీ, రైతుల గురించి, ఏ పేద ప్రజల గురించైతే ఈ వ్యవస్థని మార్పు చేస్తున్నామో మీకు తెలుసు. ఈ మార్పులన్నీ గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయదారునికి వ్యవసాయకార్మికులకు తన గడప దగ్గరే అన్ని పనులు అయ్యేట్లుగా రాజ్యాంగాన్ని అమెండ్ చేసుకొని పరిపాలనా పద్ధతులు పరిశీకృతం చేసుకొన్న తరువాత కూడా ఈ రోజు పరిస్థితులు అధ్వాన్నంగా ఉంటే ఇంకా మార్పులు ఎప్పుడు వస్తాయని అడుగుతున్నాను. తుఫాను వచ్చినా లేక ఇతరత్రా ఏమైనా సంబంధించినా అన్ని ఆఫీసుల చుట్టూ రైతు తిరిగేకంటే ఒక సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేసి అమలు చేయకపోతే రైతుకి న్యాయం చేసిన వారం కామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఏ విధమైన సూచనలు చేశానో వాటిని అమలు చేయండి. మీరు గొప్పలు చెప్పుకొంటున్నారు కానీ మీరు రైతులకు అన్యాయమే చేశారు. వ్యవసాయాన్ని చిన్నచూపు చూశారు. బడ్జెటులో మీరు 20 కోట్ల రూపాయలు అదనంగా చూపి వారిపైన 13 కోట్ల రూపాయల వరకు భారం వేశారు. ఇది అన్యాయమని నా నిరసన తెలియజేస్తున్నాను. మీరు పెట్టిన డిమాండ్స్ మంచివి కావు. ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవు. మీరు దీనిపైన కైటాయించిన డబ్బు ఇంకా పెంచడానికి ప్రయత్నం చేయండి. రైతులపై వేసిన అదనపు భారాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.యాదగిరిరెడ్డి (రామన్నపేట):- అధ్యక్షా, వ్యవసాయం మన రాష్ట్రం లోనూ, దేశంలోనూ చాలా ముఖ్యమైనది. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకొని నూటికి 75 శాతం మంది జీవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వారు ఎక్కువగా చదువుకోకపోవడం వల్ల, చదువుకొన్నా టెక్నికల్ కోర్సులు చదవకపోవడం వల్ల వీరు పరిశ్రమలలోగానీ ఇతరత్రా జీవనం సాగించడానికి మార్గంలేదు. పరిశ్రమలలో గ్రామీణులకు ఎక్కువ అవకాశం కూడా లేదు. అందువల్ల వ్యవసాయమే వీరికి ప్రధాన జీవన భృతిగా కొనసాగుతోంది. మన రాష్ట్ర జనాభాలో 6 కోట్ల 65 లక్షల మంది ఉండగా వ్యవసాయ వృత్తిపైన ఆధారపడిన గ్రామీణ జనాభా 4 కోట్ల 86 లక్షల మంది కేవలం ఈ గ్రామీణ జీవనంపైనే ఆధారపడి ఉన్నారు. వీరు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామీణ జనాభాపైన ప్రభుత్వం సక్రమంగా కేటాయింపులు చేయనప్పుడు ఈ వ్యవసాయాన్ని పాత పద్ధతులలోనే కొనసాగించి, వ్యవసాయ జీవనంలోనే వారు ప్రయాణం చేసి సుఖవంతముగా వ్యవసాయంపై బ్రతకలేని పరిస్థితులు ఉంటాయని

చెపుతున్నాను. మన కేటాయింపులు రు. 24,695.50 కోట్లు ఉంటే కేంద్ర ప్రణాళికేతరం కలిసి రు. 13,768.627 కోట్లు, ప్రణాళిక క్రింద రు.10,936.97 కోట్లు ప్రకటించారు. ఈ వ్యవసాయంపై రాష్ట్రంలో అత్యధిక జనాభా ఆధారపడినారు. ఈ కేటాయింపులతో వ్యవసాయం కొనసాగించడం సాధ్యమౌతుందా? దీనిని ప్రభుత్వం మరొకసారి ఆలోచించి ఇంకా అర్థిక వనరులు పెంచాలి. ఉత్పాదకత పెరగాలంటే అర్థిక వనరులు రైతాంగానికి సమకూర్చాలి. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు 35 లక్షల ఎకరాల అటవీ భూమిని సాగులోకి తెచ్చి భూమి లేని పేదవారికి పంపకం చేసి పండ్లతోటలు పెంపకం చేసుకోడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. దానిని నేటికీ అమలులో పెట్టలేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ భూపంపకం కార్యక్రమాన్ని చేపట్టి చిన్న, సన్నకారు రైతులకు భూ వసతి కల్పించాలి. ప్రభుత్వం ప్రకటించిన విధంగా చర్యలు తీసుకోకపోతే గ్రామీణ పేదలు పేదలుగానే ఉండిపోతారు. భూస్వాముల చేతుల్లో బినామీ పేర్లతో లక్షలాది ఎకరాల భూమి ఉంది. చట్టం అమలు పరచి, ఆ బినామి పేర్లతో ఉన్న సీలింగ్ భూములను బయటకు తెచ్చి పేదలకు పంపకం చేసే కార్యక్రమాలు చేయడంలో ప్రభుత్వం వెనుకబడి ఉంది. ఈనాడు ఆహార కొరత తీర్చడానికి పేద ప్రజలకు భూ పంపకం అనేది ప్రధానమైన విషయం. ప్రభుత్వం ఇప్పుడు బంజరుభూములనైనా పంపకం చేయకుండా ఉంది. కొంతమంది భూస్వాములు ప్రభుత్వ బంజరుభూములను ఆక్రమించుకొని వారి చేతుల్లోపెట్టుకొని ఉంటున్నారు. వారు సేద్యం చేయకుండా నగరాలలో ఎక్కడో ఉంటున్నారు. కాబట్టి, ఈ బంజరు భూములను, సీలింగ్ భూములను, నాన్ ఫారెస్ట్ భూములను, ఫారెస్ట్ భూములను పేద ప్రజలకు పంచాలని కోరుతున్నాను. అలా పంచి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదప్రజలు కనీసం రెండువూటలైనా తిండి తినడానికి ఆస్కారం కలుగజేయాలని కోరుతున్నాను. అధ్యక్ష, వ్యవసాయానికి ప్రధానమైనది నీరు. ఈనాడు మనం 35 శాతం నీటినే వాడుకొంటున్నాము. ప్రాజెక్టులను నిర్మించుకోలేక పోతున్నాము. గోదావరి, కృష్ణ తదితర నదుల నీరు వృధాగా పోతోంది. కాబట్టి, కనీసం 50 శాతం నీటినైనా మనం ఉపయోగించుకోగలిగితే వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు. ఇందుకు ప్రభుత్వం తోడ్పడాలి.

మనకు అవసరమైన ఇతర ఉపకరణాలతో బాటు నీరు కూడా చాలా అవసరమైనదే. అయితే ఈ నీటి పరిరక్షణ, సేకరణం పట్ల రాష్ట్రప్రభుత్వం చాలా నిర్లక్ష్య వైఖరితో వున్నట్లుగా వుంది. అనేక ప్రాజెక్టులు పెండింగులో వున్నాయి. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతోబాటు భూమి మీద పడే ప్రతి నీటి బొట్టునూ మనం వృధాచేయకుండే విధంగా ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వుంది. అప్పుడే భూగర్భ జలవనరులు పెరగడానికి అవకాశం వుంటుంది. 200, 300 అడుగుల లోతునుండి నీటిని బోర్ వెల్స్ ద్వారా రైతులు పైకి తెచ్చుకునేందుకు అవసరమైన మోటార్స్‌ను భరించే స్థితిలో మన రైతులు లేరు. అలా చేయడం మూలంగా వారు రుణగ్రస్తులుగా మారి, రుణం తీర్చలేక, భూగర్భ జలాలు లేక రైతాంగం రైతుకూలీలుగా మారుతున్నారు. భూగర్భ జల వనరులను పెంచాలంటే ప్రభుత్వం ఇరిగేషన్

సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాను. రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో వర్షాలు 1989లోనూ, మళ్లీ 1996 సంవత్సరంలోనూ పడ్డాయి. అంతకు 5 సంవత్సరాలనుండి వర్షాలు లేక ఈ ప్రాంతాల ప్రజలు అనావృష్టికి గురయ్యారు. కనుక భూగర్భ జలవనరులను పెంచేందుకు ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకోవాల్సి వుంది. అందుకోసం వాగులలో 300 మీటర్ల దూరంలో ఓపెన్ బోర్ వెల్స్, ఫిల్టర్ పాయింట్స్ దగ్గర ఇసుక ఎత్తడం వంటివి చేయడం ద్వారా భూగర్భజలాలు నశిస్తున్నాయి. భూగర్భజలాలు లేక రాష్ట్రంలోని అనేక ప్రాంతాలను డార్క్ ఏరియాలుగా ప్రకటించడం జరుగుతోంది. నాబార్డ్ వారు తమ నార్మ్స్ ప్రకారం వ్యవసాయం కొరకు బ్యాంక్యు, సహకార బ్యాంకుల ద్వారా, డి.ఆర్.డి.ఏల ద్వారా చిన్నకారు, సన్నకారు, హరిజన, గిరిజనులకు అప్పులు ఇవ్వడంలేదు. కనుక మనం భూగర్భ జలవనరులను తప్పనిసరిగా కాపాడుకోవాల్సి వుంది. అనేక మంది కాంట్రాక్టర్లు, మధ్యదళారులద్వారా, కొంత మంది పెద్దల సహకారంతో వందలాది లారీలలో నదుల వద్ద ఇసుకను త్రవ్వుకుని పోవడాలతో ఈ భూగర్భ జలాలు ఎండి పోతున్నాయి. మామూలుగా ఈ ఇసుక ఎత్తడంలో రెండు మీటర్లకన్నా ఎక్కువగా వెళ్లకూడదు. మా నల్గొండ జిల్లాలో 15 మండలాలలో 6 మీటర్లకన్నా ఎక్కువగా తీయడంతో, బోర్ వెల్స్, బ్రిడ్జిల వద్ద, ఫిల్టర్ పాయింట్ల వద్ద నీరు ఎండిపోయి, సన్నకారు, చిన్నకారు రైతులు యిబ్బందులు పడుతున్నారు. కనుక ఈ నియమ నిబంధనలను సక్రమంగా పాటించి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యములు చేయాలి. ఆలేరు వద్ద బ్రిడ్జిల వద్ద ఇసుకను ఎత్తడం అన్ని సౌకర్యములు చేయాలి. ఆలేరు వద్ద బ్రిడ్జిల వద్ద ఇసుకను ఎత్తడం మూలంగా బ్రిడ్జి కూలిపోయే పరిస్థితి వచ్చింది. అలాగే ఆలేరు ప్రాంతం డార్క్ ఏరియాగా వుంది. కనుక ప్రభుత్వం మైనింగ్ వారిని, రెవిన్యూవారిని వల్గొండ జిల్లాలోని 36 మండలాలలో ఇసుక మేట 60 క్వారీల ద్వారా రాష్ట్రప్రభుత్వానికి సంవత్సరానికి 91 లక్షల రూపాయలు మాత్రమే వస్తున్నది. దళారీలు 100లాది కోట్ల రూపాయలను సేకరిస్తున్నారు. భూగర్భజలాలు ఎండి పోతున్నాయి. కనుక ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలి. డ్రిప్ ఇరిగేషను, స్ప్రింకిల్ సిస్టం ద్వారా చిన్న, సన్నకారు రైతులు తోటలు పెంచడానికి డి.ఆర్.డి.ఏ.ల ద్వారా రుణాలు పొందుతున్నారు. అయితే ఈ సిస్టంలో వారు తోటలను పెంచడానికి భూగర్భ జలాలు లేక ఎండిపోతున్నాయి. రైతులు యిబ్బందులు పడవలసి వస్తున్నది.

హరిత విప్లవం అంటూ, ఆకుపచ్చ విప్లవం అని వ్యవసాయ రంగంలో విప్లవం ద్వారా పంటలను పండించి, దేశానికి ఆహార కొరత తీర్చాలన్న ఉద్దేశ్యంతో స్లోగన్స్ యిస్తున్నాము. అయితే ఈ విప్లవ ప్రచారం కోసం, ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు, వ్యవసాయ రంగంలో కొత్త తీరులను రైతులకు తెలిపేందుకు జిల్లా, మండల గ్రామస్థాయిలలో ఎ.డి.లు ఎ.ఇ.ఓ.లు, వున్నారు. అయితే వీరంతా పంటల విషయంలో గ్రామాలలో అక్కడా వుండి పనిచేయడం లేదు. హైదరబాదులోను, జిల్లా కేంద్రాలలోనూ, అక్కడక్కడా వుంటున్నారు. కనుక వ్యవసాయదారులకు సరైన శిక్షణను యివ్వడంలేదు. ప్రభుత్వం ఈ వ్యవసాయాధికారులను కంట్రోలు చేసి,

ఎ.ఇ.లను, ఇ.ఓ.లను డి.ఇ. లను, ఎ.డి.లను గ్రామీణ ప్రాంతాలలో వర్యటించే విధం గానూ, అక్కడ శిక్షణ శిబిరాలను పెట్టే విధంగాను తగు చర్యలు తీసుకొనాల్సి వుంది. వీరు శిక్షణ శిబిరాలలో రైతులకు శిక్షణను యిచ్చినట్లుగా వారి వారి డైరీ లలో మాత్రం రాసుకుంటున్నారు. ఆచరణలో మాత్రం చేయడంలేదు. ఈ విషయం గూర్చి నేను ప్రభుత్వానికి అనేక సార్లు చెప్పడం జరిగింది. ఉదాహరణకు, నిజాం కాలంలో పోలీసు పటేల్ ఏదైనా క్రైమ్ జరిగినప్పుడు మోకా మీదకు పోయినట్లుగా తమ తను డైరీలలో వ్రాసుకునేవారు. నిజానికి వారు ఆ ప్లాట్‌కు వెళ్లేవారు కాదు. ప్రస్తుతం వ్యవసాయాధికారులు ఆరకంగా డైరీలలో రాసుకుని రిపోర్టులు యిస్తున్నారు. వాస్తవంగా గ్రామీణ ప్రాంతాలకు పోవడంలేదు. మరి ఈ విధంగా వుంటే మనం హరిత విప్లవాన్ని ఏ విధంగా సాధింపగలుగుతాము? డిమాండులో పంటల కోసం 53.99 లక్షల హెక్టార్ల భూమికి సేద్యం అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటివరకూ 24.61 లక్షల హెక్టార్ల భూమిలో మెట్ట పంటలకు విత్తనాలు వేశారు. కనీసం 50 శాతం కాదు కదా, 25 శాతం భూమిని కూడా సేద్యంలోకి తీసుకురాలేదని తెలియజేస్తున్నాను. కనుక ఫలితాలు పరిగా రావాలంటే విస్తీర్ణంలో కనీసం 17 శాతం పెంచాల్సిందిగా డిమాండు వుంది.

4.50 సా. 17 శాతం కాదు. అసలు 10 శాతం కూడా ఈనాడు అధికారులు నీరు అందించడం లేదు. 163 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఉంది. నీరు లేకపోతే సస్యరక్షణ లేకపోతే మీ లక్ష్యం నెరవేరదు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోలిస్తే మూడున్నర నుండి నాలుగు లక్షల టన్నులకు బడ్జెట్ తక్కువగా వేసుకొంది. కాబట్టి వనరుల పరిస్థితి ఏమిటి? వనరులు పెంచుకోకపోతే ఇది సాధ్యపడదు. మూనెగింజలు 31 లక్షల టన్నులు, పత్తి 15 లక్షల బేళ్లు, జనుము 8 లక్షల టన్నులు, చెరకు 18 లక్షల టన్నులు అధిక దిగుబడి తీసుకోవాలని 155.69 హెక్టారులకు సరిపడే వంగడాలు సప్లయి చేస్తామని అన్నారు. ఈ విత్తనాలు సప్లయి చేసినాసరైన వ్యవసాయ విధానంలో రక్షణ తీసుకోకపోతే ఫలితం ఉండదు. విత్తనాల సరఫరాలో 1007 క్వింటాళ్లు సరఫరా చేయడానికి సిద్ధంగా వుందని చెబుతున్నారు. ఇందులో అనేకమయిన కల్తీ విత్తనాలు వస్తున్నాయి. వాటిని నక్రమంగా పరీక్ష చేయకపోతే చాలా ఇబ్బంది కలుగుతుంది. మా జిల్లాలో ఈ సంవత్సరం నల్గొండ, దేవరకొండ టౌన్‌లలో, మండల కేంద్రాలలో కల్తీ విత్తనాలు అమ్మినందుకు అరెస్ట్ చేయడం జరిగింది. రెండు మూడు కేసులు పెట్టారు. మిగిలిన వారిని వదిలిపెట్టారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని మనం అనుకొం టుంటే, ఇటువంటి కల్తీ విత్తనాలకు అవకాశం కల్పించేవారిపై కఠినమయిన చర్య తీసుకోకపోతే వ్యవసాయం వీరకంగా అభివృద్ధి అవుతుంది? కాబట్టి ఈ రకమయిన విత్తనాలు, రసాయనిక ఎరువులు 23, 30 లక్షల టన్ను పోషక పదార్థాలు అందిస్తా మని, సస్యరక్షణ విత్తనాలు 10, 12 టన్నులు సప్లయి చేస్తామని అంటున్నారు. 12.50 లక్షల హెక్టార్లలో సస్యరక్షణ కల్పిస్తామని అంటున్నారు. అనేక రకాల యిన కల్తీమందులు ఈనాడు మనకు సప్లయి అవుతున్నాయి. దీనిని అరికట్టకపోతే మనం వ్యవసాయాన్ని రక్షించుకోలేము. మన చుట్టుప్రక్కల రాష్ట్రాల నుండే కాక, ఆంధ్రలో గుంటూరు వద్ద మొత్తం కల్తీమందులు తయారుచేసే ఫ్యాక్టరీలు 59

వున్నాయి. రహస్యంగా తయారుచేసి, బహిరంగంగా అమాయక గ్రామీణ రైతులకు అమ్ముతున్నారు. సస్యరక్షణకు మేలురకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు కల్పిస్తామని టన్నులకొద్ది కేటాయిస్తున్నారు. మరి 59 ఫ్యాక్టరీలు వుంటే అవి తయారయిన కల్లీ పురుగుల మందులు గవర్నమెంట్ బ్యాగ్‌లలోకి వచ్చి చేరుతాయి. ఆ లేబుల్ తీసివేసి గవర్నమెంట్ సప్లయిగా బజారులలో విక్రయిస్తారు. వీటికి సంబంధించి ఇప్పటివరకు 10, 15 కేసులు మాత్రమే పెట్టారు. ఇటువంటి ఫ్యాక్టరీలను సీల్ చేయాల్సి ఉంటుంది. ఖమ్మంజిల్లా ఇల్లెందు మండలంలో కల్తీ మందుల వలన పూర్తిగా నష్టపోయిన రైతు మొన్న 15వ తేదీ పురుగుల మందు తెచ్చుకొని తాగి చనిపోయాడు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అంటున్నాము. సస్య రక్షణ అంటున్నాము. ఇప్పుడు కూడా ఇటువంటి రైతులు ఎంతమంది గుత్తంగా ఉన్నారో తెలియడం లేదు. ఎంతమంది కల్తీ మందులతో ఇబ్బంది పడుతున్నారో ఆలోచించాలి. ఈ రకమయిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి. సరయిన దిగుబడి రావడానికి కల్తీ నిరోధక చర్యలు తీసుకోవాలి. అధిక దిగుబడి వంగడాలను రసాయనిక ఎరువులు, సస్యరక్షణ, కల్తీ నిరోధక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కల్తీ మందులతో తయారయిన ఆహారధాన్యాలు తింటే జబ్బులు అధికంగా వస్తాయి అంటున్నారు. అందుచేత సాంద్రత కలిగిన ఎరువులను రైతులు ప్రధానంగా ఎంచుకొంటున్నారు. భూసారం దెబ్బతినకుండా, క్రిమిసంహారక మందుల ద్వారా సాంద్రత కలిగిన ఎరువులు కావాలని రైతులు అంటున్నారు. టి. విలలో చెబుతున్నారు. దీనిని తయారుచేయడానికి వానపాము ప్రత్యేకంగా కావలసి ఉంటుంది. ఇది మార్కెట్లో వచ్చింది కిలో రూ.5 అంటున్నారు. ఇది సప్లయిచేసి రైతులను అదుకోవడానికి, వానపాములను తయారుచేయడానికి వ్యవసాయ సెంటర్లలో రైతులకు ఉపయోగపడే విధంగా వీటిని పెంచడానికి ట్రైనింగ్ ఇవ్వాలి. బయో ఫెర్టిలైజర్, బయో టెక్నాలజీ సాంద్రత ఎరువులు పెంచడానికి రైతులకు ట్రైనింగ్ ఇవ్వాలి. మండలానికి ఒక వ్యవసాయ పరిశోధనా కేంద్రం పెట్టి రైతులకు సరైన శిక్షణ కల్పించాలి. లేకపోతే వ్యవసాయ విధానంలో మనం వెనుకబడిపోతాము. ఇప్పటికే ఆధునిక వ్యవసాయం అనే నినాదాలు ఇస్తూ ఈ రకమయిన సాంద్రత ఎరువులు తయారు చేయడానికి వాటర్‌షెడ్స్ నిర్మాణానికి, భూసారం రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. రైతులకు కేంద్రం పి.డి.విలేజ్ కార్యక్రమంలో భాగంగా వారి ఇంటి ముందే చౌకలో ఎరువులు తయారుచేసుకొనే దానికి 29 గ్రామాలలో విత్తనాలు సప్లయి చేశామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంటూ ఇందుకోసం 1983.80 క్వింటాల విత్తనాలు తయారుచేశామని కూడా చెబుతున్నారు. మేము కూడా మా జిల్లాలో తిరుగుతున్నాము కానీ ఈ రకమయిన విత్తనాలు తయారు చేసినట్లు డిమానిస్ట్రేటర్స్ రాసుకొంటున్నారు గానీ ప్రచారంలో లేదు. రైతులకు అందుబాటులో లేదు. ఈ రకమయిన కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. ఇక వాటర్‌షెడ్స్ మీరు కేటాయించిన డబ్బు సరిపోదు. దీనిద్వారా భూసారం పెంచాలి. భూసారం రక్షించకపోతే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చెట్లు పెంచుతున్నాము, మొక్కలు పెరగకుండా చనిపోతున్నాయి. అడవులు కొట్టివేయడం వలన రుతుపవనాలు దెబ్బతింటున్నాయి. దీనివలన రుతుపవనాలు తగ్గిపోయి, వర్షపాతం తగ్గిపోతుంది. దీనిని కాపాడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం

మీద ఉంది. వ్యవసాయ విత్తనాల సరఫరా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మండల స్థాయిలో కూడా వ్యవసాయ శిక్షణ కేంద్రాలు, బయో టెక్నాలజీ నేర్పడానికి టెక్నికల్ పద్ధతులు, నేర్పవలసి ఉంది. మనకు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్, లేకపోతే ఒకటో రెండు చోట్ల వున్నాయి. జిల్లా కేంద్రాలలో వ్యవసాయ టెక్నాలజీ నేర్పడానికి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతులకు నేర్పడానికి మీరు వెడితే రైతు ఆ రెండు మూడు రోజులు తన స్వంతఖర్చుతో వచ్చి శిబిరాలలో నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు వ్యవసాయం చేస్తున్నవారిలో ఎక్కువగా 10వ తరగతి, ఇంటర్ వరకు చదివిన వారు ఉన్నారు. వారికి ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా వుంటాయి. (5.00 సా.) అదేవిధంగా జిల్లా కేంద్రాలలో వ్యవసాయ టెక్నాలజీ విశ్వవిద్యాలయాలు పెట్టినట్లయితే హైదరాబాదు నగరం వచ్చి చదువుకో లేనటువంటి రైతు బిడ్డలు అక్కడ సంవత్సరం, రెండు సంవత్సరాలు చదువుకొని గ్రామీణ ప్రాంతాలలో ఈ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నట్లయితే మనము వ్యవసాయములో సరయిన ప్రగతిని సాధిస్తామని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు, ఒకసారి అనావృష్టి మరొకసారి అతివృష్టి వచ్చి పూర్తిగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను కాపాడడానికి వడగండ్ల వాన వచ్చి, లేకపోతే వరదలు ఎక్కువ వచ్చి అసలు బావులు ఎండిపోయి వేసుకున్నటువంటి పంట ఎండిపోయినప్పుడు రైతాంగాన్ని కాపాడడానికి ఏమైనా కలక్టర్ దగ్గరకు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగి, వ్యవసాయశాఖాధికారుల దగ్గరకు తిరిగితే చివరకు ఇచ్చేది ఏమిటంటే ఏనుగు పంటికి జీలకర్ర పూస అన్నట్లు వాడికి వేలాది పంటపోతే ప్రభుత్వం ఇచ్చేది ఎంత అంటే రూ.200, రూ.250. మరి రైతు మంచి కోపరేటివ్ సంఘాల ద్వారా ప్రీమియమ్ కట్టిస్తున్నాము. ప్రీమియమ్ లెక్క చూసినట్లయితే 1994-95లో రూ.19.80 లక్షలు, 95-96లో రూ.8.48 లక్షలు, 96-97లో రూ.7.25 లక్షలు. గత సంవత్సరం రబీ సీజన్‌లో 18.31 లక్షల హెక్టార్లలో రైతులకు సంబంధించి వచ్చినటువంటి ఈ ఇన్సూరెన్స్ ప్రీమియమ్ ద్వారా 10.63 లక్షల మంది రైతులకు వర్తింపచేశారు. దానిలో రూ.575.61 కోట్లు జమ అయి ఉన్నాయి. అదే విధంగా ప్రీమియమ్ రాబడి ఈనాటికి 95-96కి రూ.9.79 కోట్లు ఈనాడు ప్రీమియమ్ రైతులది జమ అయి ఉన్నది. ఈ క్రాప్ ఇన్సూరెన్స్ పద్ధతులలో రైతులను కాపాడకపోతే, అసలు పంట పోతుంది ఒకసారి వడగండ్లు పడి, పిడుగులు పడి పశువులు చచ్చిపోతున్నాయి, పంట రాకుండా పోతుంది, దొడ్లు కాలిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ఈ క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్ వారు ఇచ్చేటటువంటిది ఉంది కాబట్టి రైతులను అదుకోకపోతే ఇది బాగాలేదు. దీనికి సర్వే నెంబరు వర్తింపచేయాలి, లేకపోతే గ్రామంలో రైతాంగము, ఒక సర్వే నెంబరులో క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేసి వారికి చెల్లించాలంటే అధికారులు ఒక డివిజన్, ఒక జిల్లా, ఆ ప్రాంతము ఇవన్నీ మేము తీసుకుంటాము నాబార్డ్ నియమాలు ఉన్నాయని చెపుతున్నారు. మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఒక సర్వే

నెంబరు లేక ఒక గ్రామంలో పంటలు దెబ్బతింటే రైతులు వారు చెల్లించేటటువంటి ప్రీమియమ్‌తో జమ ఐనటువంటి డబ్బును ఈ క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా చెల్లించి రైతులను కాపాడాలి. ఈ నాబార్డ్ ద్వారా ఉన్న నియమాలను కొన్నిటిని తొలగించి ప్రభుత్వం చట్టం ద్వారా సవరించి ఒక రైతు లేక ఆ గ్రామములో 10 మంది రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం సంభవించినప్పుడు వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక మార్కెటింగ్, రైతులు కోట్ల రూపాయలు పంటలు పండిస్తున్నారు. ధాన్యం పండిస్తున్నారు, పప్పుధాన్యం పండిస్తున్నారు, కూరగాయలు పండిస్తున్నారు, పండ్లు పండిస్తున్నారు. రైతులు పండించినవి మార్కెట్‌కు చేరుస్తున్నారు. మార్కెట్‌కు పోతే రైతు పరిస్థితి ఎట్లా ఉంది అంటే అన్నవస్త్రానికి పోతే ఉన్న వస్త్రం తీసుకున్నట్లు ఉంది. రైతు అమ్మకొని నాలుగు కాసులు తీసుకుందామంటే అక్కడ కూడా దోపిడి. ఈనాడు ప్రభుత్వం 832 మార్కెట్ స్థలాలు సేకరించామని, 492 స్థలాలు ఉన్నవని, 440 సేకరణ పూర్తి అయి, 341 అభివృద్ధిలో ఉన్నాయని, 117 యార్డుల నిర్మాణం పూర్తి అయిందని చెపుతున్నారు. మేము చూస్తున్నాము మార్కెట్లలో.. మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చిన రైతు ఎడ్ల బండిని తీసుకొచ్చి విశ్రాంతి తీసుకుందామంటే విశ్రాంతి భవనాలు లేవు. మార్కెట్ ఫీజు, దళవాయి ఇవన్నీ తీసుకుంటున్నారు. కాని అక్కడ రైతులకు విశ్రాంతి భవనాలు లేక కనీసం చెట్టు నీడన విశ్రాంతి తీసుకోవడం ఎడ్లకు కనీసం గడ్డి వేసి నీళ్లు పెడదామంటే అసలు త్రాగడానికి నీళ్లు కూడా లేవు. కనీసం హేండ్ బోర్స్ కూడా లేదు. కొన్ని మార్కెట్లలో కంప చెట్లు ఉండి అసలు మనుష్యులకు పోరాకుండా ఎడ్లబండి పోరాకుండా ఉన్నది. ఎడ్ల బండి పోతే ఇద్దరు రైతులు కంపచెట్లను మలుపుకుంటూ ఎడ్ల బండిని మార్కెట్‌కు తీసుకుపోతున్నారు. ట్రాక్టర్స్ అయితే ఇంక సంచులు చిరిగిపోతున్నాయి. ఈ రకమైన పరిస్థితి మార్కెట్ వ్యవస్థలో ఉంది. అసలు ఈ మార్కెట్ విధానములో జీరో వ్యాపారం కొనసాగుతోంది. మార్కెట్లలోకి పోకుండా ఈ మధ్య దళారీలు గ్రామీణ ప్రాంతాలలో మార్కెట్ సరిహద్దులలో జీరో వ్యాపారం చేస్తూ ఉండడం వల్ల ఇటు గవర్నమెంటుకు లోటు చేస్తున్నారు, అటు రైతుకు మార్కెట్ ధరకన్నా రూ.20, రూ.30 తగ్గించి చెప్పలు అరిగేటట్లు ఇళ్ల చుట్టూ తిప్పించుకుంటున్నారు. మార్కెట్ వ్యవస్థలో మధ్య దళారీలను నిర్మూలన చేయాలి. మార్కెట్లలో సరయిన రక్షణ కల్పించాలి. ఒక దిక్కు దళవాయి లోడు తీసుకుంటే హమాలీ, చీపురుల వాళ్లు ఒక పక్క రైతు ధాన్యం రాశి కుమ్మర య్యగానే ఒక పక్క మట్టిలో కుమ్మరించుకుంటారు. ఈ రకమైన దోపిడి, ఇక జీరో వ్యాపారం వల్ల ప్రభుత్వం దెబ్బతింటోంది, రైతు దెబ్బ తింటున్నాడు. కాబట్టి మార్కెట్లలో ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులతో సక్రమంగా పని చేయించకపోతే ఈ జీరో వ్యాపారం వల్ల పూర్తిగా నష్టం వస్తుంది. ఈ ధాన్యం ఈ రకంగా పోతే హైదరాబాదు మార్కెట్లోకి నల్గొండ, ఆంధ్ర రైతాంగము పండ్లు తెస్తున్నారు. 10 క్వింటాళ్ల పళ్లు తోకితే 9 క్వింటాళ్ల వళ్లకే ధర కట్టి ఇస్తున్నారు. ఈ రోజు రైతులు నల్లగొండ వారు ఫోన్ చేసి చెప్పారు. 10 క్వింటాళ్లకు ఒక క్వింటాల్

స్వాహా చేస్తున్నారు. ఈ రకమైన మార్కెట్ విధానం ఉంటే పంటలు పండించే రైతులు, వ్యవసాయ రంగములో నూటికి 75 మంది గ్రామీణ ప్రాంతాలలో నివసించే రైతులు ఏ రకంగా జీవిస్తారని మీతో మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ రకమైనటువంటి దోపిడీలు లేకుండా చర్యలు తీసుకోవాలి. నీటి ప్రాధాన్యత, నీటి యాజమాన్యం కల్తీ మందులు, కల్తీ ఎరువులు నిర్మూలన ఇవన్నీ కొనసాగించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వ, దేశ ప్రభుత్వం సంకల్పించిన 9వ ప్రణాళికలో వ్యవసాయాన్ని విజయవంతం చేసి హరిత విప్లవం విజయవంతం కావడానికి అవకాశం ఉంటుంది తప్ప మరొకటి లేదని మనవి చేస్తున్నాను.

పశుసంవర్ధక శాఖ, 96-97లో నాన్‌ప్లాన్ క్రింద రూ.84,62,15,000 కేటాయించారు.

5.50 సా. అధ్యక్షా, మన రాష్ట్రంలో పశుసంపద కూడా ఎక్కువగానే వున్నది. 90 కోట్ల 14 లక్షల 48 వేల పైచిలుకు మన దేశంలో వున్నది. మన రాష్ట్రంలోని పశువులు పశుగ్రాసం కొరత కారణంగా కబేళాలకు తరలించబడుతున్నాయి. రైతులు పశువులను పోషించలేని పరిస్థితిలో వున్నారు. మన రాష్ట్రంలో 4500 పశువులకు ఒక పశువైద్య కేంద్రం చొప్పున మొత్తం 4580 పశువైద్య కేంద్రాలు వున్నాయి. తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఒక జెర్సీ ఆవు 15 నుండి 20 లీటర్ల వరకు పాలు యిస్తుంది. ఆ జెర్సీ ఆవును కొనాలంటే రూ.15 వేల దాకా వెచ్చించవలసి వస్తోంది. ముర్రా గేదెలు కొనాలంటే రూ.12 వేల నుండి రూ.15 వేల దాకా ఖర్చు చేయవలసి వస్తోంది. వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దును, 20 బస్తాల ధాన్యం లాగే ఎద్దును కొనాలంటే రైతులు రూ.15 వేల నుండి రూ.20 వేలదాకా ఖర్చుచేయవలసి వస్తోంది. ఒంగోలు జాతిగిత్తలను వాడాలంటే 30 వేల దాకా వెచ్చించవలసి వస్తోంది. ఇంత విలువైన పశువులను సంరక్షించుకోవడానికి తగిన సంఖ్యలో పశు వైద్యశాలలు లేవు. మేలు జాతి పశువుల ఉత్పత్తి కోసం వీర్య వృద్ధి కేంద్రాల అవసరం ఎంతయినా వుంది. మేలు జాతి దూడలు, గిత్తలు, పశువులను ఉత్పత్తి చేయడానికి ఈ వీర్యం చాలా అవసరం. ఈ వీర్యధారల కేంద్రాలు మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉన్నాయి. నెమన్ స్టాక్ చేయడానికి ఫ్రిజ్ కానాలన్నా రూ.10 వేల దాకా అవుతుంది. గ్రామీణ చిన్నకారు, సన్నకారు రైతులం అంత వెచ్చించి ఫ్రిజ్ కాని నెమన్ విల్వ వుంచే పరిస్థితి లేదు. మన రాష్ట్రంలో పాల ఉత్పత్తి 18 లక్షల లీటర్ల నుండి 28 లక్షల లీటర్లకు పెరిగింది. ఇందులో కొంతవరకు కల్తీ పాలు కూడా వుంటున్నాయి. మన రాష్ట్రంలో తలసరి ప్రతి మనిషికి సుమారు 160 మిల్లీ లీటర్ల పాలు మాత్రమే లభిస్తున్నాయి. అవి కూడా కల్తీపాలు, పంజాబులో తలసరి మనిషికి 685 మిల్లీలీటర్ల పాలు లభిస్తున్నాయి. మన రాష్ట్రంలో ఎందుకు యింత దుస్థితి వుంది? పాడి పశువుల సమర్థతను పెంచడానికి, పాడిపశువులను పోషించడానికి తగు విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భారతదేశంలో సుమారు 6 కోట్ల గొర్రెలను పెంచుతున్నారు. మన రాష్ట్రంలో 78 లక్షల గొర్రెలు వున్నాయి. వీటికి మూతి

వుండు, గిట్టవావు వచ్చి వేల సంఖ్యలో దెబ్బతింటున్నాయి. వీటివల్ల మాంసం ద్వారా కానీయండి, ఎరువుల ద్వారా కానీయండి సుమారు రూ.86 కోట్ల ఆదాయం వస్తోంది. ఇది సంవత్సరాదాయం. ప్రభుత్వం మన రాష్ట్రంలో 8 గొర్రెల కేంద్రాలను మాత్రమే నెలకొల్పింది. పశువులకు, గొర్రెలకు ఒకే వైద్యుడు వుంటున్నాడు. కొన్ని జిల్లాలలో గొర్రెలకు ప్రత్యేకంగా డాక్టరు వున్నా వారి సేవలు సక్రమంగా అందడం లేదు. లక్షలాదిమంది యాదవులు, కురమలు ఈ వృత్తిమీద ఆధారపడి వున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.86 కోట్ల ఆదాయం వస్తోంది. అదే విధంగా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో 9 కోట్ల మేకలు మన భారతదేశంలో వున్నాయి. మనరాష్ట్రంలో 48 లక్షల మేకలు వున్నాయి. వీటికి గిట్టతెగులు, తలకాయ వాపు మొదలైన జబ్బులు వస్తున్నాయి. ఈ మేకల ద్వారా 43.19 కోట్ల విలువైన మాంసం సాలీనా అమ్ముతున్నాం. వీటిని కాపాడడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. కోళ్లు, చేపలు, రొయ్యల పరిశ్రమలు కూడా మన రాష్ట్రంలో వున్నాయి. ఈ పరిశ్రమల మీద అనేక మంది జీవనం సాగిస్తున్నారు. చేపలకు, రొయ్యలకు రోగాలు వచ్చిన తగు చికిత్స లేదు. డాక్టర్లు అందుబాటులో లేరు. ఈ వ్యవసాయ ఉపవృత్తులను అన్నింటినీ కలిపితే పెద్ద పరిశ్రమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉపవృత్తులను అన్నింటినీ కలిపితే పెద్ద పరిశ్రమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉపవృత్తులను పరిశ్రమగా గుర్తించి తగు డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఆధునిక వ్యవసాయ ఉత్పత్తుల శక్తిని పెంచడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.రాజిరెడ్డి :- అధ్యక్షా, వ్యవసాయం, సహకార రంగం, మార్కెటింగ్, సివిల్ సప్లయ్స్, పశుసంవర్ధకశాఖ మొదలగు ముఖ్యమైన పద్దుల మీద ఈ రోజు చర్చ జరుగుతోంది. చర్చించడానికి అవకాశం యిచ్చిన తమకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అధ్యక్షా, భారతదేశం మొత్తంలోనే ఒక ప్రత్యేకమైనటువంటి ధాన్యాగారంగా, అన్నపూర్ణగా పేరు ప్రఖ్యాతులు గాంచిన ఈ రాష్ట్రంలో యింత కాలం పాలించిన పాలకులు వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యం, చిన్నచూపు చూడడం వల్ల ధాన్యాగారం కాస్తా దీనాగారంగా మారిన పరిస్థితి ఈనాడు వుంది. వ్యవసాయ రంగపు కేటాయింపుల విషయంలో ఒక ప్లాన్ లేకుండా, రొటీన్‌గా గతంలో వున్న కేటాయింపులను పెంచడమా లేక తగ్గించడమా అనే పద్ధతికే పరిమితమై వ్యవసాయరంగంపై చిన్నచూపు చూసిన పరిస్థితి ఈనాడు వుంది. వ్యవసాయాభివృద్ధిపట్ల సరియగు కేంద్రీకరణ, అవగాహన, ప్లాన్ అనేవి లేకపోవడంవల్ల, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా చిన్నచూపు చూడడంవల్ల గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి అనేది కుంటుపడుతూ వచ్చిన పరిస్థితి వుంది. ఈ రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి, ఉత్పాదకతల్లో పెరుగుదల లేకపోగా ఉత్పత్తి మాత్రం క్రమేణా తగ్గుతూ వున్న పరిస్థితి మనం గత పది సంవత్సరాల కాలంగా చూస్తున్నాము. కొన్ని విషయాలు బాగా స్పష్టంగా కనబడతాయి. ఈ దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన తరువాత, కేంద్రంలో వున్న పాలకులు కానీయండి, రాష్ట్రంలో అధికారంలో వున్న పాలకులు కానీయండి ఆ నూతన ఆర్థిక విధానాన్ని బేస్ చేసుకొని

ఈ రాష్ట్రంలో వ్యవహరించినందున దాని ప్రభావం వ్యవసాయ రంగంపై పడి, దాని దుష్ఫలితాలు రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా వుండి తీవ్ర నష్టం కలిగించే పరిస్థితి స్పష్టంగా కనబడుతోంది. ఉదాహరణకు 1988లో 80 లక్షల 24వేల హెక్టార్లు భూమి సాగులో వుండగా 1995 లో 62 లక్షల 73 వేల ఎకరాలకు సాగుబడి పడిపోయింది. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచడానికి వ్యవసాయరంగంపై మరింతగా దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వుంది. గత పది సంవత్సరాల కాలంలో చూసినట్లయితే ఏ విధంగా వ్యవసాయ రంగం యొక్క సాగు విస్తీర్ణం పడిపోయిందో స్పష్టంగా తెలుస్తోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తిని చూసినట్లయితే 1988లో 129 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి వుండగా 1995-96 నాటికి 119 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి చేయగలిగాము. పది సంవత్సరాల కాలంలో పెంచుకోవలసిన స్థాయి నుండి 10 లక్షల టన్నులు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయే స్థాయికి మనం వచ్చినట్లు డిమాండ్‌ను చూస్తే తెలుస్తుంది. 1996-97 సంవత్సరపు బడ్జెటులో ఆహార ధాన్యాల ఉత్పత్తిని 163 లక్షల టన్నులకు పెంచాలనేది లక్ష్యం అని చెప్పారు. దీన్నిబట్టి చూస్తే 119 లక్షల టన్నుల నుండి 163 లక్షల టన్నులకు ఏ విధంగా పెంచగలరనేది నాకు అర్థం కావడం లేదు. గౌరవమంత్రిగారు ఏదన్నా మంత్రం వేస్తారా? రాష్ట్రంలో అద్భుతాలు సృష్టించదలచుకున్నారా అనేది నాకు అర్థం కావడం లేదు. అంత పెద్ద ర్యాడికల్ మార్పు తెచ్చేటట్లయితే ఆ ప్లాన్ ఏదో సభ ముందు పెడితే బాగుంటుంది. అంచనాలు అనేవి వాస్తవాలకు దగ్గరగా వుండాలి. బడ్జెటులో ఎలా పెంచడం సాధ్యమనేది పొందపరచలేదు. ఈనాడు దారిద్ర్య రేఖకు దిగువన 40 శాతం మంది ప్రజలున్నారని, వారు ఒక పూట మాత్రమే తిండి తినగలుగుతున్నారని చెబుతున్నాము. ఈనాడు రాష్ట్రంలో వున్న మొత్తం ప్రజలు రెండు పూటలా తిండి తినాలంటే 155 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అవసరం. 119 లక్షల టన్నుల నుండి 155 లక్షల టన్నులకు ఉత్పత్తిని పెంచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎంతమేరకు వుందనేది మనం గమనించవలసిన అవసరం వుంది. ఇక్కడ మనం చూడవలసిన అంశాలు కొన్ని వున్నాయి. బడ్జెటులో చెప్పిన వాటిలో కొన్ని ముఖ్యమైన పాయింట్స్ చెబుతాను. వ్యవసాయ రంగంలో ఆధునాతన పద్ధతులు, క్రొత్తరకం వరి వంగడాలు, విత్తనాలు, మేలు రకం ఎరువులు వేస్తే, దానికి అనుకూలమైన పద్ధతుల్లో వ్యవసాయం అభివృద్ధి అవుతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం చెబుతూ వున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా చెప్పారు. ఇక్కడ ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. విత్తనాల పరిస్థితి చూసినట్లయితే ప్రభుత్వం చెప్పే దానికి ఆచరణకు పూర్తి తేడా వుంటోంది. అందువల్ల దిగుబడి దిగజారుతోందే తప్ప పెరగడంలేదు. ప్రభుత్వం వేసిన ప్లానును ఆచరణ రూపంలో అమలు చేసినట్లుగా కనబడదు. (5.20 పా.) కాని అది రొటీన్‌గా జరిగిపోయే పద్ధతి ఉంది తప్ప వేరే ఎటువంటి ఇతర మార్గం లేని పరిస్థితి కనబడుతోంది. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. వరి వంగడాలు బాగా డెవలప్ కావాలని చెప్పి ప్రభుత్వం 1995-96లో రూ.6.92 కోట్లు కేటాయిస్తే రూ.1.85 కోట్లు ఖర్చు చేసిన పరిస్థితి

ఉంది. కేటాయింపులకు వాస్తవ ఇంప్లిమెంటేషన్ చూస్తే మనం ఎక్కడున్నామో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. 1996-97కి వచ్చేసరికి రూ.3 కోట్లు ఖర్చు పెడతామని చెప్పి లక్ష్యంలో పెట్టి 1995లో రూ.7 కోట్లు పెట్టి 1997 వచ్చేసరికి రూ.3 కోట్లు చూపించారు. రెండవవైపు మేము బాగా డెవలప్ చేస్తామని అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఈ పరిస్థితి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

అలాగే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరి వంగడాలకు సంబంధించి ఒక లక్ష్యం నిర్ణయించుకుంది. ఇక్కడ మనం గమనించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం వివిధమైన పద్ధతిలో సమీక్ష చేస్తారో తెలియడం లేదు. 3 లక్షల 22 వేల క్వింటాల్స్ వరి వంగడాలను తయారు చేసి రాష్ట్ర ప్రజానీకానికి అందిస్తామని లక్ష్యంగా నిర్ణయించుకుంటే మొత్తం సంవత్సరాంతానికి చేసిన ప్లాన్ 1 లక్షా 83 వేల క్వింటాల్స్ విత్తనాలను మాత్రమే సరఫరా చేసే పరిస్థితి లక్ష్యం సాధించినట్లు చెప్పారు. 50 శాతం కూడా దీనిలో రీచ్ కాలేని పరిస్థితి ఉంది. ఇచ్చిన విత్తనాలు సక్రమంగా ఉన్నాయా? తెల్లారి లేచి చూస్తున్నాము. అక్కడ ఎన్ని రకాల గందరగోళాలు, ఎన్ని రకాల నకిలీ విత్తనాలు రైతాంగం నాశనం కావడానికి ఉంది. ఇది ఏమాత్రం శ్రద్ధ తీసుకున్న పరిస్థితి లేదు. విచారణ చేసిన పరిస్థితి లేదు. ఈ విధంగా లోతుగా తీసి చెప్పలేము. ఈ బడ్జెటు పరిస్థితి చూస్తే వ్యవసాయం పట్ల అధికారులకు కాని, ప్రభుత్వానికి కాస్త్ ఏవిధంగా ఫీడ్ చేస్తున్నారో, ఎట్లా అంచనా వేశారో నాకు అర్థం కావడం లేదు. కాని లెక్కలు చూస్తే అందోళనకరంగా గందరగోళంగా ఉంది. ఇక్కడ లెక్కలు చెప్పారు. విత్తనాల విషయంలో 17 మందిని కేసులు పెట్టి పట్టుకున్నామన్నారు. 1450 మంది విత్తనాల ఇన్‌స్పెక్టర్స్ ఉన్నారు. 9366 శాంపుల్స్ తీసుకున్నామన్నారు. 287 నాణ్యత లేని విత్తనాలు కనుగొన్నామన్నారు. కాని 17 మంది మీద కేసులు పెట్టమన్నారు. పొంతన లేదు. ఉత్పత్తి పెంచాలని, నాణ్యత పెంచాలన్న పరిస్థితిలో 1450 మంది ఇన్‌స్పెక్టర్లను వేసి మనిషికి ఒకరినైనా పట్టుకోకుండా వారు చేస్తున్న పని ఏమిటి? రాష్ట్రంలో రైతాంగం నాశనం అవుతోంది. నకిలీ విత్తనాలు అమ్ముతూ పోతున్నారు. వారికి ఉన్న పని ఏమిటి? ఎవ్వడైనా ప్రభుత్వం కాని, అధికారులు కాని చర్చించరా అన్ని విషయం అర్థం చేసుకోవాలి. సమగ్రమైన విత్తన చట్టం తెస్తామని మంత్రిగారు వాగ్దానం చేశారు. సమగ్రమైన విత్తన చట్టం తేవడం అంటే దానిని ముట్టకుండా ఉండడమా? ఒక ప్రత్యేకమైన ప్లాన్ రూపొందించి వివేదిక పెట్టి ఈ బడ్జెటు సందర్భంగా ఈ శాసనసభలో పెట్టే పరిస్థితి ఉన్నదా? అది చేసినట్లు ఎక్కడా కనపడడం లేదు. ఈ విధంగా చేస్తే ఈ రాష్ట్రంలో బాగా ధాన్యం పెరగాలి, విత్తనాలు పెరగాలి చాలా పెద్ద మొత్తం రావాలని చెప్పే మాటలకు జరుగుతున్న ఆచరణకు లేదా చాలా స్పష్టంగా కనబడుతున్నది. వ్యవసాయ రంగంపై పూర్తి నిర్లక్ష్య వైఖరి, చిన్న చూపు ఉన్న పరిస్థితి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అలాగే ఎరువుల విషయానికి వస్తే ఎరువులకు యిచ్చే సబ్సిడీ విషయంలో ప్రభుత్వం క్రమేణా తన మద్దతు, తన సబ్సిడీ తగ్గించుకునే పరిస్థితి ఉంది. 1994-95లో

రూ.50 కోట్ల 80 లక్షలు కేటాయించారు. 1995-96లో రూ.6.70 కోట్లు కేటాయించారు. 1996-97లో రూ.1.90 కోట్లు మాత్రం సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ మనం ఒక విషయం చూస్తే అభివృద్ధి వైపు పయనిస్తున్నామా, వ్యవసాయ రంగం తిరోగమనం వైపు పోతున్నామా గమనించవలసిన అవసరం ఉంది. ప్రధానమైన ఎరువుల విషయానికి వస్తే ఎంత గందరగోళం జరుగుతున్నదో ఎంత సమస్యలలో ఉన్నామో యూరియా కంపెనీల పేరుతో మనకు కనిపిస్తున్నది. కాని ఏదయితే భూమి సారవంతం చేయడానికి ఉపయోగపడే జింక్ సల్ఫేట్, ఐరన్ సల్ఫేట్, మ్యాంగనీసు సల్ఫేట్, మెగ్నీషియం సల్ఫేట్, ఇవి ప్రధానంగా వ్యవసాయ రంగంలో రైతులకు ఉపయోగపడే భూమి సారవంతంగా చేసే ఎరువులు. ఇవి మాత్రం మార్కెట్‌లో కనబడే పరిస్థితి లేదు. ఐరన్ సల్ఫేట్ మార్కెట్‌లో ఎక్కడా దొరకని పరిస్థితి ఉంది.

(శ్రీ జి.అప్పల సూర్యనారాణగారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఎరువుల విషయంలో ఎలాంటి ప్లాన్ లేకుండా రైతాంగానికి అందించే విషయంలో సరియిన పద్ధతిలో నియంత్రణ లేకుండా ఉండే పరిస్థితి వల్ల ఇవ్వాళ రైతులు ఎక్కడ దొరికితే అక్కడ తక్కువ ధరకు తెచ్చి మొత్తం భూముల మీద పోసి సారవంతమైన భూములను దెబ్బ తీసే పరిస్థితి ఉంది. సూక్ష్మపోషక పదార్థాలు ఉండి రైతులకు అందే విధంగా చర్యలు చేపడుతున్నామని చాలా సందర్భాలలో చెప్పారు. సూక్ష్మ పోషక పదార్థాలు ఉండవలసిన ఎరువులు మార్కెట్లోకి తీసుకురాకుండా, నిష్ఠురంగా అందించకుండా అధికోత్పత్తి సమగ్ర ఎరువుల విధానం వాడుతామని చెప్పి ఎన్నో సందర్భాలలో చేబుతున్నా మాటలతో పరిమితం అయ్యి దానిని ఆచరణలో పెట్టలేని పరిస్థితులలో ఇవ్వాళ భూములన్ని చెడిపోయే పరిస్థితి వచ్చింది. ఒక పద్ధతి ప్రకారం ఎరువుల వాడకంలేని పరిస్థితి ఉంది. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. భూములన్ని క్రమేణా వ్యవసాయానికి ఉపయోగం లేని పరిస్థితిలో చౌడు భూములుగా మారే పరిస్థితి ఉంది. ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి చూస్తే 7, 8 లక్షల ఎకరాలు చౌడు భూములు ఉన్నాయి. దానికి గల కారణాలు ఈ భూములను సారవంతం చేయడానికి వ్యవసాయాధికారులు కాని ఇటు ప్రభుత్వం గాని చర్యలు తీసుకోవడం లేదు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ భూములు సారవంతం కావాలంటే వచ్చిరొట్టే, పిల్లి పెసర పంట పెంచి దానిలో వేస్తే భూమి సారవంతం అయ్యే అవకాశం ఉంది. అది చెప్పేవాడుడు లేడు. భూమి సారవంతం ఎలా అవుతుందో చెప్పే పరిస్థితి లేదు. రెడీమేడ్ ఎరువులు వేయడం, ఆ తరువాత భూములు అమ్ముకోవడం భూములన్ని పాడుచేసి పెడుతున్నారు. అభూములన్ని క్రమేణా, క్రమేణా చౌడు భూములయ్యి వేద వారి చేతులతో చేరిపోయి మొత్తం మీద ఇవ్వాళ ప్రొడక్షన్ దెబ్బ తినడానికి ప్రధానమైన కారణం కనబడుతున్న అంశం ఎప్పుడైనా ఈ ప్రభుత్వం చర్చించిందా అధికారులతో అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. దిగుబడి పెంచే విధానం ఆలోచన చేయాలి. ఒకవైపు చెబుతూ పోతున్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని అంటున్నారు. అదే విధంగా ఇవ్వాళ మొత్తం డ్రిప్ స్కీమ్స్ ప్రవేశపెట్టి హార్టికల్చర్ తెచ్చి

రకరకాల వద్దతులు తెచ్చి పెడతామని అంటున్నారు. కాబట్టి ఒక్కొక్క ఎకరానికి 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు పెట్టి డ్రిప్ స్కీమ్స్‌లో ఖర్చు పెట్టితే అది ఎవరికి ఉపయోగపడుతోంది? సారవంతమైన భూములు ఉన్న ధనికులకు భూస్వాములకు ఉపయోగపడుతున్నది. 7, 8 లక్షల ఎకరాల చౌడు భూములకు ఎకరానికి రూ.3 వేలు ఖర్చు పెట్టగలిగితే అది సారవంతం అయ్యే అవకాశం వుండి. ఈ విషయంలో డబ్బు ఖర్చు పెట్టకుండా ఒక పర్మానికే ఉపయోగపడే విధంగా పరిస్థితి కనబడుతున్నది. ఇక్కడ మనం చూస్తున్నాం. మన రాష్ట్రంలో భూములన్ని దిన దినం పాడైపోయే స్థితిలో రైతులలో నక్రమమైన వద్దతిలో ఆలోచన కలిగించకుండా, అవగాహన కలిగించకుండా ఈ విడమైన వద్దతి కొనసాగుతూ పోతోంది. బడ్జెటులో వద్దు పెడుతున్నారు. ఆమోదించుకుంటున్నారు. రొటీన్ కార్యక్రమం అవుతోంది. ప్రభుత్వానికి ప్లానింగ్ లేకుండా పోతోంది. మనం రాష్ట్రాన్ని చూస్తూ పోతున్నాము. స్వయం సంపృద్ధి చేసుకోవడానికి కావలిసిన వద్దతులు రూపొందించుకోవాలని మాట్లాడుకుంటున్నాము. కాని అమలు జరగడం లేదు. పిండి కొద్ది రొట్టె అన్నట్లు పిండి పెడితే రొట్టె వస్తుంది. ఆచరణలేకపోవడం చేత రాష్ట్రంలో దినదినానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోతున్నది. దీనిని అర్థం చేసుకోవలిసిన అవసరం ఉంది. దీని వల్ల ఒక చిన్న సమస్య వస్తుంది. వ్యవసాయ రంగంలో ఈ రాష్ట్రంలో చాలా అభివృద్ధి తీసుకురావాలన్న పట్టుదలతో ఈ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పినా ఎక్కడైతే చిన్న రైతులు సన్నకారు రైతులు మీద కేంద్రీకరణ లేకుండా ఒకే రకమైన ఏర్పాటులో చేస్తున్న పరిస్థితి ఏదయితే ఉన్నదో అది రాను రాను రాష్ట్రంలో ప్రాంతీయ సమస్యల వల్ల అసమానతలు పెరిగే పరిస్థితి ఉంది. ప్రజలలో అసమానతలు పెరుగుతాయి.

అలాగే రైతులలో కూడా ప్రాంతీయ అసమానతలు పెరిగే అందోళనకు దారి తీసే పరిస్థితి ఉంది. ఈ విషయంలో రైతాంగాన్ని సమన్వయం చేసి అందరిని సమైక్య పరిచి అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. ఒక విషయం గుర్తించవలసిన అవసరం ఉంది. దేశం మొత్తం మీద మన రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్న శ్రామిక జనం 34 నుంచి 40 శాతం పెరిగింది అంటే వ్యవసాయ కార్మికుల సంఖ్య దిన దినం పెరిగిపోతుంది. అదే సమయంలో మనం మరొక అంశాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షుల వారు గమనించాలి. ఈ రాష్ట్రంలో వ్యవసాయదారులు 32 శాతం నుంచి 27 శాతానికి పడిపోయారు. ఇక్కడ కీలకమైన అంశాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది. చిన్న సన్నకారు రైతులు కూలీలుగా మారి పోతున్నారు. కూలీల సంఖ్య పెరుగుతోంది. భూమి సాగులోకి రాకుండా పోతున్నది. పేద రైతుల చేతులలో భూమి లేనందు వల్ల పూర్తిగా వనికి రాకుండా పోతున్నది. ఆ ఎఫెక్ట్స్ తప్పనిసరిగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. దీని వల్ల చాలా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంతో పాటు ప్రజలలో తీవ్రమైన నిరశన పెరగడానికి దారి తీసే పరిస్థితిని మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు చిన్న సన్నకారు రైతుల సంఖ్య మొత్తం 51 శాతం ఉంటే వీరి చేతిలో 16 శాతం భూమి మాత్రమే ఉంది. ఈ భూమి కోసం కష్టపడి పని చేసే అహోరాత్రులు రెక్కలు ముక్కలు చేసుకునే రైతాంగం గాని వ్యవసాయ కార్మికులు కాని 70, 80 శాతం వరకు తన

రెక్కలు పెట్టుకుని భూమితో పోరాటం చేసే వీరి చేతిలో సెంటు భూమి లేకుండా భూమి మీద యాజమాన్యం హక్కు లేకుండా ఆ పద్ధతి లేని పరిస్థితిలో, కష్టపడి పని చేసే వారి చేతిలో భూమి లేదు, కష్టపడని వారి చేతిలో భూమి ఉండడం వల్ల ఈ తేడా ప్రభుత్వం గుర్తించక పోవడం వల్ల చచ్చినా డెవలప్ కాని పరిస్థితి ఉంది. 10 సంవత్సరాలయినా వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి సాధ్యంకాని పరిస్థితి ఉంది.

ఈ కూలి సమస్యలే కాక రాష్ట్రంలో సస్య విప్లవం పేరుతో కృష్ణా గోదావరి వంటి డెల్టా ప్రాంతంలో మరొక రకమైన పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో సస్య విప్లవం వచ్చింది. పంటలు అధికోత్పత్తి వచ్చేసిందని చాలా గొప్పగా డెవలప్ అవుతుం దని చెప్పుకునే పరిస్థితి ఉంది. కాని అక్కడ జరుగుతున్నది 5, 6 ఎకరాలు ఉన్న రైతులు కూడా వ్యవసాయం వదలి పెట్టి భూములను కౌలుకు ఇచ్చి వారు మాత్రం వ్యాపారం పనులు, కంట్రాక్ట్ పనుల వైపు దృష్టి మరులుస్తున్నారు. ఎప్పుడైతే భూములు కౌలుకు ఇచ్చారో వేదవారి చేతులలో పడి, డబ్బులేక, డబ్బు ఇచ్చేవారు లేక పెట్టుబడి సరిగా పెట్టకుండా తన శ్రమ మాత్రం భూమి మీద ఉపయోగించడం వల్ల ఉత్పత్తిని పెంచలేకపోతున్నాము. అశించిన పంట సస్య విప్లవం ప్రాంతంలో రావడం లేదు. ఈ విషయం మీరెప్పుడైనా చర్చించారా? చాలా తగ్గిపోతుంది. అందరు గమనించవలసిన అవసరం ఉంది. కౌలు రేటు విపరీతంగా పెంచారు. పండిన దానిలో తాను బ్రతకలేని పరిస్థితిలో వేదవాడున్నాడు.

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి కం.

5.30 సా. వచ్చిన దానిలో ఎక్కువ మొత్తం కౌలుకు తీసుకున్న రైతుకు ఎగబెడు తున్నాడు. దానికి కావలసిన పద్ధతి లేకుండా పోతున్నది. అందువల్ల వేద వాడు దెబ్బ తింటున్నాడు. ఉత్పత్తి పెరగడం లేదు. రైతులు మాత్రం వ్యాపారం వైపు పోతున్నారు. సస్య విప్లవం అని చెప్పిన చోట్ల ఉత్పత్తి తగినంత లేకపోవడానికి గల కారణాలు ఎప్పుడైనా చర్చించుకున్నామా? చర్చించలేని పరిస్థితి ఉంది ఈ విషయాలు అర్థం చేసుకోవాలి. అందుకోసం ఇటువంటి విషయాలను వాస్తవాలను గుర్తుంచకోండి. భూమిని నమ్ముకుని తాను బ్రతుకుతూ అందరికీ తిండి పెడుతున్న 70 శాతం ఉన్న చిన్న, సన్నకారు పేద రైతుల యొక్క శ్రమను గుర్తుంచుకోండి. వారికి కావలసిన రక్షణ కల్పించలేకపోతున్నాము, ఈ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతున్న కారణమైన విషయాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది సాధ్యం కాదా?

చాలా సందర్భాలలో అనేక రైతు సంఘాలు ప్రభుత్వానికి అనేక సూచనలు చేశాయి. అభివృద్ధి కావాలంటే వేదవాడికి రక్షణ కల్పించాలి. వనరులు చూపించాలి. పరపతి కల్పించాలి. గవర్నమెంటు బ్యాంకులు, సహకార సంఘాలు ఉన్నాయి. సన్న కారు, చిన్నకారు రైతులకు 75 శాతం రూణాలు గ్యారంటీ ఇస్తే వారికి కొంత తృప్తి వస్తుంది ఎక్కువ పని చేస్తారు. ఈ పని చేయడం లేదు. బ్యాంకులున్నా

అప్పు ఇచ్చేవారు దొరకరు. తాను మాత్రం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడా. ఎట్లా వస్తుంది? ఈ విషయం తీవ్రంగా ఆలోచించాలి. అలాగే ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలి.

చైర్మన్: కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- 10 నిముషాలు కావాలి. నేను ఇందాకే మొదలు పెట్టాను. నేను సూచనలు చేస్తున్నాను. అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. వాస్తవంగా వ్యవసాయం అభివృద్ధి చేయాలంటే ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయాలంటే మనం ఇతర రాష్ట్రాలలోని అనుభవాలను చూసుకోవలసిన అవసరం ఉంది. ఒక చిన్న విషయం గుర్తించండి. పశ్చిమ బెంగాల్ గురించి మీరు చెబుతున్నారు. 10 సంవత్సరాల క్రితం పశ్చిమ బెంగాల్‌లో ఆహార ధాన్యాలు పండించుకోలేక ఇతర రాష్ట్రాల మీద అదార పడేది. కాని ఈ రోజు అక్కడ 1 కోటి 35 నుంచి 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో నిలకడగా నికరంగా తన స్థాయిని పెంచుకున్న పరిస్థితి వెస్ట్ బెంగాల్ చూస్తున్నాము. మన దగ్గరకు వచ్చేసరికి 129 నుంచి 119 టన్నులకు వచ్చాము. నిలకడ లేదు. ఒకసారి 113 లక్షల టన్నులు, ఒకసారి 115 లక్షల టన్నులు, ఒకసారి 119 లక్షల టన్నులు, ఒకసారి 110 లక్షల టన్నులు ఇలా స్థిరత్వం లేని పద్ధతిలో చూస్తూ పోతున్నాము.

వ్యవసాయ రంగంలో ఎప్పుడైనా సమీక్షించారా? దీనిని గురించి ఒకసారి చూడండి. ఇక్కడు దానికి కారణాలున్నాయి. కరువుల సమస్య కాదు. మనం తీసుకునే విధానం వేరు. ఆచరణ వేరు. ప్లాన్ ప్రకారం ఆచరణ ఉండదు. ఈ మూలసూత్రం గమనించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దానిలో కీలకమైన విధానం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అలాగే ఆ రాష్ట్రంలో ఎందుకు ప్రొడక్షన్ వచ్చిందన్న విషయం మీద అనేకమంది పరిశోధకులు పరిశోధన చేశారు. రెండు విషయాలు తెలియజెప్పారు. మీరు పరిగణనలోకి తీసుకోండి. అక్కడ భూసంస్కరణలు అమలు జరిపి ఇరిగేషన్ సౌకర్యం కల్పించడం ఒకటి. రెండవది ప్రజలను ఉత్పత్తిలో భాగస్వాములను చేశారు. ఈ రెండు పనులు ప్రభుత్వం చేపట్టింది కాబట్టే ఇవ్వాళ ఆ రాష్ట్రంలో నిలకడ, స్థిరత్వం తెచ్చుకుంది. ఈ రెండు పనులు మన ప్రభుత్వం చేయడం లేదు. అందుచేత మనకు స్థిరత్వం లేని సమస్య ఉంది.

ఇక్కడ భూస్వాముల విషయం చెప్పాలి. భూసంస్కరణల విషయంలో నిన్నా, మొన్నా 10 సార్లు కొట్టుకున్నాము. మన ప్రభుత్వంలో భూసంస్కరణలు చేసే పరిస్థితి కనపడడం లేదు. పేదవాడికి రక్షణ లేదు. కౌలుదారుకు రక్షణ లేదు. ప్రభుత్వం భూములు పంచే స్థితిలో లేదు. కాని అక్కడ కౌలుదారుకు రక్షణ ఇచ్చారు. భూములను పంచారు. ఎవరయినా పొరపాటున భూస్వాములు కోర్టుకి పోతే కోర్టులో కేసులున్నా పేదవాడి చేతిలో భూమి ఉంచారు. ఇక్కడ మాదిరిగా

భూస్వాముల చేతుల్లో భూమి దాఖలు చేయలేదు. కష్టపడే వీరి చేతిలో భూమి నీటివనరులు వీర్పడుతున్నాయి. మరింత కష్టపడి అహోరోత్పత్తులకు కృషి చేస్తూ తాను బాగుపడడమే కాకుండా రాష్ట్రానికి ఉత్పత్తి పెంచుతూ వస్తున్నాడు. అవని వెస్ట్‌బెంగాల్ చేసింది. మనం ఆ పని చేయడం లేదు. కాబట్టి తేడాలు వస్తున్న విషయం గుర్తుంచుకొవలసిన అవసరం ఉంది. మనం అనేక సందర్భాలలో అనేక విషయాలు చర్చించుకున్నాము. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని ఎంతో కాలం చెప్పి నమ్మించలేము. రాష్ట్ర ప్రజలు భూదాహంతో ఉన్నారు. కష్టపడడానికి సిద్ధంగా ఉన్నారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. భూమి కావాలని ఆరాటపడుతున్నారు. వాళ్లు పోరాటం చేస్తున్నారు. మనం మాత్రం వాళ్ల గురించి ఆలోచించడం లేదు. ఇటువంటి లెక్కలు పుస్తకాలలో చేయడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి సమస్య పరిష్కారం కాదు. కనీసం 4, 5 సమస్యలు వ్యవసాయ రంగానికి సంబంధించి గమనించాలి. వ్యవసాయానికి పస్తే పంటల భీమా పథకం వేరు మీద రైతాంగాన్ని ఎట్లా దెబ్బ తీస్తున్నారో అర్థం చేసుకోవాలి. రైతాంగానికి లోన్స్ ఇచ్చేటప్పుడు ప్రతి బ్యాంక్‌లో డబ్బు కట్ చేసుకుంటూ పోతున్నారు. కాని మండల్ యూనిట్‌గా వేరు పెట్టి రైతాంగానికి డబ్బు రాకుండా చేస్తున్నారు. గ్రామ యూనిట్‌గా కావాలని గత అసెంబ్లీలో చెప్పాము. ఇప్పటికే చెబుతున్నాము ఒక తీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి పంపించండి, గ్రామాన్ని యూనిట్‌గా చేసే పరిస్థితిలో ఉంటే రైతులు బాగుపడే అవకాశం ఉంటుంది. గ్రామం బాగుపడుతుంది. దీనిలోకి తీసుకురావాలి. ప్రణాళికలు చాలా చెప్పారు. కాని ఆచరణ లేని వద్దతి ఉంది. గత సంవత్సరం వరదలు, తుఫానులు వచ్చినప్పుడు పెద్ద మొత్తంలో నష్టపడితే రాష్ట్ర వాటాగా ఇవ్వవలసిన ప్రీమియం ఈరోజు వరకు ఇవ్వనందున పంటల భీమా సైనలు రైతులకు అందని విషయం మీరు గుర్తుంచుకుంటారా? రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించలేదు. రైతులకు ప్రీమియం అందలేని పరిస్థితి కనపడుతోంది. మీరు ఎ.ఎ.ఓలను పెట్టారు. వారు రైతులకు వ్యవసాయ విషయాలను చెప్పలేని పరిస్థితి ఉంది. మండలానికి ఉంటారు. వారికి వచ్చే సమస్యలు, వచ్చే రిజిస్టర్స్ డి.ఎ లు మెయిన్ టెయిన్ చేసుకోవడానికి టైం సరిపోదు. గ్రామాలకు వెళ్లేది ఎప్పుడు? రైతుకు చెప్పేది ఎప్పుడు? దానికి ఉన్న ప్లాన్ ఏమిటి? అర్థం కాదు. నకిలీ విత్తనాలు అమ్మితే, ఎరువుల్ని ఎక్కువ ధరకు అమ్మితే వారిని పని చేసి కేసులు పెట్టమన్నారు. కేసుల విషయానికి వస్తే చాలా లెక్కలు దీనిలో ఉన్నాయి. కాని విషయం ఏమంటే వారికి ఉన్న అధికారాలు పూరి నామ మాత్రమే. ఒక్కొక్క వ్యక్తి 10, 20 లక్షల వేల దొంగ నరుకులు అమ్ముకుంటే అరెస్టు చేస్తే వెయ్యి, రెండు వేలు కడుతున్నారు. బయటకు వస్తున్నారు, బ్రాండ్ మార్చి అమ్ముతూ పోతున్నారు. దీనిని గురించి ప్రభుత్వం ఏమి చర్చించింది? గత అసెంబ్లీలో కూడా దీని గురించి చర్చ వచ్చింది. విధానం గురించి, నియంత్రణ గురించి చర్చించారా? ధరల నియంత్రణలో, నకిలీ మందుల నియంత్రణలో, పురుగుమందుల విషయంలో ఎటువంటి అధికారాలు లేకుండా రొటీన్‌గా సాగిపోతున్నది. ప్రభుత్వంలో మనం మాట్లాడుతున్నాము కాని విధానాలలో మార్పు వచ్చే పరిస్థితి లేదు. మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం గూర్చి చేసిన సూచనలు ప్రభుత్వ దృష్టికి

తీసుకు వచ్చిన వాటిని అమలు చేయండి. భూమిని సాగులోకి తీసుకరండి. అంటే భూసంస్కరణలు అమలు చేయండి. కష్టపడే వానికే పూర్తి స్వేచ్ఛా, పట్టా హక్కులు ఇవ్వండి. కౌలుదారుకు రక్షణ కల్పించండి. సన్న, చిన్నకారు రైతులకు బ్యాంకులో 75 శాతం రుణాలు అందించడానికి చట్టబద్ధంగా ఏర్పాటు చేయండి. వరపతి కల్పించే అలోచన చేయాలి. (5.40 సా.) అలాగే ఇప్పడున్న పద్ధతిలో పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం ప్రయత్నం చేస్తూనే తాత్కాలికంగా నీటి వనరులు కల్పించడానికి కావలసిన పద్ధతిలో వాళ్లను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. భూసార పరీక్షా కేంద్రాలు, నీటి యాజమాన్య పద్ధతిలో ట్రయినింగ్ క్లాసులు ఇలాంటివి పెద్ద, పెద్ద ఎత్తున చేయడంతో బాటు ఆధునాతనంగా వస్తున్న టెక్నికాలిటీని ఆఫీసర్ల వరకే పరిమితం గాకుండ సామాన్య రైతుల వరకు తీసుకవె ళ్లగలిగినప్పడే కొంతవరకు రైతాంగానికి ఉపయోగ పడే పరిస్థితి వుంటుంది తప్ప. మరో రకమైన పరిస్థితి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సహకార సంఘాల విషయానికి వస్తే రాష్ట్రంలో సహకార సంఘాలని పేరు పెట్టుకున్నారు కానీ, నా దృష్టిలో అది స్వాహాకార సంఘాలుగా మారిపోతున్నాయనెది, మెజారిటీ జిల్లాల్లోని ప్రజల అభిప్రాయం కూడా ఆ విధంగానే వున్నది. రూ.100 కోట్ల అవినీతి జరుగుతూ వుంటే ఇప్పటివరకు కూడా తేల్చుకోలేని పరిస్థితి వున్న దంటే ఇది ఏమి చట్టం? ఎవరికి ఉపయోగపడుతుంది. ఎక్కువ బోగస్ సభ్యత్వం. ఒక వెయిడ్ సెక్రెటరీని తీసి వేసే అధికారం అధ్యక్షునికి లేదు. వెయిడ్ సెక్రెటరీ డబ్బులు తిన్నా మందలించే శక్తి డి.సి.సి.బి. జనరల్ మేనేజర్‌కు లేదు. మరి ఏమి చట్టాలో అర్థం గాకుండా వున్నది. రైతుల సొమ్మును కాజేస్తూ పోతూ వుంటే, రైతుల సొమ్మును దిగమింగుతూ పోతూ వుంటే, సొసైటీలను డేలా పడేస్తూ మొత్తం రాష్ట్రాన్ని నాశనం చేస్తూ పోతూ వుంటే మరి ఇలాంటి సహకార సంఘాల గురించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ఒక మోడల్ యాక్ట్‌ను తయారు చేశామని పోయినసారి చెప్పారు. ఏది మోడల్ యాక్ట్? ఎక్కడా బాగుపడే పరిస్థితి కన బడడం లేదు. అందుకోసం ఈ సహకార సంఘాలు అనేవి ఎంత వరకు తయారు అయ్యాయంటే అప్పులు ఇస్తామనే పద్ధతిలో బయలుదేరి, పంటలు కోతకు వచ్చే సందర్భంలో అప్పులు ఇస్తారు. సీజన్‌లో అప్పులు ఇవ్వరు. అందుచేత సహకార సంఘాల విశ్వాసం లేకపోవడానికి కారణం అదే. తీరా టైమ్‌కు వాళ్లు ఇవ్వనందున రైతు వేరే చోట మిత్తికి తీసుకుని వచ్చి పంటలు వేసుకొని పండిస్తున్నాడు. ఆ మిత్తికి ఇచ్చిన అతను పంట ఇంటికి వస్తూనే రైతులు సరిగ్గా, సక్రమంగా కడు తున్నాడు. ఈ విధంగా సహకార సంఘాలు రైతును నాశనం చేస్తున్నాయి. నా నియోజక వర్గంలోనే రైతులను కాపాడుతామని చెప్పి వనపర్తి లింగాల ఘనపురం లోని గ్రామాల్లో ఒక్కొక్క ఎకరానికి రూ.2,500 లు ఇస్తున్నామని చెప్పి యూకలిప్టస్ మొక్కలు నాటి పోయారు. అరు నెలలకే చెట్లు చచ్చి పోయాయి. ఆయిదు సంవత్సరాలు గడిచి పోయింది. ఆ డబ్బులు మొత్తం వాళ్లే తిన్నారు. ఇప్పడు మాత్రం రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తాము అంటున్నారు. లేకపోతే జప్తు చేస్తామని అంటున్నారు. నేను అందరికీ పిటీషన్లు ఇచ్చాను కానీ ఆదుకొనే నాధుడే

లేదు. విచారించే దిక్కే లేదు. ఎక్కడి సహకార సంఘాలు? సహకార సంఘాల పేరు చెబుతూనే రైతాంగానికి గుబులు పుట్టే పరిస్థితి వున్నది. వాటిని నరిచేయకుండా రైతాంగానికి అవనమ్మకం కలిగిస్తున్న పద్ధతి చాలా తప్పు. ఒక వైపు ఈ విధంగా తప్పు చేస్తున్నారు, రెండవ వైపు ఇవాళ గ్రామాల సహకార సంఘాలని చెప్పి 4,200 సంఘాలను ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయలు వాళ్ల దగ్గర నుంచి వసూలు చేసి బ్యాంకులలో 6 సంవత్సరాల నుంచి డిపాజిట్ చేస్తున్నారు. ఎందుకు వాళ్లకు అప్పులు ఇవ్వడం లేదు? వాళ్ల డబ్బులను వాటా ధనంగా వాడుకొన్న తరువాత ఎందుకు డబ్బులు యివ్వడం లేదనేది అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. సహకార సంస్థల వ్యవస్థ పూర్తిగా విఫలం అయిపోయింది. దానిని ఖచ్చితంగా మార్పు చేయాలి. అవినీతి మీద ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టి వాటిని నక్రమంగా చేయవలసిన అవసరం వున్నది. అందుకే సహకార సంఘాలు రైతులకు ఉపయోగపడే పద్ధతి ఏదయితే వున్నదో ఆ విధంగా ఆదుకోవలసిన అవసరం వున్నది.

ఇక డైరీ డెవలప్‌మెంట్ విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ అని ఒకటి ఏర్పాటు చేసారు. రైతుల, కొనుగోలుదారుల, అమ్మకం దారుల మధ్యన సమన్వయం చేయడానికి ఏర్పడిన ఈ సంస్థ రైతులకు ఇచ్చేప్పుడు ఏమో లీటరుకు రూ.6 ల నుంచి రూ.8 లకు మించి ఇవ్వడం లేదు. అదే అమ్మేటప్పుడు రూ.11 లకు అమ్ముతున్నారు. ఇవాళ అందరం కూడా హైద్రాబాదులో కొంటున్నాము. ఇంత డబ్బు వున్న కార్పొరేషన్‌లో నష్టాలు వస్తున్నాయని చెబుతున్నారు. మరి ఎలా నష్టాలు వస్తున్నాయో నాకు అర్థం కావడం లేదు. రూ.80 కోట్లు నష్టం వచ్చిందని ప్రకటించారు. ఎందుకు నష్టాలు వస్తున్నాయి? మరి ప్రయివేట్ వాళ్లు రైతులకు ఇంతకంటే ఎక్కువ డబ్బులు పెడుతూ పోతున్నారు. అమ్మేవాళ్లకు అంతకంటే తక్కువకు అమ్ముతున్నారు. అయినా వాళ్లకు లాభాలు వస్తున్నాయట. దీనిని బట్టి మరి మనం ఏమి అర్థం చేసుకోవాలి? అనలు ఈ సహకార సంఘాలను దివాళా తీయించి, తప్పులు చూపించి, ప్రయివేట్ వాళ్లకు అమ్ముకోవడానికి కుమ్మక్కవుతున్న విధానం తప్ప మరొకటి కాదు. సంఘ నిర్వాహకులు సంఘాన్ని, రైతాంగాన్ని నాశనం చేయడం నరైన పద్ధతి కాదు. గత సంవత్సరం గుంటూరు జిల్లాలో సంగం డైరీలో రూ.3 కోట్లు ప్రాఫిట్ రావడంతో రైతులకు డివిడెండ్ కూడా ఇచ్చారు. మరి మిగతా చోట్ల ఎందుకు ఇలా నిర్వహించలేకపోతున్నారు. ఇంత అవినీతి జరుగుతూ పోతూ వుంటే వాళ్లను ఎందుకు పట్టుకొని దండించలేకపోతున్నారు?

ఛైర్మన్:- రాజిరెడ్డిగారు, కంక్లూడ్ చేయండి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చి 20 నిమిషములు కాలేదు. చెప్పకోడానికి మాకు అవకాశం యివ్వకపోతే ఎలా? అందరికి గంట, గంట సమయం ఇచ్చారు. నాకు 40 నిమిషాలు యివ్వండి. తమరు ఇలా తొందరచేస్తే నేను చెప్పవలసిన అంశాలు చెప్పలేకపోతాను. కాబట్టి దయచేసి వివరంగా చెప్పకోడానికి అవకాశం యివ్వండి. మాకు వేరే సందర్భంగా అవకాశం యివ్వరు. డిమాండ్స్ మీద చెప్పమంటున్నారు. మరల ఇప్పుడు వద్దంటున్నారు. ఇది ఎక్కడి విచిత్రం అధ్యక్షా.

ఛైర్మన్:- దయచేసి త్వరగా కానియ్యండి.

శ్రీ పి.హెచ్. రాజిరెడ్డి:- రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వ రంగంలో వున్న గుజరాత్ పాల డైరీ గురించి దేశ వ్యాప్తంగా గొప్పలు చెప్పుకొంటున్నాము, ఎందుకంటే అక్కడ సక్రమమైన నిర్వహణ వున్నది కాబట్టి. కాని మన డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రయివేట్ వాళ్లతో కుమ్మక్కైపోయి ఇలా చేస్తున్నది. అధికారుల నిర్వహణ లోపాల వలన, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వలన, తీవ్రమైన లోపాలు జరగడం వలన ఆ భారాన్ని రైతుల మీద చేయడమో, లేదా వ్యవస్థనే తప్పు చేసి ప్రభుత్వం దులుపుకోడానికి చేసే విధానం తప్ప మరొకటి కాదు. దయచేసి దీనిని కూడండి. అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకోండి.

రెండవది ప్రధానమైన మార్కెట్ సమస్య వున్నది. ఈ మార్కెట్ సమస్య విషయంలో చూసినట్లయితే ఒక ప్రధానమైన అంశం వున్నది. రైతు ఆరుగాలం కష్టపడి కరెంట్ కోతలోను, ఎరువుల ధరలోను, పెట్రోలు మాని పండించిన పంటను పారపాటున దానిని మార్కెట్‌కు తీసుకువస్తే ఇక వాళ్ల దోపిడీ చెప్పతరం కాదు. మొదట్లోనే షావుకార్లు, మధ్య దళారీలు రింగ్ అయిపోయి ధరలు పూర్తిగా తగ్గించివేస్తున్నారు. ఇవాళ వాళ్ళకు ఇచ్చే కమీషన్ రేటు రూ.2 లు నా ప్రభుత్వం నిర్వహిస్తే, వాళ్లు మాత్రం రూ.5 లు, రూ.10లు కట్ చేస్తున్నారు. హమాలీలు విత్తులు తీసుకొంటున్నారు, కాంటా వేసే వాళ్లు తప్పుడు తూకం వేస్తూ వున్నారు. ఆఖరుకు పండించిన సరకులలో కూడా బస్తాలు మాయం అయిపోయే పరిస్థితి వస్తూ వుంటే నెత్తి మీద చేతులు పెట్టుకోవలసి వస్తుంది. నేను చాలా ఉదాహరణలు చూపిస్తాను. వరంగల్‌లోను, జనగాంలోను దరఖాస్తు ఇచ్చి విచారణ చేయించాను. తుదకు హైద్రాబాద్‌లోని గడ్డి అన్నారం, మహబూబ్ మాన్షన్ మార్కెట్లకు పారబాటున ఒక రైతు సరకు తెస్తే లాభం వడవలసింది పోయి పూర్తి నష్టపడే పరిస్థితి వస్తున్నది. మార్కెట్ వ్యవస్థను సరిచేయడానికి చట్ట బద్ధమైన కార్యక్రమాలు తీసుకొంటారా? ఇలాంటి విషయాలలో రైతుకు అవగాహన లేదు. జీరో వ్యాపారం జరుగుతూ వున్నది. ఇప్పుడు పల్లీకాయల సీజను కాబట్టి కాయలు బాగా వస్తున్నవి. 60 శాతం జీరో వ్యాపారం జరుగుతూ వున్నది. రూ.4 లు ఇంటరెస్ట్ కట్టాలి. ఒక బస్తాకు ఒక అధికారికి రూపాయి ఇస్తే, గుమస్తాకు ఒక రూపాయి, హమాలీకి ఒక రూపాయి. వేలం పాట వాడికి ఒక రూపాయి తీసుకొంటున్నారు. మొత్తం 100 బస్తాలు వస్తే 40 బస్తాలు లెక్క చూపుతున్నారు, 60 బస్తాలు నాశనం చేసి పారేస్తున్నారు. దీని వలన రాష్ట్ర ఆదాయం తగ్గిపోతున్నది. ఇన్‌కంట్యాక్స్, సేల్స్ ట్యాక్స్, ఇలా అన్ని రకాల ఫీజులు మీద వడే పరిస్థితి వున్నది కాబట్టి వ్యాపారస్థులు అధికారులతో కుమ్మక్కైపోయి 50 శాతం, లేక 60 శాతం జీరో జరుగుతూ వుంటే తెలిసి కూడా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నది? మార్కెట్ ఆదాయం ఎందుకు పెంచలేకపోతున్నది? ఇంత వంట వండించిన రైతును దోపిడీ చేస్తున్నారు. రూ.2 ల కమీషన్‌కు రూ.5 లు తీసుకొంటున్నారు. వాళ్ల లైసెన్స్‌లు ఎందుకు కాన్సల్ చేయడం లేదు? ఎక్కువ తూకం జోకుతున్నారు. అందుకని నేను ఒక సూచన

చేస్తున్నాను. దీనిపి గుర్తించాలి. మార్కెట్ చుట్టూ దొండరి వెట్టిన తరువాత ఎంక్రొచ్మెంట్లోనే ఒక వేయింగ్ మిషన్ వెట్టాలి. అలాగే ఎలక్ట్రానిక్ యంత్రాన్ని వెట్టి డైరెక్ట్గా అక్కడ నుంచే బిల్లులు వచ్చే పరిస్థితి చూడండి. ఆ తూకం లెక్కకట్టే ముందే ఎంక్రొచ్మెంట్లోని లెక్క కట్టి మార్కెట్ ఆఫీసర్కు వెళ్లే పద్ధతి చూడండి. దీని ఎలసి ఆదాయం వెరుగుతుంది. ఈ సమస్యలు మార్కెట్లో తలెత్తుతున్న కారణం చేత కోట్లాదికోట్ల రూపాయలు నాశనం అయ్యే పరిస్థితి వున్నది. అందుచేత ఈ సందర్భంగా ప్రభుత్వం మార్కెట్ వ్యవస్థ గురించి చాలా తీవ్రంగా ఆలోచించి సరిచే యవలసిన అవసరం వున్నది. ఇక్కడ నేను చాలా బాధతో ఫీలవుతున్న అంశం ఒకటి వున్నది. మార్కెట్ అభివృద్ధి నిధులు రైతుల కోసం ఉపయోగిస్తామంటున్నారు. వాళ్లకు నచ్చిన చోట్ల అవసరం లేకున్నా విపరీతమైన బిల్డింగులు కట్టిస్తున్నారు. అందులో షావుకార్లను తీసుకొని వచ్చి, లైసెన్స్లు లేని వాళ్లను తీసుకొనివచ్చి వాళ్లకు ఇష్టం వున్న వర్డతులలో కట్టిస్తున్నారు. లింక్ రోడ్ల విషయంలో 20 శాతం నిధులు కేటాయించినా ఒక్క పైసా రిలీజ్ చేయడం లేదు. దీని విషయంలో రైతాంగాన్ని ఎలా ఆదుకొంటారు? మహబూబ్ నెవన్ మార్కెట్లో మొత్తం రైతులు ఇచ్చిన డబ్బుతోటి రూములు కట్టారు. లైసన్స్లు లేని వాళ్లకు, మార్కెట్తో సంబంధం లేని వ్యాపారస్థులకు రూములు కేటాయించడంలో ఎంతో మందికి నష్టం జరుగుతున్నది. రైతాంగానికి ఉపయోగవడే పరిస్థితి లేదు. అందుకని రైతులకు ఉపయోగవడే వర్డతులలో డబ్బులు ఖర్చు వెట్టవలసిన అవసరం వున్నది. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ వెడతామని మంత్రిగారు గతంలో చెప్పారు. డిమాండ్లో కూడా వున్నది. ఇంకా ఎక్కడా మొదలు కాలేదు. దానిని గమనించ వలసిన అవసరం వున్నది. దానికంటే ముందు ఎంక్రొచ్మెంట్లోనే వేయింగ్ మిషన్ వెట్టడానికి ప్రయత్నం చేస్తే కొంత వరకు రైతులు బ్రతికి బయటవడతారు. దొంగతనం తగ్గుతుంది. హామాలీలు, గుమాస్తాలు అక్కడ నిర్ణయించిన రేటు ఒకటి అయితే ఇక్కడ మూడు వంతులు రైతులను బెది రించి వసూలు చేస్తున్నారు. కిలో, రెండు కిలోలు విలువైన వస్తువులు కూడా ఫ్రీగా తీసుకొంటున్నారు. ఒక కిలో రెండు కిలోల వస్తువులు ఊరికే తీసుకుంటున్నారు. రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సహకార అధికారికిగాని, ప్రభుత్వానికి గాని వుండాలి. అందుకోసం మార్కెటింగు వ్యవస్థనూ సహకార సంఘాలు బాగు చేయ వలసిన అవసరం వున్నది. రాష్ట్రంలో గొర్రెల కావరులు సుమారు కోటి మంది అధారవడి వున్నారు. ఆ వృత్తిమీద, 20 లక్షల కుటుంబాల వారు వున్నారు. వారి బ్రతుకులు ఏమి కావాలి? ఈ రోజు వారికి సెంటు భూమి లేదు. బ్యాంకులు గ్రామల్లో అప్పులు యిచ్చే పరిస్థితి లేదు. సహకార సంఘాలు కూడా యివ్వడం లేదు. అందరికీ తిండిపెట్టేవాడు వాడు మాత్రం చావాలంటే ఎలా? యిదే అసెంబ్లీలో సమాధానం యిచ్చారు - రాష్ట్రంలో గొర్రె కావరులకు ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేస్తున్నామని, దానికి 50 కోట్లు కేటాయిస్తున్నామని, సహకార సంఘాలన్నింటిని కాపాడతామని చెప్పారు. ఎంతోమంది వృత్తిదారులు ఉన్నారు. వారికి, గొర్రెలను పెంచే వారికి ఉన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రైతులకు హామీలు యిచ్చారు. బడ్జెట్లో గొర్రెల పెంవకానికి సంబంధించి ఏమీ చెప్పలేదు ఏమిటి అసలు అసెం బ్లీలో మాట్లాడింది అసెంబ్లీలో అమలు చేయకుండా రైతాంగాన్ని ఎలా కాపాడతారు?

మీరు చూడండి? ముందుయిచ్చే సమస్యలేదు. మేము అక్కడ అధికారిని అడిగితే బడ్జెడ్ లేదు మేము ఎక్కడు నుంచి మందులు తేవాలి? అంటారు నాస్తవమే వారు డబ్బులు ఎక్కడ కేటాయిస్తారు? పశువుల విషయానికి వస్తే వివిధమైన రోగాలువస్తున్నాయి. 10-20 ఊర్లకు ఒక పశువుల దవఖాన లేదు. డాక్టర్లు లేరు, కాంపౌండర్లు వెళ్లరు. ఒకసారి వ్యాధి వస్తే, పశువులు పెంటనే చనిపోయే పరిస్థితి వున్నది. వాటిని ఎలా కాపాడుకోవాలి? పశువులను కాపాడుకుంటేనే వ్యవసాయం అభివృద్ధి అవుతుందని గుర్తించాలి. సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన అంశం - దీనికి సంబంధించి వేద ప్రజానీకం గ్రామ ప్రాంతాలలో వున్నటివంటివారు ఎవరు అయితే దారిద్ర్య రేఖ దిగువన వున్నరో వారికి కోటి 50 లక్షలు కుటుంబాలకు ఇది ఉపయోగపడే అంశం. దింట్లో బోగస్ కార్డులను తీసివేయాలి. లేనివారికి ఇవ్వండి? ప్రజా పంపిణీవ్యవస్థ, ప్రజలకు చేరడానికి పద్ధతులను చేయండి. ప్రజాపంపిణీ వ్యవస్థ లో ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అంశం ఒకటి వుంది. బెంగాల్ ఇతర రాష్ట్రాలలో చాలా చోట్ల వేద ప్రజానికానికి అందించడానికి 14 వస్తువులు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. యిక్కడ కూడా మీరు ప్రవేశపెట్టి, పెరుగుతున్న ధరలతో ప్రజలు యిబ్బంది పడేబదులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కనీసం ఉప్పులు, పప్పులు యిటువంటివి అందచేస్తే బాగుంటుంది. చింతపండులాంటి నిత్యావసర సరుకులు అందిస్తే చాలా ఉపయోగకరంగా వుటుంది. అడవులకు సంబంధించిన విషయాన్ని చెప్పిముగిస్తాను. చాలా బాగా డిఫారెస్టు ఉన్నచోట ప్రభుత్వ పాలసీని నిర్ణయించాలి. డిఫారెస్టు అడవుల్లో రైతులకు పట్టాలుయివ్వాలి. చాలా కాలంగా వేదలు కోరుచున్నారు. పశ్చిమ బెంగాల్ ఇతర రాష్ట్రాల వలె వనసంరక్షణ చేసి ముందు రావాలనే మంచి వాతావరణం వుంది. కాని, రైతులకు ఉపయోగపడేటట్లు చెట్లు పెంచడానికి చెట్టు పట్టాలు యిస్తే బాగుంటుంది, వనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. రెవిన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం కొబట్టి సర్వే చేసి సెటిల్‌మెంటు చేసి, వందలాది రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరించే ఆలోచన చేయాలి సర్వేను పూర్తి చేసి ఆ విధంగా రైతులను కాపాడుతారా? మేము చెప్పిన విషయాలలో సన్నకారు, చిన్నకారు రైతులకు సహాయం చేసి మన ఆహార ధాన్యాలను పెంచడానికి దోహదం చేస్తారని ఆశిస్తూ యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.వెంకటరెడ్డి:- అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ధాన్యాగారము, అన్నపూర్ణయని వేరుగాంచింది. అలాగే, కష్టపడి పండించే రైతు దేశానికి వెన్నెముక అని అన్నారు. రైతులు ముందుకు పోవాలంటే, అన్ని సహాయసహకారాలు అందించవలసిన బాధ్యత వున్నది. అలాగే, వ్యవసాయదారుడు తాము పండించిన పంటను రక్షించాలి. వ్యవసాయదారుడు తాము పంటను పండించడానికి అనువైన భూమిని సెలెక్టు చేసుకున్నప్పుడే దానికి సరైన ఎరువులు, విత్తనాలు, యివ్వవలసిన బాధ్యత వ్యవసాయశాఖ మీద వుంది. కాని, అక్కడక్కడ అనేకులు కల్తీ విత్తనాలను, కల్తీ ఎరువులను రైతులకు అమ్ముతున్నారు. వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే పరిస్థితుల్లో విత్తనాలను వేస్తున్నారు. ఆ సమయంలో వ్యవసాయ శాఖవారు, వి.వో.లు.,

ఇతర సిబ్బంది కావలసిన సలహాలు, సంప్రదింపులు యిచ్చి, పబ్లిసిటీ యిచ్చి రైతులను అభివృద్ధి చేయాలి. వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడానికి, అన్నిరకాలా కృషిచేయడానికి వారికి అనువైన సలహాలు యివ్వవలసిందిగా తమద్వారా తెలియజేస్తున్నాను. 80 శాతం రైతులు వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. వర్షాధారం లేని వెనుకబడిన ప్రాంతాలలో ట్యూబ్ వెల్స్, ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ లాంటివి వ్యవసాయ రంగంలో వీర్పాటు చేయాలి. కరువుప్రాంతాలలో వర్షం తక్కువగా వుండడం వల్ల ఆ ఊరిలో బోర్ 400 అడుగులు వేసినా కూడా నీరు రాని పరిస్థితివుంది. అలాంటి ఊర్లలో చెక్ డామ్‌లు, ఊట చెరువులు, ఇంకా నీరు ఎక్కువగా వృధా కాకుండా చిన్న చిన్న కట్టలు కట్టాలి. అలాంటి సహాయం చేయవలసిన బాధ్యత వ్యవసాయ శాఖ మీద వున్నది. అధునాతన వ్యవసాయాన్ని తెలియచేసి రైతులను అన్ని విధాలా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలి. అక్కడక్కడ గ్రామ స్థాయినుంచి, మండల స్థాయిలో వీర్పాటు చేయాలి. పశువులు, పాడి గురించి చెప్పాలి. పాత అప్పులు కొత్త కోడితోటి పోతాయి. అన్నట్లు, వ్యవసాయంతోబాటు పాడిపరిశ్రమను, పౌల్ట్రీని వీర్పాటు చేసుకొని వాటివల్ల కూడా ఆదాయం పొందాలి. అలాంటప్పుడు రైతు కుటుంబాలవారు అభివృద్ధి చెందుతారు. వాణిజ్య పంటలు పండించడానికి పరైన సలహాలు వ్యవసాయదారులకు యివ్వాలి. ఈనాడు వేరుశనగ, ప్రత్తి మిర్చి వాటికి పురుగులు వచ్చినప్పుడు ఎలాంటి మందులు వాడాలో తెలియచేయాల్సిన బాధ్యత కూడా వున్నది. ఎరువులు యిచ్చేవీర్పాటు సరిగా లేకపోవడం వల్ల రైతులయొక్క వ్యవసాయం దెబ్బతినే పరిస్థితుల్లో వున్నాడు. వ్యవసాయక వృత్తి వారి నందరిని అన్ని విషయాల్లో ఆదుకోవలసిందిగా కోరుచున్నాను. విద్యుత్ ఈనాడు వ్యవసాయం బోర్లు, బావుల కింద చేస్తున్నారు. విద్యుత్ కావాలా - 9 గంటలు అయినా సక్రమంగా లోటుపాట్లు లేకుండా సక్రమంగా సరిఫరా చేయాలి. బ్యాంకుల నుంచి అప్పులు ఇస్తున్నారు. సహకార రంగంలో బినామి పేర్లతో రుణాలు తీసుకుంటున్నారు. వ్యవసాయం చేసుకునే రైతులకు రుణాలు అందకుండా, చేస్తున్నారు. గ్రామాల్లో ఇలాంటివి లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద వున్నది. దాని గురించి అధికారులు సహాయం చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ నాడు గ్రామస్థాయిలో మహిళలకు శిక్షణ యిస్తున్నారు. రైతు కుటుంబంనుంచి వచ్చేవారికి 4 వేలు ఇస్తున్నారు, శిక్షణా కేంద్రాలు పెరుగుతున్నారు. ఆధునీకరణ విధానం చేపడుతున్నారు. ప్రభుత్వం వారు కూడా కృషిచేయాలని కోరుతున్నాను. దాదాపు 600 లక్షల ఖర్చుతో నెదర్లాండ్సు సహకారంతో వ్యవసాయ రంగంలో మహిళలకు శిక్షణ యిచ్చే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వల్లగొండ, రంగారెడ్డి, కర్నూలు, అనంతపూర్, ప్రకాశం, విశాఖపట్నం లాంటి జిల్లాలలో కూడా ఏర్పాటు చేశారు. యిలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఎంతో దోహదకారిగా వుంటుందని తెలియచేస్తున్నాను. (6.00 సా.) ఈనాడు వ్యవసాయ రంగంలో అన్ని విధాలా మార్కెట్ సదుపాయాలు ఏర్పాటుచేసి, రైతులకు సహకారంచేసి, అధునాతన పద్ధతులు అవలంభించే విధంగా చేసి వారికి ఎక్కువ డబ్బు వచ్చేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఇక పౌర సరఫరాల విషయానికివస్తే ఈనాడు ప్రజలందరికీ మల్టీపర్పస్ కార్డ్స్ ఇష్యూ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి ఆ పని తొందరగా చేస్తే గ్రామ స్థాయిలో వున్న బోగస్ కార్డులను తొలగించే అవకాశం ఉంటుంది. ఏ పేదవారికైతే బియ్యం, తదితర నిత్యావసర సరకుల్ని సరఫరా చేయాలనుకొన్నామో ఆ ఉద్దేశం నెర వేరుతుంది, బినామీ పేర్లతో కార్డులు వుండే అవకాశం వుండదని మనవిచేస్తున్నాను. అందువల్ల ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని కోరుతున్నాను.

అట్లాగే సహకార రంగం ఉంది. ఈనాడు గ్రామ స్థాయిలో ప్రాథమిక సహకార సొసైటీలలో కొన్ని చోట్ల బేనామీ పేర్లతో మెంబర్స్ ఉన్నారు. ఈనాడు రైతులకు సహకార సంస్థలనుంచి సరైన రీతిలో రుణ సదుపాయాలు కల్పించకుండా సహకార రంగాన్ని స్వాహాకార రంగంగా చేస్తున్నారు. ఈ విధంగా జరగకుండా సహకార రంగ అధిపతులంతా కృషిచేసి రైతులకు ఎక్కువ మొత్తంలో ఋణాలు ఇప్పించి వ్యవసాయ రంగం, సహకార రంగం అభివృద్ధికి తోడ్పడాలని మనవిచేస్తున్నాను.

ఇక పర్యావరణ విషయానికి వస్తే ఈనాడు స్మగ్లర్లు అడవులను నరికివేసి స్మగ్లింగ్‌కు పాల్పడడం జరుగుతోంది. దీని ఫలితంగా వర్షాలు రాకపోవడం, వాతావరణం కాలుష్యం కావడం జరుగుతోంది. అందువల్ల అటవీ శాఖ వారు వనమహోత్సవాల పేరిట అధిక సంఖ్యలో మొక్కల్ని పెంచే బాధ్యతను కూడా అప్పగించి అధిక వర్షాలు కురిసేట్టు చూడవలసిన బాధ్యత ఉంది. అందుకు అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమాల గురించి టి.వి.లు, పత్రికలు, ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రచారం చేయడమే కాక బస్సులమీద కూడా ప్రకటనలు చేయాలి. అలాగే ప్రజా ప్రతినిధులు ఎక్కడైనా సమావేశాలలో పాల్గొన్నప్పుడు విరివిగా ప్రచారం చేయాలి. మొక్కలు పెంచే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు చేపట్టి ముందుకు తీసుకువెళ్లాలని మనవిచేస్తూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, ఈ రోజున చాలా డిమాండ్స్ పెట్టారు, అయితే నేను కోఆపరేటివ్ సెక్టారుగురించి మాత్రం కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మీరు ఇచ్చిన పర్‌ఫార్మెన్స్ బడ్జెట్ చాలా గొప్పగా ఉంది. అయితే అందులో మాకు తెలియని అనేక అంశాలు కూడా ఉన్నాయి. కాబట్టి మీరు కొంత క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రంలో కోఆపరేటివ్ స్పిరిట్ లేదని అనిపిస్తోంది, ఎందువల్లనంటే కో ఆపరేటివ్స్‌లో పాలిటిక్స్ ఇన్‌వాల్వ్ అయి మనం అనుకొన్న విధంగా రూరల్ ఎకనమికల్లీ బేక్‌వర్డ్ పీపుల్‌కు మనం ఏమాత్రం సహాయం చేయలేకపోతున్నాం. ఈనాడు ఎగ్రికల్చర్ సెక్టార్ డెవలప్ కావాలన్నా, రూరల్ బేక్‌గ్రవుండ్ వున్న దేశం డెవలప్ కావాలన్నా, రూరల్ పూర్ డెవలప్ కావాలన్నా అందుకు కొఆపరేటివ్ సంస్థలే ప్రధాన సంస్థలని మనవిచేస్తున్నాను. కాని దురదృష్టవశాత్తూ ఈనాడు కొఆపరేటివ్ సెక్టార్ ద్వారా మనం

ఆనుకొన్న ఫలితాలు రావడంలేదని, మనం అనుకొన్నది సాధించడంలేదనీ నా అభిప్రాయం. ఈనాడు సహకార సంస్థల పనితీరు చూస్తే కేవలం రెండు జిల్లాలలో అవి పయబుల్‌గా వున్నాయి తప్ప మిగతా 20 జిల్లాల సంగతి అనుమానాస్పదంగా ఉందన్న వడ్డాతిలో మీరు చెప్పారు. వాటిని ఏ విధంగా ఇంప్రూవ్ చేయగలుగుతారు, వయబుల్ పొజిషన్‌కు తీసుకురాగలుగుతున్నారన్నది మాత్రం మీరు మాకు సూచించలేదు. వాటిని ఏవిధంగా వయబుల్ సొసైటీలుగా చేయగలుగుతారు? ఈనాడు రూరల్ డెవలప్‌మెంట్‌కు తోడ్పడే రూరల్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ వంటి డి.సి.సి.బి.లను 20 జిల్లాలలో స్ట్రెంతెన్ చేసి, వాటిలో వున్న లకూనా, లూప్‌హోల్స్‌ను సరిచేసి అవకతవకలను అరికట్టగలిగినట్లయితే రూరల్ ఏరియాస్‌ను, బేక్‌వర్డ్ ఏరియాస్‌ను వైకి తేగలుగుతాము, ఎగ్రికల్చర్ ప్రొడక్షన్‌ను ఇంక్రీజ్ చేయగలుగుతామని తమ ద్వారా మనవిచేస్తున్నాను. గత సంవత్సరం ఈ సెక్టారులో 69.59 వర్సెంట్ రికవరీ జరిగింది. క్రెడిబిలిటీ బాగానే ఉందన్నారు, అయితే వై డోంట్ యూ గో ఫర్ మోర్ రికవరీ అని అడుగుతున్నాను. ఇంకా కొంత ఇన్సెంటివ్ ఇచ్చి ఎక్కువ రికవరీకి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. అయితే లోన్స్ ఇవ్వడానికి ల్యాండ్ క్లాసిఫికేషన్ విషయంలో కొన్ని లకూనాస్ వున్నాయి, వాటిని సరిచేయ వలసిన అవసరం ఉంది. అనేక ప్రాంతాలలో కొత్తగా భూమి ఆయకట్టు క్రిందికి వచ్చినప్పటికీ దానిని వెట్ ల్యాండ్‌గా క్లాసిఫై చేయకపోవడం వల్ల, డ్రైలాండ్‌గానే ఎసెస్‌మెంట్ చేస్తుండడంవల్ల రైతులు బుణాలు పొందాలంటే తక్కువ రుణం పొంద వలసి వస్తోంది. కాబట్టి ఈ విషయంలో తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ క్లాసిఫికేషన్ సర్టిఫికేట్‌ను ఎం.ఆర్.ఓ.లు ఇవ్వాలి. కాబట్టి దీనిలో—Bankers must evolve a system where they have to recognise where the losses are but not to go on a classification. Regarding assistance to credit co-operatives. ఇందులో ఇంకొక విషయం చెప్పారు. The Central Government is extending 50% assistance. Last year you have not utilised the full sanctioned amounts. Till the end of the year we did not utilise those amounts and surrendered Rs.50.00 lakhs. The State Government should take an opportunity and utilise this money.

50 లాక్స్ అంటే చాలా తక్కువ, మొదట డబ్బు ఇచ్చి తరువాత రీఇంబర్స్‌మెంట్ చేసుకొనే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ సంవత్సరం అట్లా కాకుండా చూడండి, లేకపోతే రూరల్ పూర్‌కు, కొత్తవారెవరికీ క్రెడిట్ ఫైనాన్స్ ఇవ్వడం జరగడంలేదు. చాలా కో ఆపరేటివ్స్‌లో కొత్తగా లోన్స్ కొరకు దరఖాస్తులు పెట్టుకొంటే ఈరోజు వరకూ క్లియర్ కాకుండా ఉన్న సందర్భాలు ఉన్నాయి. చిన్న చిన్న రైతాంగాన్ని ఇందులో ఇన్‌వాల్వ్ చేసి కోఆపరేటివ్‌ద్వారా ఫైనాన్స్ పొందడానికి వారికి అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఇంకో ముఖ్యమైన విషయం - It is a part of national rural credit. I do not know what exactly it is. You have provided Rs.200.00 lakhs but no amount was sanctioned by NABARD. That also I would like to have explanation from the Hon'ble Minister. With regard to audit

you have given an excellently good audit report but unfortunately our over dues stands i.e., misappropriation stand at .... This year it has been reduced to 75 number of societies. గతంలో మీరు 1993 నించి 1995 వరకు ఇచ్చిన రుణాలకు సంబంధించి మీరు ఎంతవరకు రికవరీ చేయగలిగారో ఆ వివరాలు కూడా ఇచ్చివుంటే బాగుండేది. At least, we would know what your people are doing and what is the accountability. అనేది తెలిసేది. అట్లాగే ఇంకో విషయం మనవిచేస్తున్నాను. You have mentioned about the Co-operative Tribunals and Special Courts. Since the inception of the Special Court, Hyderabad 110 cases were filed where the number of interim orders given was nil and number of cases in which final orders were given was nil. The balance shown was 110. Similarly, Special Court at Vijayawada. ఎందుకు ఇట్లా జరుగుతున్నది? మీరు తగిన స్టాఫ్‌ను వేయలేదా? కేసుల్ని ఎందుకు డిస్పోజ్ చేయటం లేదు. ట్రిబ్యునల్‌కు కావలసిన విధులు సమకూర్చండి. ట్రిబ్యునల్స్‌ను స్ట్రెంథెన్ చేస్తే, మీకు కోఆపరేటివ్ సెక్టార్‌లో జరిగే అవకతవకలు, ఇతర ఇరెగ్యులారిటీస్ గాని, ల్యాకునే గాని మీరు కవర్ చేసుకోగలిగే అవకాశం ఉంటుంది. The Co-operative Tribunals and Special Courts must be strenthened and more money should be provided for staff.

అదే విధంగా ల్యాబర్ కాంట్రాక్టు సొసైటీలున్నాయి. మీరు ఆడిట్ రిపోర్టు ఎంతవరకు ఇస్తున్నారు అని ప్రశ్నిస్తున్నాను. ప్రతి ఏటా రిపోర్టులోను మీరు చూసినట్లయితే దాదాపు 20, 30 లక్షల రూపాయలు మిస్‌అప్రాప్రియేట్ అవుతున్నాయి. What is the action you are going to take? For every small issue they are invoking criminal proceedings.

క్రిమినల్ ప్రొసీడింగ్స్ మొదలయ్యాక కూడ కోర్టుకు వెళ్లి ఈ రోజున యాంటి పిటీరీ బేయిల్ తెచ్చుకోని బయట తిరుగుతున్నారు. వాటన్నింటిని మీరు ఏమి చేస్తున్నారు? What happened to your law system? What happened to your Government advocates? What happened to your agriculturists? What is happening in your co-operative department?

అని క్వశ్చన్ చేస్తున్నాను. ఈ రోజు వరకూ ఎలక్షన్స్ జరగని సొసైటీలు అనేకం ఉన్నాయి. అదే విధంగా ఎలక్షన్స్‌కు సంబంధించి కేసులున్నాయి. వాటిని ఎంతవరకు ప్రొసెన్ చేయగలిగారు. ఎంతవరకు రిజల్ట్సు తీసుకొనిరాగలిగారో చెప్పలేదు. నామినేటెడ్ బాడీస్‌నే కంటిన్యూ చేద్దామనుకొంటున్నారా మీ వర్సన్ ఇన్‌ఛార్జ్‌నే కంటిన్యూ చేస్తారా? లేకపోతే కోర్టుల్లో ఉన్న కేసుల్ని ఎత్తివేస్తారా అనే విషయాలు మాకు తెలియచెప్పాలి. ఈ యొక్క చర్యల వల్ల కో-ఆపరేషన్ యొక్క స్పిరిట్‌కు విఘాతం కల్గుతుంది. కాబట్టి మీరు దయచేసి ఇండివిడ్యుల్ శ్రద్ధ తీసుకొని కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్ని ఎత్తివేయడానికి మీరు ప్రయత్నించండి. ఈ రోజున ఒకే

కేసులో నాలుగు బెంచీల నుండి స్టేలు తెచ్చుకొని వద్దతి కొనసాగుతున్నది. పెయిడ్ సెక్రటరీలు డిస్మిస్ అయిన చోట స్టేలు తెచ్చుకొని కంటిన్యూ అవుతున్నారు. ఈ కేసుల్ని గవర్నమెంట్ పి.పి.లు కాంటెస్ట్ చేయడం లేదు. మేము కాంటెస్ట్ చేసుకోవలసి వస్తున్నది. because we want the societies to survive. This is happening in Krishna District. I can understand the position prevailing in other districts. ఇతర డిస్ట్రిక్ట్స్‌లో కూడా ఇట్లాగే పరిస్థితులున్నాయోమో అనే అనుమానం కల్గుతున్నది. మీరు ఏ మాత్రం శ్రద్ధ కనబరచడం లేదు. లీగల్ సెక్షన్ అంతా మీరు రీవైటలైజ్ చేసి, అవసరమయితే కొత్తవారిని పెట్టుకొని, లేక పోతే కంట్రాక్టు బేసిస్ మీద కేసుల్ని ఎవరయితే బాగా చేస్తారో వారికే కేసుల్ని అప్పగించి, కేసులు త్వరగా డిసైడ్ అయ్యేటట్లు చూసినట్లయితే రికవరీ చేయడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది.

పోతే, మ్యూచ్‌వలీ ఏయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ తెచ్చారు. ఎక్స్ లెంట్‌గా ఉంది. కాని ఇంతవరకు అది మన స్టేట్‌లో ఇంప్లిమెంట్ అయిందా అని అడుగుతున్నాను. చాలా మంది అవుట్ సైడర్స్ ఈ సొసైటీస్‌కు వెళ్లుతున్నారు. కాని మనం ఏ విధంగా దీనిని ఇంప్లిమెంట్ చేయగల్గుతున్నామో తెలువవలసిందిగా మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను.

గవర్నమెంట్ లిటిగేషన్స్, అట్లాగే కోఆపరేటివ్ సొసైటీల లిటిగేషన్స్‌పైన ప్రత్యేకమైన శ్రద్ధను డిపార్టుమెంటల్‌గా వహించి, పునరుద్ధరించగల్గిన కోఆపరేటివ్ సొసైటీల మీద అభిమానం పెరుగుతుంది. ప్రజలకు నమ్మకం కల్గుతుంది. రిసోర్స్ మొబిలైజేషన్‌కు అవకాశం ఏర్పడుతుంది. Without resource mobilisation no co-operative can function properly in the rural sector. For rural finance this is one of the main bases in India. మన ఇండియాలో ఉన్న ఇతర కో-ఆపరేటివ్ సొసైటీల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సొసైటీలు అభివృద్ధి చెందాలంటే మీ ద్వారా నాలుగు సింపుల్ సజెషన్స్ ఇస్తున్నాను.

I would like to make four simple suggestions. The failure of co-operatives are for these reasons.

The progress in the agriculture sector in the developing countries is hampered increasingly by serious interactable problems through the rural credit delivery systems. Inspite of many efforts made for self sustaining the rural financial markets have not yet emerged. So I would like to know your high real cost of formal credit provided, comprising both the transaction costs and delivery costs, for the lender and the generally negative incomes of the lending institutions which lead to the incentives for the institutions set up by a provision of agricualture credit.

The continuous failure of the former credit system to serve the majority of the potential rural borrowers and its special failure to reach the poorest including the women. The high default rate and a climate of debt aviodance in many co-operatives by fiscal unsustainability, lack of firm and sustained debt collection activity on the part of agricualtureal and rural development financial institutions with the support of the government.

Similarly, continuing rural financial system of agricualture market distorations caused by large amounts of subsidy, interest, subsidised production, controlled input and output crisis by the governance of agricualtural co-operatives or financial institutions. Continuing unsatisfactory performance of agricualture credit programmes, deteorating financial conditions of agriculture rural co-operatives and financial institutions and resultant continuing need for help from the government. The lack of any sign of graduation on the part of agricualture rural financial institutions from concessional funding from external sources and the low level of involvement of these institutions in mobilisation of savings.

The above are some of the items which are hitting the co-operative system. They should be avoided, they should be mobilised and they should be made to work much harder. The whole system should be revitalised especially in the irregularities which have been occuring continuously. You yourself are not following the acts as far as I can understand. Through you, I request the Hon'ble Minister to revitalise the co-operative system by deciding what to do with the unelected bodies as well as unelected societies as well as other institutions where they are facing lot of problems. Thank you, sir.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి) అధ్యక్షా: ఈ దేశంలో ప్రత్యేకించి రైతాంగం మీద అధారపడి, రైతులు పండించే దానిని మన దేశ జనాభాకు సరిపోయే విధంగా చేసేందుకు ఎన్నో ప్రణాళికలు వేశామని నాయకులు చెపుతున్నారు. రైతే రాజు అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అన్నారు. వాస్తవానికి చూస్తే ఈ వేళ రైతు వెన్నెముక విరిగిపోయే విధంగా, ఆ రాజు కూడి విరిగిపోయే విధంగా పరిస్థితులు కల్పించబడ్డాయి. అవి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రకృతి మీద అధారపడి వ్యవసాయం చేస్తే, సరైన సీటి వనరులు లేక, సరిగ్గా పంట చేతికి వచ్చే దశలో వీదో తుఫాను రావడం, పండిన పంట చేతికి రాకపోవడం మొదలైన అనేక అపార్థాలకు రైతు గురికావడం, ఇన్నీ ఎదుర్కొని పంట చేతికి వచ్చినా, పాటికి మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఉండదు. అప్పులు పెరిగిపోతున్నాయి. కాబట్టి ఎంతకో అంత వచ్చిన పంటను డిస్పోజ్‌లో చేయడం మళ్ల . అప్పుల పాలు పోవడం ఈ విధంగా రైతులు అలవాటు పడిపోతున్నారనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందంటే, ఎవరైనా అమ్మాయికి పెళ్లి చేద్దామని పిల్ల వాణ్ణి చూస్తే, అతనికి 10 ఎకరాలు పొలం ఉన్నప్పటికీ, పిల్లను ఇవ్వడానికి ముందుకు రాపడం లేదు. ఏదో " చెప్రాసీ " వంటి గవర్నమెంట్ ఉద్యోగం అయితే చాలు పిల్లను ఇవ్వవచ్చు కాని, రైతు కుటుంబంలో ఇవ్వవద్దు అనే పరిస్థితుల్ని మనం నిత్యం చూస్తున్నాం.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:- అట్లా అవమానపరచకండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి: అవమానపరచడం లేదు. రైతులు ఆత్మగౌరవం కలవాడు కాబట్టే ఇంకా భూమినే నమ్ముకొని, అన్ని అనర్థాలను ఎదుర్కొంటున్నాడు. ఇవన్నీ ఒక్క రోజులో వచ్చినవి కావు, సరైన నీటివనరులు లేని స్థలంలో ఇప్పటికీ ట్రెడిషనల్ వ్యవసాయం చేస్తున్నారు. ఇప్పటికీ మా ప్రాంతంలో అయితే డ్రై ల్యాండ్స్‌లో వీదో గ్రౌండ్‌నట్ వెయడం, చివరి దశలో వంట చేతికి రాకపోవడం, నష్టపోవడం జరుగుతున్నది. కాని మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేసుకొని ఆర్థిక పరిస్థితిని రైతులు ఇంకా మెరుగుపరచుకోవడం లేదని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆర్థికంగా బాగా లేనప్పుడు అమ్మాయిని ఇవ్వడానికి సంకోచిస్తున్నారు. గవర్నమెంట్ ఉద్యోగం ఎంత చిన్న ఉద్యోగం అయినా మా ప్రాంతంలో ఇవ్వడానికి ఆలోచన చేస్తున్న పరిస్థితుల్ని మీకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఒక వైపు ఆత్మగౌరవం, రెండో వైపు ఆర్థిక పరిస్థితులు - ఈ రెండింటి మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

ఇంతకుముందు కోదండరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు ' జై జవాన్ జై కిసాన్ ' అని. కిసాన్ పేరు మీద కాడెద్దుల ఎన్నికల గుర్తును పెట్టుకొని అధికారాన్ని చేలాయించిన వాళ్లు ఈ రోజు ఆ కాడ విరిగిపోవడానికి ఎవరు కారకులో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. అదే విధంగా మరో విషయం చెప్పారు. కాల్దారిలో రైతులపై జరిపిన కాల్పుల గురించి చెప్పారు. ఈ విషయం ఎవరికైనా బాధాకరమే. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, స్పందించి, అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొన్నారు. కొన్ని సమస్యల్ని కాలమే పరిష్కరిస్తుంది.

కొన్ని గాయాల్ని కాలమే మాన్పుతుంది. ఉదహరణకు చిలకలూరిపేట విషయమే. ఆనాడు చిలకలూరిపేటలో రైతుల మీద దారుణమైన ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. దాని నట్ల అప్పుడు అధికారంలో ఉన్నవారు ఎవరూ స్పందించలేదు. కాని ఈ ప్రభుత్వం అప్పటికప్పుడు స్పందించి, అవసరమైన అన్ని ప్రయత్నాలను ప్రభుత్వం పరంగా చేసి, ఉపశమనం కల్గించే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈ నేల, ప్రత్యేకించి వెనుకబడిన తెలంగాణా, అందులో మరీ వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా విషయం ఆలోచిస్తే, చాల విచారం కల్గుతుంది. ఊరి బయట నుండి చూస్తే అంతా పచ్చదనంగా కనపడుతుంది. కొత్తవాళ్లు చూస్తే, ఇక్కడ

పంటలు బాగా పండుతాయేమో అని అనుకొంటారు. కాని అవన్నీ పిచ్చి మొక్కలు. దానినీ మా నైడ్ కొంత మంది కాంగ్రెస్ కంప అని కూడ అంటారు. కారణం ఏమిటంటే, అప్పుడు ఎప్పుడో గతంలో గోధుమల్ని ఇంపోర్ట్ చేసుకొన్నప్పుడు దాంట్లో ఈ గడ్డి సీడ్ కూడ వచ్చేసిందట. ఆ వచ్చిన సీడే కొద్ది రోజుల్లో ఎక్కడో ఊరు చివరలో పెరిగితే, ఈ రోజు అది ఇళ్ల వరకు వచ్చేసింది. కొంత మంది దీనిని తుమ్మచెట్లు అని కూడ అంటారు. సైంటిస్టులు వీమంటున్నారు అంటే, పొలాలు ఎడారుల్లా మారడానికి ఇది సంకేతం అని అంటున్నారు. నేను అందుకే మంత్రిగారిని కోరేదేమిటంటే, ఇటువంటి ప్రమాదం ఏదైనా ఉంటే, వెంటనే పరిశోధనల్ని వేగవంతం చేయమని మీ ద్వారా మంత్రిగారికి సవినియంగా మనవి చేస్తున్నాను.

6.20 సా : అదే విధంగా చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. అవి లేబ్స్‌కే పరిమితమనుతున్నాయి. ఒకసారి ఎక్కడో చదివేను. ' ల్యాబ్ టు ల్యాండ్ ' అని. ఇది యింకా అమలులోకి వచ్చినట్లు లేదు. పరిశోధనలు వీళ్లతరబడి చేసి, ఒక పరివంగడాన్ని దేనినో బయటకు తెస్తే దానికి సరివడే వాతావరణం లేక ఆ పంకడం ఫెయిల్ అవుతోంది. వరిలో ఎన్నో విత్తనాలు వచ్చాయి. రైతు కన్ ఫ్యూజ్ అయిపోతున్నాడు. మార్కెట్లో 60 బస్తాలు వస్తుందని ప్రకటన చేసిన వాటిని తీసుకపోయి వేస్తున్నాడు. మన శాసనసభ్యులు కృష్ణారెడ్డి గారున్నారు. వారు 20 రకాల వంగడాలి పై ఈల్డింగువి వేసి ఎక్స్‌పెరిమెంట్ చేస్తారు. అందువల్ల యివి ఏ ల్యాబ్స్‌కో, కొందమందికో పరిమితం కాకూడదు. నిజంగా లాభసాటిగా వుంటే విస్తృ తప్రచారం కల్పించి, రైతులను ఆదుకోవాల్సినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా వాటర్‌షెడ్ ప్రోగ్రాం గురించి సరైన నిర్ణయాలు తీసుకోవాలి. పెద్దపెద్ద భారీ ప్రాజెక్టులు తీసుకురాలేకపోవచ్చు. ఎక్కడికక్కడ నీటిని నిల్వ చేసే ప్రయత్నం మాత్రం చేయాలి. దానికి పెర్క్యులేషను రావాలి. నేను మొన్న ఒక సెమినార్‌కు వెళ్లాను. ఒక్కడొక మంచి మాట విన్నాను. " You must make water walk instead of run into sea." నీటిని నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని, అనకట్టలు ఎక్కడిక్కడ వేసుకోవాలి. గట్లు వేసుకోవాలి. వాటర్‌షెడ్ ప్రోగ్రామ్మును ఎఫెక్టివ్‌గా చేస్తే, దుర్భిక్ష ప్రాంతాలకు బాగా లాభసాటిగా వుంటాయి. భూగర్భ జలాల వినియోగం బాగుంటుంది. లేకపోతే బోరుల్లో 300 నుంచి 400 అడుగులు ఈ రోజు ట్యాప్ చేస్తున్నాం. రాబోయే రోజులలో పరిస్థిత భయంకరంగా అనిపిస్తోంది. వాటర్‌షెడ్ ప్రోగ్రాములో ఎక్కువ స్ట్రెస్ యివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా పవర్ స్ట్రెయర్సు విషయంలో రైతులను చాలా ఆశపెడుతున్నాం. 1993-94 లో అనుభవం వుంది. పవర్ స్ట్రెయర్స్ యిస్తారని రైతులనుండి డి.డి.లు తీసుకున్నారు. చాలాకాలం వారి వద్ద వుంచుకొని చివరికి యిండెంటు పెడితే యాష్‌బీ కంపెనీ మేము సకాలంలో యివ్వలేమన్నారు. అందువల్ల ఒక్క మహబూబ్‌నగరు జిల్లాలోనే రూ.20 లక్షల సబ్సిడీ రిటరన్ తీసుకోవలసి వచ్చింది. దీనికి ఒక సరైన ప్లానింగు లేదు. నిజంగా ఎవరికి యివ్వదలచుకున్నారో ఒక ప్లాను లేకపోవడం వల్ల అనుకున్న టైములో యివ్వనందువల్ల మహబూబ్‌నగరు జిల్లాలో రూ.20 లక్షల

సబ్సిడీ పెసుకకు తీసుకోవడం చాలా బాధాకరమైన విషయం. నేను కోరేది దయ చేసి సరైన ప్లానింగు పెట్టి, కొంతమందికి యివ్వండి. లేని వాళ్లకు ఆశలు కల్పించి జీవులలో తిరిగి డి. డి.లు కలెక్టు చేసి, నెలల తరబడి పెట్టుకొని మళ్ల డి.డి.లు వాపసు తీసుకొమని 6 లేక 8 నెలల తర్వాత చేదితెరైతుల పరిస్థితి ఎంత బాధాకరం? ఆలోచన చేయండి.

ఇది కరువు ప్రాంతాలుగా ప్రకటన చేసే విధానం పాత బ్రిటిష్ విధానం అంటు న్నారు. పెద్దలు చెబుతున్నారు, ఇంకా నాలుగుణాలు, ఆరణాలు అనే పాత పద్ధతిలో మార్పు రావాలి. ఉదహరణకు, మా జిల్లాలో 700 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు నార్మల్‌గా కావాలి.

3 నెలల వరకూ వర్షపు చినుకు వుండదు. టోటల్ ఏవరేజి చూస్తే సరిపో యింది కాబట్టి డ్రౌట్ ఎఫెక్టెడ్ కాదని అంటున్నారు. ఇది సరైన విధానం కాదు. అల్లాగే వాటర్ గేజ్ కోసం మెకానిజం ప్రాసెస్ వుంది. అది పూర్వపు తాలూకా కేంద్రంలో వుంది. అన్ని మండలాలకు రాలేదు. ఒకసారి హైద్రాబాదులోనే చూస్తే కోవలో విపరీతంగా వర్షం వుండి, మన అసెంబ్లీ వద్ద అసలుండదు. దీనిని ఎట్లా లెక్క వేస్తారు? అందుకని ఈ సిస్టం లోపభూయిష్టంగా వుంది. క్రాప్ ఎసెస్‌మెంటుకూడా మారుతున్న కాలానికి అనుగుణంగా అనువైన పద్ధతులలో వస్తున్నాయి. ఓల్డ్ ప్యాటరన్ సరైనది కాదు. పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

ఇక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు వున్నారు. వాళ్లను సరిగ్గా వినియోగించుకో వడం లేదని నా అభిప్రాయం. వాళ్లకు సరైన పిబ్బంది, ఆఫీసు వంటి వనరులు లేవు. ఎం.డి.ఓ. ఆఫీసులోనే అధారపడాలి. లేకపోతే ఎక్కడో కూర్చోవాలి. సరైన సమ యంలో ఆయన అందుబాటులో వుండడు. రైతులకు అవసరం వచ్చినప్పుడు దొరకడు. అందుకని ఒక కార్యాలయం పెట్టాల్సిన అవసరం వుంది. ఆయనకు పని చూపించి. రోజుకు ఎంతమంది రైతులను కలుస్తున్నారో, టూరు డైరీ పెట్టి, సరైన చెక్ పెట్టి సూపర్‌వైజు చేయాలి. ఎ.ఇ.ఓ.లు., యితర ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సుకు ఎన్‌కౌంట బిలిటీవుండాలి. రైతులకు సరైన రీతిలో సలహాలు యిచ్చి, కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే రైతులు పాలాలకు తెగుళ్లు వస్తే ఆకర్ష ణీయంగా ప్రకటనలు చేసిన మందులను కొంటున్నారు, నష్టపోతున్నారు. కర్నూలు, మహబూబ్‌నగరు జిల్లాలో గత సంవత్సరం చూశాము. విత్తనాలు, సస్యరక్షణ విష యంలో రైతాంగం వివరీతమైన పత్తిడికి, మోసానికి గురయ్యేరని పత్రికల ద్వారా చూశాం. అందుకని ఎక్స్‌టెన్షన్ సైడు అధికారులు సరైన రీతిలో పనిచేసే విధంగా, సరైన అజమాయిషీ వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తర్వాత, జిల్లా కలెక్టరేటులోను, జాయింట్ డైరెక్టరు ఆఫీసుల్లోనూ పాత జీపులు, వాహనాలు చాలా వుంటున్నాయి. వీటిని డిస్పోజ్ అయినా చేయండి, లేకపోతే, కేజీల లెక్కన అమ్ముడుపోయే పరిస్థితి వస్తుంది. ఇవి వైట్ ఎలిఫెంటుగా వుంటు న్నాయి. వీటికి డ్రైవర్సు వుంటారు. వాడి వీ వాహనాలు తోలుతున్నారో తెలియదు.

వాళ్లు సడపాల్సిన వాహనాలు రాళ్ల మీద వుంటున్నాయి. వీటిని డిస్‌పోజ్ అయినా చేయాలి లేదా రిపేరైనా చేయించాలి. వాటి మీద ఎంతో ఖర్చు పెడుతున్నాం. వాటి మీద అడిటింగు వుందా? రైతులకు వాటి వల్ల ప్రయోజనం వుందా? ఆలోచించాలని కోరుతున్నాను.

ఇటీవల లెక్కలు చూస్తే రాష్ట్రంలో కొత్తగా ఇప్పడిప్పుడే సస్యరక్షణ మందుల వాడకం తక్కువ అయినట్లు అనిపిస్తోంది. ఇది మంచి శుభసూచకం. రెసిస్టెన్సు వుండే విత్తనాలు వస్తున్నాయి. వాటిని పల్లె ప్రాంతాలకు తీసుకుపోవాల్సిన అవసరం వుది. ఏదో ఎక్కడో రాజేంద్రనగరులో పండించామని పబ్లిసిటీ యిచ్చుకుంటే కాదు. నిజంగా పల్లెలలో వుండే రైతులకు అందించి. అక్కడ పెంచి మార్పు తేవాలి.

స్ప్రింక్‌లర్సు, డ్రిప్ ఇరిగేషనులో ఎట్రాక్టివ్ స్కీము పెట్టి, సబ్సిడీలు యిస్తారని, ఎస్.సి., ఎస్‌టి, హిళలకు అయితే 90 శాతం అని ప్రకటన చేస్తున్నారు. నిజంగా ఇవి వాళ్లు వాడుతున్నారా? వారి పేరు మీద మరొకరు తీసుకొని అమ్ముకుంటున్నారు. ఇవి కేవలం సబ్సిడీల కోసమే వున్నాయి. డీనిలో ఒకవైపు వీళ్లకు రాయితీలు యిస్తూనే, ఎవరు ముందుకు వస్తే వాళ్లను ఎంకరేజ్ చేయాలి. ఉదాహరణకు యిటీవల మన శాసనసభలో కొంతమంది, వెంకటరెడ్డి గారుకూడా యిజ్రాయిల్‌ను సందర్శించారు. వాళ్లు అక్కడ సముపార్జించిన విజ్ఞానాన్ని రైతాంగానికి సరిపోయే విధంగా అందజేయాలి. డ్రిప్ ఇరిగేషను, స్ప్రింక్‌లర్సు వారు స్టడీ చేశారు. అధికారులు, వారు కలిసి మనకు ఉపయోగపడే విధంగా అందజేయాలి. శాసనసభ్యులు ఈ విధంగా అందించడానికి యింకా చాలా సమయం వారికుంది. కాబట్టి మీరు సముపార్జించిన విజ్ఞానాన్ని రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా అందజేస్తారని విశ్వసిస్తున్నాను. ఒక సెమినార్ పెట్టి వాళ్లు అక్కడ తెలుసుకున్న విధానాన్ని ఒకవేళ మన రాష్ట్రంలో పరిస్థితులు వాతావరణపరంగా అనుకూలిస్తే, మనం ఈ పద్ధతులను పాటిద్దాం. దానికి సరైన చర్యలు తీసుకోవాలి. మనం డెలిగేషనును పంపిస్తున్నాము. రాములు గారు కూడ వెళ్లారు. చెబుతామంటే వాళ్లకు ఫోరమే యివ్వడం లేదు. వాళ్లు తెలుసుకున్న విషయాలను నలుగురికీ తెలియజేసేలా వుండాలని వ్యవసాయ శాఖను, హార్టీకల్చరు వారిని కోరుతున్నాను.

అదే విధంగా ఆహారోత్పత్తి, దిగుబడి విషయాలకొస్తే, ఒకేసారి 1988-89 లో ఆల్‌టైము రికార్డు వచ్చింది. 129 లక్షల టన్నులు వచ్చింది. ఆ తర్వాత ఎప్పుడూ ఆహారోత్పత్తి ఆ స్థాయిలో లేదు. మనం వేస్తున్న విస్తీర్ణం పెరుగుతోంది తప్ప దిగుబడి పెరగడం లేదు. ఈ విషయంలో దృష్టి సారించాల్సిన అవసరం వుంది. అట్లే వ్యవసాయ మహిళల కోసం నెదర్లాండ్సు పథకం పెట్టారు. నంద్యాల, రాజేంద్రనగర్, సూర్యాపేట, అనకాపల్లి ఒంగోలు, అనంతపూరుల్లో మాత్రమే యిది పరిమితమైంది. దీని వల్ల రైతులకు చాలా ఉపయోగం వుంది. దీనిని అన్ని జిల్లాలకు విస్తరించవలసిన అవసరం వుంది. ఆ విధంగా చర్యలు చేసుకోవాలని కోరుతున్నాను.

6.30 సా: అధ్యక్షా, గత సంవత్సరం కూడా ఎరువుల కొరతను మనం చూశాము. అవసరమైన ప్యాక్ నిల్వ ఉంటుంది. రైతుల అందోళనచేత వ్యాపారస్థులు అవసరం ఉన్నా అవసరం లేకపోయినా నిల్వచేసుకొనే పరిస్థితులు ఉన్నాయి. యూరియాకు ప్రత్యేకించి డిమాండు ఉన్నది. ఎరువులను దూర దృష్టితో కొంత స్టాకును పెంచుకోవలసిన అవసరం ఉంది. నేను వారం రోజులు మహబూబ్‌నగర్ జిల్లాలో తిరిగినప్పుడు ఎరువుల గురించి రైతులు షాపులు దగ్గర క్యూలో నిలబడి ఉన్నారు. రాత్రిపూట వ్యాపారస్థుల ఇళ్ల దగ్గర గుంపులు గుంపులుగా నిలబడి అడుక్కునే పరిస్థితి ఉంది. నాకు చాలా బాధ అనిపిస్తున్నది. అక్కడ అధికారులను అడిగితే కావలసినంత స్టాకు వచ్చింది అంటారు. నిజంగా వస్తే కూడా అది వ్యాపారస్థులకు చేరకుండా మధ్యలోనే నిలచిపోతున్నది. ఈ విషయంలో సరైన శ్రద్ధ తీసుకొని రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగం రైతులను ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి వ్యవసాయ శాఖ అధికారులకు ఒక మంచి కోఆర్డినేషన్ ఉన్నది. దీనిని మన రైతాంగానికి ఉపయోగపడే విధంగా మనం వినియోగించుకోవలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో పాలం అనే చోట ఒక అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఉన్నది. స్పర్థీయ ఎన్.టి. రామారావుగారి ఆలోచనల ప్రకారం ఈ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ వచ్చింది. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నేర్పుకొంటున్నారు. కాని వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడడానికి బ్యాంకుల ద్వారా వాళ్లకి లోను ఇప్పించి కాని లేకపోతే సెల్ఫ్ ఎంప్లాయిమెంటుకు అవసరమైన సహాయంకాని చేయాలని మీ ద్వారా కోరుకొంటున్నాను. విజయనగరం, నల్గొండ, కడప, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక వైపు సీడ్ ప్లాంటేషన్ అయిపోతూవుంటే అప్పుడు మార్కెటులోకి సీడ్సు వస్తున్నాయి. అది సరైన విధానం కాదు. అప్పుడు సీడ్సు తెచ్చుకొని నిల్వచేసుకొనే అవకాశం లేక మధ్య దళారీలవద్దకు పోవడం జరుగుతుంది లేకపోతే డిమాండు లేదని వ్రాస్తే వచ్చే సంవత్సరం పంపరు, అలా చేయడం సరైన విధానం కాదు. ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ అన్నారు, ఇంకా రకరకాల పేర్లు ఉన్నాయి. రైతులయొక్క స్థితిగతులను అర్థం చేసుకొని వాళ్లకి పరపతి సౌకర్యం కల్పించాలి, రుణ సౌకర్యం సులభమైన మార్గంలో కలుగజేయాలి. ఇవ్వాళ ఒక రైతు కోఆపరేటివ్ లోను కోసం పోతే వెయ్యి రూపాయలు ఇవ్వడానికి సంకోచిస్తున్నారు. బ్యాంకులు జాతీయం అయినాయి. ఎవరికి ఉపయోగపడుతున్నాయో మనం చూస్తున్నాము. కోట్లాది రూపాయలు కావాలంటే పాయంత్రానికి వచ్చేస్తాయి కాని వెయ్యి రూపాయలు కావాలంటే అయన చెప్పలు అరిగిపోతాయి. కాబట్టి లోన్సు విషయంలో సరళీకృతం చేయవలసిన అవసరం ఉంది. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పెట్టినాము కాని లోన్సు సరళీకృతం చేసి రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. మీరు నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన వద్దలకు మద్దతు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్.శోభనాద్రి చౌదరి: (గుడివాడ),:- అధ్యక్షా, సహకార రంగం అనేది చాలా ఉత్తమమైనది. నేను హౌస్ కమిటి చైర్మన్‌గాను, శ్రీ అమరనాథరెడ్డి, శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి అన్నీ పార్టీల ఆ కమిటీలో సభ్యులుగా ఉన్నాము. ఆ రిపోర్టును 40 సంవత్సరాల అనుభవంతో తీర్చి దిద్ది వ్రాశాము. ఇప్పుడు చెనక్కు పోతున్నాము కాని ముందుకు వెళ్లలేకపోతున్నాము. సహకారం అంటే ఏమిటో అవగాహన లేని పరిస్థితిలో ఉన్నారు. ఆడిట్ అయితే, దొంగలు ఉన్నారు. అనేది ఈ పుస్తకంలో కనిపిస్తున్నది. రెండు వేలు కేసులు పెట్టారని చెబుతున్నారు. 2 వేలో 5 వేల కేసులో తెలియదు. డబ్బు ఏమి అవుతుందో తెలియదు. సహకార సంస్థలు ఇతర దేశాల్లో ఎలా ఉన్నయో నేను చూశాను. మన రాష్ట్రంలో చూశాను ఈ దేశంలో ఎన్నో సహకార సంస్థలు ఉన్నాయి, అక్కడ బాగా పనిచేస్తున్నాయి. మనం ఎందుకు బాగు చేయలేకపోతున్నాము, ఎక్కడో లోపం ఉన్నది. మన రైతుకు ఏమి అవసరమో ఎప్పుడు ఏమి కావాలో అప్పుడు అది చేయలేకపోతున్నాము. అధికారులు సరైన పద్ధతిలో రైతును ఆదుకోడానికి మన సలహా తీసుకోవాలి. ఎన్నో సొసైటీలు ఆడిట్ చేయకుండా ఉన్నాయి. సరుకు ఇవ్వకుండానే ఇచ్చినట్లు బిల్లులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. సొసైటీలు దివాళా తీస్తున్నాయి. సమూలంగా మళ్లీ కొన్ని మార్పులతో సహకార రంగాన్ని మార్చండి, రైతుకు మనం మేలు చేసిన వాళ్లం అవుతాము. ఈ హౌస్‌లోకి ఎక్కువ మంది రైతు బిడ్డలమే వచ్చాము. రైతులకు మనం సహాయం చేయవలసిన అవసరం ఉంది. మనమందరం కలసికట్టుగా ఎలా చేయాలనేది నిర్ణయం తీసుకోవాలి సహకార రంగాన్ని ధ్వంసం చేసేసి ఎప్పటికప్పుడు అప్పులు చేసి దానిని రైట్ ఆఫ్ చేసినవి మనం చూస్తున్నాము. కాని సరిగా ఎరువులు అందించడం లేదు. ఈ వ్యవస్థను సరైన పంథాలో నడపలేకపోతున్నాము. దాని వల్ల రైతులకు సలహాలు ఇవ్వలేకపోతున్నాము.

ఎరువులు టైములో ఇవ్వలేకపోతే పంట పండదు పంట దిగుబడి తగ్గిపోతుంది. ఇప్పుడు వాతావరణం చాలా బాగుంది. దానికి తగ్గట్లు సహకార రంగం విజృంభించి అధికారులు కూడా తాము ప్రజల నించి వచ్చామని స్ఫూర్తి చేసుకొని సబ్ స్టాండర్డు పురుగు మందులు ఇవ్వకుండా చూడవలసిన బాధ్యత తీసుకోవాలి. మొట్టమొదట స్టేటు కోఆపరేటివ్ యూనియన్‌ను పెట్టి నేనే చైర్మన్‌గా ఉన్నాను, తరువాత మిత్రులు అయ్యారు. దానిని మరుమత్తు చేసుకుంటూ ఒక దారిలోకి తీసుకొద్దామని అనుకొన్నాము. ఈ పుస్తకాలను చూడాలని అనిపించడం లేదు. ఆచరణలో చూపెట్టాలి. రైతులకు అన్నీ సకాలంలో అందించాలి. లోను ఒకరోజు డిలే అయితే ఉపయోగం లేకుండా పోతుంది. సహకార రంగాన్ని సరైన పద్ధతిలో ఆజమాయిషీ చేయాలి. మనం సొంత వ్యాపారం చేయడం లేదా? సహకార రంగానికి వచ్చేటప్పటికి అంతాపోతుంది అంటున్నారు. ఈ పరిస్థితి రాకుండా మంత్రిగారు అనుభవం ఉన్న వాళ్లను అన్నీ ప్రతిక్ష పార్టీల ఒక మోటింగ్ పెట్టి సలహాలు తీసుకోమనండి. అలా చేస్తే ఒక అవగాహన ఏర్పడుతుంది. మన రాష్ట్రాన్ని బాగు చేసినవాళ్లం అవుతాము. సహకార రంగాన్ని బట్టే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని దని నాకు నమ్మకం. ఎందుకంటే సహకారం పదంలోనించే మనందరం ఉన్నది, ఎక్కడు నుంచో రాలేదు అందరం

కూడా సహకారం చేసే పదాన్ని ఉపయోగిస్తే మంచిది, దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని హౌస్ కమిటీకి వేసినప్పుడు పెద్ద పుస్తకం తయారు చేశాము. వాళ్లు దానిని అమలు జరుపుతున్నారా? వాళ్లు ఏమి చేసింది మాకు తెలియదు.

6.40 సా : అంతా చేశారు. దానిని చూసినవారెవరు, అమలు చేసిన వారెవరు? ఎన్నో కుంభకోణాలు బయటకు వచ్చాయి. ఎన్నో వసూలు చేశాము. కాని ఈనాడు పరిస్థిత చూస్తే మళ్లీ మొదటికే వచ్చిందా అన్నట్లుగా తయారైంది. ఈ సభలో ఉన్నవారు నా కంటె పెద్దవారు, చాలా అనుభవం ఉన్నవారు. వారికి ఎంతో నేపు మాట్లాడ గల్గిన శక్తివుంది. నేను ఇదేమీ చదవకుండానే పైపైన ఔట్‌లైన్స్ చూసి నాకు ఉన్న అనుభవంతో చెబుతున్నాను.

నేను మనవిచేసేదేమంటే సహకార రంగమంత మంచిది ఇంకొకటి లేదు. అన్ని పనులు సహకార రంగంలో చేయవచ్చు, కాని అన్నీ నాశనం చేశారు. ఆ వ్యవస్థనే నాశనం చేశారు. ఒక సూపర్ బజారు పెట్టడం, దానిని ఒకరికి ఇవ్వడం, అది దివాళా చేయడం, కొన్ని లక్షలు పోంబంది. ఆ నిర్వచనాన్నే నాశనం చేశారు. నేను ఎవరినీ ఏమి అనడంలేదు. నేను ముఖ్యంగా, ఇకనైనా సహకార రంగం ఉండాలి, ప్రజలకు సబ్ స్టాండర్డ్ కాకుండా మంచివస్తువులను అందించాలి అని కోరుతున్నాను. ఈనాడు అన్నిటిలో కల్తీయే. నూనెలో కల్తీ, ఇంకొక వస్తువులో కల్తీ. సహకార రంగంపై ఒక నమ్మకం కలిగించాలి. ఒక సూపర్ బజారుకు వెళ్తే మంచి వస్తువులు ఇస్తారనే ఒక నమ్మకంతో ప్రజలు అక్కడకు వెళతారు. ఆ నమ్మకాన్ని కలిగించాలి. ఆ పరిస్థితులను తీసుకురావాలి. ఎరువులు కాని, పురుగు మందులు కాని, పెస్టిసైడ్స్ కాని అక్కడ కొంటే గ్యారంటీ ఉంటుందనే నమ్మకాన్ని కలిగించాలి. అటువంటి పరిస్థితులను ప్రభుత్వం కలిపించాలి. అలాగే మనం తీసుకునేనిర్ణయాలు బాగుండాలని మనవిచేస్తున్నాను.

నేను ఏమర్శనా భావంతో చెప్పడంలేదు. నిజానికి నా ఆదుర్దా. నేను రైతు కుటుంబంలో పుట్టాను. ఈ సహకార రంగం ఇట్లానే ఉందా అనే ఆలోచన ఇదంతా చూస్తుంటే, చాలా మంది మాట్లాడింది వింటుంటే అర్థమవుతోంది. మరొకసారి ఆమెండ్‌మెంట్ చేయాల్సి వస్తే చేయండి. ప్రజలకు ఉపయోగపడేటట్లు నాణ్యత కలిగిన వస్తువులను అందించాలి. ఇతర స్టేట్స్‌లో సహకార రంగం ఎట్లా ఉందో చూడండి. దానిని బట్టి మనం నేర్చుకోవచ్చు.

కాని ఎక్కడికక్కడ పోలీసు కేసులే, దాని మీద కోట్ల రూపాయలు పెట్టడం, సైట్ ఆఫ్ చేయడం. ఇదంతా ఎందుకు చేస్తున్నామంటే, సరియైన ఆడిట్ లేక, ఆడిట్ లేక, ఏమైనా అంటే, ఒక ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అయన అక్కడ ఒక కోటి రూపాయలి మిస్ - అప్రాప్రియోట్ చేస్తే, ఇక్కడ ఇంకొక కోటి రూపాయలు చేసే పరిస్థితి ఉందని మనవి చేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు: అధ్యక్షా, నేను రేపు మాట్లాడతాను, మిగిలిన వారికి అవకాశం ఇవ్వండి.

SRI P.ASHOKA GAJAPATHI RAJU:- Speaker Sir, we have to complete these demands at any cost to-day itself. Otherwise, we are doing a gross injustice. In this regard, I request the Hon'ble Members of this august House to co-operate with the Chair to complete all these demands.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, ఈ రోజు సివిల్ సప్లయిస్, కోపరేషన్, ఫారెస్ట్స్, యానిమల్ హజ్బెండరీ, ఫిషరీస్ - చాలా డిమాండ్లు ఉన్నాయి. కాని ప్రభుత్వం తరపున ఈ వాళే వైండ్‌అప్ చేయాలనే ఆలోచన ఉంది కాబట్టి నేను కూడా కొన్ని సూచనలు ప్రభుత్వానికి తమ ద్వారా ఇవ్వదలచాను.

అధ్యక్షా, ఈ డిమాండు అన్ని డిమాండ్ల కెల్లా అతి ప్రధానమైనది. రైతులు, రైతు కూలీలు, వారికి అనుబంధంగా ఉన్న ఇతర వర్గాలు అతి ప్రధాన మైనవి. ఈ దేశంలో రైతు గురించి ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ముదు కాని, ఎన్ని కల తరువాత కాని మాట్లాడడం చాలా వరిపాటి. ఈ జాతి జీవనానికి రైతు వెన్నెముక. అంతే కాకుండా ఒక ప్రధానవైన పాత్రను ఈనాడు రైతులు, రైతు కూలీలు పోషిస్తున్నారు. ఆర్థికవరంగా కూడా రైతు చాలీచాలని వెట్టుబడితో రాష్ట్ర ఆదాయాన్ని ఈనాడు పెంచుతున్నాడు. రాష్ట్ర ఆదాయం అంటే బడ్జెట్‌లో ఇన్ని కోట్లరూపాయలు, అన్ని కోట్ల రూపాయలని మనకు కనిపించకపోయినా, తన శ్రమ శక్తిని వెట్టుబడిగా వెట్టి రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతున్నాడు.

ఈ రాష్ట్రంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థ కాని, ఎన్నికల వ్యవస్థకాని - వీటిని నిర్మాణం చేసేది కూడారైతే. ఈ ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాని, మొత్తం భారత దేశ ఆర్థిక వ్యవస్థను కాని రూపొందించేది కూడా రైతే, అని మనకందరికీ తెలుసు.

కాని ఈనాడు రైతుకు సహాయకరంగా ఉండడం కొసం మనం రూపొందించిన వ్యవస్థలు - చదువుకున్న అధికారులున్నారు. బ్రహ్మాండంగా ఉత్పత్తినిచ్చే వంగడాలను శాస్త్రజ్ఞులు రూపొందించారు, రైతుల కోసం సహకారరంగంలో మనం ఎన్నో నెల కొల్పాము. రైతు ముంగిటనే ప్రభుత్వాన్ని ఇవ్వడం కోసం మాండలిక వ్యవస్థను ఇవ్వడం జరిగింది. కాని ఈనాడు రైతుకు సహకరించడంలో ఈ అన్ని వ్యవ స్థలూ విఫలం అయిన సంగతి రైతుకు తెలిసినప్పటికీ, అధికారులు కేవలం రాజకీయ ప్రాబల్యం కోసం, వారి అవసరాలకు అనుగుణంగా విధి లేని పరిస్థితులలో వారికి అపారమైన జ్ఞానం ఉన్నప్పటికీ దానిని ఉపయోగించే అవకాశం లేకుండా పోతోంది.

రాజకీయ నాయకులు, వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ కేవలం ఎన్నికలలో ఏ విధంగా గెలుస్తామనే ఆలోచిస్తున్నారు తప్ప సరియైన ఒక విధానాన్ని రూపొందిం చలేకపోతున్నారు. ఇంతకు ముందు విప్‌గారు చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి

జోడెద్దుల, కాడి గుర్తు పోయే, ఇంకొకరికి నాగలి గుర్తు పోయింది. ఒక రైతుకు పూర్తి విశ్వాసాన్ని సమగ్రంగా కలిగించడంలో రాజకీయాలు విఫలమయ్యాయి. కాని రైతుకు ఈ విషయాలు తెలుసు. ఈనాడు రాష్ట్రంలో ఒక విప్లవం వల్ల రైతులు ముందుకు వస్తున్నారు. వారికి తెలిసినప్పటికీ కేవలం ఒక రాజకీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం రాజకీయ పార్టీలను ఎన్నుకుంటున్నారు. కాని రాజకీయ నాయకులు వారి సమస్యలకు పరిష్కారం కనుగొనలేకపోతున్నారని వారికి తెలుసు.

ఈనాడు రైతు కాష్టార్జితం వల్లనే రాష్ట్ర బడ్జెట్ నడుస్తోంది. బస్సులకు కాని, మోటార్లకు కాని, విమానాలకు కావలసిన ఇంధనాన్ని కాని పరోక్షంగా రైతు తన కష్టార్జితంతోనే సంపాదించి పెట్టే పరిస్థితి ఉది. సహకారం రంగం మాండలిక వ్యవస్థ కాని రైతు పండించే పంటలు ఖరీఫ్, రబీలను నిర్ణయించడంలో విఫలం అవుతున్నాయి. సరియైన సమయంలో రైతుకు పెట్టుపైడ్స్ ఇవ్వడంలో కాని, ఫెర్టిలైజర్స్ ఇవ్వడంలో కాని, విద్యుచ్ఛక్తి ఇవ్వడంలో కాని, గిట్టుబాటు ధరను ఇవ్వడంలో కాని అన్నిటిలోనూ మనమందరమూ ఘోరంగా విఫలం అవుతున్నాము.

ఈనాడు రైతు పండించే పంటలు చూస్తే తమ శ్రమ శక్తిని ఎవరూ పెట్టుబడిగా తీసుకోవడంలేదు. ఈనాడు అభివృద్ధి చెందిన దేశాలు, పెద్దపెద్ద పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా 70 శాతం సబ్సిడీలను రైతాంగానికి ఇస్తున్నాయి. కాని మన దేశంలో కేవలం చాలీచాలని వర్సంటేజ్ సబ్సిడీ కోసమై మనం ఖర్చు చేస్తున్నాము. రైతులను ఒకసారి చూస్తే, ఒక ఎకరంలో రైతు చెరకు పంట పండిస్తే, తనకు రూ.6,000/- ఆదాయం వస్తుంది. తనకు రూ.6,000/- ఆదాయం వస్తే, ప్రభుత్వానికి పరోక్షంగా పన్నుల రూపేణా రూ.9,500/- వస్తున్నాయి.

రైతు మీద ఈనాడు ప్రతిసారి శ్వేత పత్రాలను, విమర్శనాస్త్రాలను సంబంధించడం జరిగింది. మనకు అవకాశం ఉంది. కాబట్టి, అధికారం ఉంది కాబట్టి, రైతుల వల్లనే రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని మనం విమర్శలు చేశాము కాని, న్యాయంగా, శాస్త్రీయంగా ఆలోచిస్తే, రైతుతోనే కాదు, తన కుటుంబ సభ్యులతో కూడా కలసి మట్టిలో కష్టపడి పంటలు పండిస్తే వచ్చే లాభం, చెరకు పంటనే చూసుకుంటే ఎకరానికి, రూ.6,000/- ఆతనికి వస్తే, ప్రభుత్వానికి రూ.9,500/- లకు పైగానే లాభం వస్తుందని మనవిచేస్తున్నాను.

6.50 సా : ఒక ఎకరానికి 35 టన్నుల చెరకు దిగుబడి వస్తే ప్రభుత్వానికి టన్నుకు రూ.90/- చొప్పున మొత్తం రూ.3,150/- ప్రభుత్వానికి పన్ను రూపేణా వస్తుంది. ఒనా స్పిరిట్ ఎకరానికి 30 శాతం చొప్పున రూ.2,400/- వస్తుంది. మొలాసిస్, ఆల్కాహాలుపీటి మీద 20 శాతం చొప్పున రూ.1,500/- లు ఈ రోజు రైతు మీద భారం పడి ప్రభుత్వానికి లభిస్తున్నది. బియ్యానికి సంబంధించి ఎకరానికి 20 క్వింటాల్ దిగుబడి వస్తే రూ.2,000/- ప్రభుత్వానికి లాభం వస్తుంది. రైతుకు కేవలం రూ.1,500/- మాత్రమే కాని ప్రభుత్వానికి రూ.2,000/- ఆదాయం వస్తుది.

రైతు పండించిన ఎకరం వరి పంటకు ఈనాడు కేవలం రూ.1500/- మాత్రమే వస్తుంది. ఇందులోనే అతను తన ఋణాలు చిత్తనాలు, పురుగుమందులు వగైరా అన్నీ ఉంటా. రైతు తన పంటను అమ్ముకోడానికి అంటే జిల్లాలవారీగా అయితే అంక్షలు ఉన్నయి. అదే వేరే వస్తువు విదయినా అమ్ముకోడానికి అలా లేదు. దీని వల్ల రైతు నష్టపోతున్నాడు. పొగాకు గురించి చెబుతాను. సిగరెట్ల రూపంలో ఒక కిలో పొగాకుకు రూ.120/- లు ప్రభుత్వానికి ఈ రోజు ఆదాయం లభిస్తుంది. ఎకరానికి 100 కిలోల పొగాకు దిగుబడివస్తే ప్రభుత్వానికి రూ.12,000/- ఆదయం వస్తుంది. రైతుకు ఏమీ రావడం లేదు. ప్రభుత్వానికి రూ.12,000/- ఆదాయం వస్తే, రైతుకు ఖర్చులు పోగా కేవలం రూ.5,000/- మాత్రమే లభిస్తుంది. చెరకు, వరి పొగాకు విషయం చూసినా రైతు మట్టిలో కలిసిపోయి తన శ్రమను పెట్టుబడిపెట్టి ప్రభుత్వానికి లభాన్ని తెచ్చి పెడుతున్నాడు. ఈ లాభాన్ని చాలా స్పష్టంగా చెప్పడం లేదు. వాకి లెక్కలు చెబుతున్నారు. రైతు వల్లనే ఈనాడు అంతా, రైతే వెన్నెముక అంటూరైతు మీద భారం వేస్తున్నారు. కాని ఈనాడు రైతులను అవమానవరచే విధంగా మాట్లాడుతున్నారు. రైతులకు సబ్సిడీ ఇవ్వడం వల్ల ప్రభుత్వం దివాలా తీసిందని అనడం భావ్యం కాదు. ఈనాడు రైతులు ఆంధ్ర దేశంలో జాగృతులవుతున్నాడు. ఇది అందరికీ తెలిసిన విషయం. 1995-96 సంవత్సరంలో లో-వోల్టేజ్ కారణంగా రైతులకు జరిగిన నష్టం చెబుతున్నాను. మోటార్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవన్నీ కాలిపోతే రూ.10 కోట్లు నష్టం జరిగిందని అంచనా, కేవలం మోటార్స్ స్టార్టింగ్స్, ట్రాన్స్‌ఫార్మర్ వీటి రిపేర్లకుగాను రూ.10 కోట్లు ఆంధ్ర రాష్ట్రంలో రైతులకు ఖర్చు అయిందని అన్నారు. భారతీయ ఆగ్రో ఎకనామిక్ రీసర్చ్ సెంటర్‌వారి సర్వే ప్రకారం పంటలన్నీ ఎండిపోతే దాదాపు రూ.720 కోట్లు రైతులకు నష్టం చేకూరిందని తేల్చి చేప్పారు. గత 10 సంవత్సరాల లెక్కలు తీసుకుంటే ప్రభుత్వ కార్యక్రమాల వల్ల రైతులకు వాటిల్లిన నష్టం రూ.3,600 కోట్లని ఈ రీసర్చ్‌వారు ఎనలైజ్ చేసి చెప్పారు. వారికి మోటార్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, లేవు, వాటిని పెట్టమని పదే పదే చెప్పడం జరుగుతోంది. ఐ.ఎ.ఎస్., ఇతర అధికారులు ఎంత సమర్థవంతులు అయినప్పటికీ ప్రభుత్వం చేతుల్లనే అంతా ఉంది. అధికారులంతా విసిగి పోయారు. ప్రభుత్వం ఏది చెబితే మీరూ అదే చెబుతారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే వారు ఏది చెప్పమంటే అదే చెబుతారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే వారు ఏది చెప్పమంటే అదే చెబుతారు. అందుకే రాష్ట్ర పరిస్థితి దివాళా తీసింది. రైతుల మీద బ్రహ్మాండంగా బాణాలు సందిస్తున్నారు. ఈనాడు విద్యుచ్ఛక్తికి సంబంధించి రైతులకు సబ్సిడీ లభించడం లేదు. ఎందుకంటే విద్యుచ్ఛక్తి బోర్డ్ నష్టాల్లో ఉందని చెబుతున్నారు. రైతుల వల్ల ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నష్టపోలేదు. రైతులే ఈ రాష్ట్రానికి అంటే అందరికీ అన్నం పెడుతున్నారు. రెండు రూపాయల కిలో బియ్యం వారే అందిస్తున్నారు. ఇటువంటి రైతులను అవమానపరచడం సరయిన పద్ధతి కాదు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్స్ సందర్భంలో చెబుతుందని ఆశిస్తున్నాము. మోటార్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టకపోయినా రోజుకు పదముడున్నర గంటలు 365 రోజులు విద్యుచ్ఛక్తిని నిరంతరం ఇచ్చేటట్లయితే యూనిట్‌కి 3 పైసలు పడుతుందని లెక్క. కానీ

రోజుకు ఎన్ని గంటలు విద్యుచ్ఛక్తి ఉంటుందనేది మనకు తెలుసు. ప్రతి రోజు పదముడున్నర గంటలు విద్యుచ్ఛక్తి వస్తున్నట్లు భావించి మోటార్స్ లేకున్నా ఊహించి రైతుల నుండి రూ.1500 కోట్లు విద్యుచ్ఛక్తి బోర్డ్‌కి నష్టం వస్తోందని చెప్పడం హాస్యాస్పదం. దానిని అలోచించాలి. మెదక్ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్స్, మోటార్స్ పెట్టారు. నిజామాబాద్ జిల్లాలోనూ పెట్టారు. విద్యుచ్ఛక్తి బోర్డ్ వారు స్లాబ్ రేట్ వసూలు చేస్తున్నామని చాలా స్పష్టంగా చెప్పారు. రైతుల ద్వారా విద్యుచ్ఛక్తి బోర్డ్‌కి వచ్చే ఆదాయం బాగానే ఉంది. అయినప్పటికీ రైతులను అవమానపరుస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ రూ.2000 కోట్లు రైతుల మీదే వెడుతున్నారు. ఇండ్రస్ట్రీస్ పిలిఫరేజ్, అక్రమంగా ఉన్న కనెక్షన్స్ ఇవన్నీ కూడా రైతు మీదనే రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమయినప్పటికీ పొగాకు, వరి మొదలయినవి చూస్తే రైతే ప్రభుత్వానికి సబ్సిడీ ఇస్తున్నట్లు చాలా స్పష్టంగా తెలుస్తోది. ప్రభత్వానికి ఆదాయం వస్తోంది. మొత్తం మీద రైతుకి నష్టం వస్తోందని మనవిచేస్తున్నాను. ప్రాజెక్టుల్లో నీరు లేకపోయినా, వర్షాలు సరిగ్గా పడకపోయినా, సింగరేణి కాలరీస్‌లో సమ్మె జరిగినా దేని వల్లనయినా ప్రభుత్వానికి నష్టం సంభవిస్తే అది కూడా రైతుల మీదనే రుద్దే పరిస్థితి ఈనాడు ఉంది. రైతుకు సంబంధించి గిట్టుబాటు ధరకుగాను కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల మీద కనీస మద్దతు ధర ఫిక్స్ చేస్తున్నారు. రైతుకు పండించిన పంటకు ఏ ధర ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉంటుంది. కేవలం సపోర్ట్ ప్రైస్ నిర్ణయిస్తున్నారు. పరిశ్రమలో తయారవుతున్న ప్రతి వస్తువుకి వీరయనాకూడా వారే ధర నిర్ణయిస్తారూ. పెట్టుబడి, ఖర్చు వచ్చే లాభం అన్ని కలిపి ధర నిర్ణయించే పరిస్థితి ఉంది. కాని రైతుకు సంబంధించి మొత్తం ఖర్చు మీద 10 శాతం యాజమాన్యం ఖర్చు లెక్కబెట్టడం లేదు. రైతుల శ్రమ శక్తిని లెక్కబెట్టే పరిస్థితి లేదు. యాజమాన్యం ఖర్చు 10 శాతం ఖచ్చితంగా లెక్కలోకి తీసుకొని పండించిన ధాన్యానికి ధర నిర్ణయం చేయాలని ఎన్నో కమిటీలు చెప్పినాకూడా ప్రభత్వ అధికారులు అది ఆలోచించడం లేదు.

7.00 రా : ఈ 10 శాతం యాజమాన్య ఖర్చులను కలపక పోవడం వల్ల 10 సంవత్సరాలు మనం క్యాటగిరైజ్ చేస్తే ఆంధ్రరాష్ట్రంలోని రైతులు సుమారు నాలుగు వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. దీనిని ఆలోచించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు.

అధ్యక్ష, "సపోర్ట్ ప్రైస్‌ని" ఢిల్లీలో ఉన్నవారు నిర్ణయిస్తున్నారు. ఐ.ఎ.ఎస్. తదితర అధికారులను నేను తప్ప పట్టడం లేదు. మారుమూల ప్రాంతాలలో ఉన్న రైతుల వ్యవసాయ విధానానికి, సెక్రటేరియట్‌లో ఉన్న ఈ వర్గతులకు మధ్యన సంధాతగా ఎవరూ లేరని మనవి చేస్తున్నాను. ప్రజల వద్దకు పాలనలో తీసుకువెళ్లన వారందరిని సమాక్య వరచే సంధాతలు లెకపోవడం వల్ల ఈ నాడు ఒక వైరుధ్యం ఎర్పడిందని కూడామనని చేస్తున్నాను. అల్లం ధర, బెల్లం ధర, వసుపు ధర మొద లైన వాటి ధరలను ఢిల్లీలోనే నిర్ణయిస్తున్నారు. ధరలు నిర్ణయించడానికి ఒక పద్ధతి లేదు. దాని గురించి రాష్ట్రంలో కానీ, కేంద్రములో కానీ చర్చలు జరగడం లేదు. చెరకు ఏ విధంగా ఉంటుందో, వసుపు ఏ విధంగా ఉంటుందో కూడా చూడని అధికారులు విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. ఉన్నత కుటుంబాలలో పుట్టిన వారు,

విద్యార్థులు బావిని కూడా చూసి ఉండరు. నీరు బావిలోంచి తీసుకొంటారని కూడా అలోచించరు. ఫ్రిజ్‌లో నీరు దొరుకుతోంది కాబట్టి దానినే బావి అనుకోనే పరిస్థితులు పట్టణాల విద్యార్థులలో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఢిల్లీలో ధరలు నిర్ణయించే పరిస్థితులు ఉన్నాయి. ఒక ఉదాహరణ చెపుతాను. ధరలు నిర్ణయించడానికి ఒక ఉన్నత స్థాయి సంఘం అనకాపల్లికి వచ్చింది. ఒక యువ ఐ.ఎ.ఎస్. అధికారి ధరలు నిర్ణయించడానికి వరి చూస్తున్నాడు, వేరుశెనగ చూస్తున్నాడు. అక్కడ బెల్లం ముద్దలు ఉన్నాయి. దానిని చూచిన తరువాత ఆ అధికారి ఈ బెల్లం కాయే ఇంత పెద్దగా ఉంటే చెట్టు ఎంత పెద్దగా ఉంటుందో అన్నాడు. ఇటువంటి వారు ధరలు నిర్ణయించే పరిస్థితులు ఉన్నాయి. ఈ విధానం మారాలి. రైతుకి, అధికారులకి మధ్యన, సెంటిఫిక్ అనాలసిస్ చేసే వారి మధ్యన చాలా వైరుధ్యం ఉంది. అదే పద్ధతిలో ఈనాడు రైతులపై విమర్శనాస్త్రాలు సంధించేప్పుడు కూడా మనం ఆలోచించాల్సిన అవసరం వుంది. రవాణా వేర మీరు అంక్షలు విధిస్తున్నారు. పరిశ్రమలలో తయారైన వస్తువులు ఎక్కడికైనా వెళ్లవచ్చు. ఈ సింగల్ పాయింట్ టాక్స్‌న్ తప్ప, అంక్షలు లేవు. కానీ రైతు ఈనాడు ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకి తీసుకు వెళ్లే పరిస్థితి లేదు. 1995-96 వ సంవత్సరంలో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 110 టన్నులు కాగా, 40 లక్షల టన్నులు ... అంటే 60 లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు వ్యవసాయ దారుల నుంచి సేకరించింది. క్వింటాల్‌కి 50 రూపాయలు నష్టపోయింది. 1995-96 వ సంవత్సరంలో ఈ విధంగా అంక్షలు విధించడం వల్ల 36 కోట్ల రూపాయలు నష్టపడ్డారని తెలిసింది. పరిశ్రమలకు ఏర్పాటు చేయడం కోసం బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. దేశంలో దాదాపు 4 వేల పరిశ్రలకు 40 వేల కోట్ల రూపాయలు ఋణాలుగా ఇచ్చాము. కానీ రైతులకు ఋణాలు నామమాత్రంగా ఇచ్చే పరిస్థితి ఉంది. నాబార్డ్, కో-ఆపరేటివ్ సొసైటీలు, ప్రాథమిక సొసైటీలు మొదలైన వన్నీ సక్రమంగా పనిచేయక సవ్యంగా రైతులకు ఋణాలు అందించడంలో విఫలమయ్యాయి. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న దాదాపు 52,604 సొసైటీలు, వివిధ శాఖలు ఏ మేరకు పనిచేస్తున్నాయో తెలియదు. శ్రీ దేవయ్యగారు మంత్రిగా వచ్చినప్పటి నుంచి 33 వేల సొసైటీలు బ్రహ్మాండముగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇది వాస్తవానికి దూరంగా ఉందని మనవి చేస్తున్నాను. పని చేయడం లేదు. 4610 ప్రాథమిక సొసైటీలు ఉంటే అందులో రెండు శాతం, మూడు శాతం కూడా సరిగా పనిచేసే పరిస్థితిలో లేవు. ఈ సొసైటీల గురించి ఒక ఉదాహరణ చెపుతాను. కరీంనగర్ జిల్లాలో ఒక సొసైటీలో 10, 15 సంవత్సరాల క్రితం పదవీ విరమణ కాబడిన ఉద్యోగుల కోసం రెండు కోట్ల రూపాయలు ఇచ్చారు. కంపాషనేట్ గ్రౌన్డ్స్‌లో కూడా అప్పాయింట్‌మెంట్స్ చేశారు. ఆర్డర్స్ ఎందుకు ఇచ్చారో తెలియదు. నష్టాల ఊబిలో ఉన్న సహకార సంఘాలలో అక్కడ చాలా కుంభకోణాలు ఉన్నాయి. ఈ శాసనసభలో ఎన్నో సందర్భాలలో విమర్శలు వచ్చాయి. గజ్వెల్ సొసైటీలో, చనిపోయిన వారికి, అసలు పుట్టని వారికి ఋణాలు ఇచ్చినట్లుగా నమోదైనాయి. రాష్ట్రంలో ఉన్న 22 జిల్లాలలో ఉన్నటువంటి సహకార బ్యాంకులకి రైతులు ఈనాడు 1467.93 కోట్ల రూపాయలు పేమెంట్ చేయాలి.

బుణాల వసూళ్లలో మీరు కేవలం 22.84 పర్సెంట్ మాత్రమే రికవరీ చేశారు. అంటే 335.25 కోట్ల రూపాయలు మాత్రమే మీరు రికవరీ చేశారు. డిస్ట్రిక్ట్ కో- ఆపరేటివ్ సొసైటీలో అన్నీ దివాళా తీశాయి. ఏ ఒక్క సొసైటీ కుంభకోణాలకు అతీతంగా ఉందో తెలుపుతూ రాష్ట్రప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయమని సూచిస్తున్నాను. అప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుంది. సొసైటీలు అన్నీ కుంభకోణాల వలలో చిక్కుకుని ఉన్నాయని మనవి చేస్తున్నాను. సొసైటీలన్ని లాస్‌లలో ఉన్నాయి. సొసైటీలు, రైతులకు అప్పు ఇచ్చే పరిస్థితిలో లేవు. ప్రభుత్వం ద్వారా విద్యుచ్ఛక్తి రావడం లేదు. సరైన విత్తనాలు సరఫరా చేయడం లేదు. వేసిన విత్తనాలు మొలకెత్తడం లేదని అన్ని జిల్లాల నుంచి వార్తలు వస్తున్నాయి. ఇన్ని జరుగుతున్నా ఏదో రైతు పండిస్తూ ముందుకు వెళుతున్నాడు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు నష్టపోయినప్పుడు ప్రభుత్వం రైతుకి బాసటగా నిలవడానికి చట్టపరమైన నిర్ణయం తీసుకొన్నా సరిపోతుంది. రైతు ఈనాడు వ్యవసాయం చేసి 100 కోట్ల రూపాయల అదాయం పెంచుతున్నాడంటే ప్రభుత్వం పెట్టుబడివల్ల కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పెట్టుబడి లేకుండా, రైతు యొక్క శ్రమశక్తి ద్వారా ఈనాడు రాష్ట్ర ఆదాయం పెంచుతుంటే సహకారరంగం రైతులకు సహకరించడం లేదు.

కేవలం వారి జీత భత్యాల గురించే చూసుకొంటున్నారు. సొసైటీలలో పనిచేస్తున్న వారి జీత భత్యాల గురించే రైతుల దగ్గర నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఒక పరిశ్రమ వీర్పాటుకు ఆ పారిశ్రామిక వేత్త కేవలం 10 శాతం మాత్రమే పెట్టుబడి పెడితే మిగిలిన 90 శాతం బ్యాంకులు బుణాలు ఇస్తాయి. కాని ఆ పారిశ్రామిక వేత్త తిరిగి చెల్లించకుండా, పెట్టిన పరిశ్రమ సిక్ అయిందని ప్రకటిస్తాడు. అప్పుడు అతని వద్ద నుంచి డబ్బులు వసూలు చేసే పరిస్థితి లేదు. అతను వేరే రాష్ట్రంలో మళ్లీ మరో యూనిట్ పెట్టుకొంటాడు. కానీ మీరు రైతుకి బుణం ఇచ్చి చక్రవడ్డీ వేస్తున్నారు. అసలు కంటే వడ్డీ మించిపోతోంది. గ్రామాలలో, మారుమూల ప్రాంతాలలో అసలు కంటే వడ్డీ మించిపోయినా 10 సంవత్సరాలు వడ్డీనే కట్టించుకున్నారు. ఇటువంటి పరిస్థితులు గ్రామాలలో ఉన్నాయి. వీటి గురించి రాష్ట్ర వ్యాప్తముగా మీరు ఆలోచించాలి. రైతు తీసుకొన్న వెయ్యి రూపాయలు బుణాన్ని వసూలు చేయడానికి మీరు రెండు వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈ బుణ మాఫీ చేసే ఒక పునారారంభ వ్యవసాయ విధానాన్ని తీసుకు వచ్చే విధంగా ఆలోచన చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో వేల కోట్లాది రూపాయలు భర్పు పెట్టారు. ఒక పునరారంభ వ్యవసాయ విధానాన్ని తీసుకువచ్చి రైతులకు నమ్మకం కల్గించారు. ఈనాడు నమ్మకం కల్గించే పరిస్థితులలో మీరు లేరు. తమిళనాడులో చక్రవర్తిగారు ఉన్నప్పుడు రాజాజీ యాక్ట్ అనేది వచ్చింది. అసలుకంటే వడ్డీ మించినట్లైతే ఆ పెట్టుబడిని రద్దు చేయాలి. దీనినే యుజిరెన్ లోన్ యాక్ట్ అంటారు. మీరు దీనిని ఇక్కడ అప్పలయి చేస్తున్నారా? ఆ చట్టం గురించి అలాగే అన్ని చట్టాలను క్రోడీకరించి రైతులకు ఆమోదయోగ్యమైన చట్టాన్ని చేయాలని మీరు ఆలోచన చేశారా? లేదు. ఎప్పుడు ప్రభుత్వం ఈ విషయమై చర్చించుటకు అధికారులతో సమావేశం వీర్పాటు చేయలేదు. ఈనాడు పారిశ్రామికవేత్తల దగ్గర నుంచి

డబ్బు వసూలు చేయలేరు. పారిశ్రామికవేత్త దివాళా తీస్తే మళ్లీ ప్రభుత్వం అతనికి లోన్స్ ఇచ్చే విధంగా సహకరిస్తుంది. బ్యాంకువారు మళ్లీ ఋణాలు ఇస్తున్నారు. వందలాది కోట్ల రూపాయలు తీసుకొని అవి కాజేసి నేను ఇండస్ట్రీని నడపలేదు మరో 100 కోట్లు కావాలంటే బ్యాంకులు సహకరిస్తున్నాయి.

7.10 రా : అంతేకాదు ఆయన ఇండస్ట్రీలో వున్నప్పుడు ఏర్‌కండీషన్ కార్లలో తిరిగేవాడు. ఇప్పుడు సిక్ యూనిట్ అయినప్పుడు బస్సులోనూ, రిక్షాలోనూ తిరగలేడు కనుక అతనికి మళ్లీ సిక్ యూనిట్ కనుక బ్యాంకు వారు లోను యిచ్చి మళ్లీ ఏర్ కండీషన్ కారు యిస్తున్నారు.

జిల్లాల వారీగా మీరు బ్యాంకుల వారి క్రెడిట్ డిపాజిట్స్ రేషియో చూడండి. వారికి కోట్లాది రూపాయలు డిపాజిట్లు వస్తున్నాయి. అయినా మనం, మన ప్రభుత్వం, మన మంత్రులుగానీ బ్యాంకులను ఆదేశించే శక్తిలేనివాళ్లం. రిజర్వు బ్యాంకు రూల్స్ గైడ్ లైన్స్ ప్రకారం మనం వారిని ఏమీ చేయలేని అశక్తులం ఈనాడు వారు మనకు క్రెడిట్ డిపాజిట్ రేషియోను సరిగా చూపడం లేదు. డబ్బులన్నీ స్కాంలలో పోతున్నాయి. రైతుల డబ్బులు కూడా స్కాంలో పోతున్నాయి. కానీ డి.ఆర్.డి.ఏ. లోన్స్‌గానీ, మిగతా లోన్స్‌గానీ యివ్వాల్సి వస్తే చిన్నకారు, సన్నకారు రైతులను తిప్పకుంటారు. లోన్స్ ఒక పట్టాన యివ్వరు. మరి పరిశ్రలకు మాత్రమే లోన్స్ యిస్తున్నారు. ఏర్ కండిషన్ కారు యిస్తున్నారు. అతను ఆ డబ్బు తిని రెండు మూడు మాసాలలో ఎక్కడికో వేరే దేశానికి పోతున్నారు. కానీ రైతులకు యిచ్చిన వందో, వెయ్యో రూపాయల బాకీ పడితే సహకార సంఘాలు కష్టాలలోవున్న రైతుల నుండి కేవలం జీతభత్యాలకోసం, కుంభకోణాలకు పెట్టేందుకుగాను అప్పలను వసూలు చేసుకుంటాయి. ఆ బాకీలు వారు యివ్వలేని పరిస్థితిలో వుంటే బ్యాంకు అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ఎలక్ట్రిసిటీ మోటార్స్‌నో, పశువులనో, లేక వారు పండించుకున్న ధాన్యాలనో, ఇంట్లోని వస్తువులనో జప్తు చేసుకుని వస్తారు. రైతు భార్య మెడలోని మంగళ సూత్రాన్ని కూడా తెచ్చుకున్న సందర్భాలు వున్నాయి. మంత్రిగారు ఆశ్చర్యంగా చూస్తున్నారు. మంత్రిగారు ఎం.ఎల్.ఏ. గా కాకముందు కావచ్చు, కరీంనగర్‌లో నేరెళ్ల నియోజక వర్గంలో జరిగిన విషయం చెపుతాను. కేసు బుక్ చేయడంకూడా జరిగింది. మరలాంటప్పుడు మనకు రైతులపై ఏమి గౌరవం వుంది? రైతులకు కృషికి తగిన ఫలితాన్ని మనం యివ్వడం లేదు. రైతుల రుణాలను మాఫీచేసి మరొక కొత్త రూపంలో రూపొందించివట్లయితే ఏవిధంగా వుంటుందో ఆలోచించండి. ప్రస్తుతం వున్న వ్యవస్థ జీతభత్యాలకోసం రైతులనుండి బాకీలను వసూలుచేస్తున్నారు. అలాకాకుండా ఒక కొత్త రూపాన్ని యివ్వవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. గతంలో మొట్టమొదటిసారిగా 1977లో అగ్రికల్చరల్ రూరల్ ఇన్‌డిటెనిస్, రిలీఫ్ యాక్టు అన్నది శ్రీమతి ఇందిరాగాంధీచే ప్రవేశ పెట్టబడింది. అందులో 5 ఎకరాలలోపు భూమివున్న రైతులోను తీసుకుంటే, అతను కట్టలేకపోతే ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం ఆ సంవత్సరం రైతు చెల్లించవలసిన డబ్బులు it is deemed tohave been paid.

ఈ రిలీఫ్ యాక్ట్ నెంబర్ 7 ఆఫ్ 1977గా కొన్ని సంవత్సరాలు చేశారు. దానిని కొంత కాలం ఎక్స్‌టెండ్ చేశారు. ఈ యాక్ట్ ఒకసారి 45 ఆఫ్ 87గా కొన్ని సంవత్సరాలు వుంది. తరువాత 31-5- 1989లో దీనిని యిచ్చారు. దాని తరువాత యాక్ట్ 90లో మళ్లీ పెట్టారు. ఈ చట్టం 5 ఎకరాలలోపు భూమి వున్న లోను తీసుకుని అప్పతీర్చలేని పేద రైతులకు బాసటగా వుండటం కోసం చేయబడింది. మీరు దీనిగురించి ఆలోచించడంలేదు. ఆ చట్టం వుందీ లేనిదీ అన్నవిషయం కూడా చాలా సందర్భాలలో అధికారులకు ప్రభుత్వానికి కూడా తెలియదు. గతంలో మాధవరావుగారు అగ్రికల్చరల్ సెక్రటరీగా వున్నప్పుడు ఈ విషయాన్ని శాసన సభలో ప్రస్తావించినప్పుడు దీనిని వెరిఫైచేసి, ఎం.ఆర్.ఓ.తో వేరిఫై చేసి ఈ యాక్టును ఎక్స్‌టెండ్ చేశాము. 1990 తరువాత ఈనాటి వరకు ఈ చట్టాన్ని ఎక్స్‌టెండ్ చేయలేదు. దీనివల్ల మీరు ఏమి సహాయంచేస్తున్నట్లు? కాబట్టి ఈ చట్టం మళ్లీ చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలోని రైతులకోసం వెంటనే నోటిఫికేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల రైతులు మీపై ఒక నమ్మకాన్ని పెంచుకుంటారు. ఈనాడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కారణం వారికి తాము చేసిన అప్పులు తీర్చే అవకాశాలు లేకపోవడమే. కానుక మీరు ఈ చట్టం కోసం నోటిఫికేషన్ యిచ్చి రైతులను ఆదుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇకపోతే కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులు డబ్బు తీసుకుని సీడ్స్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఆ వంగడాలు అత్యంత ప్రాముఖ్యతను కలిగి వున్నాయి. అయితే రైతులకు యివ్వబడే నిధులు కొంతవరకు దుర్వినియోగం కాబడుతున్నాయి. వాటిని ప్రభుత్వం గమనించి సమగ్రమైన చట్టాన్ని రూపొందించవలసిందిగా కోరుతున్నాను. ఈ వ్యవసాయానికి సంబంధించిన సీడ్స్ ఉత్పత్తిలో అత్యంత ప్రాముఖ్యతను పొందినప్పటికీ మంచివంగడాలను విదేశాలలో అమ్ముకుంటున్నారు తప్ప మన రైతులకు సక్రమంగా పంపిణీ చేయబడడంలేదు. ఈ విషయాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలి. ఇక ఫెస్టిసైడ్స్‌గామనీ, ఫర్టిలైజర్స్‌కానీ, క్రిమిసంహారక మందులను గురించి కూడా తగు శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం రైతులకు మేలు చేయవలసిందిగా కోరుతున్నాను.

వెటర్నరీకి సంబంధించి చూసినట్లయితే పశువులు జబ్బు పడినప్పుడు హాస్పటల్స్‌కు వాటిని తీసుకువెళితే కావలసిన మందులు వుండటంలేదు, అక్కడి డాక్టర్స్ రైతులను మందులు కొనుక్కొని రమ్మని చెపుతున్నారు. చాలా చోట్ల వరిస్థితి యిదే విధంగా ఉంది. కనుక మండల వారీగా కేంద్రాన్ని బందువుగా తీసుకుని వికేంద్రీకరణ చేసి పశువులకు అవసరమైన సదుపాయాలను కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

అలాగే నిత్యావసర వస్తువుల విషయానికి వస్తే, సివిల్ సప్లయిస్ గురించి చూసినట్లయితే ధరలు నూటికి నూరు శాతం ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి.

ద్రవ్యోల్బణం చాలా పెరిగింది. దాని 8 శాతం వున్నదానిని ఏ శాతానికి తగ్గించాలి. 8 శాతం నుంచి యింకా పైకి పోకుండా కంట్రోలు చేయాల్సింది గా కోరుతున్నాను. మన రాష్ట్రానికి ధరలు ఫలానా వస్తువు ఫలానా ధరకు అమ్మాలనే విధంగా చెప్పే అవకాశం లేదు. మన విధానం అలాంటిది. కనుక ధరలు నిపీలంగా పెరుగుతున్నాయి. కందిపప్పు ధర మిల్కాజిగిరిలో ఒక విధంగానూ, కరీంనగర్‌లో ఒక విధంగానూ వుంటోంది. దీనిని నియంత్రించే ఒక ప్రాతిపదికను రూపొందించే విధానం ప్రభుత్వానికి లేదు. 1980లో ఈ నిత్యావసర వస్తువుల యాక్టు ఉన్నది కేవలం 5 సంవత్సరాలవరకు అనుకున్నారు 5 సంవత్సరాలుగా పొడిగిస్తున్నారు.

అలాగే విజిలెన్స్ డిపార్టుమెంటు వుంది. దీనిని కొంతమందికోసమే హోలిశేట్ చేయడానికి చేస్తున్నారు. ఈ నిత్యావసర వస్తువుల విషయంలో ఎంతమందిపై కేసులు పెట్టారు? దానివల్ల ఏమి లాభం పొందారు. కొన్ని రాష్ట్రాలలో దీనిని ఎత్తివేశాను. మరి మీకు ఆ ఆలోచన వుందా? అదేవిధంగా 1969 నుంచి యిప్పటివరకు పప్పు దినుసుల విషయం చూస్తే కేవలం కొంత శాతం మాత్రమే పెరుగుదలవుంది. అనాడు 932 లక్షల టన్నులు వుంటే అది యిప్పుడు 4 లక్షల టన్నులు మాత్రమే పెరిగింది. కానీ జనాభా విషయంలో మాత్రం అప్పుడు 43.25 కోట్ల వున్న జనాభా నేడు 90 కోట్లకు చేరుకుంది. అంటే జనాభా 33 సంవత్సరాలలో వాలా పెరిగింది. 1977 నుంచి 1987 వరకు పప్పుదినుసుల ధరలు 560 శాతం పెరిగాయి. ఉత్పత్తి మాత్రం అలాగే వుంది. మన ఆంధ్రరాష్ట్రంలో ఉత్పత్తి చేసిన పప్పులను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అమెరికా, ఇంగ్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపుతున్నారు. కేవలం విదేశీ మారక ద్రవ్యం కోసమే దీనిని వుపయోగిస్తున్నారు. మనకు కావలసి పప్పుధాన్యాలను కృత్రిమంగా కరువుతీర్చేందుకుగాను ఎక్కువ ధరలకు అమ్మడంద్వారా తీర్చాలనుకుంటున్నారు. అందువల్ల కూడా మనం అధిక ధరలను పెట్టవలసి వస్తున్నది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరలు అధికంగా వున్నాయి.

7.20 రా : విదేశీ మారక ద్రవ్యం కోసం వాణ్యత లోపించినటువంటి పప్పు దినుసులు $1\frac{1}{2}$ రెట్లు దిగుమతి చేసుకోవాలని నిబంధన ఉన్నది. తినకూడనటువంటి పప్పుదినుసులు మనం దిగుమతి చేసుకొంటున్నాము. దీనివల్ల నిత్యావసర వస్తువులు అయినటువంటి పప్పు ఉత్పత్తితగ్గి ఎగుమతులు పెరుగుతున్నాయి. దిగుమతుల కొరకు స్టేటు ట్రేడింగ్ కార్పోరేషన్ కనీసం 20 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేస్తారని ఆశించడం జరిగింది. వారి దగ్గర పెట్టుబడి లేకపోవడం వలన మన స్టేటుట్రేడింగ్ కార్పోరేషన్ నిస్సహాయతను వ్యక్తం చేసింది. ఎందుకంటే వాళ్లకు ట్యాక్స్ వేస్తే ఆ ట్యాక్స్ కట్టే పరిస్థితిలో మన కార్పోరేషన్ లేదు. మన వాల్యుయేటెడ్ ట్యాక్స్ వల్ల కూడా రేట్లు పెరుగుతున్నాయి. కంది పప్పు, మసూరి పప్పు, పెసరపప్పు, పేరుశనగ పప్పు, మినపపప్పుకాని 1991లో కందిపప్పు క్వింటాల్ 1500/- రూపాయలు ఉంటే 1995లో 2220/-రూపాయలు అయినది. ఇప్పుడు 30 శాతం రిజర్వేషన్ స్త్రీలకు కల్పిస్తున్నాము కాబట్టి కందిపప్పు, కూరగాయలు విషయం

పురుషులు కూడా చాలా సక్రమంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం మూడికి నూరు శాతం రేట్లు పెరిగాయి. వివిధ జిల్లాల్లోని రేట్లను రెవెన్యూ డిపార్టుమెంటు కానీయండి, పోరసరఫరాల డిపార్టుమెంటు కానీయండి. వాటి వైరుధ్యంవల్ల ఇది సక్రమంగా అమలు కావడంలేదు. మన ప్రభుత్వ యంత్రాంగం ఉంది కాబట్టి సెన్సిటివ్ కమాడిటీ మూక్తును వెంటనే రద్దు చేసేయండి. మీరు కోట్లాది రూపాయలు విజిలెన్సు సెల్ ద్వారా సీజ్ చేస్తున్నారు. తరువాత వెంటనే అడ్వకేటును పెట్టుకొని రిలీజ్ చేస్తున్నారు. దానిని స్టోరు చేయడంవల్ల కొరత ఏర్పడుతుంది కాబట్టి రెండు డిపార్టుమెంట్సును రద్దు చేయాలి. జర్మనీ, ఇజ్రాయిల్‌కు మన ఎమ్మెల్యేలు వెళ్లి వచ్చారు. ఇజ్రాయిల్ వాళ్లు కరీంనగర్ వచ్చి మానేరు డ్యామ్‌ను చూసి మొత్తం ఆయిలూ దేశానికి సరిపోను చేపలు ఉత్పత్తి చేయవచ్చు అన్నారు. ఈనాడు దాదాపుగా ఇతర చేపలను స్మగ్లింగ్ అవుతున్నాయి. చేపలకు కానీయండి, రొయ్యలకు కానీయండి కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడంలేదు. కొంతమంది స్మగ్లర్స్ లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి దొంగ్యాలను పెంచుతున్నారు. ప్రభుత్వం దినిని చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులలో రొయ్యను పెంచినట్లయితే కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం సంపాదించుకోవచ్చునే ఆలోచన ప్రభుత్వానికి లేదా? మత్స్య పరిశ్రమ నష్టాలతో ఉన్నది. ప్రభుత్వం ఒక విధానం రూపొందించే ఆలోచన చేయాలి. రైతులు పశువులు ఆనారోగ్యం పాలైతే పశువుల డాక్టర్లు లేక బాధ పడుతున్నారు. మండల కేంద్రాలలో కాని 4, 5 గ్రామాలను కలిపి ఒక పశువుల ఆసుపత్రి నెల కొల్పాలని ప్రభుత్వానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం కొత్త వెటర్నరీ ఆసుపత్రులను నెలకొల్పాలని, లైవ్ స్టాక్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలని నేను కోరుతున్నాను. రైతాంగంలో ఉన్నటువంటి శ్రమ శక్తిని సక్రమంగా ఉపయోగించుకొని మీరు రూపొందించిన కొత్త విధానాలవల్ల ఈనాడు అన్ని డిపార్టుమెంట్సును సమన్వయం చేయడంవల్ల ఖచ్చితంగా ప్రగతిని సాధించే అవకాశం ఉంది. ఆహార ధాన్యాలు కాని, పప్పు దినుసులు కాని ఆంధ్రరాష్ట్రాన్ని సాదవంబన రాష్ట్రంగా తీర్చిదిద్దడంలాంటి సరైనటువంటి పద్ధతికి అనుగుణమైనటువంటి విధానాలు ప్రభుత్వం రూపొందించాలని కోరుతూ మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ నెలపు తీసుకొంటున్నాను.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి:- అధ్యక్ష్, ఈనాడు పౌరసరఫరాలు, సహకారం, అడవులు వ్యవసాయం, పశువులు, పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ, మత్స్య పరిశ్రమ ఈ పద్దుల గురించి మనం చర్చించుకొంటున్నాము. దురదృష్టం ఇది. ఏదో రొటీన్‌గా శాసనసభ ఈ డిమాండ్సును ఆమోదించాలి అనే నిబంధన ఉంది కనుక మనం చర్చించుకొంటున్నాము. నేను ఇప్పుడు 4 సార్లు నుంచి శాసనసభ్యునిగా ఉన్నాను, మేము ఇచ్చిన సలహాలు కాని, సూచనలు కాని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నాపట్టించుకోవడం లేదు. మేము ఇచ్చే మంచి సూచనలు స్వీకరించండి. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలని నేను కోరుకుంటున్నాను. మంత్రులు ఏదో రొటీన్‌గా సమాధానం చెబుతారు, అయిపోతుంది. వ్యవస్థ గురించి పట్టించుకోడానికి ఏ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని చెబుతున్నాను. It is very unfortunate and I am not making any allegation. I am only telling that the whole system is at fault.

చాలా స్వయంప్రతిపత్తిగల సంస్థలు ఉన్నాయి. మేము ఈ శాసనసభలో డిమాండు చేసి అయ్యా, మీ సీడ్సు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఎం.డి.లేదు, ఏజెన్సీకి డైరెక్టరు లేడు అని చెప్పినా స్పందించకపోవడం చాలా దురదృష్టకరం. మొత్తం మీద స్పందించి ఒక మంచి పనిచేశారు. ఇంకా చేయవలసింది చాలా ఉంది. ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ గత ఖరీఫ్ సీజన్‌లో బి.పి.టి. 5204 వెరైటీ ప్యాడికి చాలా డిమాండ్ ఉన్నదని మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది.

ఖరీఫ్ సీజన్‌లో 63 వేల క్వింటాళ్లు డిస్ట్రిబ్యూట్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువ డిమాండు ఉన్నది. ఖరీఫ్ సీజన్‌లో ప్రొడక్షన్ 1.10 లక్షల క్వింటాళ్లు అని ఇచ్చారు. దీనిని మీరు ఎన్‌స్యూర్ చేసి వెరైటీని పాపులర్ అయ్యే విధంగా చూడాలి.

7.30 రా : అట్లానే మేము డిమాండ్ చేయగా ఎ.పి.సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏదో కొంతమేరకు స్ట్రీమ్‌లైన్ చేశారు. అందులో బకాయిలు వసూలు చేయడములో కానివ్వండి. లేకపోతే వ్యాపారాన్ని పెంచడములో కానివ్వండి, లేకపోతే రైతులకు విత్తనాలు అందించడములో కానివ్వండి మొత్తంమీద ఎ.పి.సీడ్స్ డెవలప్ మెంటు కార్పొరేషను పయబుల్‌గా చేశారు. దానికి మంత్రిగారిని అభినందిస్తున్నాను. అట్లానే దానికి సంబంధించిన అధికారులను కూడా అభినందిస్తున్నాను. ఏజెన్సీ కూడా అట్లానే కొంచెం బాగానే అభివృద్ధి చేశారు. అయితే లోయర్ లెవెల్‌లో అగికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వ్యక్తులు లేకుండా పోయారు. మరీ ముఖ్యంగా అంటే డెమొక్రటిక్ డీసెంట్రలైజేషన్ ఓవర్ డెమొక్రటైజేషన్ అయిపోయి మండలాలలో కూడా అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ వచ్చిన తరువాత అసలు రైతులకు సలహాలు ఇచ్చే నాధుడు లేడు. ప్రతి మండలానికి ఒక అసిస్టెంటు అగ్రికల్చరల్ ఆఫీసర్ ఉన్నాడు. వీదైనా ఒక పంటకు తెగులు గాని సోకితే సలహా ఇచ్చే నాధుడు లేడు. ఆ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఉండడం లేదు. అసలు జిల్లాలోనే లేని అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ చాలా మంది ఉన్నారు. దయచేసి దీనిని రెక్టిఫై చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక పౌరసరఫరాలు, విద్యాసాగరరావు గారు పదేపదే చెపుతున్నారు. అయ్యా, ఈ దేశములో ఎంతమంది దారిద్ర్య రేఖ దిగువన ఉన్నారో మీకు తెలుసును స్టాటిస్టిక్స్ ప్రకారం 1.62 లక్షల కుంటుంబాలు మాత్రమే దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారు. ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రూపాయలు దుబారా చేస్తోంది. దయచేసి మీరు సైంటిఫిక్‌గా ఎనాలిసిస్ చేయండని చెప్పడం జరిగింది. దానికి మంత్రిగారు సమాధానం చెపుతూ ఎలక్షన్ కమిషన్ ఫోటో ఐడెంటిటీ కార్డ్స్, వోటర్ల గుర్తింపు కార్డులు ఇస్తూ ఉంది, దానిని మేము మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డుగా మార్చి ఆ ఓటర్‌యొక్క ఆర్థిక పరిస్థితులు అన్నీ జోడించి తద్వారా పౌర సరఫరాల శాఖ ఎవరయితే నిజమైన అర్హులైన వ్యక్తులు ఉన్నారో వారికి మాత్రమే ఈ సబ్సిడీ బియ్యం ఇవ్వడం జరుగుతుందని చెపుతున్నారు. కాని పాపం వారికి ప్రతిసారి అనర్హులని తొలగించి అర్హులైన

వారిని ఏడ్ చేయాలి అనుకున్నప్పుడు అల్లా ఏదో ఎలక్షన్ వస్తోంది. మొన్న పార్లమెంటు ఎలక్షన్స్ వచ్చి తొలగించలేకపోయాడు. ఏదో వోటర్లను మభ్యపెట్టి మళ్లీ 12 రూపాయల కార్డ్ ఇచ్చి ఏదో చేశారు. దయచేసి ఈ కల్లబొల్లి మాటలు చెప్పి, మీ ముఖ్య మంత్రిగారే జంకా బజాయించి చెపుతున్నారు, రెండు రూపాయల కిలో బియ్యం అని 1994లో చెప్పారు, మళ్లీ నిన్న చెప్పారు, ఇప్పుడేమో రూ.3-50 చేశారు. నేను మీ ద్వారా విజ్ఞప్తి చేసేది ఒకటే. చాలా కాలం గడచిపోయింది. ప్రజలు తెలుసుకుంటున్నారు, ఓట్ల కోసం రాజకీయాలు చేయకండి, సామాన్యుని రాజకీయ, ఆర్థిక, సామాజిక దృక్పథాన్ని ఏ విధంగా పెంచాలని దయచేసి ఆలోచించండి. వీధివాడు, సామాన్య కూలివాడు ఒక వేద రైతు, వేద కూలీ ఏ విధంగా అతని తన కాళ్లమీద తాను నిలబడగలిగే ప్రయత్నాలు అనేది దయచేసి ప్రభుత్వాలు ఆలచోచించాలి. అట్లా ఆలోచించకుండా ప్రభుత్వాలు ఏవి చేస్తున్నాయి అంటే తమ స్వార్థం కోసం తమ బిల్లు బ్యాంకుల కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నాయి కాని ఈ రాష్ట్రములో ఉన్న ఎక్కువ మంది ప్రజానీకం వేసల కోసం పనిచేయడం లేదని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. అందుచే మీరు పైంటిఫికేషన్ ఫోటో ఐడెంటిటీ కార్డ్స్ ఇచ్చి స్టాటి స్టిక్స్ తయారుచేయండి. నిజముగా మీరు పెట్టిన ఆదాయం రూ.11 వేలు ఎవరయితే ఉన్నారో వారికి మాత్రమే కార్డులు ఇవ్వండి, అనర్హులైన వారిని తొలగించండి. దయ చేసి ఈ పిటిషన్‌ను ఇమ్మీడియేట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని కోరుకుంటున్నాను. మరి ముఖ్యంగా పౌరసరఫరాల శాఖామాత్యులను, ఈ శాఖకు రూ.875 కేటాయించారు. ఈ శాసనసభలోని సభ్యులందరికీ తెలుసు ఏమి జరిగేది పౌర సరఫరాల శాఖలో స్టాక్ పాయింట్ నుంచి స్టాక్ తీసుకువచ్చేటప్పటి నుంచి మొదలు పెట్టిన లంచం ఎమ్.ఆర్.వో ఆఫీసు, తరువాత విజిలెన్సు, ఆతరువాత లోకల్‌గా ఉన్న వి.ఎ.ఓ, ఇవన్నీ చాలా ఉన్నాయి ఇందులో అవినీతి కుంభకోణాలు. మరీ ముఖ్యంగా గతములో పేపర్స్‌లో చదివాము. పార్లమెంటు ఎలక్షన్స్ టైములో, నిజం ఎంతో నాకు తెలియదు గాని మంత్రిగారు కూడా దానిని ఖండించలేదు. పౌరసరఫరాల శాఖామాత్యుల ప్రైవేటు సెక్రటరీగారు జిల్లాలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లకు ఫోన్‌చేసి అయ్యా ఎలక్షన్స్ వచ్చాయి, మంత్రిగారు చందాలు తెమ్మంటున్నారు అని చెప్పి అడిగినట్లు వార్తలు వచ్చాయి. దానిని మంత్రిగారు కూడా ఖండించలేదు. అంటే ఈ పౌరసరఫరాల శాఖకు మనము కేటాయించినది రూ.875 కోట్లు. ఎంతమేరకు దుర్వినియోగం అవుతోంది, ఎంత మేరకు ప్రజలకు ఉపయోగపడుతోంది అనేది ఆలోచించాలి.

I am not making any specific allegation. This has come in the newspapers.

దయచేసి మీరు దీనికి I am telling about a vague allegation. It came in the newspapers. I don't have specific allegation.

కాని మీ అందరికి తెలుసు. శాసనసభలో ఉన్న సభ్యులందరికి తెలుసు. ఎక్కడ అవినీతి జరుగుతోంది, ఏ స్టాక్ పాయింట్ దగ్గర జరుగుతోంది. ఏ ఎమ్.ఆర్.వో ఆఫీసులో జరుగుతుంది. ఎక్కడ జరుగుతుంది. ఎంతమేరకు పేదప్రజలకు పేరుతోందో ఆలోచించాలని కోరుకుంటున్నాను .....

(ఇంటరప్షన్స్)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- సుఖ్‌రామ్ అంటే అసలు దొంగలు మీ దగ్గరే ఉన్నారు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.అశోకగజపతిరాజు :- అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణగారు ఇప్పుడు సుఖ్‌రామ్ ఉన్న పార్టీలోంచే తోసేస్తున్నారు. దానిలో ఎంతవరకు న్యాయమో పరిశీలించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- పాతూరు రామారావు ఎవరికి లంచాలు ఇచ్చారో మీ అందరికి తెలుసు .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సభలో లేని వారి గురించి ఎందుకు, వారి గురించి అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

Dr.D.L.Ravindra Reddy :- It is very unfornate and unfair to make allegations like this. I am not criticising any political party.

వ్యవస్థ దిగజారిపోయింది అంటే సుఖరామ్ అంటారు, యూరియా స్కాండిల్ అంటారు. అయ్యా, సుఖరామ్ టెలిఫోన్‌లో తిన్నాడు, మీరు బియ్యంలో తింటున్నారు. ఎందుకు అట్లా మాట్లాడుతూ ఉంటారు. అందరం కలిసి మనము ఆత్మవిమర్శన చేసుకొని మాట్లాడాలి అంటే మీరు మాట్లాడే పద్ధతి ఏది మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

I am telling about the defects in the system. Why don't you rectify? You cannot rectify. You want to refer to some other name.

Mr.Deputy Speaker :- Please maintain silence.

(interruptions)

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి :- రాజకీయాలకు అతీతంగా స్పందించాలని నేను చెపుతూ ఉంటే సుఖ్‌రామ్ అంటారు ఒకరు. యూరియా స్కాండల్ అంటారు ఒకరు. సుఖ్‌రామ్ ఎక్కడో టెలిఫోన్‌లో తిన్నాడు, మీరు బియ్యంలో తింటున్నారు? ఈ పౌర సరఫరాల శాఖలోనే ఇంకొక విషయం చెప్పాలి. ఈ అవినీతిని అరికట్టాలంటే మీరు ఖర్చుపెట్టే ఈ రూ.875 కోట్లు సామాన్యుడు, పేద ప్రజలకు చేరే విధంగా చేయండని కోరుకుంటున్నాను. ఈ ఫెయిర్ ప్రయిస్ షాప్స్ అయితే పోటీపడి

అందరు మహిళలకు అంటున్నారు. మా ప్రభుత్వమూ చెప్పింది. మీ ప్రభుత్వమూ చెప్పింది. నిజముగా మహిళల పేరు మీద అయితే కేటాయింపు ఉంది కాని అవి నిర్వహించబడేది మగవారి చేతే. దయచేసి దీనిని రెక్టిఫై చేయాలి. అట్లా కాకుండా - ఫెయిర్ ప్రయిస్ షాప్స్ విషయానికి వస్తే ఈ ఆర్.డి.వో.లకు పని అంటూ ఏమైనా ఉంటే ఫెయిర్ ప్రయిస్ షాప్స్ డీలర్స్‌ని తీసివేయడం, ఎంపరరీ డీలర్‌ని పెట్టుకోవడం డబ్బులు సంపాదించుకోవడం తప్పితే వేరే పని లేదు. గతములో కూడా ఇది చాలా సార్లు ప్లానింగ్ బోర్డు మీటింగులలో లేవనెత్తడం జరిగింది. దీనికి ప్రస్తుతం ఉన్న పద్ధతి ఏమిటంటే ఆర్.డి.వో తేల్చకుంటే జాయింట్ కలెక్టర్, కలక్టర్‌కి అప్పీలు. తరువాత కోర్టుకి వెళ్లాలి. నేను మీకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. జాయింట్ కలెక్టర్స్‌కి, కలక్టర్స్‌కి బాధ్యతలు ఎక్కువ అయిపోయాయి. వారు అప్పీల్స్‌ను సరిగా డిస్పోజ్ చేయలేకుండా ఉన్నారు. ఫెయిర్ ప్రయిస్ షాప్ డీలర్ హైకోర్టుకి వచ్చి ఆర్డర్ తెచ్చుకుంటున్నాడు మీరు తొందరగా డిస్పోజ్ చేయండని చెప్పి. అంటే ఎంతో ఆదాయం లేనిదే ఫెయిర్ ప్రయిస్ షాప్ డీలర్ ఎందుకు వస్తాడు హైకోర్టుకి. కాబట్టి, దయచేసి అడ్మినిస్ట్రేషన్‌ని స్ట్రీమ్‌లైన్ చేయండి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకోండి. అప్పీల్స్‌ను ఎక్కువకాలం పెండింగులో పెట్టకుండా రెండు నెలల్లో డిస్పోజ్ చేయాలని చెప్పి ఆదేశాలు ఇస్తే తప్పితే మా జిల్లాలో అయితే వాలుగైదు సంవత్సరాల నుంచి అపీల్స్ పెండింగులో ఉన్నాయి జాయింట్ కలెక్టర్, కలక్టర్ దగ్గర. అందుకని మీరు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి రెండు మూడు నెలల్లో ఏదో విధంగా డిస్పోజ్ అయ్యేటట్లు చేస్తే బాగుంటుంది. అనవసరంగా ఫెయిర్ ప్రయిస్ షాప్స్ డీలర్స్ హైకోర్టుకి వచ్చి కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని పోతున్నారు అంటే ఆ డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? మళ్లీ ఆ ఫెయిర్ ప్రయిస్ షాప్‌లోంచే ఒక పది, ఇరవై బస్తాలు ఓయ్యం అమ్ముకొని వస్తారు వారు హైకోర్టుకి.

రా 7.40 : అందుకని ఈ అప్పీల్స్‌ను త్వరితగతిని డిస్పోజ్ చేయాలని ఆర్డర్స్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే సహకారం - కో ఆపరేషన్ - దీనిగురించి విద్యాసాగర్‌రావుగారు చక్కగా చెప్పారు. అసలు ఈ సహకార వ్యవస్థ మీదనే నమ్మకం పోతున్నది. కడప జిల్లాలో సహకార రంగంలో వున్న చక్కెర కర్మాగారాన్ని, పాలపొడి కర్మాగారాన్ని మూసివేశారు. అట్లాగే సెంట్రల్ బ్లాంక్‌ను ఈపాద్దో, రేపో మూసివేస్తారు. ప్రస్తుతం కడప కొఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ రైతులకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఈ రాష్ట్రంలో సహకార వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. ఇలాంటి పరిస్థితి వుంది కాబట్టి రాజకీయాలకు అతీతంగా మేము ప్రభుత్వానికి సలహాలు ఇచ్చాం. సహకార రంగంలో అవసరమైన చోట ప్రైవేట్ పార్టిసిపేషన్ వుండే విధంగా మేము చట్టంలో ఎమెండ్‌మెంట్ చేశాం, కాని మీరు దానిని గురించి పట్టించుకోవడం లేదు. ఆ చట్టం అతీగతీ తెలియదు. అది ప్రెసిడెంట్ ఎసెంట్ అయి వచ్చిందా? దాని ఆలోచన లేదు, దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. నిన్న ఇక్కడ ప్రొద్దుటూరు పాల పదార్థాల కర్మాగారానికి సంబంధించిన ప్రస్తావన వస్తే డిమాండ్స్ సందర్భంలో మాట్లాడమని మీరు మాకు సలహా ఇచ్చారు. మేము డిమాండ్స్ సందర్భంలో కూడా చెపుతున్నాం కాని దానివల్ల కంత శోష

తప్పితే ఏ ప్రయోజనం వుండడంలేదు. అందువల్ల అసలు మీ పాలసీ ఏమిటని అడుగుతున్నాను. ప్రైవేట్ పార్టిసిపేషన్ వుండేందుకు సహకార చట్టాన్ని సవరించడం జరిగింది, సవరించ బడిన ఆ చట్టం ప్రెసిడెంట్ ఎసెంట్ అయి వచ్చిందా? ఎక్కడ ఉంది? ఏ రూపంలో ఉంది? మీరు సిక్ అయిన సహకార యూనిట్స్‌లో ప్రైవేట్ పార్టిసిపేషన్‌ను అనుమతిస్తారా? సహకార రంగంలో వున్న పాల యూనిట్స్, చెరకు మిల్స్, స్పిన్నింగ్ మిల్స్ వంటివాటిలో మీరు ప్రెవేట్ పార్టిసిపేషన్‌ను అనుమతిస్తారో లేదో దయచేసి క్లారిఫై చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఆ చట్టం ఎక్కడ ఉందో జవాబు బూజు దులిపి బయటకు తెస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా నిన్న మంత్రిగారు చెప్పారు, ప్రొద్దుటూరు పాల పదార్థాల కర్మాగారం స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అని చెప్పారు, దయచేసి ఒకసారి వెరిఫై చేయండి.

It was incorporated under Company's Act. Suo-moto it was made made as a co-operative milk unit.

ఒక వైపు ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు మరోవైపు పాల ఉత్పత్తిదార్లకు 93 లక్షల రూపాయల బకాయిలు చెల్లించని పరిస్థితి ఉంటే నిజంగా ఇది సిగ్గుచేటు. మీరు ఇచ్చిన హామీ మేరకు 21వ తేదీలోగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

ఇక పశు సంవర్ధక శాఖకు సంబంధించి కొత్తగా హాస్పిటల్స్‌ను ఓపెన్ చేశామని మా జిల్లాలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రిగారు చెప్పారు. అయితే వీటిని రాజకీయ ప్రాతిపదికన కాకుండా ఏ గ్రామంలో అయితే పశువుల అనుపత్తి కొరకు ప్రజలు బిల్డింగ్ కట్టించి ఇవ్వడానికి సహాయపడగలరో, ఏ గ్రామంలో అయితే మందుల సరఫరాకు కూడా డబ్బులు ఇవ్వగలరో అలాంటి గ్రామాలను సెలక్ట్ చేసి కొత్తగా అనుపత్రులను ఓపెన్ చేయండని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక ఇంతమంది డిమాండ్స్‌పై జరిగిన చర్చలలో పాల్గొన్నారు, కాని ఎవరూ పౌల్ట్రీ గురించి చెప్పలేదు. పౌల్ట్రీ రైతులు చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నారు. వారు ఫీడ్ కొనాలంటే కొనలేని పరిస్థితిలో ఉన్నారు. వారికి ఏమి చెయ్యలుబాటు కల్పిస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. ఏదివీమైనా పాపం చాలా మంది ఉత్సాహవంతులైన యువకులు కేబినెట్ ఎక్స్‌పాన్షన్ జరుగుతుంది, వారికేదో వస్తుందనే ఆశతో రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఆశ వుంటే వుండవచ్చు, గతంలో నేను కూడా కేబినేట్‌లో ఉన్నాను, నేను తప్పు చేసి వుంటే తప్పుచేశానని ఒప్పుకొంటాను. కాని మేము ఈ వ్యవస్థలోని లోటుపాట్లను సరిదిద్దవలసిందిగా చెపుతుంటే దానిని గురించి ఆలోచించకుండా కేవలం తప్పించుకోవాలని చూస్తే ప్రజలు క్షమించరు. ఇప్పటికే దిగజారిన ఈ వ్యవస్థను సరిచేయండని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు తలవంచుతున్నారు. అయ్యా, మీరు మేధావి, మీకు తెలియదు బీదవారి కష్టాలు,

కడగండ్లు. అసెంబ్లీలో రూల్ పొజిషన్ చెప్పడం తప్పితే మీకు పాల ఉత్పత్తిదారుల కష్టాలూ, నిష్ఠూరాలు తెలియవు, పేదవారి కష్టాలు తెలియవు. మీరు మంచివారే, కాదనను, కాని పేదవారి కష్టాలను కూడా తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయండని కోరుకొంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎం.ఆంజనేయులు (చెందుర్తి) :- అధ్యక్షా, మా పార్టీ తరపున అనేక పద్దు లమీద యాదగిరిరెడ్డి గారు మాట్లాడారు. వారు మాట్లాడిన పద్దులగురించి కాకుండా కేవలం సహకారశాఖ, అట్లాగే పౌర సరఫరాల శాఖ - ఈ రెండు శాఖలకు సంబం ధించిన పద్దులపై మా పార్టీ అభిప్రాయాలను వ్యక్తంచేసేందుకు ప్రయత్నిస్తాను. గౌరవసభ్యులు రవీంద్రారెడ్డిగారు, రావి శోభనాద్రి చౌదరిగారు, అట్లాగే సీతాదేవి గారు మాట్లాడుతూ సహకార రంగం చాలా చెడిపోయింది, కాని ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన రంగం అని చెప్పారు. ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన రంగం అనేది అందరూ అంగీకరించిన విషయమే. రెండవది ఇది చాలా దయనీయమైన స్థితిలో ఉందనేది స్థూలంగా, ఏకగ్రీవంగా అందరు అంగీకరించిన విషయమే.

విషయమే, అయితే అందుకు కారణాలేమిటో ప్రభుత్వానికే తెలికుండా ఉంటుందా అని నా అనుమానం. వారు నిద్ర నటిస్తూ వుంటే వారిని ఎవరూ మేల్కొలుపలేరు. ఈ రాష్ట్రంలోగాని, ఈ దేశంలోగాని సహకార సంస్థలు ఇంత దయనీయ స్థితిలో వుండడానికి కారణం అసలు సహకార చట్టాలలోనే లోపాలు ఉన్నాయి. పాలక పార్టీలు ఈ సహకార సంస్థలను తమ స్వప్రయోజనాలకు వాడుకొనేందుకు వీలైనటువంటి ప్రావి జన్స్‌ను చట్టాలలో పొందుపరిచాయన్నది వాస్తవం. 1964 వ సంవత్సరంలో రూపొం దించిన కొఆపరేటివ్ చట్టంలో ఈ సహకార సంస్థలను దుర్వినియోగం చేయడానికి అనువైన ప్రావిజన్స్ అనేకం ఉన్నాయి. ఇవి వలస విధానం నుంచి వచ్చినవి. ఈ దేశాన్ని ఈ దేశ ప్రజలు పరిపాలించలేరని చెప్పినట్టే ఈ దేశంలోగానీ, ఈ రాష్ట్రంలో వుండేవారు గానీ తమ సహకార సంస్థలను సక్రమంగా నిర్వహించలేక పోతున్నారు. కనుక అధికార యంత్రాంగమో వీటిని పరిశీలించాలన్నా ప్రాతిపదిక మీద క్రింది స్థాయి అధికారుల మొదలుకొని, డి.సి.ఓ.లు, అట్లాగే రిజిస్ట్రార్ స్థాయివరకు అధికా రులను నియమించి, బ్యూరోక్రాట్స్‌కి అధికారాలు ఇచ్చి ఎలక్టెడ్ బాడీస్‌కు ఎలాంటి హక్కులు లేకుండా చేయడం అనేది 1964 లో మనం రూపొందించిన చట్టంలో ఉంది. ఇది ఏదో హఠాత్తుగా నేను చెప్పేది కాదు, అనేక కమిటీలు చెప్పాయి. అందువల్ల అలాంటి చట్టాల్ని మార్చే ప్రయత్నాలు తరువాత జరిగాయి. ఇది దేశ వ్యాపితంగా చెప్పిన తరువాత బ్రహ్మప్రకాశ్ చౌదరి నాయకత్వాన నిపుణుల సంఘాన్ని నియమించడం, ఆ సంఘం ఒక మోడల్ యాక్ట్‌ను తయారుచేసిన తరువాత మన రాష్ట్రంలో నెగిటివ్ క్రైండ్స్ లేనటువంటి మంచి సహకార చట్టాన్ని తేవాలని

ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా వుండగా ఒక మంచి సహకార చట్టాన్ని తెచ్చారు, చాలా సంతోషం. ఈ చట్టం తెచ్చినందువల్ల ముఖ్యంగా సహకార రంగంలో పనిచేసే వారంతా సంతోషించారు. ఆ మోడల్ యాక్ట్ కన్నా మరింత సరళంగా, మరింతగా ప్రజాస్వామ్య, సహకార సూత్రాల ప్రాతిపదికమీద చట్టమైతే రూపొందించ బడింది కాని ఆ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి ప్రయత్నం చేశారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగదలచుకొన్నాను. ఆ చట్టానికి ఎంతో రెస్పాన్స్ ఉందని మన మంత్రిగారు నోట్‌లో చెప్పారు. ఏమి రెస్పాన్స్ ఉంది? మనకు వేలాది సహకార సంస్థలు వుంటే కొత్త చట్టం గత సంవత్సరం జూన్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తే, సంవత్సరం మూడు నెలలు గడిచిపోయినా 126 సంస్థలు మాత్రమే ఈ కొత్త చట్టం పరిధిలోకి వచ్చాయి. అవి కూడా కొత్తగా వచ్చిన సంస్థలు, కాని దశాబ్దాలనుంచీ వుండి వయబుల్‌గా వున్న సంస్థలు ఈ చట్ట పరిధిలోకి రాకపోడానికి కారణాలేమిటి? వీటిని ఎవరు అడ్డుకొంటున్నారు? ప్రభుత్వానికి ఇది తెలియదని నేను అనుకోవడం లేదు; మంత్రిగారికి తెలియదని నేను అనుకోవడంలేదు. కాని దురదృష్టవశాత్తూ మన మంత్రిగారు, అధికార యంత్రాంగంలో బందీ అయిపోయారు.

రా 7.50 : 64వ చట్టం క్రింద ఎవ్వరయితే అధికారాలు పూర్తిగా కలిగి వున్నారో ఈ అధికార యంత్రాగం ఒప్పుకోవడం లేదు. ఈ క్రొత్త చట్టంలోకి సహకార సంస్థలు రావడానికి ప్రజాస్వామ్య సూత్రాల మీద, సహకార సూత్రాల మీద ఆ చట్టం అమలులోకి రావడానికి అంగీకరించడం లేదు. దురదృష్టం ఏమిటంటే సహకార సంస్థల వారు కొంత మంది హైకోర్టుకు వెళ్లి " మహాప్రభో మేము దరఖాస్తు పెట్టుకొంటే ఆ నూతన చట్టంలోకి వెళ్లకుండా అధికార యంత్రాంగం అడ్డువడుతున్నది " అని అక్కడ వేడుకొంటూ వుంటే కూడా మన ప్రభుత్వం ఇంతవరకు కళ్లు తెరవలేదు. కానీ మంచి రెస్పాన్స్ వున్నదంటున్నారు. ఆ రెస్పాన్స్ ఏమిటో అర్థం కాకుండా వున్నది. ఒక ఆరు సంస్థలయినా ఆ నూతన చట్టంలోకి వెళ్లలేదు. అందుకని ఆ రోజు నూతన చట్టం తీసుకువచ్చినప్పుడు కూడా నాకు వున్న అనుభవం మేరకు చెప్పాను. టార్గెట్స్ ఫిక్స్ చేయండి. డి.సి.ఓ.లు కానీ, డి.ఆర్. కానీ, లేకపోతే సి.ఎన్.ఆర్. కానీ మనకు క్రింది నించి పై వరకు పెద్ద యంత్రాంగం వున్నది. వారి సమయం అయ్యే లోపల కనీసం తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యే లోగా అయినా సరే మన రాష్ట్రంలో వుండే సహకార సంస్థలలో 75 శాతం లేదా 80 శాతం ఆ నూతన చట్టంలోకి వెళ్లేటట్లు పరిశీలన చేయకుండా ఈ పద్ధతి లోనే బాగా స్పందన వుందని చెబితే బహుశ మన జీవితాంతం ఇవాళ వున్న సహకార సంస్థలు ఆ క్రొత్త చట్టంలోకి పోలేవు. అందుకని ప్రధానంగా నేను మనవిచేసేది ఈ చట్టం అయితే చేయవచ్చు కానీ దీనిని అమలువరచవలసిన వారు, ప్రోత్సహించవలసిన వారు అధికార యంత్రాంగమే. ప్రతి జిల్లాలో ఈ చట్టంలోకి పోవడానికి ముందుకు చాలా మంది వస్తే ఉన్నతాధికారులు ఈ చట్టంలోకి పోవద్దు అని చెప్పి

ప్రచారం చేసి, ఒకవేళ ఎవ్వరయినా పోవాలనుకుంటే అడ్డంకులు కల్పించిన ఘటనలు మారు తెలుసు. ఆ విషయాలు మంత్రిగారికి తెలియవని నేను అనుకోవడం లేదు. మేము ఇదివరకే తెలియజేశాము. ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము. సెక్రటరీగారు పిలిచారు. కానీ ఫలితాలు మాత్రం సున్నా. మూడు, నాలుగు దశాబ్దాలుగా అధికార యంత్రాంగం ఏ విధంగా సహకార సంస్థలను నడుపుతున్నాయో ఆ అధికారులను నడులుకోలేక, వారి గైడెన్స్‌లోనే మన పాలసీలు నిర్ణయించాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రివర్గం కూడా వారి గైడెన్స్‌లోనే వారు అడ్డంకులు వేదుతున్నా ఛేదించలేని దయనీయమైన స్థితిలో వున్నది. ఇప్పడయినా సరే వారికి ఆ నూతన చట్టం పట్ల అవగాహనతో, సరైన చిత్తశుద్ధితోటి అమలుజరపాలంటే కో ఆపరేటివ్‌కు సంబంధించి చాలా వయబుల్ ఇన్సిటిట్యూషన్స్ వున్నాయి. రూ.200 కోట్లు డిపాజిట్లు కలిగిన బ్యాంకులు వున్నాయి. మేము దరఖాస్తు వెడితే 10 నెలలు అయినా ఇంతవరకు ఆమోదించకుండా రిజక్ట్ చేయకుండా అలాగే పెట్టుకున్నారు. అందుకని బేసిక్‌గా నష్టాలు వస్తున్నాయి. ఎందుకు నష్టాలు వస్తున్నాయి? ఎందుకు దుర్వినియోగం అవుతున్నాయి? ఇవళా డెమక్రటైజేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ అని చెబుతున్నారు. డెమక్రటైజేషన్‌కు అధికార యంత్రాంగం అని అంటున్నాడు. వారిని వారు పరిపాలించుకోలేము అంటున్నారు. 64వ చట్టం ప్రకారం అధికారాలు వారి దగ్గరనే వున్నాయి. మరి మిస్-ఎప్రోపియేషన్స్ ఎందుకు జరుగుతున్నాయి. దానికి రెస్పాన్సిబులిటీ, ఎకౌంటబులిటీ అధికారులకు లేకుండా హక్కులు మాత్రం ఇవ్వబడినాయి. వారికి బాధ్యతలు లేవు. అందుకని ఇవాళ ఈ స్థితికి దిగజారింది. ఇది నేను చెప్పడం లేదు. ప్లానింగ్ కమీషన్ నియమించిన అనేకమైన అధ్యయన సంస్థలు, కమిటీలు చెప్పాయి. అందుకని వారి నుంచి ఏమయినా నేర్చుకొని ఈ నూతన చట్టం లోకి ఆ బేసిస్ మీద మొత్తం న్యూ కోఆపరేటివ్ పాలసీని ఎవాల్వ్ చేస్తే రైతాంగాన్ని కాదు, అన్ని రంగాలలో కూడా ఈ సహకార సంస్థలను అభివృద్ధి చేయవచ్చు. ఇవాళ సమాజం దీనిని డిమాండ్ చేస్తుందని మనవిచేస్తున్నాను. సమాజంలో చాలా మార్పులు వస్తున్నాయి. నిజమే. ఇందాకా చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. రూరల్ ఏరియా అకడమిక్ స్టేటస్, లేకపోతే రైతుల ఇబ్బందులు, ఇవన్నీ నిజమే. కానీ సర్‌ప్లస్ మనీ, రూరల్ ఏరియాలో వస్తున్నది. అది గమనించాలి. రూరల్ ఏరియాలోనే కాదు, ఇవాళ బ్యాంకింగ్ సెక్టార్, నేషనలైజ్డ్ బ్యాంక్స్ ఎక్కడ పెట్టినా సరే డిపాజిట్స్ వస్తున్నాయి. మరి ఇవాళ డిపాజిట్స్ కోసం ఏ బ్యాంక్ బాధపడడం లేదు. లోనింగ్ ఎలా అనేదే చూస్తున్నాయి. స్టాట్యుటరీ లిక్విడిటీ రేషియో మెయినెటైన్ చేయడం ఒకప్పుడు కష్టం అయింది. ఇప్పుడు బ్యాంకులకు కష్టంగా లేదు. ఇన్ని క్రొత్త మార్పులు చేసినప్పుడు, రూరల్ ఏరియాలో సర్‌ప్లస్ మనీ వస్తున్నప్పుడు, రైతాంగం కూడా కొద్దిగా అయినా సరే దాచిపెట్టుకొని, సేవింగ్స్ చేసుకునే పరిస్థితి వున్నప్పుడు, వీరిని ఇన్వాల్వ్ చేయడం ద్వారా క్రొత్త రకాలైన సహకార సంస్థలను కూడా తీసుకరావచ్చు. క్రెడిట్ కావచ్చు, మార్కెటింగ్ కావచ్చు,

వారి ద్వారానే మొత్తం సహకార రంగంలో దీనిని తీసుకరావడానికి అవకాశం వున్నది. అందుకోసం సహకార రంగాన్ని విస్తృతపరచాలి దీనిని మౌళికంగా మార్చాలి. నూతన చట్టం చేసిన దానికి, చిత్తశుద్ధితో అమలు పరిస్తే మన రాష్ట్రంలో పెద్ద మార్పు వస్తుందని మనవిచేస్తున్నాను. దీనికి కావలసిందల్లా పొలిటికల్ విల్. అందుకే అధికార వర్గాన్ని, అధికార యంత్రాంగాన్ని - దీనిలో నిజాయితీపరులని నేను చెప్పడం లేదు, కానీ కొన్ని రోజులుగా అనుభవించిన అధికారాలను వదలుకోవడానికి వాళ్లు సిద్ధంగా లేరు. అందుకని వారిని అదుపులో పెట్టగలిగే చర్య మన సహకార శాఖామంత్రి గారు చేయగలిగితే ఈ రాష్ట్రంలో సహకార రంగాన్ని ముందుకు తీసుకువెళ్లగలరని మనవిచేస్తున్నాను.

ఇక పౌరసరఫరాల శాఖకు సంబంధించి, దీనిలో ఎక్కువ భాగం, అది దేశంలో కావచ్చు, రాష్ట్రంలో కావచ్చు, ఎలకేషన్‌లో ఇంత ఎమౌంట్ అని నేను చెప్పడం లేదు. ఆ ఎలకేట్ చేసిన ఎమౌంట్ నిజంగా దేని మీద ఖర్చు చేయబోతున్నది? కొన్ని రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్ చెప్పిన దాని ప్రకారం ఈ సబ్సిడీ వ్యవస్థ, పీటన్నిటిలో కూడా రూ.1-22 పైసలు మాత్రం నిజానికి క్రింద స్థాయిలో అవసరం అయిన వారికి అందుతున్నది. మిగతాది ఎఫ్.సి.ఐ. - ఒక చోట నుంచి ఇంకొక చోటికి ఆహారధాన్యాలను తరలించడానికి కానీ, లేకపోతే గోడౌన్స్ మెయిన్‌టైన్ చేయడానికి కానీ ఈ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ కోసం ఖర్చు చేయబడుతూ వున్నదని నేను చెబుతున్నాను. దీనిని ఎలా మార్పు చేయాలి? ఇక్కడి నుంచి బియ్యం తరలించడం చేయగలిగితే మరల అది తెచ్చుకోవడం ఎలా? మనం ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ గురించి ఆలోచన చేయలేమా? మండల్ బేసిస్‌గా అక్కడ ప్రొక్యూర్ చేసి, అక్కడే ప్రచార కమిటీలు, అలాగే ఆఫీసర్స్‌ను సమన్వయం చేసి మనం కమిటీల ద్వారా ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ తగ్గించగలిగి, ప్రొక్యూర్‌మెంట్ మనమే చేయగలిగితే మంచిది. ఇప్పుడు వాటిని లోకల్ బాడీస్‌లో ప్రజా ప్రతినిధులను కూడా ఇన్వాల్వ్ చేసి బోత్ అఫీషియల్స్ అండ్ నాన్ అఫీషియల్స్‌గా మండల్ స్థాయిలో చేస్తే చాలా ఉపయోగం వుంటుందనేది మాత్రం మనవి చేస్తున్నాను. మనకు కాన్సెప్ట్ వుండాలి. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఓడిపోయింది. లేకపోతే ఈ దేశానికి ఎంత ప్రమాదం వచ్చేదో? ఎందుకంటే వ్యక్తిగతంగా కాదు. పాలసీగా ఉంటున్నాను. గత సంవత్సరం ఆగస్ట్ నెలలో స్వాతంత్ర దినోత్సవం నాడు పి.వి. నరసింహారావు గారు ఒక పాలసీ స్టేట్‌మెంట్ చేశారు. దానిలో ఎంత ప్రమాదకరమైన ధోరణి వున్నదంటే వెనుకబడిన ప్రాంతాలు, ట్రయబుల్ విలేజెస్ లేకపోతే డ్రాట్ ప్రోన్డ్ ఏరియాస్ వీటికి అదనంగా సబ్సిడీలు యివ్వాలని చెప్పారు. ఇది పేద వర్గాలకే తప్పితే మిగతా వారిని దీని నుంచి మినహాయింపు చేయాలని డైరక్షన్ ఇచ్చారు. అదే డైరక్షనల్ కేంద్ర ప్రభుత్వం పోతుందో, లేదో నాకు తెలియదు. మన రాష్ట్ర ప్రభుత్వం అయినా క్లియర్ కట్ ఐడియాలో వుండాలి. వెనుకబడిన ప్రాంతాల్లో ఎఫ్లుయంట్ సెక్షన్స్ అనేవి 10 శాతం

వుండవచ్చు. అందరికీ కార్డులు లేకపోయినా ఫరవాలేదు. మిగతా 90 శాతం నేను ఏమీ తెల్ల కార్డులు ఇవ్వమని చెప్పడం లేదు. విద్యాసాగర్ రావుగారు చెప్పినట్లు, ప్రతిపక్ష సభ్యులంతా చెబుతూ వుంటే కూడా మేము చెప్పినదే బాగా వున్నదని పౌర సరఫరాల శాఖా మంత్రి అంటున్నారు. ప్రభుత్వబారాన్ని తగ్గించుకోవడానికి సలహాలు చెప్పినా కూడా తీసుకోవడానికి వారు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో తెలియడం లేదు? కనీసం శాలరీడ్ ఎంప్లాయీస్‌కు, మిడిల్ క్లాస్ ఎప్లాయీస్ అందరికీ కూడా ఏదో ఒక కార్డు వుండాలి. ఒకే పద్ధతి నడవాలనేదే నా అభిప్రాయం. ఒక పావర్టీ లైన్ క్రింద వున్న వాళ్లకు సబ్సిడీలతో ఆహారధాన్యాలు, అలాగే అత్యవసర వస్తువులు కావాలి. మిడిల్ క్లాస్, శాలరీస్ ఎంప్లాయీస్ కు ఏ కాస్ట్‌కు అయితే ఆహారధాన్యాలు అందుతున్నాయో ఆ కాస్ట్‌కే ధాన్యాన్ని అందించాలి. దీనిలో మినహాయింపులు, సబ్సిడీలు అవసరం లేకపోవచ్చు. లాభ, నష్టాలు లేకుండా వారికి యివ్వవచ్చు. మిగతా ఎప్లయంట్ సెక్షన్‌కు మార్కెట్ రేటు వుండాలి. అంటే సబ్సిడీ రేటు, అలాగే కాస్ట్ రేటు, మార్కెట్ రేటు ఇష్యూలో ఇవాళ వస్తున్న మార్పులను మంత్రి గారు గమనించకపోతే మార్కెట్ రేటు అలాగే పి.డి.ఎస్ మధ్య ఇష్యూరేటు మధ్యన వున్నవ్యత్యాసం తగ్గుతూ వస్తున్నది.

రా 8.00 : దీనికి కారణం ఏమిటి? మొన్న ఈ మధ్య సమర్థవంతంగా వ్యవహరించారు - కేంద్ర ప్రభుత్వం ఇష్యూ రేట్స్ పెంచాలంటే. కాని గతంలో జరుగుతున్న భాగవతం దృష్టిలో పెట్టుకోవాలి. 4 ఆర్ 5 ఇయర్స్. 1991-95 వరకు ఈ పి.డి.ఎస్ ఇష్యూ రేట్ దాదాపు 75 నుంచి 82 శాతం వరకూ పెరుగుతూ వచ్చింది. దీని వల్ల అది కూడా మార్కెట్ రేటులోకి పోతున్నాయి. మిడిల్‌క్లాస్ చాలా నష్టాలకు గురవుతున్నారు. ఆ వ్యత్యాసం మెయిన్‌టెయిన్ అయ్యేటట్లు చూడాలి. మార్కెట్ రేటు ఒకటి, రెండవది మిడిల్‌క్లాస్ రేటు, మూడవది సబ్సిడీ రేటు ఉండాలి. ఈ మూడింటి మధ్య ఉండే వ్యత్యాసాలను మెయిన్‌టేయిన్ చేయకపోతే మిడిల్ క్లాస్, పూరర్ సెక్షన్స్ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అది గమనించి ఇష్యూ రేటు పెరగకుండా అదే సమయంలో పర్చేజింగ్ పవర్ గనుక పెరగకపోతే, తినడానికి శక్తి లేక కాదు - 1991 లో పర్ క్యాపిటా కన్సంప్షన్ 500 గ్రాములు ఉంటే 1995 వచ్చేసరికి 474 కి వచ్చింది. పావర్టీ లైను నుంచి కొంతమందిని పైకి తీసుకు వస్తామంటున్నారు. దీని ద్వారా వారు పావం ఏదో ఆ లైన్‌లోకి వచ్చి బాగానే తింటున్నారని చెబుతున్నాము. కాని పర్ క్యాపిటా కన్సంప్షన్ ఆహారధాన్యాలకు సంబంధించి పడిపోవడానికి కారణం ఏమిటి? ఏది ఏమయినప్పటికీ ధరలు ఒక వైపున, పెరిగి పర్చేజింగ్ పవర్ ఎప్పుడూ తగ్గుతోంది. కొనుక్కోలేకపోతున్నారు. దాని ఫలితంగా పర్ క్యాపిటా కన్సంప్షన్ తగ్గుతోంది. గిరిజన ప్రాంతాలలో ఇచ్చిన బియ్యాన్ని కూడా తీసుకోవడం చాలా తక్కువగా ఉంటోంది. కాబట్టి బ్లాక్ మార్కెట్లోకే రావడానికి కారణం కొనుగోలు శక్తి లేకపోవడం. ఫైనల్‌గా ఒక్కటి

మనవి చేస్తాను. మంత్రిగారు మొన్ననే సమాధానం చెబుతూ వారు తీసుకున్న వైఖరి చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎవరికయినా దిగ్భ్రాంతి కలిగించింది. రూ.11 వేలకు పెంచాము కాబట్టి ఆ కార్డులు అలాగే జాగ్రత్తగా ఉండాల్సిందేనని అంటున్నారు. ప్రతిపక్షం వారు ఆ అవకాశాన్ని తీసుకొని నిజానికి వారు కోరుతున్నా మీ గవర్నమెంటు మీద భారం తగ్గించుకోమని అంటే ఎందుకు వెనుకంజ వేస్తున్నారో తెలియదు. అక్కడక్కడా తెలుగుదేశం పార్టీ సభ్యులు చెబుతున్నారు. మీరు చేస్తారా అంటే మేము ఛాలెంజీగా తీసుకున్నాము. 15, 20 నియోజక వర్గాలలో నా నియోజక వర్గంతో సహా అందరమూ కలసి తగ్గించడానికి సిద్ధంగా ఉన్నాము. మీరే ఎందుకో సిద్ధంగా లేరు. బోగస్ కార్డులున్నాయని అందరికీ తెలుసు. డీలర్స్ దగ్గరున్నాయి. ప్రజల దగ్గరున్నాయి. తగ్గించడానికి వీమిటి? ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. మంచిదే కదా? దానికి ప్రతిపక్షాలతో సహా అంగీకరించి సిద్ధంగా ఉంటే ప్రభుత్వం సిద్ధంగా లేదంటే ఎందుకో వారకు అర్థం కావడం లేదు. రేషన్ డీలర్స్ అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటే దానికి కారణం ఉంది. వారికి వచ్చే కమీషన్ పెరగడం లేదు. అందువల్ల తూనికలలో తరుగుదల వచ్చినా వీటిని అన్నిటినీ మేనేజ్ చేసుకోవాలంటే వారు కూడా మాల్ ప్రాక్టీసెనకు పాల్పడు తున్నారు. అందుకోసం వారు సక్రమంగా నిడిచేటట్లు చేయాలనుకుంటే వారి సమస్యలను అర్థం చేసుకొని బోగస్ కార్డులను తీసు వేయండి.

అదే విధంగా పౌర సదుపాయాల కు సంబంధించి అవినీతికి సంబంధించి కమీషన్స్ గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. అన్ని డిపార్టుమెంటులలో ఉంది. తరతమ బేధాలు పర్సెంటేజ్ డిఫరెన్స్ తప్పితే ఈ డిపార్టుమెంటులో కూడా అవినీతి ఉంది. డీలర్స్ దగ్గర పై అధికారుల దగ్గర దీని మీద మీ వ్యూహం వీమిటి? సహకార రంగం గాని, ఇంకో రంగం కాని దీనిలోఅవినీతిని తొలగించేందుకు ఒక సంవత్సరం తొమ్మిది నెలలయిపోయింది. మీరు చెబుతున్నారు. అధికార యంత్రాంగాన్ని డెమక్రైజ్ చేయడం లేదు. అవినీతిని తొలగించేందుకు మీ ఆలోచన వీమిటో ప్రకటించడం లేదు. మీరు వీదయితే చెబుతారో అది చేసేందుకు ప్రయత్నించవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- అధ్యక్ష్, మిగతా వివరాలలోకి పోను కాని మా పార్టీ తరపున కొన్ని వద్దుల మీద మాట్లాడతాను. నేను ప్రధానంగా పౌర సరఫరాలకు సంబంధించిన మాట్లాడదలచుకున్నాను. ఈ విషయం మీద శ్వేతపత్రం ప్రభుత్వం ప్రకటించింది. దాని మీద చర్చలు జరిగాయి. రూ.893.33 కోట్లు దీనికి కేటాయించారు. బహుశా ఏ వద్దుకైనా తగ్గించమంటే గవర్నమెంట్ వ్యతిరేకిస్తుందేమో కాని ఈ వద్దును తగ్గించమంటే ఎవరయినా చెప్పినా గవర్నమెంట్ సంతోషంగా అంగీకరించే [illegible]

భావిస్తున్నాము. వేద ప్రజలకు ఇచ్చే ఈ సబ్సిడీలన్ని కూడా ఉపయోగపడవు, నిరుప యోగమనే సిద్ధాంత ధోరణి ప్రభుత్వంలో పని చేస్తున్నది. గత బడ్జెటుకు సంబంధించి ఆరోజు ఆర్థిక మంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన విధాన ప్రకటన ఇచ్చారు. అప్పుడు దానిలో చాలా స్పష్టంగా చెప్పిన మాట ఏదయితే సబ్సిడీ బియ్యం మీద ఖర్చు పెడతున్నామో అది మానవ వనరుల అభ్యుదయానికి ఉపయోగపడే ఖర్చు ఇది భారత దేశం ఆదర్శమైన పద్ధతిలో ఖర్చు పెడుతున్నామన్నారు. కాని ఆ తరువాత శ్వేతపత్రం దగ్గరకు వచ్చేసరికి ఇన్ని వందల కోట్ల రూపాయలు వేద ప్రజానీకానికి ఇస్తున్నాము రాష్ట్రాభివృద్ధికి దోహదం చేయడం లేదు. రాష్ట్రం వెనుకబడిపోతున్నాము. రాష్ట్రం ముందుకు పోవాలంటే కిలో బియ్యం రూ.3.50 లు చేయాలని శ్వేతపత్రంలో రేటు చెప్పకపోయినా ఆ వివరాలు చెప్పారు. తరువాత రేటు ప్రకటించారు. ప్రభుత్వం ఈ రూ.3.50 కిలో బియ్యం చేయడం అత్యవసరం దీని వల్ల సంక్షోభం నుంచి కాపాడతామన్నారు.

కాంగ్రెస్ ఇంతకంటే ముందే చేశారు. మరి కాంగ్రెస్ వారు అంతకంటే ఆదర్శంగా ఈ రాష్ట్రం గురించి ఆలోచన చేశారని అనుకోవలసి వస్తుంది. భారం వేసేటప్పుడు ఎవరు మీద చేయాలో, ఎవరి మీద చేయకూడదో అన్న విచక్షణ ప్రజలకు అనుకూలంగా పరిపాలించే ప్రభుత్వానికి ఉండాలి. దీనికి వచ్చేసరికి ప్రభుత్వం వేద ప్రజల మీద భారం వెంచే పద్ధతి ఏమి ఆలోచన చేస్తున్నదో చెప్పడానికి విచారిస్తున్నాను. రైతుల మీద భారం వేశాము. ఆ తరువాత వేదల మీదవ వేశారు. రైతులు ఆందోళన చేస్తున్నారని రాయితీలు ప్రకటిస్తూ వచ్చారు. మేము బలపరుస్తున్నాము. రెండు మూడు సార్లుగా ఈ సభలో రాయితీలు ఇచ్చారు. అయితే ఈ వేద ప్రజలమీద వేసిన భారం గురించి ఆలోచించండి 20 కె.జి.లకు తగ్గించిన విషయంలో కాని రూ.3.50 లకు వెంచిన విషయంలో కాని ఏ చిన్న రాయితీ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా లేదంటే ఇది వైద ప్రజలకు వ్యతిరేకంగా ఏ రకంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదో అర్థం చేసుకోవాలి. ఆందోళన చేశారు కాపట్టి తగ్గిస్తున్నారు. ప్రభుత్వం అనుకోవచ్చు. కాని వేద ప్రజలు ఎవరూ ఆందోళన చేయడం లేదని, వీధులలోకి రావడం లేదని అనుకోవచ్చు. శక్తివంతమైన ఆయుధం వారి చేతిలో ఉంది. మూగ జీవుల చైతన్యం అర్థం కాక పోవచ్చు. కాని ఆ వేద ప్రజలు కనుక వారియొక్క ఆయుధాన్ని కనుక ఉపయోగిస్తే సీట్లు తలక్రిందులవుతాయి. ప్రభుత్వాల తలరాతలు మారిపోతాయి. ఆ విషయాన్ని మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది, మేము హెచ్చరిస్తున్నాము. మీరు పోతున్న దారి మంచి పద్ధతి కాదు. వేద ప్రజలకు వ్యతిరేకమైన పద్ధతి. ఆర్థికమంత్రి గారు చెప్పారు, ఇంకా బడ్జెటు సమావేశాలున్నాయి, ఈ లోగా ఆలోచిస్తామన్నారు. ఆ పద్దు మీద చర్చ జరుగుతున్నది. కాబట్టి వేద ప్రజలకు రాయితీలు ఇచ్చే విషయం ఆలోచించండి. కనీసం 20 కిలోల బియ్యాన్ని

25 కిలోలకు పెంచి ఇవ్వండి. రా 8.10 : దాని వలన వారి ఇమేజ్ పెరుగుతుంది. ఈ ప్రభుత్వం యొక్క ప్రతిష్ట పెరుగుతుంది. పేదలే మా దేవుళ్లని ఈ ప్రభుత్వం చెబుతున్నది. మరి ఆ పేద వాళ్ల కోసం, ఆ దేవుళ్ల కోసం ఒక చిన్న రాయితీ యివ్వండి. ఆ నష్టాన్ని పూరింప చేసుకోడానికి మేము మార్గాలు చూపుతాము. క్రొత్తగా ప్రభుత్వం మీద భారం పెంచవలసిన పని లేదు. ఇప్పుడు కేటాయించిన డబ్బులతోనే ఆ మేరకు రాయితీ యివ్వవచ్చు. ప్రభుత్వం దగ్గర చిత్తశుద్ధి వుంటే ఇవ్వవచ్చు. చిత్తశుద్ధి వుందా, లేదా అనేది ప్రభుత్వం తేల్చుకోవలసిన అంశం. పౌరసరఫరాల శాఖకు సంబంధించిన పద్దులను చూస్తే 1,22,66;569 తెల్ల కార్డులు వున్నాయి. ఆ లెక్కకు వస్తే 4 1/2 కోట్లు పేద వాళ్లు అంటే దారిద్రరేఖకు దిగువన జీవించే వాళ్లు వున్నారు. నిజంగా అంత మంది వున్నారా అంటేలేరు. ఎందుకంటే ఈ నాటికి కూడా నిరుపేదలు కార్డులు లేకుండా వున్న వాళ్లు చాలా మంది వున్నారు. నా నియోజక వర్గంకు సంబంధించి కలెక్టర్లు, అధికారులంతా డ్రైవ్‌చేసి స్పెషల్‌గా సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన డెప్యూటీ తహశీల్దారును పెట్టి వెరిఫై చేయిస్తే నా ఒక్క నియోజక వర్గంలోనే 18 వేల దరఖాస్తులు అర్హులైన పేద వాళ్లవని తేల్చారు. ఒక వైపేమో పేద వాళ్లు కార్డులు లేకుండా వున్నారు. రెండవ వైపేమో లెక్కకు మించి విపరీతంగా కార్డులు వున్నాయి. ఎక్కడున్నాయి ఈ కార్డులు? ఎందుకు బయటకు తీయరు? ఈ కార్డుల పేరిట, పేద వాళ పేరిట మొత్తం సబ్సిడీ బియ్యాన్ని అంతా కూడా, ప్రభుత్వం యొక్క కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగుడుతున్న పందికొక్కులను ఎందుకు ప్రభుత్వం కాపాడుతున్నది? ఆ విషయాన్ని వారు జాగ్రత్తగా పరిశీలించకుండా, ఆ విషయాన్ని ఎనలైజ్ చేయకుండా సబ్సిడీ బియ్యాన్ని డిస్ట్రిబూట్ చేసే దగ్గర చిత్తశుద్ధితో ప్రభుత్వం వ్యవహరించకుంటే, పేద వాళ్ల మీద భారం వేసే పద్ధతిలో ఆలోచిస్తే ప్రజలు క్షమించరు. కుంభకోణాలు జరుగుతూ వున్నది. నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇప్పుడు ఇంకొక కుంభకోణం కూడా సబ్సిడీ బియ్యానికి సంబంధించి వున్నది. పేద వాళ్లకు ఇచ్చి కార్డులు వుండే యూనిట్లకు, కేరిజిష్టర్‌లో యూనిట్లకు తేడా వున్నవి. కేరిజిష్టర్‌లో వుండే యూనిట్లు అయిదని వుంటుంది. పేద వాడికి ఇచ్చిన కార్డులతో రెండు యూనిట్లని చేసి వుంటారు. ఆ రకంగా యాక్చువల్‌గ ఇష్యూస్ పేద వాడి దగ్గరకు వచ్చేసరికి చాలా తక్కువగా జరుగుతుంది. కానీ డ్రా చేసే దగ్గర మాత్రం చాలా ఎక్కువ బియ్యం డ్రా చేసి తీసుకుంటున్నారని పత్రికలలో వచ్చింది. ఈ రకంగా ఒక జిల్లాలోనే రూ.5 కోట్ల కుంభకోణం జరిగిందని ఈ మధ్య పత్రికలలో వచ్చింది. అందుచేత ఎన్ని వుందల కోట్ల రూపాయలు ఈ రకంగా ప్రజా ధనం

మర్వినియోగం అవుతున్నది? దానిని ఎందుకు సరిచేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోదు? కాబట్టి నేను సజస్ట్ చేస్తున్నాను. మేము ఒక నియోజక వర్గంలో డ్రైవ్ చేస్తే జాయింట్ కలెక్టర్ డీలర్స్ అందరిని పిలిచి, నేను ఇంటింటికి వస్తాను. అప్పుడు దొంగ కార్డులు బయటపడతాయి. అప్పుడు మీ లైసన్స్‌లన్నీ సస్పెండ్ చేస్తాను అని చెబితే, వారం రోజులలో డీలర్లు అందరు 6,000 కార్డులు తీసుకు వచ్చి కట్టకట్టి టేబుల్ మీద పెట్టారు. కార్డుల మీద పేర్లు లేవు. ఫొటోలు లేవు. ఇలా ఎన్ని సంవత్సరముల నుంచో, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు జరిగింది. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా జరుగుతున్నది. మొత్తం సబ్సిడీ బియ్యం పంచుకొంటున్నారు. డీలర్లు చాలా తెలివయిన వాళ్లు. ఈ సబ్సిడీ బియ్యం మొత్తం వాళ్లే అనుభవించడం లేదు. భాగాలు పంచుతున్నారు. ఎం.ఆర్.ఓ. సివిల్ సప్లయిస్ ఆఫీసర్లు, విజిలెన్స్ వాళ్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, అంతేగాకుండా పొలిటీషియన్స్ కూడా దీనిలో వున్నారు. పొలిటీషియన్స్ వున్నందుకు నేను విచారిస్తున్నాను. ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ, ఆ పార్టీని మంచి చేసుకొని వాళ్ల ఫంక్షన్స్ ఏమి జరిగినా ఈ డీలర్లే ఆర్గనైజ్ చేస్తూ ఆరకంగా చేస్తున్నారు. ఈ విషయంలో అక్కడ కాంగ్రెసు పార్టీ కానీ, ఇక్కడ తెలుగు దేశం పార్టీ కానీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదు. ఇప్పటికయినా సరే, నేను మనవిచేసేది ఏమిటంటే, నీతి వంతమైన, స్వచ్ఛమైన పరిపాలనను అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నది కాబట్టి ఈ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళనం చేయండి. సివిల్ సప్లయిస్‌లో డబ్బులు మిగులుతాయి. బోగస్ కార్డులను బయటకు తీయండి. పేద వాళ్లకు కార్డులు ఇవ్వండి. ప్రభుత్వం మీద భారం పెరగకుండానే రాష్ట్రానికి మంచి జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. విజిలెన్స్‌కు సంబంధించి దాని పని తీరు గురించి మంత్రిగారు చెప్పారు. ఈ కేసుల నెంబర్ చూస్తే ప్రతి సంవత్సరం కోటా సిస్టం కేసులు పెడుతున్నారు. సివిల్ సప్లయిస్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి, సక్రమంగా మెయిన్‌టైన్ చేయాలి, అవినీతిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌ను పెడితే, ఆ డిపార్ట్‌మెంట్‌లోనే అవినీతి పేరుకొని పోయి గందరగోళం జరుగుతూ వుంటే మంత్రిగారే స్వయంగా విజిలెన్స్ ఆఫీసర్ దగ్గరకు వెళ్లి చెక్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితులు వుండబట్టే మేము ఆ డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళనం చేయమంటున్నాము. దానికి మేము సపోర్టు చేస్తాము. పేద వాళ్లకు న్యాయం చేయండి. వాళ్ల కోటా పెంచండి. డీలర్‌షిప్స్‌కు సంబంధించి వికలాంగులకు, మైనారిటీస్‌కు కోటా ఇస్తామని చెప్పారు. కానీ వికలాంగులకు, మైనారిటీస్ కు మాత్రం న్యాయం చేయడం లేదు. ఆ వికలాంగుల, మైనారిటీస్ కోటాకు సంబంధించి కనీసం గవర్నమెంట్ వెంటనే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి పూర్తి చేయమని మవని చేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య (రేపల్లె):- అధ్యక్షా, వ్యవసాయం, మిగతా పద్దులపై చర్చ సందర్భంగా నాకు ఈ అకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మేము వెనుక బెంచీలలో కూర్చొని సంవత్సరం తొమ్మిది నెలలు అయింది. మధ్యాహ్నం నుంచీ అవకాశం కొరకు ఎదురు చూస్తున్నాము. మా లాంటి వాళ్లను దృష్టిలో పెట్టుకోకపోతే మేము అసెంబ్లీలో ఎందుకు వుండాలి. ఏదయినా మాకు ఇంటరెస్ట్ వున్న సబ్జక్ట్ మీద మాట్లాడుదామంటే రెండు నిమిషాలకే బెల్ కొడతారు. నేను కూడా ఇంజనీరింగ్ ప్యాస్ అయి 20 సంవత్సరాలు వ్యవసాయం చేశాను. నేను అసెంబ్లీలో మాట్లాడతానో, లేదో అని నా నియోజక వర్గంలోని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రొద్దుటి నుంచి నుంచి అవకాశం అడుగుతున్నాను. మాట్లాడిన వాళ్లే మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక 10 నిమిషాలు బెల్ కొట్టవద్దని ప్రార్థిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల నుంచి రైతు సోదరులు, రైతు కార్మికులు, విద్యావంతులు ఎందుకు పట్టణాలకు వలస వస్తున్నారనేది

ఆలోచించాలి. వాళ్లకుసరైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించకపోవడం వల్లనే వలస రాజకీయ వరిస్థితి వస్తున్నది. ఇంజనీరింగ్ చదివి, డిగ్రీలు చదివి పట్టణాలకు వచ్చి రు.1000 ల ఉద్యోగానికి ఎగబడుతున్నారంటే నాకు బాధగా వున్నది. దీని కంటే బాగా గౌరవంగా గ్రామాలలో బ్రతికే అవకాశాలు చాలా వున్నాయి. కానీ వాస్తవంగా వాళ్లకు ఆ సహాయం అందిస్తామా, లేదా అనేది ఆలోచించాలి. ఈ రోజు గ్రామాలలో కానీ, మారుమూల ప్రాంతాలలో కానీ సౌకర్యాలు లేనందుకు ప్రజలు అసంతృప్తితో వున్నారు. హైదరాబాదులో రు.1000 ల ఉద్యోగము చేస్తే పిల్లను ఇస్తారు కానీ అదే గ్రామంలో 10 ఎకరాల పొలం వుండి వ్యవసాయం చేస్తూ వున్నా పిల్లను ఇవ్వరు. వాస్తవంగా ఇది ప్రజలు చెప్పుకునే మాటలు. ఈ రోజు వ్యవసాయ రంగానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా మనకు యంత్రాంగం వున్నది. కానీ వ్యవసాయ పరిశోధనలు కానీ, రీసర్చ్ సెంటర్స్‌లో మేధావులు చేసిన ప్రయోగాలు కానీ వాస్తవంగా రూరల్ ఏరియాలలో అందుతున్నాయా అంటే అందడంలేదు. నేను 20 సంవత్సరాలు వ్యవసాయం చేశాను. ఇక మండలాల విషయానికి వస్తే ఎ.ఒ.లు వున్నారు. వాళ్లు ఎక్కడ వుంటారో తెలియదు. వాళ్లను పట్టుకోవడమే కష్టంగా వున్నది. మెయిన్ క్రాప్ వరి కానీ, మినుము కానీ, ఇలా ముఖ్యమైన పంటను రోడ్డు సైడ్ శాంపిల్ ప్లాట్‌గా తీసుకొని వాళ్లను పండించమనండి. అగ్రీకల్చర్‌కు సంబంధించిన వారు వచ్చి చూసి, సలహాలు ఇస్తే ఒక లక్ష ఎకరాలలో ఒక బస్తా మినుములు ఎత్తితే రు.15 కోట్ల ఆదాయం వస్తుంది. కానీ ఇవన్నీ ఎక్కడ వుంటున్నాయి. పుస్తకాలలో వుంటున్నాయి. లాబ్స్‌లో వుంటున్నాయి. ఈ ప్రయోగాలు రూరల్ ఏరియాలలో కష్టపడి పండించే రైతు యొక్క రిజల్ట్ డెవలప్ చేయడానికి ఉపయోగపడుతున్నాయా అంటే లేదు. ఎ.ఒ.లను ఒక అర ఎకర పొలం తీసుకొని విత్తనాలు నాటి, మందులు కొట్టి, చివరిదాకా కాపాడి రైతుకు చూపమనండి. ఎందుకంటే రైతులు పుస్తకాలు చదవరు. లాబ్‌కు వెళ్లరు. ఈ రోజు తెల్లళ్లకు మందులు ఒక లీటరు మందు ఖరీదు రు.1000 లు వుంటుంది. ఈ మందులు కొట్టాలంటే సరైన పరిజ్ఞానం వుండాలి. మందు ఎక్కువ కొడితే ఒక నష్టం. తక్కువ కొడితే ఒక నష్టం. రా.8.20 సరైన పరిజ్ఞానం లేకుండా మందులను రైతులు వాడుతున్నారు. ఎక్కువ వాడితే ఒక నష్టం, తక్కువ వాడితే కలుపు పోదు. ఎక్కువ వాడితే మెయిన్ పంట కూడా దెబ్బతింటుంది. ఒక టిన్ను మందును యిలా కొట్టమని డెమానిస్ట్రేటర్స్ ఎవరు అయినా చెప్పేవారు వున్నారా? వారు ఏమి చేస్తున్నారు? టోటల్‌గా, స్టేట్ వైడ్‌గా యీ పరిజ్ఞానం అందించాలి. రైతులకు స్ప్రే చేసి చూపించి ప్రాక్టికల్‌గా రిజల్ట్‌ను డెవలప్ చేయడానికి చూపించండి. స్టేట్ వైడ్ వందలు, వేల కోట్ల లాభం వస్తుంది. వారు ఎక్కడా దొరకడం లేదు. చెప్పడం తప్ప ఏమీలేదు. యీ రోజు పెస్టిసైడ్స్, వీడిసైడ్స్ యొక్క ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అన్ని డూప్లికేట్‌వి వున్నాయి. గుంటూరు పట్టణంలో ఒక చిన్న కొట్టులో లక్ష, రెండు లక్షల రూపాయల టర్నోవరు అవుతున్నది. ప్రభుత్వమే ఒక రెవిన్యూ డివిజన్‌లో రెండు మూడు చోట్ల ఒక షాపును పెట్టి మందులను అమ్మాలి. అందువల్ల ఆ డివిజన్‌లో ఏదైనా మంచి రెప్యూటెడ్ మందులుగాని, గవర్నమెంటు వారు తయారుచేసినవి వుంటాయి. విజయవాడకు వెళ్తారు. వీడిసైడ్, పెస్టిసైడ్స్ యొక్క రేట్లు చాలా పెరిగాయి. ఒక్కొక్క టిన్ను వెయ్యి రూపాయలు వుంటుంది. దాన్ని కొడితే పురుగు చావదు, కలుపు చావదు. మన దగ్గర మేధావులున్నారు. యిటువంటివి ప్రాక్టికల్‌గా చూపించాలి. అడ్మినిస్ట్రేషన్ లోపం లేదు. స్టేట్ వైడ్‌గా అది వుంది. అటువంటి దాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వం కోపరేటివ్ సొసైటీస్ ద్వారాగాని, ఫేర్ ప్రైస్ షాపు ద్వారా గాని పంపిణీచేయకూడదు? ఇది ఒక సూచనగా చేస్తూ మంత్రిగారిని అడుగుచున్నాను. కరెంటు వ్యవసాయానికి చాలా అవసరం. హైదరాబాదులో కరెంటు పోతే, 60-70 పర్సెంటు లైట్లు పెరుగుతాయి. కాని, టేల్ ఎండ్ ఎక్కడో వుంటుంది.

13 గ్రామాల్లో 1000 కోటార్లు వున్నాయి. వారు 7 వేల ఎకరాలలో వాణిజ్య పంటలు పండిస్తున్నారు. ఆ ఉత్పత్తులు ఆఫ్ ఇండియా వెళతాయి. చెరుకు పంట పండిస్తున్నారు. కాని ఫ్యాక్టరీ బాగా లేక, ఎక్కడ వున్నది నష్టం? కరెంటు వ్యవసాయానికి అపురం ఇటువంటి పరిస్థితుల్లో 10 గ్రామాలు రైతులు కూలీలుగా బ్రతుకున్నారు. విజయవాడలో కరెంటు పోతే కలక్టరుగారు ఫోన్ చేస్తారు; అక్కడ, గ్రామాల్లో పాలానికి కరెంటు పోతే చెప్పే నాథుడే లేడు. పనివాడు లేడు. అటువంటిది వ్యవసాయ రంగానికి 9 గంటలు యిచ్చి రైతులను చరిత్రలో లేని విధంగా ముఖ్యమంత్రిగారు ఆదుకున్నారు. ఇంకా వారికి ఎక్కువ కరెంటు యిచ్చి ఎందుకు సరఫరా చేయరు? ఎకరానికి ఒక బ్యాగు ఎక్కువ పండితే కొన్ని వందల కోట్లు వచ్చే అవకాశం వున్నది. ఫ్యాక్టరీలో ప్రమాదాలు; గ్రామ స్థాయిలో చదువు రాదు; విద్యుత్తు వస్తే ఏరకంగానైనా రాణించవచ్చు. కాబట్టి, వ్యవసాయ రంగానికి అక్కడ కూడా సౌఖ్యంగా వుండే విధంగా ఎలక్ట్రిసిటిని పెంచవలసిన అవసరం వున్నది. క్రాప్ ఇన్‌ష్యూరెన్సు వున్నది. ఇందాక పెద్దలు చెప్పారు. కంద కోట్లు ఇండస్ట్రీకి యిస్తే ఆయన బిడ్డకు 10 కోట్లు పెట్టుకుంటాడు. ఆ ఇండస్ట్రీ (xxx) ప్రమాదం లేదు ఆయనకు. వ్యవసాయంలో క్రాప్ ఇన్‌ష్యూరెన్సు వున్నది. సారీ సర్ - నాకు అనుభవం లేక ఆ పదాన్ని వాడాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అది అన్ పార్లమెంటరీ వర్డు. తొలగిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకట సుబ్బయ్య :- క్రాప్ ఇన్ ష్యూరెన్సులో తేడా వస్తుంది. కనీసం 20 పర్సెంటు పెట్టుబడి పెడితేగాని ఇన్సూరెన్సు వారు రావడం లేదు. సముద్ర ప్రాంతంలోని రైతులు పెట్టుబడి పెట్టినా, 5 నిమిషాల్లో టోటల్‌గా పోతుంది. ఒక్క చెట్టు కూడా వుండదు. ఇన్సూరెన్సు చేయాలంటే, భయపడుతున్నాయి. కాబట్టి, పే చేయవలసి వస్తుందని కంపెనీ వారు ముందుకు రావడం లేదు. పంట పోతే తిరిగి కోలుకోలేడు రైతు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రైతును ఆదుకోకపోతే రాష్ట్రంలో అభివృద్ధి జరగదు. రాష్ట్రంలో అరటి తోటలు, ఎంతో బలవర్ధకమైన ఆహారం. చాలా ఆరోగ్య కరమైనది. అలాగే, భూసార పరీక్షలు ఎప్పటికప్పుడు సాంపిల్ పంపిస్తే మన సాంపుల్ మనకు వస్తుందా? లేక వేరే వారిది వస్తుందా అనే అనుమానం వస్తుంది? ఊరు ఊరు నుంచి పంపిస్తారు. మండలంలో సంచార భూసార పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఏ ఊరికి అయినా వస్తున్నారా? 50 లక్షల బడ్జెట్ కేటాయిస్తున్నారు. గ్రామాలకు వచ్చి వారికి కూడా నమ్మకం కలిగే విధంగా అక్కడే పరీక్షలు చేస్తే బాగుంటుంది. వారు, ఎంపీకే లాంటి మందులను తమ భూమిలో ఎంత వాడాలో తెలుస్తుంది. నైట్రోజన్, పొస్పేట్, పొటాషియం ఎంత వాడాలో తెలియచేయాలి. వారికి తెలియకపోవడం వల్ల ఏ కు బి, బి కి సి వినాడుతారు. పరీక్షలు చేసినట్లయితే, పరీక్షల రిజల్టును బట్టి ఏరియాను బట్టి వాడాలి. దానికి తగినట్లు బ్యాంకు అభివృద్ధి కావాలి. ఆరోజు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు కర్షక పరిషత్తుకు ఛైర్మన్‌గా వున్నారు. కర్నూలు షుగర్ ఫ్యాక్టరీకి ఛైర్మన్‌గా వున్నారు. మీరు ఆరోజు యిచ్చిన ప్రోత్సాహం చలమనుంటే, యీరోజు వరకు అటువంటి నడక నడచి వుంటే, రాష్ట్రం మొత్తం మీద షుగర్ స్థాక్టరీ లాభాలలో వుండేది. ఏ ఫ్యాక్టరీ చూసినా 7-1/2 రికవరి వుంది; ఓన్ ఫ్యాక్టరీలు 11.1/2 శాతం రికవరి వుంటుంది. మూడు పర్సెంటు తేడా వుంది. ఒక లక్ష టన్నులు చెరుకు ఫ్యాక్టరీలో ఆడితే మన పర్సెంటు రికవరి పెంచితే ఒక బస్తాకు వెయ్యి రూపాయలు మొత్తం మీద కోటి రూపాయలు వచ్చే అవకాశం వుంది. 8.1/2 రికవరి నుంచి 11.1/2 శాతానికి పెంచితే ఒక లక్ష టన్నుల చెరుకుకు ఒక బాగ్ వెయ్యి రూపాయలకు అమ్ముతే కోట్ల రూపాయలు వస్తాయి. సుమారు 20 కోట్ల లాభం వస్తుంది. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్

((xxx) Expunged as ordered by the Chair.)

లలో అసలు కోఆర్డినేషన్ లేదు. స్టేట్ లెవెల్ ఆఫీసర్స్ వెళ్తారు; అక్కడ ఎండిగాని, కమీషనర్‌గాని వుండరు. ఆరోజున చంద్రబాబు నాయుడుగారు కర్షక పరిషత్తు ఛైర్మన్‌గా వుండి వారానికి ఒకసారి మీటింగు పెట్టి, స్పీడ్ మూమెంటు యిచ్చి, ఎవరు అంతే పని చేయకపోతే వారికి పనిష్‌మెంట్ యిచ్చి నడిపించడం వల్ల లాభాలు వచ్చాయి. 8.3 పర్సెంటు రికవరి వుండి. 9.1/2 కు పెరిగింది. అదే స్పీడుతో ఆ సంవత్సరం అదనంగా 674 టన్నులు క్రొత్తగా పెంచాము. అదే టైపులో నడిస్తే అన్ని లాభాల్లో వుండేవి. ఎందుకు చెపుతున్నాను అంటే, యిటువంటివి ఇవాళకోట్లకు కోట్లు యివి లాభాలను ఆర్జించవచ్చు. అలా కాకుండా ఇప్పుడు యివి లాసులో వున్నాయి. కమీషనరుగారిని పిలిచి 8.1/2 నుంచి యీ సంవత్సరం 9 పర్సెంటు రికవరి రావాలని చెప్పారు. వచ్చేయేడు 10 పర్సెంటు రావాలని చెప్పాలి. ఎక్కడా కో ఆర్డినేషన్ లేదు. అందువల్ల నష్టాల్లో వున్నాయి. ఎవరికి వారు అన్నట్లు అటువంటి పరిస్థితి వున్నది. అటువంటి కోఆర్డినేషన్ లేకపోతే లాభం లేదు. యీ రోజు తెల్లారి లేచేసరికి కాఫీలో ముంది చక్కెర అవసరం. కాని, అటువంటివి నష్టాలు వస్తున్నాయి. ఫ్యాక్టరీలను సక్రమంగా ఆడించి 11.1/2 శాతం రికవరి పెంచాలి లేడా లేకుండా చూడాలి. ఇంకొక విషయం యీ రోజు ప్రతి కాన్‌స్టిట్యూయెన్సీలో చాలా వెటర్నరి హాస్పిటల్ అవసరం వున్నది. పేదవర్గాలు, దళితులకు పశువులు ఉన్నాయి. ఒక గ్రామంలో 200, 300 పశువులు వున్నాయి. ప్రతి ఇంట్లో వున్నాయి. కాని వాటికి వైద్యం చేసేనాథుడు లేడు. 15 వేలు చేసే పశువులు వున్నాయి. దయచేసి, మంత్రిగారు కూడా గమనించాలి. ఒక కాంపౌండరు సంవత్సరానికి 50 వేల జీతం తీసుకుని పనిచేస్తాడు. అదే డబ్బుతో ఇంకా ఏడు సంవత్సరాలు వాడుకోవచ్చు. కన్‌సాలిడేటెడ్ పే 800 యిచ్చి, త్వరగా రెండు హాస్పిటల్స్‌ను పెట్టితే సంవత్సరానికి 2 లక్షలు ఖర్చు అవుతాయి. రెండు కోట్లతో 600 హాస్పిటల్స్‌ను పెట్టినచో కనీసం వెయ్యి పశువులకు వైద్యం చేయవచ్చు. రెండు హాస్పిటల్స్‌లో అచెండరు, కాంపౌండరుకు యిచ్చే జీతాలతో కన్‌సాలిటెడ్ పేలూ మొత్తం హాస్పిటల్స్‌నంతటినీ పెంచవచ్చు. రా.8.30| ప్రతి నియోజక వర్గంలోనూ మీరే రెండు హాస్పిటల్స్ కట్టుకోండి, అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోండి, మేము కాంపౌండర్స్‌ను ఇస్తామని ప్రభుత్వం చెపితేకేవలం రెండు కోట్లతో అన్ని చోట్లా పశు వైద్యశాలలు ఏర్పాటుచేయవచ్చు. వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో రెండు కోట్లు ఎక్కువ కాదు. ఈ రోజు ఎటు చూసినా పేద వర్గాలవారికి గేదలు విపరీతంగా ఉన్నాయి. దూడల్ని పెంచే వారు ఒక దూడను 500, 600 లకెయ్యి రూపాయలకు కొని పెంచి 10 వేల రూపాయలకు అమ్మడం మనం చూస్తున్నాం. అలాంటి పరిస్థితి వున్నప్పుడు పేద వర్గాలవారు పెంచే పశువులకు వైద్య సదుపాయం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మనం పేద వర్గాలవారికి ఉద్యోగాలు ఇవ్వలేము. అందువల్ల మనం వైద్యశాలల్లో కాంపౌండర్లను నియమిస్తే పేద వర్గాలవారు పశువులను రోగాల బారినుండి కాపాడుకొని పెంచగలిగితే మనం ఆకుటుంబానికి ఉద్యోగం ఇచ్చినట్లే. అందువల్ల పశు వైద్యశాలల్ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈ బడ్జెట్‌లో అన్ని రంగాలకూ, అన్ని వర్గాలకూ కేటాయింపులు బాగానే ఉన్నాయి. కాని పరిస్థితి ఏమిటంటే ప్రజల వద్దకు వచ్చేసరికి అంతగా చేరడంలేదు. పాలంలో బావి దగ్గరమోటారు ఏర్పాటు చేసిన చోట నీళ్లు విపరీతంగా వస్తుంటాయి, కాని చెట్ల దగ్గరికి చేరేసరికి తగ్గిపోతుంటాయి, అందుకు కారణం మధ్యలో ఇంకిపోతుంటాయి. కాని బడ్జెట్‌కు సంబంధించి ఆ విధంగా జరగకుండా చూసి మన కేటాయింపుల ఫలితం సవ్యంగా పేద వర్గాలకు అందితే వారు సంతోషంగా జీవితం గడుపుతారు. ఇక బిలో పావర్టీ లైన్ వున్నవారికి కార్డ్స్ ఇచ్చామన్నారు, బిలో పావర్టీ లైన్ 38 పర్సెంట్ అన్నారు అనేక బోగస్ కార్డ్స్ పెట్టుకొని రేషన్ షాప్స్ డీలర్స్ డబ్బు సంపాదిస్తున్నారు. యం. ఆర్. ఓ.,

ఆర్.ఐ., వి.డి.ఓ. వీరు ముగ్గురూ కలిసి అక్రమాలకు పాల్పడకుండా వుంటే అనేక బోగస్ కార్డులు పోతాయి, ఎవరికైతే పేద వర్గాలవారు ఉన్నారో న్యాయంగా వారికి కార్డ్ ఉండేట్లు చూడాలి. అక్రమాలకు పాల్పడే డీలర్స్‌పై ప్రభుత్వం చర్య తీసుకొంటుంటే, వారిని తొలగిస్తుంటే వారు హైకోర్టుకు వెళ్లి స్టేను తెచ్చుకోవడం జరుగుతోంది తప్ప ఛస్తే డీలర్‌షిప్‌ను మాత్రం వదలిపెట్టడం లేదు. దానిలో అంత రుచి వుంది మరి. బోగస్ కార్డ్‌ను తీసివేస్తే తప్ప అవసరం వున్న పేదవారికి కార్డ్ ఇచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ఈ విషయంలో మీరు తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పామ్మారు) :- అధ్యక్షా, ఈనాడు ఈ దేశంలోని జనాభాలో దాదాపు 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని అందరం చెప్పుతుంటాం. కాని వ్యవసాయం మీద ఆధారపడిన రైతుల పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా చూస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. అధిక వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాల మూలంగా రైతులు పంటలను కోల్పోవడం వల్ల వారు దయనీయమైన పరిస్థితిలో ఉండడం జరిగింది. అలాంటి పరిస్థితులలో చిన్నకారు, సన్నకారు రైతాంగమంతా ఈనాడు పాడి పరిశ్రమ మీద ఆధారపడడం జరుగుతోంది. ఈ పాడి పరిశ్రమ లాభసాటిగా వుండడంవల్ల పేద వర్గాలవారు అనేక మంది పాడిపరిశ్రమ రంగంవైపు తరలడం జరిగింది. ఈనాడు బడ్జెట్‌లో పశుసంవర్ధక శాఖకు 92 కోట్లు కేటాయించారు. అయితే ఇందులో దాదాపు 80 శాతం జీతభత్యాలకే సరిపోతోంది, 10 నుంచి 15 శాతం మాత్రమే మందులకొరకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో దాదాపు 4 కోట్ల పశు సంపద ఉంది, అలాంటప్పుడు కేవలం 7,8 కోట్ల రూపాయలతో ఏవిధంగా సేవ చేయగలుగుతామో ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రతి పశువుకు సగటున కేవలం రెండు రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ రంగానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని కేటాయింపుల్ని పెంచవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే మన రాష్ట్రంలో 16 వేల పంచాయితీలు ఉండగా 4500 పశువుల ఆసుపత్రులు ఉన్నాయి. వాటిలో 220 వెటర్నరీ సర్జన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అట్లాగే, 1600 అటెండర్లు, కంపౌండర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇలాంటి పరిస్థితులలో మారుమూల గ్రామాలలో పాడి పరిశ్రమపై ఆధారపడి వున్న పేద, బలహీన వర్గాలవారికి ఏ రకంగా మీరు సేవ చేయగలుగుతారన్నది ఈనాడు ఒక ముఖ్యమైన ప్రశ్న. దీనిని మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకొనవలసిన అవసరం ఉంది. గతంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు 200 కొత్త హాస్పిటల్స్ కడతామన్నారు. వీటిలో ఏ విధంగా డాక్టర్లను నియమించబోతున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు వున్న డైరెక్టర్ యోగిరెడ్డిగారు జనరల్ కేటగిరి అనీ స్పెషలిస్ట్స్ అనీ డిపార్ట్‌మెంట్‌లో విబేధాలు సృష్టించారు, తనకు అనుకూలంగా వున్న వారిని ప్రోత్సహించి, వ్యతిరేక వర్గాన్ని అణచివేయడానికి రీఆర్గనైజేషన్ పేరిట అతను ఒక ప్రపోజల్ పెట్టడం జరిగింది. ఈ రీ ఆర్గనైజేషన్ ప్రపోజల్‌లో ఒక ముఖ్యమైన అంశం ఉంది. పశువులకు మామూలు వైద్యం చేయడమే కాక కేటిల్ డెవలప్‌మెంట్ కొరకు, అలాగే సెమన్ కలక్షన్ కొరకు సెంటర్స్ ఏర్పాటుచేయడం, వాటిలో వున్న పోస్టులు స్పెషలిస్ట్స్ పోస్టుల క్రిందికి పస్తాయి. ప్రతి జిల్లాలోనూ కేటిల్ డెవలప్‌మెంట్ కొరకు, అంటే పశుగణాభివృద్ధికి ఒక కేటిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉండాలి. అలాగే ఫాడర్ డెవలప్‌మెంట్ కొరకు ఒక అసిస్టెంట్ డైరెక్టర్ వుండాలి, అదేవిధంగా సెమన్ కలక్షన్ కొరకు ఒక అసిస్టెంట్

డైరెక్టర్ ఉండాలి, పశు జాతి అభివృద్ధి కోసం ప్రతి జిల్లాలోనూ ఈ మూడు పోస్టులు చాలా కీలకమైనవి. అయితే ఈ పోస్టులను తీసివేసి వీటి స్థానే కొత్త పోస్టులను క్రియేట్ చేసి డాక్టర్లను నియమించి 200 కొత్త హాస్పిటల్స్‌ను ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది తప్పిస్తే డాక్టర్స్‌నుగానీ, ఇతర సిబ్బందినిగాని కొత్తగా నియమించడం కాదని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అందువల్ల మేము ఆనాడు సంగం డైరీకి చైర్మన్‌గా వున్నప్పుడు కోర్టుకు వెళ్లి రీఆర్గనైజేషన్ ప్రపోజల్ అమలుకాకుండా స్టే తేవడం జరిగిందని మనవిచేస్తున్నాను. 200 హాస్పిటల్స్ ఇచ్చామని చెప్పుకొనడానికి తప్పిస్తే ప్రయోజనం శూన్యం, రీఆర్గనైజేషన్ పేరిట చేస్తున్న పనుల వల్ల పాడి పరిశ్రమకు వచ్చే ఆదాయంగానీ, బడుగు వర్గాలకు ఒనగూడే ప్రయోజనంగానీ శూన్యం. కోర్టులో వున్న కేసును విత్‌డ్రా చేసుకొంటే కొత్త హాస్పిటల్స్ వస్తాయి కాబట్టి కేసును విత్‌డ్రా చేసుకొమ్మని కొందరు అంటున్నారు. అసలు వ్యవస్థలోని లోపాలను సరిదిద్దకుండా ఏం చేసినా ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. కొద్ది మంది రాజకీయ నాయకుల అండదండలతో కొందరు అధికారులు తమ అభిప్రాయాలను ఆచరణలోకి తీసుకురావలన్న ఆలోచనతో ఈ రీఆర్గనైజేషన్ ప్రపోజల్స్ పెట్టారు తప్పితే డిపార్ట్‌మెంట్ అభివృద్ధి కోసంగానీ, బడుగు వర్గాల సంక్షేమం కోసంగానీ, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసంగానీ చేసింది కాదని నిస్సందేహంగా చెప్పకతప్పదు. గొర్రెల ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, కేటిల్ ఫామ్స్ మొదలైన చోట్ల పనిచేస్తున్న డాక్టర్స్‌ను రెగ్యులర్ డాక్టరుగా ఎపాయింట్ చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి ప్రపోజల్స్ పెట్టారు తప్పితే దీనివల్ల ప్రయోజనం శూన్యం. ఇప్పటికే మనకు వున్న మేలైన పశు జాతి సంపదను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. మనం ఈనాడు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఒంగోలు కేటిల్ షోలను నిర్వహిస్తున్నాం. కాని అలాంటి ఒంగోలు జాతి పశువులు దాదాపు కనుమరుగయ్యే ప్రమాద పరిస్థితి వచ్చింది. ఈనాడు ఇతర దేశాలవారు ఒంగోలు పశువులను తీసుకొని పోయి మేలైన ఈ ఒంగోలు జాతి పశువులను రూపొందించుకొనే హక్కు పొందారు. కాని మనం మాత్రం వాటి సంతతిని అభివృద్ధి చేయలేక పోతున్నాం. ఇలాంటి సంఘటనలు మన అసమర్థతను చాటి చెబుతున్నాయి. అందువల్ల పెద్దలు, అనుభవజ్ఞులైన వారితో చర్చించి మీరు రీఆర్గనైజేషన్ ప్రతిపాదనను విరమించుకోవాలని మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

రా.8.40 పశుసంవర్ధకంతో బాటు ఈ రోజు మరో ప్రధానమైనది గడ్డి (ఫాడర్). ఈనాడు మనం చూసుకొంటే, ఒక్కొక్క పశువుకి 25 కిలోల గడ్డి కావలసి వస్తుంది. కాని కల్టివబుల్ ల్యాండ్ ఏదయితే ఉందో అందులో మూడు, నాలుగు శాతం మాత్రమే గడ్డిని చేయగల్గుతున్నాం. కాని మనకు కావలసిన రిక్వయిర్‌మెంట్ 81 శాతం. కాబట్టి మనకు కల్టివబుల్ ల్యాండ్ దొరకవలసి ఉంది. ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారమే 1995-96 సంవత్సరానికి గాను సీడ్ సప్లయ్ దాదాపు 12 శాతం టార్గెట్‌గా పెట్టుకొంటే, కేవలం 3.2 శాతం మాత్రమే సప్లయ్ అయింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, కాన్‌సన్‌ట్రేషన్ చేయవలసిన అవసరం ఉంది. ప్రతి జిల్లాలో కూడ ప్రత్యేకమైన పరిస్థితులుంటాయి. కొన్ని చోట్ల గడ్డి పెరగవచ్చు. కొన్ని చోట్ల పెరగక పోవచ్చు. కాబట్టి అన్ని ప్రాంతాల్ని సమాన దృష్టితో అంచనా వేయకుండా, ఆయా ప్రాంతాల పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియచేస్తున్నాను. అట్లాగే మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. పై స్థాయిలో ఉండే అధికారుల ప్రవర్తనను బట్టే క్రింది స్థాయి అధికారులు, మనుష్యులు ప్రవర్తిస్తూ ఉంటారు. యథా రాజా తథా ప్రజా అన్నట్లు జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పశు సంవర్ధక శాఖరు ఎప్పుడూ పర్మినెంట్ డైరక్టర్లు లేరు. క్రింది స్థాయి అధికారుల్ని ప్రమోట్ చేసి వారిని ఇన్‌ఛార్జి డైరక్టర్లుగా నియమించారు. అనుభవం గల వారిని ఎవరిని నియమించలేదు. యోగిరెడ్డి, పాండురంగారావులను వేశారు. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. పాండురంగారావు

ఉన్నప్పుడు ఆయన మీద ఎన్నో అభియోగాలు వచ్చాయి. ఆయన మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆ సంస్థకు చెందిన రెండున్నర కోట్ల రూపాయల్ని ఆర్ అండ్ ఎల్.బి.కి ట్రాన్స్‌ఫర్ చేసి, అందులో పెట్టారు. ఎన్.బి.ఐ.లో ఉంటే ఇంకా ఎక్కువ వడ్డీ వచ్చి ఉండేది. దాని వల్ల సంస్థ నష్టపోయింది. అటువంటి వారిని బాధ్యులుగా చేయకుండా, తిరిగి అతన్నే డైరక్టరుగా నియమించడం ఎంతో బాధాకరమైన విషయం. ఈ విధంగా అవినీతి పరమైన అధికారులను కూర్చోబెడితే, దాని వల్ల వ్యక్తిగతంగా ఎవరూ నష్టపోకపోయినా, వ్యవస్థ దెబ్బ తింటుంది. కాబట్టి అటువంటి నియమాకాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సరైన వ్యక్తుల్ని నియమించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో కూడ పాడి పరిశ్రమను గుజరాత్‌లోని ఆనంద్ ప్యాట్రన్‌లో అమలు చేయాలని, సహకార రంగంలోపాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని అనుకొంటున్నాం కాని, దానితో బాటు మిగతా అంశాల్లో కూడ అదే ప్రకారంగా అమలు చేయగలుగుతున్నామా అనే విషయం ఆలోచించుకోవాలి. ఎన్ని సంక్షోభాలున్నప్పటికీ, గుజరాత్‌లోని ఆనంద్ డెయిరీ బాగా పనిచేస్తున్నది. మన రాష్ట్రంలో ఉన్న ఎ.పి.డి.డి.సి.ఎఫ్. మాత్రం సహకార రంగంలో పాడిపరిశ్రమను కొంతవరకు నియంత్రించడానికి ప్రోత్సహిస్తున్నది. కాని పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి కేవలం పాడి ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు మాత్రమే ఎ.పి.డి.డి.సి. ఎఫ్. పరిమితమయింది. ఫలానా ప్రైజ్‌కు మాత్రమే పాల సహకార సంఘాలకు అమ్ముకోవాలని శాసించే అధికారం మాత్రమే దానికి ఉంది. అయితే దాని వల్ల సహకార రంగ సొసైటీలు నష్టపోతున్నాయి. ఎప్పుడయితే సహకార రంగ సొసైటీలకు అనుమతి ఇస్తారో, అప్పుడే సొసైటీలు లాభాటిగా నడుస్తాయి. అట్లాగే గుజరాత్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఉంది. కోఆపరేటివ్స్ అన్నీ కలిసి కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌గా ఏర్పాటు చేసి, ఆ సహకార సంఘాల పరిధిలో ఉన్న ఉత్పత్తులన్నింటిని అమ్ముకోవడానికి ప్రయివేట్ వ్యక్తులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అనుభవం కల వ్యక్తుల్ని తీసుకొని మార్కెటింగ్ చేసుకొనే వసతిని కల్పించుకున్నారు. కాని మన రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమ సమాఖ్యకు ఆ అవకాశం లేకపోవడం అన్నది విచారకరం. దాని వల్ల సహకార రంగంలోని పాడి పరిశ్రమ నష్టపోతున్నది. వీటి అన్నింటిని ఒక పద్ధతి ప్రకారం చూసుకోవాలి. ఒంగోలులో ఫాడర్ ప్లాంట్ ఒకటి పెట్టారు. అది 30 టన్నుల కెపాసిటీ. మరి అంత కెపాసిటీ ఎక్కడనుండి వస్తుందో తెలియదు. ఎందుకంటే ఆ ఏరియాలో అంత ఉత్పత్తి ఉందా అంటే లేదు. అటువంటప్పుడు అక్కడ ఆ ప్లాంట్ ఎందుకు పెట్టవలసి వచ్చింది? ఇది కేవలం అక్కడ ఉన్న అధికారులకు సరైన అవగాహన లేకపోవడమే. దాని వల్ల కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్లాంట్ మూతపడే ప్రమాదం ఏర్పడింది. అక్కడ ఉన్న పరిస్థితుల పట్ల అధికారులకు సరైన అవగాహన లేకుండా చేసిన పని అది. ఏదో ఆపరేషన్ ఫ్లడ్ క్రింద మనకు ఫైనాన్షియన్ అసిస్టెన్స్ వచ్చింది కాబట్టి వచ్చిన దానిని ఏదో విధంగా వినియోగించుకొందాం అని ఏర్పాటు చేశారు తప్ప, మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ ఆధారంగా చేసుకొని ప్లాంట్ నెలకొల్పలేదు. వీటి అన్నింటిని సరి చేసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. అట్లాగే మోడల్ యూనిట్ క్రింద.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చాల సేపు అయిందండీ. కూర్చోండి. కన్నా లక్ష్మీనారాయణగారూ మాట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- రెడ్యానాయక్‌గారు మాట్లాడుతారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు :- అధ్యక్షా, రేషియో పాటించాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- రెండు నిమిషాలే ఆయన మాట్లాడుతారంట.

(శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :- రోషియో పాటించాలి. పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో అట్లా ఉంది నాయనా. నన్ను ఏమి చేయమంటావు ? మీరు అధికారంలో ఎక్కువగా ఉన్నారు. మీకు తెలుసు.

(శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) :- సార్, మీరు బ్యాక్ బెంచీలను చూడటం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చూస్తున్నాను. చూస్తున్నాను కాబట్టే ఇంతకు ముందు ఇచ్చాను. కన్నా లక్ష్మీనారాయణగారూ, మాట్లాడండి.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, ఈరోజు సివిల్ సప్లయస్ కార్పొరేషన్ పద్దు, ఫారెస్ట్, అగ్రికల్చర్, ఎనిమల్ హజ్బెండరీ, డెయరీ డెవలప్‌మెంట్ పద్దుల మీద గౌరవసభ్యులు చాల మంది మాట్లాడారు. ఎవరూ మాట్లాడినా, ఎన్ని చెప్పినా, రైతే దేశానికి వెన్నెముక అని కోదండరెడ్డిగారు చెప్పారు. ఇంకా కొంత మంది జై జవాన్, జై కిసాన్ అని, మరికొంత మంది "హరిత విప్లవం" అని ఈ విధంగా అనేక రకాల పేర్ల మీద, స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బడ్జెట్ మీద, ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, మాట్లాడటం జరుగుతున్నది కాని ఆచరణలో జరగడంలేదు. 70 శాతం మంది గ్రామసీమల్లో నివసిస్తున్నారు. గ్రామసీమలు, పల్లెలు అభివృద్ధిచెందినప్పుడే ఈ దేశం అభివృద్ధిచెందుతుందనే మాట్లాడుకుంటూనే, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి బడ్జెట్‌లో కేవలం రెండు శాతం మాత్రమే మనం నిధులుకేటాయిస్తున్నాం ఈ రోజు వరకు కూడ. మాటల్లో చెపుతున్నప్పటికీ, బడ్జెట్ అలోకేషన్ వచ్చేటప్పటికీ, ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, అది జరగడంలేదు. అట్లాగే 50 సంవత్సరాల నుండి ఈ రోజు వరకు కూడ ఉన్నటువంటి టోటల్ అగ్రికల్చర్ ల్యాండ్‌లో 33 శాతం మాత్రమే భూములకు మేజర్ ఇరిగేషన్ ద్వారా గాని, మీడియమ్ ఇరిగేషన్ ద్వారా కాని, మైనర్ ఇరిగేషన్ ద్వారా గాని ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించ గల్గుతున్నాం. ఎంతమంది మాట్లాడినా ఆ 33 శాతం అగ్రికల్చర్ ల్యాండ్ గురించి, లేకపోతే, ఫెర్టిలైజర్స్ విషయంలో గాని, పెస్టిసైడ్స్ విషయంలో గాని, సీడ్స్ విషయంలో గాని, ల్యాండ్ డెవలప్‌మెంట్ విషయంలో గాని మాట్లాడుకోవడం జరుగుతుంది కాని మిగిలిన 67 శాతం అన్ ఇరిగేటెడ్ ల్యాండ్ గురించి ఎవరూ చెప్పడం లేదు. ఈ విషయంలో మనం కాని, ప్రభుత్వంకాని ఆలోచన చేయడం లేదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకొంటున్నాను. చాల సందర్భాల్లో ఈ ప్రస్తావన వచ్చినప్పటికీ డ్రై ల్యాండ్ డెవలప్‌మెంట్ గురించి ప్రస్తావించడం లేదు. రా మ్రంలో ఉన్న ఆ 67 శాతం అన్ ఇరిగేటెడ్ ల్యాండ్ మీద మనం ఒక ట్రస్ట్ ఏర్పాటుకు కాన్సన్‌ట్రేషన్ చేయవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మనం దానిని విస్మరిస్తున్నాం. దాని కోసం డ్రై ల్యాండ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ అనే దానిని పెట్టి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేస్తే తప్ప కనుచూపు మేరలో ఆ 67 శాతం ల్యాండ్‌ను డెవలప్ చేసుకోలేము. ఈ రోజు చాల మంది చెబుతున్నారు వ్యవసాయాన్ని పరిశ్రమరంగంగా మార్చాలని, ఆవిధంగా గుర్తించాలని ఈ మధ్య కాలంలో మనం చాలా చూస్తున్నాం. లిబరలైజేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ వచ్చిన తరువాత ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ వంటివి ఎన్నో వచ్చాయి. అందులో భాగంగానే వ్యవసాయ ఉత్పత్తుల ఎక్స్‌పోర్ట్ పాలసీలు అమల్లో రావడం జరిగింది. ఫ్లోరీ కల్చర్, అక్వాకల్చర్, హార్టీకల్చర్ మొదలైన వాటి డెవలప్‌మెంట్ కోసం మాట్లాడుకుంటూనే ఉన్నాం గాని చేతల్లో మాత్రం శూన్యం అని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

రా.8.50] ఈ రోజు ఫెర్టిలైజర్సు విషయానికొస్తే రాష్ట్రానికి 17 లక్షల టన్నులు అవసరమైతే 15 లక్షల టన్నులు మాత్రమే మార్కెట్‌లోకి వస్తోంది. 2 లక్షల టన్నుల షార్టేజ్ వుంది. సదరన్ గ్యాస్ గ్రిడ్‌ను మన రాష్ట్రంలో ఎక్స్‌టెండ్ చేసుకుని, ఫెర్టిలైజరు ప్రాజడక్షను ప్లాంటును మన రాష్ట్రంలో పెట్టుకోకపోతే కష్టం. 2000వ సంవత్సరానికి బచావత్ అవార్డు ప్రకారం కృష్ణా జలాలను పూర్తిగా వాడుకోడానికి, 67 శాతం భూమిని అభివృద్ధి చేసుకోడానికి, రిక్వయిర్‌మెంటును పొందడానికి ఈ ప్లాంటును మన రాష్ట్రంలో నెలకొల్పవలసిన ఆవశ్యకత వుంది. మిత్రులు కొందరు మాట్లాడుతూ టెక్నాలజీ గురించి, అధునాతన పరికరాల గురించి చెప్పారు. మిత్రులు కొందరు ఇజ్రాయిల్‌పోయి అక్కడ వున్న పరిస్థితులను అధ్యయనం చేసి వచ్చారు. ఆకమిటీ రిపోర్టు కూడా శాసనసభకు యిచ్చి వుంటారనుకుంటాను. శాస్త్రం చెప్పినట్లు పోనూ పోయాడు, రానూ వచ్చాడన్నట్లు, కమిటీ రిపోర్టు సమర్పించేకూడా దానికి తగినట్లు మన రాష్ట్ర వ్యవసాయ విధానాన్ని, బడ్జెటులో దానికి కేటాయింపును గాని ప్రొవైడ్ చేయలేదు. కేంద్రప్రభుత్వం అవకాశం కల్పించింది కాబట్టి ఇజ్రాయిల్‌వెళ్లి, అక్కడ ఏరకంగా వాటర్ ఫెసిలిటీస్ వున్నాయో, విషయాలేమిటో తెలుసుకు వచ్చారు. వాళ్లు మొత్తం జనాభా 50 లక్షలు. అందులో 4 శాతం ప్రజలు మాత్రమే వ్యవసాయదారులు. ఇక్కడ 75 శాతం గ్రామసీమలలో నివశిస్తున్నారు. అక్కడకేవలం 2 లక్షలు మంది వ్యవసాయదారులుగా వుండి, దేశ వైశాల్యం 21 వేల చదరపు కిలోమీటర్లు వుంటే, అందులో సగభాగం ఎడారిగాను, అడవులుగానూ వుంటే, వర్షపాతం 25 మిల్లీమీటర్లు వుండగా వ్యవసాయపరంగా వారికున్న నీటి వనరుల ద్వారా అధిక దిగుబడిని యిచ్చే శాస్త్రీయ విధానాల ద్వారా, పద్ధతుల ద్వారా ప్రపంచ దేశాలలోనే ఇజ్రాయిల్ మంచి పేరుతెచ్చుకునేలా చేశారు. దానిని మనం గుర్తించుకోవాలి. దురదృష్టవశాత్తూ పల్లెలనుంచి పట్టణాలకు వచ్చి చదువుకుని గుమాస్తాలుగానో లేక డాక్టర్లుగానో, యింజనీర్లుగానో పోతున్నారు తప్ప స్టూడెంట్సు ఎవరూ వ్యవసాయపరంగా కావలసిన జ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా ఎడ్యుకేషనును ఈ రోజు వరకూ మనం డెవలప్ చేసుకోలేకపోయాం. 75 శాతం ప్రజలు పల్లెలలో నివశిస్తున్నారు. కాని అగ్రికల్చర్ యూనివర్సిటీ ఒక్క హైదరాబాదులో మాత్రమే వుంది. వేరే యూనివర్సిటీలు అయితే 11 నుంచి 12 వరకూ వున్నాయి. కాబట్టి ఈ రోజు ఒక అగ్రికల్చరల్ యూనివర్సిటీని పెట్టాల్సిన అవసరం వుంది. విద్యార్థులకు ఎక్కువ మందికి ఆగ్రో బ్యేస్డ్ ఇండస్ట్రీస్ వైపు గాని, ఆగ్రో టెక్నాలజీ వైపు గాని సాంకేతిక విజ్ఞానం అందించే బాధ్యత ప్రభుత్వపరంగా కల్పించాలి. లేదా ప్రైవేటు కాలేజీలకు యివ్వాలి. మనకు మంచి శాస్త్రవేత్తలున్నారు. ఎన్నో విత్తనాలను, అధిక దిగుబడినిచ్చే రకాలను తయారుచేస్తున్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో మాట్లాడినపుడు మన శాస్త్రవేత్తలు దేశంలో ఏ శాస్త్రవేత్తలకు తీసిపోని విధంగా, దేశంలో ఏ రాష్ట్రానికీ తీసిపోని విధంగా వంగడాలను తయారుచేస్తున్నట్లు గ్రహించడం జరిగింది. రవీంద్రారెడ్డి గారు చెప్పినట్లు టోటల్ సిస్టం ఫెయిల్ కావడానికి అగ్రికల్చర్ డిపార్టుమెంటు కారణం. పరిశోధన విశ్వవిద్యాలయాలలో జరుగుతోంది. అది అగ్రికల్చర్ డిపార్టుమెంటు మీద ఆధారపడి వుంది. ఈ రెండు డిపార్టుమెంట్సుకీ కోఆర్డినేషను లేకపోవడం వల్ల ఫైయిల్ అవుతోంది. మనకు 7 లక్షల టన్నుల విత్తనాలు అవసరమైతే కేవలం లక్షా 75 వేల టన్నులు మాత్రమే ఈ రోజు యివ్వగలుగుతున్నాం. ఈ గ్యాప్‌ను ఆసరాగా తీసుకుని దళారీలు, మోసగాళ్లు తయారవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సీడ్ కార్పొరేషను వారు యిచ్చిన సర్టిఫైడ్ సీడ్సు కూడా మొలకెత్తక రైతులు కొన్ని వేల ఎకరాలలో నష్టపోయారు. దీనికే గ్యారంటీ లేదు. దళారీలు, మోసకారులు రైతులను మభ్యపెట్టి, లక్షలు, కోట్లు సంపాదిస్తున్నారు. ప్రైవేటు వాళ్ల దగ్గర కొంటే ఆ కారణం చూపవచ్చును. కాని ప్రభుత్వమే యిచ్చిన సర్టిఫైడ్ సీడ్‌మొలకెత్తక, వాళ్లు నష్టపోతే ఆనష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోతే, ప్రభుత్వం

వ్యవసాయ రంగంపై చిన్నచూపు చూస్తున్నదనే చెప్పాలి. హార్టికల్చర్ ఉత్పత్తి 23.36 టన్నులు దాటినప్పటికీ పోస్టు హార్వెస్టు టెక్నాలజీ అందుబాటులో లేనందువల్ల దగ్గర దగ్గరగా 30 శాతం మనం పండించిన పూలు, పండ్లు కుళ్లి పోయే పరిస్థితి ఏర్పడింది. మామిడి కాయల విషయంలో నేను మినిస్టరుగా వున్నపుడు ప్రాసెసింగ్ యూనిట్సును కోఆపరేటివ్ సిస్టంలో విజయవాడలో యిచ్చాము. మార్కెటింగ్ శాఖ ద్వారా బంగినిపల్లి మామిడిపళ్లు కొనడానికి అవకాశాలున్నాయి. వాటికి సౌకర్యాలు పెంచాలని ప్రయత్నాలు జరిగాయి. రా.9.00 సపోర్టింగ్ ప్రయిస్ విషయానికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమి చేయలేదు మేమే చేశామని కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల కష్ట సుఖాలను చూడవలసిన బాధ్యత ఆ ప్రభుత్వానికి ఉంటుంది. అది తప్పుకోడానికి వీలులేదు. 1989-94 ఎన్నో సార్లు సపోర్టింగ్ ప్రయిస్ విషయానికి వచ్చేసరికి ప్రత్తికి, పొగాకు, వేరుసెనగకు, సన్‌ఫ్లవర్‌కు, మిర్చికి కాని రైదుకు పండించిన గిట్టుబాటు ధర లభింపకపోతే ఆ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిన విషయం మీ అందరికి తెలుసు. పొగాకు పండించిన రైతులను ఆదుకోడానికి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఇనీషియేట్ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రష్యాకి మనం 100 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామని కలలో కూడా ఊహించని విషయం ఆరోజున వంద కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి మన రైతుల దగ్గర నుంచి పొగాకును కొలుగోలు చేయించాము. 1992-93, 93-94 లో ప్రత్తి రేటు పడిపోతే గిట్టుబాటు ధర చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్సిపోర్టు ఆర్డరు తీసుకొని మార్కెఫెడ్ ద్వారా 45 వేల బేళ్ల ప్రత్తిని నష్టాన్ని భరించి రాష్ట్ర ప్రభుత్వం కొని ఎక్సిపోర్టు చేసి లాభాలు గడించినటువంటి మాట. 1993-94 లో మిర్చి క్వింటాలు ధర 750/- రూపాయలకు పడిపోతే నాఫెడ్‌ను ఒప్పించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సగం, సగం భరించి క్వింటాలు 1500/ రూపాయలకు శ్రీ విజయభాస్కరరెడ్డిగారు కొనిపించారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో చేశారు. అగ్రికల్చర్ పాలసీ, సపోర్టింగ్ ప్రయిస్ పాలసీ, లోను ఫెసిలిటీస్ కొరకు ఆయన పైటు చేశారు. గౌరవ సభ్యులు విద్యాసాగరరావు మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తకు తాను తయారు చేసినటువంటి ప్రొడక్టుకు ధర నిర్ణయించుకొనే అధికారం ఉన్నది. వ్యవసాయదారునికి మాత్రం ఎక్కడో ఢిల్లీలో ఉన్నవాడు గిట్టుబాటు ధర ఫిక్సు చేస్తారు. వారికి పంట ఎట్లా పండుతుంది తెలియదు, కండిషన్సు తెలియదు రైతు కష్టసుఖాలు తెలియని వారు అక్కడ గిట్టుబాటు ధరఫిక్సుచేస్తారు అన్నారు. రైతు విత్తు విత్తక ముందే ఏ పంటకు ఎంత గిట్టుబాటు ధర ఈ సంవత్సరం ఇచ్చారో కేంద్ర ప్రభుత్వం ముందే తెలియచేయాలి. పొగాకు, ప్రత్తి, మిర్చి వాటి యొక్క ఎక్సిపోర్టు పాలసీ విషయంలో ఎంతరేటుకి చేయబోతున్నారో దాని రేటు రైతుకు తెలియచేయ వలసిన అవసరం ఉన్నదని శ్రీ విజయభాస్కర రెడ్డిగారు చెప్పడం జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ సహకార వ్యవస్థను రూపొందించారు. దళారీల నుంచి దీనిని తప్పించాలనే ఉద్దేశ్యంతో రైతు తన కాళ్లమీద తాను నిలబడాలనే ఉద్దేశ్యంతో సహకార రంగాన్ని ఆ రోజు పెట్టారు. లోను విషయానికి వస్తే దయనీయమైనటువంటి పరిస్థితిలో ఈ రోజు రైతు పరిస్థితి ఉన్నది. ఒక లక్ష రూపాయలు ఖరీదు చేసే భూమిని తనఖా పెట్టుకొని 10 వేల రూపాయలు మాత్రమే లోను ఇచ్చేటటువంటి పరిస్థితిలో ఉన్నాము. రైతు తన భూమిని అభివృద్ధి చేసుకోడానికి తనకు కావలసినటువంటి పంటను పండించుకోడానికి కావలసినటువంటి లోను ఇవ్వవలసిన అవసరం ఉంది. శ్రీ చంద్ర శేఖర రెడ్డిగారు మాట్లాడుతూ రైతుల పైన చిలకలూరిపేటలో కాల్పులు జరిపారని చెప్పారు. మేము కాల్దారి రైతులపైన జరిపినటువంటి కాల్పులను గురించి చెపితే తాము రైతులను

ఆదుకొన్నామని వారు తెలియచేశారు. చిలకలూరిపేటలో రైతులపైన జరిపినటువంటి కాల్పులు ఇంతకు ముందెప్పుడో జరిగినటువంటి కాల్పులకు తేడా తెలియదని నేను అనుకొంటున్నాను. 1983-84 లో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేదని తాను పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక కొనేవారులేక రోడ్డుమీద ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుగారు ట్రంగుటూరు వస్తూంటే పండించిన పంట అంతా రోడ్డుమీద పోసి తగలబెట్టి ఆ రకంగా వాళ్ల నిరసనను తెలియచేసే ప్రయత్నం చేస్తే వారి మీద కాల్పులు జరిపారు. వారిని మాడడానికి కాని పలకరించడానికి కాని ఎవరూ పోయినటువంటి వాళ్లు ఎవరూ లేరు. కాని 1992 లో చిలకలూరిపేటలో కాల్పులు జరిగినప్పుడు వారు కేంద్రప్రభుత్వం ఎరువుల సబ్సిడీని కొంత తగ్గించింది. ఏ ప్రభుత్వమైనా కొన్ని పన్నులు వేయకుండా తప్పదు లేక పెంచకుండా వుండలేదు. కాని పెంచిన దానికి ఒక పద్ధతి ఉన్నది. పెంచేటందు పరిస్థితులను అవగాహన చేసుకొని పెంచేటటువంటి అవసరం ఉంది. సబ్సిడీని టన్నుకు పెయ్యి రూపాయలకు తగ్గిస్తూ క్వింటాలుకు 75/- రూపాయలు సప్లిమెంటరీ ఇంపోజ్ పెంచారని నేను సభాముఖంగా తెలియచేస్తున్నాను. వివాదం రైతులకు, పోలీసుల మధ్యన జరిగింది. వాళ్లు రైతులు కాదు. కార్యకర్తలను రెచ్చగొట్టి షాపును మూసి వేయించారు బూ అండ్ ఆర్డర్ బ్రేకు అవడంవల్ల కార్పులు జరిగినాయి. 9.10 లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవడంవల్ల, కార్యకర్తలు షాపును బ్రేక్ చేయడంవల్ల ఆ రోజున కాల్పులు జరిగాయి కాని ఈ రోజులాగ అన్యాయంగా, అక్రమంగా చేయలేదు. ఏ రైతుల పేరు చెప్పుకుని, ఏ పేదవాడి పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చారో, ... ఇదే పార్లమెంటు ఎలక్షన్లకు ముందు ఈ రోజున అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం చెప్పకపోయినట్లయితే ఈ రోజు ఇంత యూజిటేషను ప్రజలలో వచ్చేది కాదు. చెప్పమనండి. ఆర్థిక శాఖా మంత్రి అశోక్ గజపతిరాజు గారిని గుండెలపై చెయ్యి వేసుకుని. వైట్ పేపర్స్ విషయం ఆరోజు గుర్తు రాలేదా? ఓట్ ఆన్ అకౌంట్ పెట్టిన రోజు మీకు గుర్తు రాలేదా? ఈ రోజున ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి మంత్రివర్గంలో ఆర్థికశాఖా మంత్రిగా, రెవిన్యూ శాఖామంత్రిగా చాలా ఇంపార్టెంట్ పోర్ట్‌ఫోలియోస్ నిర్వహించిన వారు ఆ రోజున ఎన్నికల పరిస్థితిని గుర్తు రాష్ట్ర ఎంత ఖర్చయినా భరాయిస్తాము, కిలో రెండు రూపాయలకు బియ్యం ఇస్తామని అన్నారు పార్లమెంటు ఎలక్షన్లకు ముందు. ఎన్ని ఇబ్బందులు అయినా పడతాము, సంపూర్ణ మద్య నిషేధాన్ని కంటిన్యూ చేస్తామని అన్నారు. ఏ పరిస్థితులలో కూడా రైతులకు ఇచ్చే సబ్సిడీని తగ్గించమని అన్నారు. అనలేదా? చెప్పమనండి. ఆ రోజున ఆర్థిక పరిస్థితి గుర్తు లేదా? గుర్తులేదంటే వారు ఈ రోజు రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా అధికారంలో ఉండడానికి అనర్హులు.

(అంతరాయం)

మీరు కొన్ని వేల కోట్ల రూపాయలు పెంచి, రైతులు ఎదురు తిరిగితే వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చి, మేము చిలకలూరి పేటలో చేశామని అనడం - అధ్యక్షా, మనం సినిమాలలో చూస్తున్నాము, రాత్రి పూట చంపి ప్రొద్దున పెళ్లి దండవేసి ఏడ్చినట్లుగా ఉంది తప్పితే మరొకటి కాదు. వారు మాట్లాడడం అంత బాధ్యతా రాహిత్యంగా ఉంది. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా రైతులను ఆదుకోడానికి చేసింది చెప్పాము. రైతులను ఏవిధంగా ఆదుకున్నామో చెప్పాము. అదే విధంగా పామ్ ఆయిల్ తోట పెంచడానికి హెక్టారుకు రు.21,500/- చొప్పున ఇచ్చాము. అటాగే ఫాస్ఫేటు ఎరువుల అమ్మకాలపై మా ప్రభుత్వం రు.40.83 కోట్ల సబ్సిడీ ఇచ్చింది. అదే విధంగా రు.23.00 కోట్ల విలువైన 13,843 మె.ట.మిర్చి కొనుగోలు చేశాము. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశాము. ఈ ప్రభుత్వం వచ్చి 1 సంవత్సరం 9 మాసాలు అవుతోంది. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి బోర్డు ఏమైందో దానిగురించి ఒక్క మాట

కూడా ఈ ప్రభుత్వం చెప్పలేదని మనవి చేస్తున్నాను. రైతు బంధు ప్రణాళిక పెట్టి వ్యవసాయోత్పత్తిని మార్కెటు కమిటీకి కుదువ పెట్టడానికి మార్కెటు యార్డులను ఇంప్రూవ్ చేసేందుకు గాను వాటికి రు.5,000/- నుంచి రు.50,000/- వరకు లోన్ ఇచ్చేందుకు ప్రయత్నం చేశాము. కమ్యూనికేషన్స్ సిస్టమ్స్ను మార్కెట్ యార్డులతో ఇంప్రూవ్ చేయడానికి ప్రతి మార్కెట్ యార్డులోనూ కూడా బోర్డులు పెట్టాలి, కంప్యూటరైజ్ చేయాలని ఆ రోజున నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే సమగ్ర వ్యవసాయ ఏపిక్ కి ప్రపంచ బ్యాంకు సహకారాన్ని కోరాలని ఆ రోజున రు.1902 కోట్ల అంచనాతో ప్రపంచ బ్యాంకుకు ఒక రిపోర్టు మేము సబ్మిట్ చేశాము. దాని సంగతి ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఒక్క మాట కూడా 1995-96 బడ్జెట్ లోకాని, 1996-97 బడ్జెట్లో కాని చెప్పడం మరచిపోయింది. కాని నేను ముందే చెప్పాను. ఏప్రభుత్వమైనా సాధ్యతతో ప్రజలకు కష్టనష్టాలు కలిగినపుడు ఆదుకోవాలి. వ్యవసాయదారులను ఆదుకోడానికి ఎన్నో పాలసీలను ఇచ్చాము. సపోర్టింగ్ డ్రైయిసెస్ విషయంలో కాని, సేమరల్ కమిటీస్ విషయంలో కాని ప్రభుత్వపరంగా మేము మా బాధ్యత నిర్వర్తించాము. కాని మీరేమి చేశారని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారో, ఓట్లు దండుకుని అధికారంలోకి రావడంతోనే రైతుల నడ్డి విరిగేలాగ పన్నులు వడ్డించారు. ఉత్పాదక శక్తిని పెంచడానికి ఒక్క మాట కూడా చెప్పలేదు. మీరు ఇచ్చిన పెర్ఫార్మెన్స్ బడ్జెట్ విషయాలు చెబుతాను. యాక్టివిటీ కాసిఫికేషనులో 1994-95 లో రు. 156.00 కోట్లు అగ్రికల్చర్కు ఖర్చు పెట్టాము. 1995-96కు మీరు కు.117.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 1996-97 కు రు.139.93 కోట్లు మాత్రమే కేటాయించారు. రైతులకు నడ్డి విరిగేలా మార్కెటింగ్ సెస్సు పెంచారు, వృత్తి పన్ను పెంచారు, ఎలక్ట్రిసిటీ ఛార్జెస్, వాటర్ సెస్సు పెంచారు. ఇన్ని పెంచి మీరు పెర్ఫార్మెన్స్ బడ్జెట్లో, 1994-95 లో రు. 150.61 కోట్లు ఆరోజున కాంగ్రెసు ప్రభుత్వం దిగిపోయేనాటికి ఖర్చుపెడితే, మీరు రు.139.00 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి .....

(అంతరాయం)

ఇది మీరు ఇచ్చిందే. మేము ప్రజలకు ఇవన్నీ చేశాము. అధ్యక్షా, ఆరోజున రైతులకు ఈ ఆంధ్ర రాష్ట్రంలో అడుక్కు తినడం తప్ప వేరే మార్గం లేకుండా చేశారు. బడ్జెట్ విషయంలో కూడా వారికి ఎంతో తక్కువ కేటాయించారు అని చెబుతున్నాను. ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ విషయంలో మల్టిప్లికేషన్ కాని, డిస్ట్రిబ్యూషను కాని, క్రాప్ ఇన్సూరెన్సు కాని.....

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నేను ఫిగర్స్తో సహా చెప్పాను. ఇవేమీ అవాస్తవాలు కాదు. అవి కూడా మీ ప్రభుత్వంలో డైజెస్ట్ చేసుకునే పరిస్థితులు లేకుంటే ప్రజల దగ్గరకు వెళ్ళ వలసిన బాధ్యత మీకు ఉంది.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు :- అధ్యక్షా, ఒకటే బాధ. ఆ జరిగిన కుంభకోణాలు ఎక్కువగా ఉన్నాయి. అవి ఏ అకౌంట్లోకి వెళ్లాయి అన్నదే మా వారి బాధ కాని అంతకంటే ఏమీ లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- సుప్రీం కోర్టులో పెండింగులో ఉన్నాయి. ద్రోణంరాజు సత్యనారాయణ గారు వేసిన కేసు సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది. ఆకుంభకోణాలు మొత్తం విచారించలేక ఈ రాష్ట్ర హైకోర్టు ఏడింటిలో ప్రైమాఫెసి ప్రూవ్ అయిందని చెబితే

సిగ్గు లేకుండా కుర్చీని అంటిపెట్టుకుని కూర్చున్న మీకు మాట్లాడే హక్కు ఎక్కడ ఉంది? ఇంకా సుప్రీం కోర్టుకో పెండింగులో ఉంది. ఈ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి అందులో బాధ్యుడు. అది సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది. కాంగ్రెసు ఈ రోజున సుఖ్‌రామ్‌ను సస్పెండ్ చేశాగు. ఇట్లాగే హవాలా కేసులో..... దాంట్లో దొంగలు మీ పార్టీల వారున్నారు. సుఖ్‌రాం కేసులో ... దొంగలైన పాతూరి రామారావుకు మీరు ఛైర్మన్ పదవి ఇచ్చారు.

(అంతరాయం)

సుఖరాంను కాంగ్రెసు పార్టీ సస్పెండ్ చేసింది. But you have not suspended Paturi Rama Rao. పాతూరి రామారావును మీరు సస్పెండు చేయలేదు. రాష్ట్రంలో క్యాబినెట్ మంత్రివర్గంలో ఉన్న మంత్రి పాతూరి రామారావు వెంట లండన్ పోలేదా అని అడుగుతున్నాను. మంత్రికి టికెట్ ఎవరు కొన్నారని అడుగుతున్నాను. పాతూరి రామారావు వెంట లండన్ పోతే, బిల్స్ ఎవరు పే చేశారని అడుగుతున్నాను. దొంగలను మీ దగ్గర పెట్టుకుని మాట్లాడుతున్నారు. మేము సుఖరామ్‌ను సస్పెండ్ చేశాము. మీరు ఆ మంత్రి గారిని ఇంకా రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగనిస్తున్నారని చెబుతున్నాను. మాటలు చెప్పవద్దని చెబుతున్నాను. మీరు ఏమి చేశారో చెప్పండి ప్రజలకు. ఎన్నో అబద్ధాలు చెప్పి, మోసం చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత మీరు చేసిన ప్రమాణాలను మరచిపోయారు.

(అంతరాయం)

అధ్యక్షా, కోటి ఉద్యోగాలు ఇస్తామంటే ఎంప్లాయిమెంటు జనరేషను క్రింద .....

(అంతరాయం)

అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ సబ్జక్టు. డిమాండ్లమీద కూడా మాట్లాడనివ్వకుంటే ఎట్లా? రూ.9.20 చాలా ముఖ్యమయిన పద్దులు పెట్టారు. ఏమీ పూర్తికాకపోతే ఎలా? సహకార రంగానికి వచ్చేసరికి అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు రాష్ట్రంలో అంతా కలిపి 3,370 వాణిజ్య బ్యాంకులు, 4,520 ప్రైమరీ సొసైటీస్, 1,121 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నప్పటికి నేను ఇందాకే చెప్పాను. ఈరోజు వరకు 1982-93వరకు కొంత మంది సభ్యులు ఉన్నారు. కొత్త సభ్యులను ఎవరిని చేర్చుకోవడం లేదు. ఉన్న సభ్యులకు 10 శాతం లోన్ ఇవ్వలేకపోతున్నారు. కొంత మంది కొత్త సభ్యులు తమకు లోన్ కావాలని గ్రామీణ బ్యాంకులు, సొసైటీల చుట్టూ తిరుగుతున్నా వారికి రూపాయి కూడా లోన్ పుట్టని పరిస్థితులు ఉన్నాయి. 1983 నుండి 1989 వరకు 7 సంవత్సరాలు కూడా ఈ రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు రు.1702 కోట్లు 1989 నుండి 1994 వరకు ఇచ్చారు. 5 సంవత్సరాలు రు.3,180 కోట్లు ఇచ్చారు. 1994-95 లో రు.730 కోట్లు ఇచ్చారు. 1995-96 సంవత్సరంలో రు.785 కోట్లు ఇచ్చారు. ఆనాడు ఇప్పుడక్కడ కూర్చున్న పెద్దలు ఇక్కడ కూర్చున్నప్పుడు ఇంట్రస్ట్ సబ్సిడీ గురించి చేసిన పాడానిడి కాస్తా, కూస్తా కాదు. ఈనాడు ఆ పెద్దలు ఒక్కరు కూడా ఇంట్రస్ట్ సబ్సిడీ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు.

(అంతరాయం)

ఆనాడు ఇక్కడ కూర్చుని ఎంతో గొడవ చేశారు.

శ్రీ సి.ముత్యం రెడ్డి :- అధ్యక్షా, ...

SRI G.VENKAT REDDY:- I strongly object Sir. When the Minister is there, who are these people to give reply? This is not good.

(Interruptions)

SRI P.ASHOK GAJAPATHI RAJU:- That does not mean anything. Mr.G.Venkatreddy should understand that. In Parliamentary practice people start intervening in a debate people have intervened. If there are anybody who is violating the Parliamentary practice, it is upto you to ask.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఒక్క మాట మనవిచేయదలచాను. ఒకరు మాట్లాడుతున్నప్పుడు అంటే మైక్ ఒకరికి ఇచ్చినప్పుడు వారే మాట్లాడాలి, ఇంకొకరు మాట్లాడకూడదు. పార్లమెంట్ ప్రాక్టీసెస్ అర్థం చేసుకోవాలి....

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు :- వారు చెప్పింది వారు పాటిస్తున్నారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- వారిని రూల్స్ చెప్పవద్దనండి. ఈ రాష్ట్ర దురదృష్టం ఏమిటంటే, ఈ శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి రూల్స్ పాటిస్తున్నారా అని అడుగుతున్నారు. అది ఎంత దురదృష్టకరమో చూడండి. ప్రతీదానికి ఆయన రూల్ బుక్ తీసుకుని నిలబడతారు. డిమాండ్స్ నడిపించుకునే బాధ్యత వారికి ఉంది. వారు ఇక్కడ కూర్చున్నప్పుడు ఒక్క డిమాండ్ కూడా జరపనివ్వలేదు. మేమెంతో కో-ఆపరేట్ చేస్తున్నాము. ఉదయం 8.30 నుండి రాత్రి 11.00 వరకు కూర్చుని ఈ బిల్స్, డిమాండ్స్‌ని నడిపిస్తున్నాము. మేము బాధ్యతగల ప్రతిపక్షంగా రాత్రి 11, 12 అయినా కూర్చుని ఈ డిమాండ్స్ మీద చర్చలు జరుపుతూంటే ప్రతి దానికి శాసనసభ వ్యవహారాల మంత్రి లేచి డిస్టర్బ్ చేయడం ఎంతవరకూ సమంజసం? వారు ఎన్నికలు నడిపామని అన్నారు. కొంత మంది పెద్దలు మాట్లాడారు. చౌదరిగారు చెప్పారు. సహకార వ్యవస్థ నీరు కారిపోయిందని చెప్పారు. రాను రాను ఈ సహకార వ్యవస్థ లో రాజకీయ ఇంటర్‌ఫియరెన్స్ పెరిగిపోయింది. రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో ఇది ఉంది. రాజకీయ నాయకులు చెప్పుచేతలలో సహకార వ్యవస్థ పని చేస్తుందనేమాట పెద్దలు మాట్లాడుతూ చెప్పారు. కాని మహారాష్ట్ర, గుజరాత్ మన ప్రక్కనున్న రాష్ట్రాలలో సహకార వ్యవస్థ ద్వారా అక్కడి గ్రామ సీమలలోని రైతులు సహకార వ్యవస్థలద్వారా ఎంతో లబ్ధిపొంది అభివృద్ధి చెందారు. మన ప్రక్కనున్న రాష్ట్రాలను చూసి మనం బుద్ధి తెచ్చుకోలేక పోతున్నాము. మేము ఎప్పుడూ ఇంత రాజకీయం చేయలేదు. సహకార వ్యవస్థలో ఈ రోజు మంత్రులు ఇచ్చిన స్టేలు కో-ఆపరేటివ్ సొసైటీస్‌కి సంబంధించి ఎన్ని ఉన్నాయో చెప్పమనండి. వాటన్నింటికీ ఇప్పటి వరకూ ఎన్నికలు ఎందుకు జరపలేదో చెప్పమనండి. కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న షుగర్ ఇండస్ట్రీస్, కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న మిల్క్ ఇండస్ట్రీస్ ఈ రాష్ట్రంలో ఏర్పడ్డ ఈ దుస్థితికి కారణాలు. పార్టీ పరంగా మీరూ, మేము అని అనుకోవడం కాదు. ఈ సహకార వ్యవస్థను ప్రక్షాళన జరపాలంటే పార్టీ రహితంగా అందరూ చర్చించుకొని రాజకీయ ప్రస్తావన

లేకుండా దీనిని ముందుకు లీసుకు వెళ్లవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద, అన్ని పార్టీల మీద ఉందని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇంట్రస్ట్ రిబేట్ గురించి మాట్లాడేటప్పుడు అశోక గజపతిరాజు గారికి ఎందుకు అంత కోపం వచ్చిందో. వారు ఇక్కడ ఉన్నప్పుడు చేసిన గొడవ కాస్తా, కూస్తా కాదు. ఈనాడు ఆర్థిక శాఖామాత్యులుగా మొత్తం రైతులమీద కొన్ని వేల కోట్ల రూపాయల భారాన్ని వేశారు. ఇంట్రస్ట్ రిబేట్ విషయంలో స్పందిస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. యూనిమల్ హజ్బెండ్రీ గురించి శాసన సభ్యులు ఎంతో బాధతో చెప్పారు. కోఆపరేటివ్ సెక్టార్‌లో ఈ డెయిరీ మొదలయిన ఇండస్ట్రీస్ చూస్తున్నాము బై ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ వాల్యూ పెరిగింది. కాని రిసోర్సెస్ పెంచుకోవడానికి మాత్రం మనం చేసే ప్రయత్నం ఏమీలేదు. కాని ఉన్న మార్కెట్‌ని, ఉన్న ప్రొడక్షన్‌ని పెంచుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో పాలకి ఇంత డిమాండ్ ఉన్నా, ప్రక్క రాష్ట్రానికి, ఇతర దేశాలకు బై ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ అయ్యే సంస్థ ఉన్నా రిసోర్సెస్ పెంచుకోడానికి ఒక్క శాతం కూడా శ్రద్ధ చూపడం లేదు. బ్రీడ్ డెవలప్‌మెంట్ విషయంలో కూడా అంతే. మనకున్న నాటు గేదెలతో, నాటు ఆవులతో పాలు పిండుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. గుంటూరు జిల్లాలో బఫెలో బ్రీడ్ డెవలప్‌మెంట్ యూనిట్ ఉంటే దానిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూసివేసి తరలించడానికి ప్రయత్నం జరుగుతోంది. మొత్తం జాతి పశువులను అభివృద్ధి చేసే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఇక్కడ మొదలు పెట్టింది. దీని నుండి వచ్చే స్పెర్మ్ తీసుకుని బఫెలోస్‌కి కావలసిన ఫీడ్‌ని ఇవ్వవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

<u>ఉ.9.30</u>

అధ్యక్షా, 1994 నుంచి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఆ స్పెర్మ్‌ని తీసుకోకుండా వారికి కావాల్సిన ఫీడ్ సప్లయి చేయకుండా ఉంది. అందువల్ల అక్కడ ఉన్న 25 నుంచి 30 వేల రూపాయిలు ఖరీదు చేసే గేదెలను ఆక్షన్‌లో అతి తక్కువకు అమ్ముకొని పంజాబుకి తరలించే పరిస్థితులు తయారౌతున్నాయి. ఈ విషయంపై మంత్రిగారు సంప్రదించి తగిన చర్యలు తీసుకొని బ్రీడ్ డెవలప్‌మెంట్ యూనిట్‌ని మన రాష్ట్రం నుంచి తరలించకుండా ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పరంగా వెటర్నరీ కాలేజీలు ఏర్పాటు చేయడం లేదు. ప్రయివేటు పరంగానైనా వెటర్నరీ కాలేజీలు ఏర్పాటు చేయడానికి పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాను. మన గ్రామాలలో వెటర్నరీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండు వందల ప్రయివేటు వెటర్నరీ ఆసుపత్రులకు పర్మిషన్ ఇస్తే కోర్టు స్టే ఇచ్చింది. గత రెండు సంవత్సరాల నుంచి ఈ స్టేని వెకేట్ చేయించడానికి చర్యలు తీసుకోలేదు. వెటర్నరీ అసిస్టెంటు పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూలు జరిపారు. కానీ నేటి వరకు పోస్టింగులు ఇవ్వలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలా ఆసుపత్రులలో డాక్టర్లు లేరు, కాంపౌండర్లు లేరు, అన్నీ ఉన్న చోట మందులు లేవు. నోరు లేని మూగ జీవులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి గారు నిన్న మాట్లాడుతూ మామూలు ఆసుపత్రుల విషయంలో స్పందించారు, కానీ వెటర్నరీ ఆసుపత్రుల విషయంలో ఎవరూ స్పందించలేదు. కొన్ని వేల పశువులను కబేళాలకు తరలించే పరిస్థితులు ఉన్నాయని గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు మత్స్య పరిశ్రమ ఒక పెద్ద పరిశ్రమగా లయ్యింది. నేను గత సంవత్సరం కూడా చెప్పాను. ఏమంటే ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఫండ్స్‌ని మీరు యుటిలైజ్ చేసుకోలేక తిరిగి వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయమై స్పందించి వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెపితే చూస్తామని గతంలో చెప్పారు. కానీ ఏమీ చేయలేదు. ప్రాన్ కల్చర్‌లో రెండు సంవత్సరాల నుంచి వైరస్ వస్తే దాని టెక్నాలజీ విషయం గురించి ఏమి చేశారని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ డిమాండ్స్ పై నాకు మాట్లాడటానికి

అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తు సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గోనె హనుమంతరావు (లక్ష్మిట్టిపేట) :- అధ్యక్షా, నేను ప్రవేశ పెట్టిన ఈ పౌర సరఫరాల శాఖ పద్దులపైగౌరవ సభ్యులు, సూచనలు, సలహాలు చేశారు. వారికినా కృతజ్ఞతలు. ముఖ్యంగా శ్రీ రాజిరెడ్డి, జి.వెంకటరెడ్డి, విద్యాసాగర్‌రావు, డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ ఆంజనేయులు, శ్రీ గఫూర్, వెంకటసుబ్బయ్య గారు వారి వారి సలహాలు ఇచ్చారు. 1.12 లక్షల 66 వేల తెల్ల కార్డులు; 49 లక్షల 33 వేల పింక్ కార్డులు, 39,200 ఫేర్ ప్రయిస్ షాపులతో ఈ రాష్ట్రంలో కిలో 3.50 పైసల రేటుకి బియ్యం డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది. ఈ సిస్టాన్ని ఇంకా మంచిగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఫేర్ ప్రైస్ షాపుల ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని శ్రీ రాజిరెడ్డి గారు అడిగారు. ప్రస్తుతం నాలుగైదు రకాల నిత్యావసరవస్తువులనే అందిస్తున్నాము. భవిష్యత్తులో ఇంకా మంచి సిస్టమ్ అడాప్ట్ చేసి ఇంకా కొన్ని సరుకులు అందజేయాల్సిన అవసరం ఉంది. శ్రీ విద్యాసాగర్ రావు గారు, ఆంజనేయులు గారు మాట్లాడుతూ అనర్హులకు ఎక్కువగా కార్డులు ఇచ్చారని చెప్పారు. అనర్హులకు ఇచ్చిన మాట వాస్తవమే. అవి ఏరి వేయడానికి ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా టెక్నికల్ స్క్రూటిని పేరుతో ప్రస్తుతం అన్ని చోట్లా వెరిఫికేషన్ జరుగుతోంది. ఇది పూర్తి అయితే బినామీ కార్డులు, బోగస్ కార్డులు బయటకు వస్తాయి. స్టేజ్ 2 లో ఇంకా ఈ బోగస్ కార్డులు ఉంటే మల్టీపర్పస్ కార్డులతో వెరిఫై చేసి వీలైనంత త్వరలో ఏరివేయాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేస్తున్నాను. డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో అక్కడక్కడ లోపాలున్నట్లు ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. వాటిని రెక్టిపై చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని తెలియజేస్తున్నాను. అందులో భాగంగానే ఈ బోగస్ కార్డుల ఏరివేత ను, ఇతర రాష్ట్రాలకు నిత్యావసర వస్తువులు స్మగ్లింగ్ కాకుండా ఉండేట్లు చర్యలు తీసుకొంటున్నాము. ఇంకా మీరేమైనా సూచనలు చేస్తే వాటిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియ జేస్తున్నాను. డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి గారు అవినీతి ఆరోపణలు చేశారు. ప్రభుత్వం ఏ రకమైన అవినీతి ఆరోపణలకు తావు ఇవ్వకుండా పరిపాలన చేస్తుంది. నేను ప్రవేశ పెట్టిన 894 కోట్ల 63 లక్షల 60 వేల రూపాయల పద్దులలో 875 కోట్ల రూపాయలు కిలో 3.50 పైసల బియ్యం కొరకు సబ్సిడీ రూపంగా భరించడమౌతోందని తెలియజేస్తున్నాను.గౌరవ సభ్యులు 49 కోత తీర్మానాలు ఇవ్వడం జరిగింది. ఈ కోత తీర్మానాలు ఎక్కువగా అర్హులైన పేద వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. సభ్యులు సూచించిన చాలా మందికి కార్డులు ఇవ్వడం జరిగింది. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా కార్డులు ఇవ్వడం జరుగుతుంది. అందుకని ఇచ్చిన కోత తీర్మానాలను ఉపసంహరించుకోవాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. నేను ప్రవేశ పెట్టిన పౌర సరఫరాల డిమాండ్‌ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

<u>రా.9.40</u> శ్రీ పి. అశోక్ గజపతి రాజు :- అధ్యక్షా, ఏమింటండీ యిది. అందరు మంత్రులు రిప్లయి యిచ్చిన తరువాత వారికి కావలసిన ప్రశ్నలు అడిగి క్లారిపై చేసుకోవచ్చు. ఇలాచేయడం మంచి పద్ధతి కాదు. బాపిరాజుగారు కూడా మినిస్టరుగా వున్నారు. వారు అప్పుడు ఎలా చేశారో గుర్తుకు లేదా? మరచిపోయారా? మాకు మీరు మేము అన్న తేడా లేదు. దయచేసి మాతో సహకరించండి. మీరు చేసేవన్నీ స్టాలింగ్ ట్యాక్టిక్స్ మాత్రమే. మీరు పార్లమెంటరీ ఎఫైర్స్ మినిస్టరుగా వున్నప్పుడు ఏమి చేశారు? దయచేసి మాతో సహకరించండి. మీకూ మాకూ వున్న తేడా గిలిటన్ చేయడమే.

శ్రీ సుద్దాల దేవయ్య :- అధ్యక్షా, నేను ప్రవేశపెట్టిన సహకార శాఖా పద్దులపై మాట్లాడుతూ రాజిరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, శ్రీమతి ఎర్నేని సీతాదేవిగారు, చంద్రశేఖర రెడ్డిగారు, రావి శోభనాద్రీశ్వరరావుగారు, సి.హెచ్. విద్యాసాగరరావుగారు, డా.రవీంద్రా రెడ్డిగారు, ఆంజనేయులుగారు, కన్నా లక్ష్మీనారాయణగారు అందరు యిచ్చిన అమూల్య సూచనలు, సలహాలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ చర్చలలో నా శాఖా పద్దులపై చర్చించక పోయినా, చర్చలో పాల్గొన్న కోదండ రెడ్డిగారికి, గఫూర్‌గారికి, వెంకట సుబ్బయ్యగారికి, నరేంద్ర కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా పాల్గొన్న సభ్యులు అందరికీ నా ధన్యవాదాలు. సహకార శాఖ అంటే చేయి చేయి కలపడం కానీ, చేయి యివ్వడం మాత్రం కాదు. కానీ గత కొద్ది కాలంలో చాలామంది చేయి యివ్వడం వల్ల శాఖ పతనం అయ్యే పరిస్థితికి వచ్చింది. అత్యంత ప్రాధాన్యత కలిగిన పరిస్థితులు ఇప్పుడు దాపురించాయి. గత కొద్ది సంవత్సరాలుగా అనేకమంది రాజకీయ నాయకులు, ఇతరుల వల్ల ఈ సహకార రంగాలకు నష్ట ం వస్తున్న విషయం అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అన్ని ప్రభుత్వశాఖలను క్రమబద్ధీకరణ చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నాము. దీనిలో భాగంగా సహకార శాఖ పద్దులపై అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమర్థవంతంగా పని చేసేందుకు తప్పకుండా, నా సాయశక్తులా పని చేస్తానని మనవి చేసుకుంటున్నాను. ఈ సంవత్సరం ఎం. ఓ. ఒప్పందం ప్రకారం ఎక్కువ రికవరీలు చేయడం జరిగింది. 1994-95 లో 64 శాతం రికవరీవుంటే 1995-96 లో 70 శాతం రికవరీ చేయడం జరిగింది. అలాగే 1994-95లో 860 కోట్ల రూపాయల రికవరీ అయితే ఈ సంవత్సరం ఒకవేయి 58 కోట్ల రూపాయలు వసూలు ఎక్కువ. డిపాజిట్లు 693 కోట్ల రూపాయలకు చేరుకుందని తమరి దృష్టికి తెస్తున్నాను. గౌరవ సభ్యులు రాజిరెడ్డి పెయిడ్ సెక్రటరీల గూర్చి చెప్పారు. వారి మీద ఒక ఉన్నత స్థాయి కమిటీని వేయడం జరిగింది. కమిటీ రిపోర్టు వచ్చింది. అది పరిశీలించి తగు చర్యలు తీసుకు వస్తాము. అప్పులు సకాలంలో యివ్వడం అన్నది ఈ పెయిడ్ సెక్రటరీల మీద ఆధారపడి వుంటుంది. కనుక తప్పనిసరిగా ఈ కమిటీ రిపోర్టు ప్రకారం వారిపై చర్యలు తీసుకుని, అప్పులు సకాలంలో యిచ్చే ఏర్పాట్లు చేస్తాము. అలాగే లింగాల ఘనపురం, ఓబుల కేశాపురంలో 1989 లో చెట్లను నాటేందుకు గాను 9వేల 200 రూపాయలు ప్రకటించాము. మొదటి విడతగా 5 వేల 200 రూపాయలు 48 మందికి యివ్వడం జరిగింది. చెట్లు లేకపోవడం మూలంగా రెండవ విడత నిధులు విడుదల చేయలేదని తమకు తెలుపుకుంటున్నాను. శ్రీ వెంకట రెడ్డిగారు బినామీల పేర్లతో గతంలో అప్పులు తీసుకున్న విషయం గూర్చి తెలిపారు. ఆ విషయాలను పరిశీలించి, ఆలాంటివి జరుగకుండా తప్పకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటామని తమకు మనవి చేసుకుంటున్నాను. శ్రీమతి ఎర్నేని సీతాదేవి గారు మాట్లాడుతూ ఎన్నికల విషయంగానీ, లేబర్ కంట్రాక్టుల విషయంగానీ, సొసైటీల విషయంలోగాని, ఇతరత్రాగానీ కోర్టులలో కేసులు సత్వరం పూర్తి కావడం లేదన్నారు. కోర్టులలో జడ్జీలు త్వర త్వరగా మారడం వల్లనూ, అలాగే జడ్జీలకు సంబంధించిన చిన్న చిన్న పోస్టులలో హైకోర్టు వారు ఉద్యోగులను నియమింపక పోవడం వల్ల ఈ జాప్యం జరిగిందని మనవి చేసుకుంటున్నాను. అయితే కొన్ని కేసులు "Dismissed for default" జరిగిందని అంటున్నారు. తప్పకుండా అలాంటి కేసుల గూర్చి తెలుసుకుని, రెస్టోరేషన్ జరగడానికి తగు చర్యలు తీసుకుంటాము. అలాగే లేబర్ కంట్రాక్ట్ సొసైటీలలో ఆడిట్ జరగలేదని వారు ఆరోపించారు. అది నిజం కాదు. సుమారు 4,200 సొసైటీలు వున్నాయి. అందులో 883 సొసైటీలు పని చేయడంలేదు. 3,318 సంఘాలకు ఆడిట్ జరిగిందని సభాదృష్టికి తెస్తున్నాను. సహకార పరపతి సంఘాల విషయంలో చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ సరళీకృతం చేయవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని గూర్చి యింతకు

ముందే నేను మనవిచేశాను. అందరితో సంప్రదించిన తరువాత ఈ సరళీకృత విధానాన్ని అవలంభించడానికి తప్పకుండా ఈ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని తమ ద్వారా తెలుపుకుంటున్నాను. పెద్దలు రవి శోభనాద్రీశ్వర రావుగారు మాట్లాడుతూ, సకాలంలో అప్పులు రైతులకు అందడంలేదన్నారు. ఇది పెయిడ్ సెక్రటరీలు సక్రమంగా పని చేయకపోవడం వల్ల జరిగింది. ఇంతకు ముందే ఈ విషయం గూర్చి చెప్పడం జరిగిందని తమకు మనవి చేసుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో 62 అర్బన్ బ్యాంక్స్ వున్నాయి. ఈ మధ్యనే ప్రారంభించబడిన 4 సహకార బ్యాంకులతో కలిసి మొత్తం 66 బ్యాంకులు వున్నాయి. అందులో 11 మాత్రమే సరిగా పనిచేయడం లేదు. మిగిలిన 55 పని చేస్తున్నాయి. విద్యాసాగర రావుగారు అడిగినట్లుగా 5,260 సొసైటీలలో ఎన్ని పని చేస్తున్నాయని అన్నారు. 38,343 సొసైటీలు పని చేస్తున్నాయి. 14 వేల 61 సొసైటీలు పని చేయడంలేదు. రాష్ట్రంలోని 4610 బ్యాంక్‌లలో 1200 బ్యాంకులలో ఈ సంవత్సరం నూటికి నూరుశాతం రికవరీ సాధించగలిగాము. 3,392 సొసైటీలు నష్టాలలో వున్న మాట వాస్తవమే, కానీ రాబోయే రోజులలో లాభాలు పొందాలని చూస్తున్నదని, ప్రస్తుతం సహకారరంగం లాభాల వైపు ముందుకు పోతోందని మనవి చేసుకుంటున్నాను. గతంలో రైతులకు కల్పించిన సహాయాన్ని మళ్లీ కొనసాగించేందుకు తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలుపు కుంటున్నాను. సహకార రంగంలో ఏ ఒక్క సొసైటీ కూడా లాభాలలో లేదని వారన్నారు. ఈ సంవత్సరం మార్కెఫెడ్‌లో 98 లక్షల రూపాయలు లాభాలు వచ్చాయి. రాజిరెడ్డిగారు మాట్లాడుతూ కోపరేటివ్ షుగర్స్, డైరీలను ప్రైవేటు పరంగా చేసే ఆలోచన వుందా అని అడిగారు. ఈ విషయం నాకు సంబంధించినది కాదు. ప్రైవేట్ పరంగా చేసేందుకు అప్రూవల్ వచ్చిందా అని అడిగారు. ఆ విషయాలు నాకు తెలియదు, వారు సమాధానం చెపుతారు. ఇందులో ఎటువంటి అప్రూవల్ లేదు. కడప బ్యాంకు సెక్షను 11 లో వుందని, దానిని తొలగించవలసిందిగాను భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కడప బ్యాంకులో ఈ సంవత్సరం 63.11 శాతం రికవరీ వుంది. అదిగత సంవత్సరం 50.5 శాతం రికవరీ వుండేది. అంటే ఎక్కువ రికవరీలను సాధించిందని సభ దృష్టికి తెస్తున్నాను. మోడల్ యాక్ట్ ప్రకారం రిజిస్టరు కాబడిన సహకార సంఘాల సంఖ్య 136. ఇంకా సుమారు 20 పరిశీలనలో వున్నాయి. వాటిని రిజిస్టరు చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ అర్బన్ బ్యాంక్, రిజర్వ్ బ్యాంకు వారు ఆక్షేపణ తెలిపారు. వాటికి పర్మిషను యివ్వబడితే అవి కూడా ఈ యాక్టు క్రిందకు రావడానికి అవకాశం వుంటుంది. చట్టంలో మార్పు తీసుకు రావలసిన అవసరం ఎంతైనా వుంది. జనరల్ బాడీలో 1964 చట్ట ప్రకారం తగిన కోరం లేకుండా తీర్మానం చేశారు. అందువలన వాటిని వాపస్ పంపడం జరిగింది. 64 చట్ట ప్రకారం సంఘాలను మోడల్ 90 చట్టంలోకి మార్చవలసిందిగా వారు కోరారు. కానీ బలవంతంగా ఎవరి మీదా ఈ న్యూ మోడల్‌ను తీసుకు రావడానికి కుదరదు. ఎవరైనా అడిగితే తప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు, షరతులకు లోబడి పంపితే తగు చర్యలు తీసుకుంటాము. పెద్దలు రవీంద్రా రెడ్డిగారు మాట్లాడుతూ సహకార శాఖ ఈ రోజు బిచ్చం ఎత్తుకునే స్థితిలో వుందన్నారు. దానికి కారణం ఎవరో వారికి తెలుసు. వారు అనుభవజ్ఞులు. వారిని సూచనలు, సలహాలుయివ్వవలసిందిగా కోరుతున్నాను. రైతులకు రాయితీలను యివ్వలేదని ఆ రోజు అశోక్ గజపతి రాజుగారు మాట్లాడుతూ వుంటే గొడవ చేశారు. మీరు 1992-93 లో సుమారు 39 కోట్ల మూడు లక్షల రూపాయలని అంచనాలను ప్రకటించారు. ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని సభాదృష్టికి తెస్తున్నాను. 1994-95లో, 1995-96లో నేను సహకార మంత్రిగా అయిన తరువాత నిధులు విడుదల చేశాను. ఈ సంవత్సరం 13 కోట్ల రూపాయలు ఈ బడ్జెటులో పెట్టడం జరిగిందని సభా దృష్టికి తెస్తున్నాను.

రూ. 9.50] ఈ సంవత్సరం సుమారు 8 కోట్ల, 76 లక్షల రూపాయలు విలువ గల ప్రతి కొనుగోలు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరపవలసిన సొసైటీలు 212 ఉన్నాయి. కోర్టులో స్టే ఆర్డరు ఉండడంవలన ప్రభుత్వ పరంగా ఎన్నికలు జరుపలేకపోతున్నాము. కోర్టు వారు స్టే ఆర్డరును వెకేట్ చేస్తే వెంటనే ఎన్నికలు జరిపిస్తామని సభ వారికి తెలియచేస్తున్నాను. ఎన్నికల్లో కొన్ని అక్రమాలు జరిగాయని చెప్పడం జరిగింది. మేము ఎవరినీ నామినేట్ చేయలేదు. మేము ప్రభుత్వ అధికారులను నామినేట్ చేస్తున్నాము. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికలు జరుపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. సహకార రంగం ద్వారా నేషనల్ హౌసింగ్ బ్యాంకు సహకారంతో ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి కూడా చర్యలు తీసుకొంటున్నాము. మహిళా సూపర్ బజార్లు డివిజన్ స్థాయిలో ఏర్పాటుచేస్తే ప్రభుత్వం సహకరిస్తుందని సభాముఖంగా తీసుకొస్తున్నాను. అన్నీ కట్ మోషన్సును ఉపసంహరించుకోవాలని 85 కోట్ల 78 లక్షల 43 వేల రూపాయల పద్దును ఆమోదించవలసిందిగా విన్నవించుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, యాదగిరిరెడ్డిగారు, రాజిరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు ఈ మొక్కల ఫారెస్టు పద్దు మీద మాట్లాడి అమూల్యమైన సలహాలు ఇచ్చారు వారికి నా ధన్యవాదాలు. తెలియచేస్తున్నాను. ఈ మొక్కలను నాటే కార్యక్రమంలో కాని పెంచే కార్యక్రమంలో కాని వాటిని సంరక్షించే కార్యక్రమంలో కాని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. దేశంలో కాని రాష్ట్రంలో కాని 1/3 వంతు ఏరియాలో అడవులు ఉండాలని నిబంధనలు ఉన్నాయి. మన రాష్ట్రం భారత ఉపఖండంలో మధ్య భాగంలో ఉన్నది, 23శాతం మాత్రమే అడవులు ఉన్నాయి. దురదృష్టవశాత్తు వ్యవసాయం కోసం, వుడ్ కోసం, అడవులు తగలపడిపోయి కేవలం 25 వేల స్క్వేర్ కిలోమీటర్లు మాత్రమే దట్టమైనటువంటి ఫారెస్టు ఉన్నది. 38,814 స్క్వేర్ కిలోమీటర్లు చిట్టి అడవులు కాని బుష్‌లు కాని ఉండడం సంభవించింది. శ్రీ చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని శ్రమదానం ద్వారా ఈ యొక్క చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. దాదాపు 4,5 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీంట్లో ప్రజాప్రతినిధులు కానీయండి, అధికారులు కానీయండి, విద్యార్థులు కానీయండి, ప్రజలు కానీయండి ఈ నెల 5,6,7 తేదీలలో అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరు హర్షించారు. మనకు వాతావరణం అనుకూలించింది. సకాలంలో వర్షాలు కురిశాయి, లవొక్కలను దేవుడే రక్షించారని మీకు తెలియచేస్తున్నాను. శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రంలో 2,153 వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది. జాయింటు ఫారెస్టు మేనేజిమెంటు క్రింద దాదాపు 14 లక్షల 35 వేల హెక్టార్లో 2 వేల సంవత్సరం నాటికి మొక్కలు నాటి అడవులను పెంచే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ రోజు బీడి లీఫ్ కటింగ్ ద్వారా దాదాపు 1 లక్ష 25 వేల పని దినాలు కల్పిస్తున్నాము. దాదాపు 37 కోట్ల 50 లక్షల రూపాయలు కూలీలకు ఇవ్వడం జరిగింది. మేదర కులస్థులకు వాళ్ల సొసైటీలకు 20 శాతం నుంచి 50 శాతం ధరకు బాంబూస్ ఇచ్చివేసి వాళ్ల కుటుంబాలను ఆదుకోవడం జరుగుతున్నది. ఈ రోజు 365 కోట్ల రూపాయలతో వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌తో ఎ.పి.ఫారెస్ట్రీ ద్వారా మొక్కల నాటే కార్యక్రమం, పెంచే కార్యక్రమం కాకుండా పూర్తిగా ఈ రాష్ట్రంలో హరిత విప్లవం తీసుకురావాలనీ ప్రయత్నం జరుగుతున్నది. ఈ రోజు ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా ఈ రాష్ట్రంలో రీసెర్చి

ట్రైనింగ్, తరువాత కొత్త విధానాలు చేపట్టి అడవులను పెంచాలనే కార్యక్రమం ఉంది. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుతూ, నేను ప్రవేశ పెట్టిన పద్దును ఆమోదిస్తూ కట్ మోషన్సును ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

రా.10.00 శ్రీ ఎస్. వి.సుబ్బారెడ్డి :- అధ్యక్షా, వ్యవసాయ పద్దుపైన చాలా సమగ్రంగా చర్చించడమే కాకుండా అమూల్యమైనటువంటి సలహాలు ఇచ్చిన వారందరికి మీ ద్వారా నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ రాష్ట్రంలో 70 శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నాడు వ్యవసాయం అంటే చాలా ప్రాముఖ్యత ఉన్నది. చాలా మంది శాసన సభ్యులు కొన్ని సందేహాలు వ్యక్తంచేశారు. ఆ సందేహాలు అన్నింటికి సమాచారం ఇవ్వాలంటే చదివే దానికి మీరు అనుమతి ఇస్తే సమగ్రమైనటువంటి సమాచారం ఇచ్చే దానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఆంధ్ర రాష్ట్రం అన్నపూర్ణ అన్న ప్రతిష్ట ఉన్నది. ఈనాడు ఆ ప్రతిష్టను పెంపొందించడమే కాకుండా మనం స్వయం సమృద్ధి సాధించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే దానికి ఎన్నో రకాలైన చర్యలు తీసుకోవడం జరిగింది. నూతన వ్యవసాయ విధానం ప్రవేశపెట్టి వరిశ్రమకు ఏ విధమైన రాయితీలు ఇస్తున్నామో అలాంటి రాయితీలు వ్యవసాయానికి ఇచ్చి అధికోత్పత్తిని సాధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. సాధారణ వర్షపాతం 533 మిల్లీ మీటర్లు కాగా 719 మిల్లీ మీటర్ల వర్షపాతం పడింది. సాధారణ వర్షపాతం కంటే దాదాపు 34 శాతం అధికంగా పడింది. మెట్ట ప్రాంతాల్లో విత్తడం మమ్మరంగా ఉన్నది. మామూలుగా 53.99 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటివరకు 48.16 లక్షల హెక్టార్లలో మెట్ట పంటలు వేయడం జరిగింది. మిత్రుడు యాదగిరి రెడ్డిగారు మాట్లాడుతూ 53.99 హెక్టార్లకు గాను కేవలం 20 లక్షల హెక్టార్లు మాత్రమే అభివృద్ధి చెందించి అని చెప్పారు, అది అవాస్తవం. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 71.22 లక్షల టన్నులు బియ్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. మామూలుగా అయితే 64.87 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతుంది. బియ్యం ఉత్పత్తి చేసేందుకు అనేక రకాలుగా చర్యలు చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో సరఫరా చేసిన విత్తనాలలో నాణ్యత లేదని చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారు. రైతుకు కావలసినటువంటి విత్తనాలు సకాలంలో అందించలేదని చాలా మంది ఆరోపణ చేశారు. వ్యవసాయ శాఖ, విత్తన అభివృద్ధి సంస్థ ప్రయివేటు సంస్థల ద్వారా విత్తనాలు సరఫరా చేయుటకు తగిన ఏర్పాట్లు చేయబడినది. రైతులకు 9.84 లక్షల విత్తనాల సరఫరా చేయాలని లక్ష్యం కాగా 9.79 లక్షల క్వింటాళ్లు విత్తనాలు సరఫరా చేశాము. 1996-97 లో 10 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను సరఫరా చేయుటకు నిశ్చయించబడింది. గ్రామ విత్తన ఉత్పత్తి పథకం నూతనంగా ప్రవేశ పట్టబడింది. ఈపథకం క్రింద 1995 ఖరీఫ్ కాలంలో ఒక లక్ష 86 వేల క్వింటాళ్లు, రబీకాలంలో 85 వేల క్వింటాళ్లు విత్తనాలు ఉత్పత్తి చేయబడింది. 1996లో ఈ పథకం క్రింద వరి, కంది, పెసర, మినప, ఆముదం పైర్లకు విస్తరించి రెండు లక్షల 16 వేల క్వింటాళ్లు విత్తనాలు ఉత్పత్తి చేయుటకు చర్యలు తీసుకోబడినవి. ఈసంవత్సరం వివిధ పథకాలు ద్వారా రైతులకు 8.38 కోట్ల రూపాయల మేరకు మేలు రకమైన విత్తనాలు సబ్సిడీపై సరఫరా చేయడం జరుగుతుంది. 099 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ పథకాల ద్వారా రైతులకు చిరుసంచులు అందవేయబడినవి. దీని వల్ల 1.5 లక్షల మంది సన్నకారు రైతులు లాభం పొందారు. మన రాష్ట్రంలో రాజేంద్రనగర్, తాడేపల్లిగూడెంలోని విత్తన ప్రయోగశాలల్లో గత సంవత్సరం 18 వేల 274 శాంపుల్సు పరీక్షింపగా 75 శాతం శాంపుల్సు నాసిరకంగా తేలినవి. వాటిపైన చర్యలు తీసుకోబడినవి. 67 కంపెనీలకు విక్రయాలు నిలిపివేయడం జరిగింది. అట్లాగే కోర్టులో రెండు కేసులు వేయడం జరిగింది. నాలుగు లైసెన్సులు నిలిపివేయబడినవి.

ఎరువులు సకాలంలో అందడం లేదని చాలా మంది రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతులకు పరిపోయేటటువంటి ఎరువులు అందుబాటులో ఉంచబడినవి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కొరకు 9.53 లక్షల యూరియా 10.47 లక్షల టన్నులు, ఇ.ఎస్.ఎ. కేటాయించుటకు భారత ప్రభుత్వం అంగీకరించింది. 13.9.96 నాటికి సుమారు 8.5 లక్షల టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. వచ్చే రబీ కాలానికి భారత ప్రభుత్వం 10.20 లక్షల టన్నుల యూరియాను సరఫరా చేయుటకు ఆమోదించింది. భారత ప్రభుత్వం ప్రకటించిన అదనపు రాయితీలను ఏ విధమైన మార్పు లేకుండా చేయుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు పూర్తిగా రైతులకు అందుచున్నవి. భూసారాన్ని పదిల పరచుటకు కంఫోస్టు అభివృద్ధికి అన్ని విధాలైన చర్యలు తీసుకోబడుతున్నవి. సమగ్ర ఎరువుల వినియోగం పథకం అన్ని జిల్లాల్లో, మండల స్థాయిలలో ఒక కార్యక్రమం ఉన్నది. భూసార పరీక్షలకు నమూనాలు తీసుకొని పంటల వారీగా వినియోగించవలసిన ఎరువుల మోతాదులు నిర్ణయించి రైతు సోదరులచే అమలు చేయుచున్నాము. ఒక్కొక్క జిల్లాలో ఒక మండలంలో ఒక గ్రామాన్ని సెలక్టు చేసి అక్కడ భూసార పరీక్ష జరిపించి ఆ గ్రామాలలో ఎలాంటి పంటలు వేయాలి, ఎలాంటి ఎరువులు వాడాలి అనేటటువంటి వారికి సలహాలు ఇవ్వడం జరుగుతూ వుంది. దీని వలన ఉత్పాదకత పెంచుటకు ఎరువుల వాడకంలో సమతుల్యం సాధించుటకు విస్తరణ పథకం చేపట్టబడింది. అదే విధంగా విస్తరణ అధికారులు చేపట్టబడుచున్న ప్రదర్శనా క్షేత్రములలో సమతుల్యంగా ఎరువుల వాడకం చేపట్టబడుతున్నది. ధా.10.10 ఎన్.పి.సి. ఎలా వాడాలన్న విషయమై గౌరవ సభ్యులు చాలా మంది చెప్పడం జరిగింది, దానిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. సూక్ష్మ పోషక పదార్థముల పరీక్ష మరియు వినియోగం, మొక్కలకు కావలసిన జింక్, బోరన్, గంధకము, కాల్షియం నుంచి సూక్ష్మ పోషక పదార్థముల లభ్యత విశ్లేషణకు ప్రతి జిల్లాలో ఆటమిక్ అబ్జార్పషన్ స్పెక్ట్రో ఫొటో మీటర్లను ఏర్పాటు చేయడమైనది. పంటలలో సూక్ష్మ పోషక పదార్థముల లభ్యతను విశ్లేషించి అవసర ప్రమాణములను నిర్ణయించి పంటల ఉత్పత్తిని పెంచుటకు అవకాశం కల్పించి విస్తరణ కార్యక్రమం చేపట్టబడింది....

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి :- చాలా ఇష్యూస్ మీద డౌట్స్ వస్తున్నాయి....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- డౌట్స్ ఏమిటో నోట్ చేసుకొని చివర్లో అడగండి...

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి :- ఏం చేయమంటారో చెప్పండి. ఇక సస్య రక్షణ మందుల వాడకం, వాటి నాణ్యతను పరీక్షించుట మొదలైన అంశాలకు వస్తే మన రాష్ట్రంలో చాలా మంది రైతులు అవసరానికి మించి సస్య రక్షణ మందులు వాడుతున్నారు. వారికి సరైన సలహాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టబడినాయి. మన రాష్ట్రంలో సుమారు 11 వేల మెట్రిక్ టన్నుల క్రిమిసంహారక మందులు మూల పదార్థముల రూపములో వాడబడుచున్నవి. సమగ్ర సస్య రక్షణ యాజమాన్య పద్ధతులను అనుసరించి 1990-91 సంవత్సరంలో 13,442 మెట్రిక్ టన్నుల మూలపదార్థం వాడబడగా, గత సంవత్సరంలో అంటే 1995-96 లో 10,957 మెట్రిక్ టన్నుల క్రిమి సంహారక మందులు వాడబడినవి. 1996-97 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో వివిధ క్రిమి సంహారక మందుల డీలర్ల దుకాణాలను తనిఖీ చేసి 8500 సేంపుల్స్ సేకరించుటకు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడమైనది. ఈ విధంగా సేక రించిన సేంపుల్స్‌ను రాష్ట్రంలోని 4 క్రిమి సంహారక మందుల ప్రయోగశాలలో విశ్లేషించి నాసిరకంగా తేలిన మందుల

విషయంలో సంబంధిత వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటి వ్యాపారులు 1968, క్రిమిసంహారక చట్టం, 1971 క్రిమి సంహారకాల నియమావళి, 1980 క్రిమిసంహారక ఉత్తర్వులలోని నిబంధన మేరకు శిక్షార్హులు. 1996 ఖరీఫ్ సీజన్లో ఆగస్టు మాసాంతం వరకు 31120 సేంపుల్స్‌ను సేకరించాలనేది లక్ష్యంగా ఉంది....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఆ ఇన్‌ఫర్మేషన్ అంతా టేబుల్ మీద ఉంది, కాబట్టి సభ్యులు అడిగిన వాటికి క్లారిఫికేషన్ ఇవ్వండి...

(శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- మిత్రులు కోదండరెడ్డిగారు, కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ వారు 1994-95 బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 156 కోట్లు కేటాయిస్తే మేము 1995-96 లో 117 కోట్లు, 1996-97 లో 139 కోట్లు మాత్రమే కేటాయించామని చెప్పారు. అయితే వారు ఒక విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. 1994-95 లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఎరువుల కొరకు సబ్సిడీని రూ.50.08 కోట్లు ఇస్తే ఆ మొత్తాన్ని కూడా కలిపి బడ్జెట్‌లో చూపించడం వల్ల 156 కోట్ల రూపాయలు అయింది. అయితే మేము 1995-96 లో ఆ విధంగా కలుపలేదు కాబట్టి బడ్జెట్ 117 కోట్లు, 1996-97 లో 139 కోట్లు వుంది. 1994-95 లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మొత్తాన్ని తీసివేసినట్లయితే తదుపరి సంవత్సరాలలో కేటాయించిన బడ్జెట్ కంటే చాలా తక్కువ అవుతుందన్న విషయం గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మీరు ఇచ్చిన ఫిగర్స్‌లో.....

(శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి :- సెంట్రల్ గవర్నమెంట్ స్టేట్ గవర్నమెంట్‌కు సబ్సిడీ కొరకు డబ్బు ఇస్తే మీరు మ్యానుఫాక్చరర్స్‌కు ఇచ్చారు. ఇప్పుడు అట్లా కాదు, డైరెక్టుగా మ్యానుఫాక్చరర్స్‌కు సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్నది. గతంలో ఆ విధంగా ఇచ్చిన డబ్బు 50 కోట్లు బడ్జెట్‌లో ఇంక్లూడ్ అయింది, అందువల్ల ఎక్కువ అనిపించింది...

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మీరు ఎంత ఇచ్చారండీ?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిందని చెపుతున్నారు, తప్పు ఏమిటి?....

(శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి :- ఇక హార్టికల్చర్ విషయానికి వస్తే 1994-95 లో 28 కోట్లు కేటాయించగా 1995-96 లో 36.5 కోట్లు, 1996-97 లో 39 కోట్లు కేటాయించడం జరిగింది. హార్టికల్చర్ ప్రాడ్యూస్‌ను విదేశాలకు ఎగుమతి చేయడానికి వారికి కావలసిన ఇన్‌పుట్స్‌ను సప్లయి చేయడానికిగాను ఈ విధంగా ఎక్కువ మొత్తం కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇక కరెంట్ ఛార్జీలు, నీటి తీరువాను పెంచారని గౌరవ సభ్యులు కోదండరెడ్డి గారు అన్నారు. అయితే మేము ఎవరికీ చెప్పకుండా పెంచింది ఏమీలేదు, రాష్ట్రంలో వైట్ పేపర్‌ను రిలీజ్ చేసి అందరి సమ్మతితో టే ఈ విధంగా పెంచడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను....

శ్రీ కె.బాపిరాజు :- ఎలక్షన్స్ ముందు తగ్గించారు....

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- రేపు ఎలక్షన్స్ ఉన్నాయి, అసెంబ్లీ సీట్లకు బై ఎలక్షన్స్‌తోపాటు ఒక పార్లమెంట్ సీటుకు కూడా బై ఎలక్షన్ జరుగుతోంది, దానిలో బలాబలాలు తేల్చుకొందాం, ముందు ముందు రోజులు చాలా ఉన్నాయి...

శ్రీ కె.బాపిరాజు :- మీరు గుద్దే స్తారు.....

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- మేము ప్రజాస్వామ్య బద్ధంగా, న్యాయంగా ఎన్నికలు జరుపుతాం, గుద్ది వేయడం కాదు, ఆ సంస్కృతి మీది, మాకు లేదు, మీ ద్వారా మాకు వస్తే చెప్పలేం. పి.వి.నరసింహారావుగారు ఎట్లా వచ్చారో ఒకసారి గుర్తు తెచ్చుకోండి. గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. తరువాత 80 వేల ఓట్లతో గెలిచారు. అంటే ముందు గుద్దుకొని గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. ఇకపోతే కోదండరెడ్డిగారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విత్తనాల గోల్‌మాల్ జరిగితే ఎలాంటి చర్య కూడా తీసుకోలేదని అన్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే విత్తనాల ధృవీకరణ సంస్థలో పనిచేసే ప్రభాకరరావు మరియు వ్యవసాయ శాఖలో పనిచేసే సదాశివరావు ఇందుకు బాధ్యులని తెలిసింది. ప్రభాకరరావును అందుకు బాధ్యుడిగా గుర్తించిన మీదట అతన్ని సస్పెండ్ చేసి సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగింది. అట్లాగే వ్యవసాయ శాఖలో పని చేస్తున్న సదాశివరావుపై కూడా విచారణకు ఆదేశించడం జరిగింది. ఇందులో ఎవరినీ రక్షించడంగానీ, వదిలిపెట్టేదిగానీ లేదు. తప్పుచేసిన వారిని వదిలిపెట్టే సమస్యలేదని మీద్వారా మనవిచేస్తున్నాను. ఇక తుఫాను బాధిత రైతులకు సహాయాన్ని అందించడంలో సరళీకృత విధానాన్ని అనుసరించాలని కోదండరెడ్డిగారు చెప్పారు. అలాంటి బాధితులకు హెక్టారుకు రూ.625 ఇవ్వడం జరుగుతోంది. అయితే కంబర్‌సమ్ ప్రాసెస్ వుంది కాబట్టి సరళీకృత విధానాన్ని అనుసరించేందుకు తగిన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను. ఇక యాదగిరి రెడ్డిగారు మాట్లాడుతూ కేంద్ర విత్తన చట్టంలో కొన్ని మార్పులు చేయాలని, 66వ సవరణ ద్వారా మార్పులు చేయాలని సూచించారు, అందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. రాష్ట్ర చట్టాన్ని ప్రతిపాదించినప్పుడు కూడా వారి సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది ప్రస్తుతం సీడ్ పాలసీ సెంట్రల్ పాలసీ కాబట్టి ఏ మార్పులైనా అవసరమైనప్పుడు సెంట్రల్ గవర్నమెంట్‌కు తెలియజేయడం జరుగుతుంది...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్స్ అడుగుతారు...

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- అట్లాగే ఇన్స్యూరెన్స్ గురించి కూడా చెప్పారు, 1994 లో ఖరీఫ్ సీజన్‌లో 24.29 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగింది, అందులో 1.91 కోట్లమేరకు వ్యవసాయదారులు లబ్ధిపొందారు. 1994 రబీలో 1.41 కోట్లు...

శ్రీ గాదె వెంకటరెడ్డి :- క్లారిఫికేషన్స్ ఇస్తే సరిపోతుంది, ఇదంతా అవసరంలేదు..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మార్కెటింగ్ మినిస్టరుగారు రిప్లయి ఇస్తారు...

శ్రీ టి. రమేష్‌రెడ్డి :- అధ్యక్షా, వ్యవసాయ శాఖపై జరిగిన పద్దులపై జరిగిన చర్చలలో

మార్కెటింగ్‌కు సంబంధించి రాజిరెడ్డిగారు, యాదగిరిరెడ్డి గారు ఇంచుమించు ఒకే విధమైన ప్రశ్న వేశారు. ప్రధానంగా మార్కెట్ యార్డులలో రైతులను దోపిడి చేసే విధానం గురించి, జీరో వ్యాపారం గురించి, అలాగే హైదరాబాద్ సిటీలోని గడ్డిన్నారం మార్కెట్‌లో అవకతవకల గురించి ప్రస్తావించారు. ఈ విషయమై సి.పి.ఎం. నాయకులు రామిరెడ్డిగారు, నర్సింహారెడ్డిగారు నల్లగొండ జిల్లా రైతులకు అన్యాయం జరుగుతోందని రిప్రజెంట్ చేసిన తరువాత, అదే విధంగా 13వ తారీఖున ఈ అంశాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించిన తరువాత తక్షణమే చర్య తీసుకొంటానని నేను మాట ఇవ్వడం జరిగింది, ఆ మరునాడు మేమంతా గడ్డిన్నారం మార్కెట్‌కు వెళ్లి పరిశీలించాం. అక్కడికి వచ్చే రైతులు తమ బాధలను విన్నవించడం జరిగింది. అక్కడ జరుగుతున్న అవకతవకలపై, అదే విధంగా రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించడానికి కూడా వెంటనే తగిన చర్య తీసుకొమ్మని నేను ఆదేశించడం జరిగింది. రా.10.20 మా వెంట జె.డి.విజిలెన్స్‌ను, శాఖాపరమైన వారిని తీసుకు వెళ్లాము. సాయంత్రం వరకు ఉంచి సమర్థవంతమైన రిపోర్టు సమర్పించవలసిందిగా ఆదేశించాము. ఆరిపోర్టు వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో నివేదిక ప్రకారం తగు చర్యలు తీసుకుంటాము. దానికి సంబంధించి నేను పూర్తిగా హామీ ఇస్తున్నాను. ఎంతో మంది సభ్యులు ఇప్పటికే నా దృష్టికి తెచ్చారు. ఎవరయినా సరే ఉద్యోగస్థులు ఎంత దూరమైనా సరే వెంటాడి ఎక్కడైనా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డ వ్యక్తులను క్షమించే ప్రసక్తి లేదు. దీనికి కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ పరంగా హామీ ఇస్తున్నాను. ముఖ్యంగా నా తోటివచ్చిన శాసన సభ్యులు చూశారు. నేను ప్రత్యేకించి గమనించిన వెంటనే అక్కడ ఆల్‌రెడీ రాజిరెడ్డి గారు కోరిన విధంగా వెయ్‌బ్రిడ్జ్ ఉంది కాని ఇన్ గేట్‌లో రికార్డ్ చేయడం లేదు. నా దృష్టికి వచ్చింది. ఎరైవల్ రికార్డ్ జరిగితే అక్కడ జీరో వ్యాపారం అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఇన్‌గేట్, ఔట్‌గేట్ రికార్డ్ మెయిన్‌టెనెన్స్ చేయకుండా పోవడం వల్ల జీరో వ్యాపారం చేయడానికి ఎక్కువ అవకాశం కలుగుతుంది. అక్కడికక్కడ వార్న్ చేశాము. ఎందుకు మీరు ఈ విధంగా వచ్చే ఎరైవల్ లెక్కకట్టకుండా బిడ్డింగ్ రిజిస్టర్స్ దృష్టిలో పెట్టుకుని బిడ్డింగ్ రిజిస్టర్‌లో వచ్చేదానిని లెక్క కట్టకుండా దానికి ఎందుకు తీసుకుంటున్నారని అక్కడే వార్నింగ్ ఇచ్చాము. ఇదే పద్ధతి అక్కడ కొనసాగితే క్షమించేది లేదని వార్న్ చేయడం జరిగింది. అక్కడున్న డిపార్ట్‌మెంటు అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా ఈ సందర్భంలో ప్రధానమైన సమస్య సభ్యులు తెలియజేశారు కాబట్టి వెంటనే ఆ రిపోర్టు ప్రకారంగా యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషిన్స్ ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మార్కెట్లో తూకాలలో అవకతవకలకు పాల్పడకుండా, తూకాలలో ఎట్టి పరిస్థితిలో రైతులు మోసపోకుండా ఉండడానికి ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్స్ వెంటనే ఏర్పాటు చేయమని చెప్పాము. ఇక్కడే కాకుండా అన్ని మార్కెట్లలో ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్స్ పెట్టడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వేయింగ్‌బ్రిడ్జెస్ కూడా పెద్ద మార్కెట్‌లో పెట్టడమే కాకుండా భవిష్యత్తులో చాలా ఎక్కువ మార్కెట్లలో ఈ ప్రతిపాదనలను మీ ముందు ఉంచుతామని తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవనీయులైన కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడేటప్పుడు ప్రత్యేకించి మామిడిపళ్ల ఎగుమతి గురించి చెప్పారు. ఈ సీజన్‌లో బంగినపల్లి మామిడిపళ్లు విజయవాడ ఉత్పత్తి సహకార సంఘాల ద్వారా విజయవాడ నుంచి 57.796 మెట్రిక్ టన్నుల మేరకు ఎగుమతి చేయడం జరిగింది. అదే విధంగా విజయవాడ మాదిరిగా వరంగల్, విశాఖపట్నం, హైదరాబాదు, చిత్తూరు, ఖమ్మం కేంద్రాలలో 70 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ప్రీకూలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడి నుంచి ఉత్పత్తులను సహకార సంఘాల ద్వారా ఎగుమతి చేయడానికి ప్రతిపాదనలున్నాయని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ బి.వీరారెడ్డి :- అధ్యక్షా, నేను ప్రవేశ పెట్టిన పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ శాఖల పద్దులపై చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రాజిరెడ్డి గారు, యాదగిరి రెడ్డిగారు, విద్యాసాగర రావు గారు, రవీంద్రరెడ్డిగారు, నరేంద్రకుమార్ గారు, ఆంజనేయులు గారు, లక్ష్మీనారాయణ గారు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ముఖ్యంగా పశు సంవర్ధక శాలలు స్థాపించే విషయంలో, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంలో, గర్భోత్పత్తుల అభివృద్ధి విషయంలోను, గొర్రెల పెంపకందారులకు లోన్స్ మంజూరు విషయంలో, పాల కార్మికుల విషయంలో, రొయ్యల పెంపకం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ నహించి తగు చర్యలుగైకొనగలమని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఉన్న డిమాండ్స్ దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం కొత్తగా 490 వైద్య శాలలు స్థాపించడం కొరకు ప్రభుత్వం సంకల్పించింది. ఎక్కడయితే ప్రజల విరాళం చేత బిల్డింగ్స్ కట్టి ఉన్నామో అక్కడ ముందుగా పశుసంవర్ధకశాలలు ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. అదే విధంగా పశుపుష్టికు సరయిన వైద్య సౌకర్యం అందచేసే ఉద్దేశ్యంతో సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే పాడిపరిశ్రమాభివృద్ధిని, మత్స్యశాఖ పరిశ్రమాభివృద్ధిని గురించి ప్రణాళికలు తయారు చేసి అమలు జరుగుతున్నది. కట్ మోషన్స్ ఉపసంహరించుకుని నేను ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కె.బాపిరాజు :- అధ్యక్షా, సమయాన్ని దృష్టిలో పెట్టుకుని చిన్న క్లారిఫికేషన్ అడుగుతాను. ఎక్కువ టైం తీసుకోను. అందరూ ఇప్పటి వరకూ ఓపికగా కూర్చున్నారు. స్ట్రాటివ్‌గా ఎండ్ చేద్దాము. వేరేమీ లేదు. సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారు చాలారిలాక్స్‌డ్ గా కూర్చున్నారు. ఫస్ట్ మీ విషయమే. 98 లక్షల కార్డులు గతంలో ఉండేవి. ఇంకో 14 లక్షలు పెంచామన్నారు. సగం అందాయి, సగం అందలేదన్నారు. దాని విషయంలో బోగస్ కార్డుల గురించి వేరే వివరణ చెప్పారు. బోగస్ కార్డులు తీయడానికి ప్రత్యేకమైన చర్య తీసుకోండి. ఇవ్వవలసిన వారికి రు.11 వేలు ఆర్థిక పరిమితి పెట్టారు కాబట్టి దాని విషయంలో రు.6 వేలున్నప్పుడు 98 లక్షల కార్డ్స్ ఉంటే రు.11 వేలకు పెంచినప్పుడు డబుల్ కాకపోయినా 40 శాతం పెరిగి ఉండవలసింది. అలా రేషియో పెరగలేదు కాబట్టి దయచేసి అర్హులుగా వున్న వారికి జనవరి వరకు ప్రత్యేకమైన టైం బౌండ్ పెట్టి బోగస్ కార్డులుతీసివేయడం, అర్హులైన వారికి నూటికి నూరుపాళ్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పెట్టాలని కోరుతున్నాను. మార్కెటింగ్ మినిస్టర్ గారు చాలా చక్కగా చెప్పాడు కాని అసలుది చెప్పలేదు. మార్కెట్ యార్డులలో బోలెడు డబ్బుంది. పని చేసేది లేదు. కలెక్షన్ తప్ప ఎరక్షన్ లేదు. మార్కెట్ యార్డు తరపున సొసైటీలకు ఆప్రాంతంలో ప్రత్యేకంగా ఏరియా డెవలప్‌మెంట్ కోసం వ్యవసాయం చేసుకునే రైతుల తరపున వచ్చే డబ్బు రోడ్డు కావాలన్నా, ధాన్యం జోకుకోవాలన్నా ఆడబ్బు రావడం లేదు. అటువంటి డబ్బు రిలీజ్ చేయడం లేదు. ఒకసారి అసెంబ్లీ జరుగుతుండగానే సొసైటీలతో సపరేట్‌గా మీటింగ్ పెట్టి మార్కెట్ యార్డ్ నుంచి ఇవ్వవలసిన డబ్బును రిలీజ్ చేయడానికి ప్రతిపాదించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. అడవి మంత్రిగారికి ఏమీలేదు. 4 కోట్ల మొక్కలు నాటుకుని ఆనందపడ్డారు. కనీసం ఒక కోటి మొక్కలైనా బ్రతికించాలి. వర్షదేవుని దయవల్ల బ్రతుకుతాయి. మన కృషి వల్ల బ్రతకడానికి కూడా ప్రయత్నం చేయాలని, సీడ్‌లింగ్స్ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నాను. కోఆపరేటివ్ మినిస్టర్‌గారికి గతంలో చెప్పాను. మిస్‌యూజ్ ఆఫ్ పవర్, చాలా పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్, చాలా కో ఆపరేటివ్ సొసైటీలలో ఎక్కువయింది. దానిని దూరం చేసేదాకా మనుగడ ఉండదు కాబట్టి కోర్టుకి వెళ్లకుండా వెళ్లినట్లు దొంగ ఆర్డర్స్ హైకోర్టు జడ్జీలు ఇచ్చేసినట్లు తెచ్చుకుంటున్న మహానుభావులను గురించి ఆయన

దృష్టి కి తెచ్చాను. అటువంటి వారికి కాపాడమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

(సభలో నవ్వులు)

అగ్రికల్చర్ మినిస్టర్ గారు చాలా వివరాలు చెప్పడానికి ప్రయత్నం చేశారు. అయిన పెస్టిసైడ్స్ లో, ఎరువుల కల్తీ విషయంలో సరిగా అయిన చెప్పే టైంలో డెప్యూటీ స్పీకరు గారు అడ్డం వచ్చారు. లేకపోతే అది పూర్తి చేసేవారు. కల్తీ విషయంలో ఇన్ని వేల సాంపుల్స్ టెస్ట్ చేశామన్నారు. వారికి శిక్షలు పడ్డాయా? చాలా బాధాకరమైన విషయం. ఎరువుల రేటు చాలా పెరిగిపోయింది. పెస్టిసైడ్స్ రేట్లు పెరిగిపోతున్నాయి. కల్తీ సరుకుల విషయంలో చాలా ఆందోళనచెందుతున్నారు. దానికి సరిగా ఎక్స్‌ప్లెయిన్ చేసే టైంలో కాస్త డెప్యూటీ స్పీకరు గారు కొద్దిగా సరిపోయినట్లు భావించారు. అప్పుడు చెప్పలేక పోయారు. ఇంత ముఖ్యమైన విషయంలో ఇప్పుడే చెప్పనక్కర్లేదు కాని, దయచేసి మనసులో పెట్టుకుని ఇంప్లిమెంట్ చేయండానికి ప్రయత్నం చేయండి. ఎందుకంటే ఎరువులు పెస్టిసైడ్స్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కల్తీ విషయంలో చాలా ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నాను. ప్యాడీ కాని, విత్తనాల విషయంలో అగ్రికల్చర్ మినిస్టర్‌గారు చెప్పారు. ఇన్ని లక్షల లోన్స్ ఇచ్చామన్నారు. అవసరాలు ఎంతో చెప్పలేదు. కనీసం 50 శాతం సీడ్‌కిట్స్ రైతులు తెచ్చుకుంటారు. రా.10.30 మిగతా 50 శాతం ఇవ్వాలి. కేవలం 25 శాతం ఇవ్వలేకపోతున్నారు. అందులో 12.5 శాతం కల్తీవి ఇస్తున్నామని తమరి దృష్టికి తెస్తున్నాను. ఆఖరికి పెద్దలు వీరారెడ్డి గారు ఏమీ అడగడం లేదు కాని అన్ని ఇచ్చేసినట్లు చెప్పారు. వెటర్నరీ హాస్పిటల్స్ ఇస్తున్నామన్నారు. కాని ఏకంగా గుర్తించి చేసేసినట్లుగా చెపుతున్నారు. మిమ్ములను ఏమీ అనడంలేదు అనడానికి మా మనసు ఒప్పడంలేదు. చిత్తశుద్ధి గల మనిషి కాబట్టి వారినేమీ అనడంలేదు. పశువుల విషయంలో నోరు లేని పశువుల విషయంలో - సి.ఎం. గారు కళ్లు దాని మీద పడలేదు - చాలా అశ్రద్ధ చేస్తున్నారు. 5 కి.మీ. రేడియస్‌లో ఒక వెటర్నరీ హాస్పిటల్ మీరు కనుక ప్లాన్ చేస్తే ఇప్పడికిప్పుడు కాకపోయినా 10 సంవత్సరాల కయినా అవుతుంది. కనీసం కాంపౌండర్ ఫెసిలిటీ ఇస్తే గ్రేట్ సర్వీస్ అని తమరితో మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.వీరారెడ్డి :- సభ్యులు చేసిన సూచనలన్నీ ఆచరిస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీ కె.సుబ్బరాజు :- అధ్యక్షా, ఈ సివిల్ సప్లయ్స్‌కి రాష్ట్రంలో దాదాపు 20 లక్షల పైగా కొత్త కార్డులు ఇవ్వడానికి కార్యక్రమం చేశారు. విజయవాడ నగరంలో 20 వేలకు పైగా కార్డులు ఇస్తే ఒక్క కార్డుకి కూడా కిరోసిన్ ఇవ్వడంలేదు. 5,6 నెలల నుంచి కిరోసిన్ ఇవ్వడంలేదని ప్రజలు చాలా ఆందోళనకరంగా ఉన్నారు. 9 లీటర్లు కిరోసిన్ ఇచ్చేదానిని 7 లీటర్లకు తగ్గించారు. దీని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

కో ఆపరేటివ్‌కు సంబంధించినంతవరకు బలహీన వర్గాల సొసైటీలకు సెంట్రల్ గవర్నమెంట్ ఒక్కొక్క సొసైటీకి లక్ష రూపాయలిస్తే రాష్ట్ర ప్రభుత్వం కో ఆపరేటివ్ సొసైటీ వారికి చెల్లించలేదు. 4 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉంది. ఇటువంటివి సత్వరమే చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

CUT MOTIONS

Mr.Deputy Speaker :- Now, I will put the Cut-Motions to vote:

The Question is :

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

For failure to provide fertilizers to the farmers in the State.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి కార్పోరేషన్ సంస్థ ఆధ్వర్యంలోని ఖమ్మం ఇంజనీరింగ్ విభాగాన్ని కొనసాగించేందుకు నిర్ణయాన్ని ప్రకటించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెరిట్ ప్రమోషన్ స్కీము అమలుపై హూస్ కమిటీ చేసిన రికమండేషన్లను, ఇంతవరకు అమలు చేయనందులకు మరియు విశ్వవిద్యాలయ అధ్యాపకులకు వివక్షతతో ఆస్కీము 1987 తరువాత కొనసాగించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

వ్యవసాయశాఖలో " ఫెరోమోన్ " ట్రాప్‌లు మరియు టార్‌ల కొనుగోలులో అవినీతిని అరికట్టడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

వ్యవసాయ మార్కెటులో రైతులను దోపిడి చేస్తున్నవారు (వ్యాపారులు) ఎక్కువ కమీషన్ ధరలు తగ్గించడం, హమాలీలు గింజలు తీసుకోవడం, శాంపిల్ పేరుతో దగా చేయడం తప్పు తూకం చేయడం వంటి చర్యలను అరికట్టాలని కోరినా ప్రభుత్వ అధికారులు సక్రమ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

నల్లగొండ జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తన క్షేత్రములలో విత్తనాలు తయారు చేయకుండా తుమ్మడం క్షేత్రంను కొలుకు ఇచ్చిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

నల్లగొండ అగ్రికల్చర్ ల్యాబ్‌కు నిధులు మంజూరీ అయినా నేటికి భవనము నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

నల్లగొండ జిల్లా వ్యవసాయశాఖకు ఇవిఎస్ క్రింద నిధులు మంజూరి చేసి 1994-95 ఖర్చు చేయువలసి వుండగా చాలా భాగము ఖర్చు చేయకుండా వున్నందుకై నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్‌లోని మెట్టప్రాంతాల కరువు ప్రాంతాల రైతాంగము కరెంటు బిల్లులు చెల్లించనందుకు నిరసనగా. అదేవిధంగా నీటి తీరువా కూడా తగ్గించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి కల్తీ విత్తనాలు కల్తీ ఎరువులు, కల్తీ క్రిమి సంహారక మందులు సరఫరా చేయు దుకాణాదార్లుపై కఠినమైన చర్యలు చేపట్టబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

రైతాంగానికి, పంటలకు గిట్టుబాటు ధర వ్యవసాయ అవసర పరికరాలకు వస్తువులకు అందుబాటు ధరలు నిర్ణయించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్ నియోజకవర్గములో అయిదు మండలాలలో హార్టికల్చర్ గురించి, రైతులకు ప్రోత్సాహం లేనందున నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్ నియోజకవర్గములో అయిదు మండలాల రైతులకు, రసాయన ఎరువులు విత్తనాలు సకాలములో సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా ఉత్పాదత పెంచుటలో విఫలం అయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.246,95,55,000/- for Agriculture by Rs.100/-

రైతాంగానికి సరిపడా మేలు రకపు విత్తనాలను తయారుచేసి పంపిణీ చేయడంలో విఫలం అయినందుకు నిరసనగా.

DEMAND NO.XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT RS.93,08,00,000/-

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

దేవ గ్రామములో వెటర్నరీ ఆసుపత్రి ప్రారంభించి బిల్డింగ్ నిర్మించి యున్నారు. యింతవరకు వెటర్నరీ ఆసుపత్రి మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

వొడమంచలి గ్రామములో వెటర్నరీ ఆసుపత్రి ప్రారంభించి 15 సంవత్సరములు అయినను యింతవరకు వెటర్నరీ డాక్టరు పోస్టు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

గొర్రెల కాపరుల సంఘాలకు సహకార సంఘాల చట్టం క్రింద గొర్రెల సహకార సంఘాలు పెట్టించి వాటి ధనం వసూలు చేసి 6 సంవత్సరాలుగా వరంగల్ జిల్లాలో డబ్బులు బ్యాంకుల్లో పెట్టుకొని వారికి లాన్స్ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

గొర్రెల సహకార సంఘాలకు వ్యవసాయ సహకార సంఘం జిల్లా బ్యాంకులలో 20 శాతం నిధులు కేటాయించాలని కోరినాము దానిపై ఎలాంటి అభిప్రాయం చెప్పకుండా పట్టించుకోకుండా ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandr

and Dairy Development by Rs.100/-

నియోజకవర్గములో పశువుల దావఖానాలను ఎక్కువగా పెంచుటకు కోరిన వాటిని పెండింగ్‌లో పెట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

గొర్రెల కాపరులకు అసెంబ్లీలో 74 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసుకు రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి రాష్ట్ర బడ్జెట్‌లో దానిగురించి ప్రస్తావన చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని సజ్జారు, బి.వెల్లెంల, టొండ్లాయి, జి.యెడవల్లి, గ్రామాలలో పశువైద్యశాల మంజూరి చేస్తానని నేటికి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

నల్లగొండ జిల్లా పశు వైద్యశాలలో డాక్టర్లను నియమించకుండా వుండటం వలన రైతులకు, ఇబ్బందులు కల్గుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

నల్లగొండ, రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం, అదనపు వ్యయము చేసినట్లు ఆడిటర్ ధృవీకరించినా నేటికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

నల్లగొండ జిల్లాలో చందనపల్లి గ్రామంలో ఎ. పి. డైరీ వారు కంప్యూటర్ మిషన్ సరఫరా చేసిన కొద్ది కాలానికే చెడిపోయినా గ్యారంటీ వున్నా దానిని రిపేరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

రాష్ట్రములో పశుగణాభివృద్ధికి సరిపడే హాస్పటల్సు దామాషాకు భిన్నంగా ఒక

ప్రాంతములో ఎక్కువ, ఒక ప్రాంతములో తక్కువ వుండటము తక్కువ వున్న ప్రాంతాలలో ఎక్కువ హాస్పటల్సు నిర్మాణం మంజూరు చేయబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

కరీంనగర్ జిల్లా ఇందూర్తి నియోజకవర్గంలో బోమ్మానపల్లిలో కల ఆర్ఎల్‌యు సబ్ సెంటర్‌ను ఆఫ్ గ్రేడ్ చేయమని గత 5 సంవత్సరములుగా కోరుచున్నా ఆఫ్ గ్రేడ్ చేయునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

ఇందూర్తి నియోజకవర్గములో నవాబు పేటా, ముదిమాణిక్యం గోమాలలో వెటర్నరీ సబ్ సెంటర్స్ నియామకం చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

పశువులకు, గొర్రెలకు, రోగాలు వస్తే డిపార్ట్‌మెంటు ద్వారా మందుల సరఫరా సరిగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో పశు సంవర్ధక ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని రైతులు ప్రజలవద్దకు పాలన సందర్భముగా గ్రామాలలో పశువుల డాక్టర్లు కావలెనని, మందుల సరఫరా చేయవలెనని కోరినా రైతుల కోర్కె తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

Failure or closing of Dairies in Rajahmundry, Proddutur due to lack of proper maintainance.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

కృష్ణాజిల్లా నిడుమోలు నియోజకవర్గంలో మొవ్వ మండలం పెదములేని గ్రామంలో పశువుల ఆసుపత్రి కోసం గ్రామములో భవనము నిర్మించి ఉన్నప్పటికీ డాక్టరును, సిబ్బందిని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలోని పెద్దనల్లబల్లి లో (దుమ్ముగూడెం మండలం) పశువుల హాస్పటల్ తీసివేసినందుకు నిరసనగా, మరియు భద్రాచలం ట్రైబల్ ఏరియా ఎక్కడా పశువుల హాస్పటల్ లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,08,00,000/- for Animal Husbandry and Dairy Development by Rs.100/-

జిల్లాలలో ఖాళీగా వున్న వెటర్నరీ డాక్టర్లు మరియు కాంపౌండర్లు పోస్టులు భర్తీ చేయనందుకు నిరసనగా.

DEMAND NO.XXXIII - FISHERIES Rs.15,97,65,000/-

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

Failure of Government to encourage for developing of Form Fishing to Un-Employed Youths.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట, చెరువులో, నిజమైన చేపలు పట్టేవారికి రావలసిన రూపాయలను వమ్ము చేస్తూ వారి పేర స్థానిక చేపల కంట్రాక్టరు కృష్ణారావు వ్యాపారాన్ని అరికట్టడానికి ఏ చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

ఖమ్మం జిల్లాలోని వైరా ట్యాంకులో చేపలను పట్టడంలో జెవిఎస్ కంపెనీ ఎన్ని చట్ట వ్యతిరేక చర్యలు చేస్తున్నా వానిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా చట్ట వ్యతిరేక చర్యలను ఆపడానికి గాని, దానికి బాధ్యులపై ఏలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

ఆచంట నియోజకవర్గములోని గోదావరి లంక గ్రామాలలో మత్స్యకారులకు లోన్లు మంజూరు చేయమని అనేక సార్లు కోరినను ఎటువంటి చర్యతీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

ఆచంట నియోజక వర్గములో ఫిషరీస్ స్కీము క్రింద గృహాలు మంజూరు చేయడంలో పక్షపాతము చూపి మిగిలిన నియోజకవర్గములో మంజూరు చేస్తున్నారని అనేకసార్లు ఫిర్యాదులు చేసినను ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

For failure on the part of the Government to improve and develop the fishing facilities length in Sweet water and in deep sea though there are abundant opportunities for its development in the State.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

For reduction of Budget allotment to fisheries.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

For failure on the part of the Government to prevent in issue and misappropriation of funds by officials in Fisheries, Kakinada.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము గ్రామంలో ఉన్న జాలరులకు గృహ నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, మండలము కొంగర రావిర్యాల గ్రామ జాలరులకు ఇండ్ల నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల ముచాయిలూరు గ్రామ జాలరులకు ఇండ్ల నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్‌లో ఉన్న జాలరులకు ఇండ్ల నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

నల్లగొండజిల్లా వెల్మకన్నె గ్రామ మత్స్య కార్మికులు సొసైటీకి దరఖాస్తు చేసుకొని చాలా కాలం అయినా నీటికి సొసైటీ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

నల్లగొండ జిల్లా నజ్జూరు గ్రామాలలో మత్స్య సహకార సంఘంలో అనర్హులను తొలగించకుండా వున్నారు. దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

నల్లగొండ జిల్లా పాలగల్లు మత్స్య సహకార సంఘంలో అనర్హులను తొలగించి, అర్హులను తొలగించి, అర్హులకు ప్రభుత్వం ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్‌లోని మెట్ట ప్రాంతాలలో కల మత్స్య కార్మికులు చేపల వృత్తి చేయు వారికి జీవన భృతి కోల్పోతూ వున్నారు. వారి వృత్తిని రక్షించుటకు గాను సరిపడే భూమి బోర్ వెల్స్ చేపల పెంపక కేంద్రాలకు సరిపడే బడ్జెటు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో రిజిస్ట్రేషన్ చేయాలంటే కరీంనగరం జిల్లా నుండి వరంగల్ జిల్లాకు పోయే వ్యవస్థను మార్చి కరీంనగర్‌లో నియమించమని కోరినా చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

రాష్ట్రంలోని చెరువులు, ప్రాజెక్టులను సరిపడు జిల్లాలవారీగా చేపపిల్లలను ఉత్పత్తి చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

మత్స్య కార్మికులకు, ప్రభుత్వం నష్టం రాకుండా కోట్లాది రూపాయలు మధ్య దళారుల పాలవుతున్న దానిని అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,97,65,000/- for Fisheries by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు మత్స్య పరిశోధన కేంద్రము చేప పిల్లల తయారీకి ఉన్నదానిని విస్తరించేందుకు ప్రాజెక్టు రిపోర్టు తయారు అయి తగు ప్రతిపాదనలు ఉన్నను అమలు పరచనందుకు నిరసనగా.

DEMAND NO.XXXIV - FORESTS Rs.99,74,49,000/-

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

Failure to prevent illegal cutting of trees and smuggling of Sandalwood and Red Sandal for the Forests.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం రేంజ్‌లో - మధ్యప్రదేశ్ నుండి వచ్చిన గుట్టకోయలు రిజర్వ్ ఫారెస్టులో వూరు కట్టి, అడవిని నాశనం చేస్తున్నా, అటవీశాఖ వారు పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో అసులు సోషల్ ఫారెస్టరీ వాళ్లు అసలు మొక్కలు వేయడం లేదు. గిరిజనులకు మొక్కలు పెంచుటకు, మొక్కల నర్సరీ దగ్గరగా దాని మీద సోషల్ ఫారెస్టరీ వాళ్లు ఏమి పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం (నార్త్) డివిఓ - సత్యనారాయణ - అడవి అమ్ముచున్నా విజిలెన్స్ ఎంక్వయిరీ అయినా ఎంక్వయిరీ ఆయనకు వ్యతిరేకంగా ఉన్నా ఏమి చర్య తీసుకోనందుకు నిరసనగా, ఆయనను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

ఏజెన్సీ ఏరియాలలో గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

తునికాకు (బీడీ ఆకు) సేకరణ రేటును 100 ఆకుల కట్టకు రు.1.25 పైసలు యివ్వవలసిందిగా గిరిజనులు ఆందోళన చేస్తున్నా అంగీకరించి అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డి జిల్లాలో సామూజిక అడవుల పెంపక పథకములో నిధులు దుర్వినియోగపర్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము ఆకుల మైలారం గ్రామ ప్రజలకు 1978 సం. సర్టిఫికేట్స్ యిచ్చినా భూములను సర్వే జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

అటవీ సంపద అంతా అక్రమ రవాణా జరుగుతున్నా దాని నరికట్టడములో ప్రభుత్వ యంత్రాంగము వైఫల్యము చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

అడవిలేని అటవీ బంజర్లను భూమిలేని పేదలకు పంచి అడవిని పెంచుటకు జరిగిన ప్రయత్నాలు చేయడంలో సరియైన ఫలితం సాధించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

నల్లగొండలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యంలోని హార్ట్‌ను పబ్లిక్ పార్క్‌గా మారుస్తూ ముఖ్యమంత్రిగారు ప్రారంభించినా నేటికి ప్రజలకొరకు తీసి వుంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

ఖమ్మం జిల్లాలో ఉన్న సోషల్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను ఖమ్మంలో రద్దు పర్చినందుకు నిరసనగా ఖమ్మంలో తిరిగి ఉంచనందుకు నికసనగా.

To reduce the allotment of Rs.99,74,49,000/- for Forests by Rs.100/-

వందల కోట్ల కలప దొంగతనంగా అధికారుల కుమ్మక్కుతో తరలిపోతున్నా అరికట్టని దానికి నిరసనగా.

DEMAND NO.XXXV - CO-OPERATION Rs.85,78,43,000/-

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

For lack of effective functioning of Co-operative Registrars in the State due to which most of the Co-operative Societies came to woundup.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఇచ్చే అప్పులలో 75 శాతం పేద రైతులకి ఇచ్చేందుకు ఇంతవరకు పరిపాలన చర్యలు తీసుకోనందుకు మరియు బీనామీ, ఇతర ఆర్థిక అవకతవకలకు ఆపడానికి అప్పులు ఇచ్చిన వారి పేర్లు, పెద్ద బాకీలు ఉన్నవారి పేర్ల బహిరంగంగా ప్రకటించే ఏర్పాట్లు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ఆచంట మృత్యుంజయ సహకార బ్యాంకు యొక్క అవినీతి కార్యకలాపాలపై ఎంక్వయిరీ వేసినను, ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

సహకార సంఘాలలో జరుగుచున్న అవినీతిపై తక్షణ విచారణ జరుపమని కోరినా సక్రమమైన విచారణ జరిపి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

జనగామ బ్రాంచ్ (సిసిబి) సహకార సంఘం, లింగాల ఘనపురం, ఒబుల్ కొశ్వాపురము సొసైటీలలో యూకలిప్టస్ మొక్కలు పెంచుతామని మొక్కలు మాత్రమే ఇచ్చి ఆ గ్రామాలలో రైతులకు డబ్బులు ఇవ్వలేదని, నేను గత (అసెంబ్లీ బడ్జెటు) సమావేశాలలో తెల్పినా వారిపై చర్య తీసుకోలేదు. డబ్బులు ఇవ్వకుండానే రెట్టింపు డబ్బు కట్టమని నిర్భంధ వసూళ్లకు పూనుకున్నందుకు దానిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కేన్ ఎక్స్‌టెన్స్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరుపమని అందులోని కొందరు ఉద్యోగులు ఎకౌంట్లను గోల్‌మాల్ చేసిన విషయంలో తగు విచారణ జరుపమని కోరినను జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ఖమ్మం జిల్లా కల్లూరి గూడెం సొసైటీలో జరిగిన అవకతవకలపై ఎంక్వయిరీ జరిపి దోషులుగా తేల్చినా అప్పటి అధ్యక్షులు (పిఏసిఎస్) బ్రాంచి మేనేజర్ వేతన కార్యదర్శులపై తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ఖమ్మం జిల్లా వాచేపల్లి సొసైటీలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేసినను అందుకు బాధ్యులైన వేతన కార్యదర్శి పైన, చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన అవకతవకలపై తగు విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయినను అందుకు బాధ్యులైన మాజీ జి.ఎం. రాంమోహనరావుపై తగుచర్య తీసుకోనందుకు, బ్యాంకు లావాదేవీలపై తగు విచారణ జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

సహకార రంగంలో యిచ్చే 100 కు 75 శాతం ఒక్క చిన్నకారు రైతులకు యివ్వలేదని వున్న పెద్ద రైతులకు ఎక్కువగా యిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

సి.సి. బ్యాంకు పాలక వర్గం ప్రాబల్యంకొరకు కొందరిని నియమించి సొసైటీల ఆర్థిక స్థితిగతులతో నిమిత్తము లేకుండా అదనంగా సిబ్బందిని నియమించి సొసైటీలను దివాలా తీస్తున్నా పట్టించుకోని విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

నల్లగొండ జిల్లాలో నియమ విరుద్ధంగా రైతులనుండి సొసైటీ 14 శాతంను వసూలు చేస్తున్న దానిని అరికట్టనందుకు

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాలి మండలము ఆరుట్ల సహకార సంఘ సొసైటీలో రైతులు డబ్బు వెడ్ సెక్రటరీ దుర్వినియోగము జరిగిన విషయము నిర్ధారణ జరిగి సంవత్సరాలు గడుస్తున్నారికవరి చేయనైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా (డి.సి.సి.టి) జిల్లా సహకార బ్యాంక్‌లో జిల్లా రైతుల డబ్బు సుమారు 15 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగి సంవత్సరాలు గడుస్తున్నా చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా డి.సి.సి.టి. జిల్లా సహకార బ్యాంకులో బాకీ ఉన్న రైతులకు గ్రామ సొసైటీల చైర్‌మెన్‌లు, ఎంత బాకీ ఉన్నది, ఎంత సబ్సిడీ, ఎంత మాఫీ అయిన పంగతి తెలియపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

నల్లగొండలో దామోదరం సంజీవయ్య లేబర్ సహకార సంఘం అధ్యక్షులు సంఘం ను తన వ్యక్తిగత ప్రయోజనానికి వాడుకొంటున్నారని సభ్యులు దరఖాస్తు చేస్తే నేటికి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

నల్లగొండ జిల్లా తిప్పుని మండలంను డార్క్ ఏరియానుండి తొలగించినప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు వారు దానిపై నల్లగొండ డి.సి.సి. బ్యాంకుకు ఆదేశములు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

సింగల్ విండో ఇతర కో ఆపరేటివ్ సొసైటీలలో యాజమాన్యం లేదా అధికారులు అక్రమ పద్ధతులద్వారా డబ్బు కాజేస్తే సరియైన శిక్ష విధించి డబ్బు వసూలు చేయగల అవకాశము చట్టములో సరిగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.85,78,43,000/- for Co-operation by Rs.100/-

డి.సి.సి. బ్యాంకులలో గత పరిశ్రామిక సంఘాల సభ్యులు తమ వాటాలు చెల్లించి 10,20 సంవత్సరములు గడిచినా సభ్యులుగా గుర్తింపు యివ్వటము లేదు. ఎలాంటి లోన్‌లు వడ్డీ మరియు లాభాలు పంచి యిప్పటము లేనందులకు నిరసనగా.

DEMAND NO.XLVIII - CIVIL SUPPLIES ADMINISTRATION
Rs.894,63,60,000/-

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

For adopting dubious ways and methods in providing new ration cards both in White and Pink Cards.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

The Civil Supplies Department still not issued fresh Ration Cards to genuine persons in the State. Applications are still pending in the Department for disposal.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఆచంట, పోడూరు, యలమంచలి మండలాల్లో అర్హులైన వారందరికీ రేషను (తెల్ల కార్డులు) కార్డులు వెంటనే మంజూరు చేయమని అనేక సార్లు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జల్లెపల్లి గ్రామంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వవలసి వుండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో హైదర్‌శాయి, వేట గ్రామాలలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వవలసి వుండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో సుబ్లాడ గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో హస్నాబాద్ గ్రామాల్లో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో లేకరవాగు గ్రామాల్లో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో జూపెడ గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో రాజారం గ్రామంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జూపెడ గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో బుచ్చాడుగ్రామాల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో బిరోలు గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో తిమ్మక్కపడగ గ్రామంల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో తాళ్లచెరువు గ్రామంల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో దమ్మాయిగూడెం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 894,63,60,000/- for Civil Supplies Administration by Rs 100/-

ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో పాతర్లపాడు గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం గొల్లపాడు తండాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం జక్కేవల్లి గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో పెరిక శివారు గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో మల్లెపల్లి గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో గట్టుశింగారం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా జుజ్జల్‌రావు పేట కుసుమంచి మండలంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా రాజుపేట కుసుమంచి మండలంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా ఈశ్వరమాదారం గ్రామాలలో కుసుమంచి మండలంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో నాయకన్ గూడెం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలెం గ్రామాలలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసినదిగా కోరినను ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో నర్సింహుల గూడెం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో గైగొళ్ల పల్లి గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో చేటపల్లి గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో క్రిష్టాపురం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో పోచారం గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో చేగొమ్మ గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో లోతోక్స్‌తండాలో రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో లోతోక్స్‌తండాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రతిపాదన ఉన్నా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా నేలపట్ల గ్రామంలో అర్హులైన వా రందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రతిపాదన ఉన్నా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో జిళ్లచెరువు గ్రామంలో రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకున్న వారందరికి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలో కుసుమంచి గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా తిర్నలాయ పాలెంలో అనర్హులైన వారి కార్డులు తొలిగించి, అర్హులైన వారికి ఇవ్వవలసి ఉండగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

అర్హులైన పేదలందరికి తెల్లకార్డులు యివ్వనిదానికి నిరసనగా మరియు యూనిట్ కి 1 కేజి చొప్పున 5 కేజీల బియ్యం తగ్గించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

డీలర్లకు తగినంత మార్జిన్ లేక ప్రజలకు యిచ్చేదానిని అపహరించే ప్రమాదాన్ని అరికట్టుటకు డీలర్ల మార్జిన్ పెంచని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడా ఆలాగడస గ్రామములో పేదలకు రేషన్ కార్డులు అందరికి అందించలేదుకావున నిరసన తెలియజేస్తున్నాను.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడా టౌన్‌లో ఉండబడిన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వనందుకు నిరసన తెలియచేస్తున్నాను.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో గ్రామ డీలర్లు ప్రజాపంపిణీ విషయములో సస్పెండ్ కాబడిన, డీలర్లను కొనసాగించుచు ప్రజా పంపిణీ వ్యవస్థకు నష్టము కల్గిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్‌గ్యాస్ నూనె సరఫరా చేసే డీలర్లు సకాలములో గ్యాస్ నూనె గ్రామాల డీలర్లకు సకాలములో సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

నల్లగొండ టౌన్‌లో అర్హులైన పేదలు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోగా వారికి రేషన్ కార్డులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రములో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.894,63,60,000/- for Civil Supplies Administration by Rs.100/-

కర్నూలు నగరంలోని అర్హులైన పేద ప్రజలు గత అనేక సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్ననూ వారికి రేషన్ కార్డుల మంజూరీలో జరుగుచున్న జాప్యానికి నిరసనగా.

(pause)

The Motion was negatived and the Cut-Motions were lost.

Mr. Deputy Speaker :- Now, I will put the Demands to vote.

The Question is :-

"that the Government be granted a sum not exceeding Rs.894,63,60,000/- under Demand No.XLVIII -Civil Supplies Administration."

"that the Government be granted a sum not exceeding Rs.85,78,43,000/- under Demand No.XXXV - Co-operation."

"that the Government be granted a sum not exceeding Rs.99,74,49,000/- under Demand No.XXXIV - Forests."

"that the Government be granted a sum not exceeding Rs.246,95,55,000/- under Demand No.XXXI - Agriculture."

"that the Government be granted a sum not exceeding Rs.93,08,00,000/- under Demand No.XXXII - Animal Husbandry and Dairy Development."

"that the Government be granted a sum not exceeding Rs.15,97,65,000/- under Demand No.XXXIII - Fisheries."

(pause)

The Motion was carried and the Demands were Granted.

Mr. Deputy Speaker :- Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

(The House then adjourned at 10-37 PM to meet again at 8-30 AM on Thursday, 19-9-1996)

10.1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

1.అభ్యర్థన నెం. IX - రవాణాశాఖ.

2.అభ్యర్థన నెం. XV - పబ్లిక్ వర్క్స్.

3.అభ్యర్థన నెం. XLIII - చిన్నతరహా ఓడరేవుల అభివృద్ధి.

4.అభ్యర్థన నెం. XLIV - రోడ్లు, వంతెనలు.
(ప్రవేశపెట్టబడినది)

11.1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన. 86

1.అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల నిర్వహణ.

2.అభ్యర్థన నెం. XXXV - సహకారం.

3.అభ్యర్థన నెం. XXXIV - అడవులు.

4.అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం.

5.అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి.

6.అభ్యర్థన నెం. XXXIII - మత్స్యాగారములు.
ఆమోదించబడినది.

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."